సంగమం
గత వారంరోజుల్లోని విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

5-11-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 274 పేజీలు: 16 వెల: 6.50


సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

# సమృద్ధిగా జలరవాణా వనరులు

## అరుదైన ఖనిజాల వెలికితీతకు వర్సిటీల భాగస్వామ్యం

## లండన్‌లో పారిశ్రామికవేత్తలతో సిఎం చంద్రబాబు భేటీ

## వారికి విశాఖ భాగస్వామ్య సదస్సుకు ఆహ్వానం



మంగళవారం లండన్‌లో పారిశ్రామికవేత్తలతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

**విజయవాడ నవంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్గత జలరవాణా మార్గాల ద్వారా అతి తక్కువ వ్యయంతో సరుకు రవాణా చేసేందుకు ఆస్కారం ఉందని ఎపిలో ఈ జల రవాణాకు పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. లాజిస్టిక్ కారిడార్‌ద్వారా ఎపిని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రచిస్తున్నట్టు సిఎం లండన్‌లోని పారిశ్రామిక వేత్తలకు వివరించారు. లండన్ పర్యటనలోఉన్న సిఎం చంద్రబాబు వివిధ పారిశ్రామిక వేత్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఎపిలో పెట్టుబడులు పెట్టాలని.. అలాగే ఈ నెల జరగనున్న భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయా సంస్థలతో రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాష్ట్రంలో రోడ్డు, రైలు, వాయు మార్గాలతో పాటు అంతర్గతంగా ఉన్న జలవనరుల్లో జల రవాణా ద్వారా సరకు రవాణాపై పని చేసేందుకు ముందుకు రావాలని లండన్‌లోని అరుప్ సంస్థను సిఎం కోరారు. లండన్‌లోని ప్రముఖ నిర్మాణ రంగ సంస్థ ఆరుప్ గ్లోబల్ అఫైర్స్ డైరెక్టర్ జేమ్స్ కెన్నీ, డిజిటల్ రిస్క్ మేనేజ్మెంట్ కంపెనీ అల్తెరిన్ టెక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫ్రెడీ వూలాండ్, పీజీ పేపర్ కంపెనీ సిఇఒ పూనమ్‌గుప్తా, జూలీబి యూనివర్సిటీనుంచి గౌరవ్ మార్వాహ్, >>2

## గ్రామీణ రోడ్లకు 2000 కోట్లు

### 'సాస్కీ' నిధులతో నిర్మిస్తున్నాం

### అన్ని స్థాయిల్లో క్వాలిటీ చెక్

### నాణ్యతా ప్రమాణాల బాధ్యత అధికార యంత్రాంగానిదే: డిసిఎం పవన్



**విజయవాడ,నవంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ రహదారులు అభివృద్ధికి రూ. 2000 కోట్లు సాస్కి నిధులను వినియోగిస్తున్నామని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకంలో మరో ముందడుగు వేసామన్నారు. ప్రజలకు సాస్కి నిధుల ఫలాలు అందించాలి అని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులకు ఉప ముఖ్యమంత్రిఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేసారు.

రాష్ట్రంలోని గ్రామాల్లో రహదారుల స్థితిగతులను మార్చి నూతన రోడ్లు నిర్మించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం 'సాస్కి' పథకం ద్వారా ఎపికి రూ. 2వేల కోట్లు నిధులు సమకూర్చింది. ఈ నిధులను సద్వినియోగం చేసుకొని, ప్రజలకు పటిష్టమైన రహదారులు అందించే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టింది అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్లను పునర్నిర్మించే కార్యక్రమం చేపడుతున్నామని, ఇందులో బాగా దెబ్బతిన్నరోడ్లకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంనుంచి అందుతున్నసహకారం మూలంగా రాష్ట్రానికి సాస్కి నిధులు సమకూరాయని చెప్పారు. సిఎం చంద్రబాబు నేతృత్వంలో వీటిని సద్వియోగం చేసుకుందామన్నారు. సాస్కి నిధుల వినియోగించే ప్రణాళికపై పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారు >>2

## వివేకా హత్య కేసు:

## సిబిఐ కోర్టులో సునీల్ యాదవ్ కౌంటర్ దాఖలు

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో ఎ2 గా వున్న కడపకు చెందిన సునీల్ యాదవ్ మంగళవారం నాంపల్లి సిబిఐ కోర్టులో కౌంటర్ దాఖలు చేశాడు. ఈ కేసును మరోసారి విచారించాలని వివేకాతనయ సునీతారెడ్డి సిబిఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. దీని తరువాత చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో సునీల్ యాదవ్ ఈ పిటిషన్ దాఖలు చేస్తూ అనేక అంశాలను ప్రస్తావించాడు. కడప జైల్లో దస్తగిరిని డాక్టర్ చైతన్య రెడ్డి బెదిరించిన ఘటనపై సిబిఐ విచారించలేదని, 2017 ఎంఎల్‌సి ఎన్నికల్లో వివేకా ఓటమి వెనుక అవినాష్ రెడ్డి కుట్ర కోణంపై నిగ్గు తేల్చాలని, వివేకా హత్య కేసులో సాక్షులుగావున్నవారిలో ఆరుగురు మరణించిన విషయంపైనా సిబిఐ విచారణ చేయాలని సునీల్‌యాదవ్ కోరాడు. కల్లూరు గంగాధర్ రెడ్డి అనంతపురం ఎస్‌పికి ఫిర్యాదు చేసిన తరువాత కూడా ఆయనకు రక్షణ కల్పించలేక పోయారని సునీల్ యాదవ్ తన పిటిషన్‌లో తెలిపాడు.

# ప్రపంచ పర్యాటక పటంలోకి ఎపి




మంగళవారం లండన్‌లో జరుగుతున్న వరల్డ్ ట్రావెల్ మార్కెట్ 2025లో ఏర్పాటు చేసిన అరకు కాఫీ స్టాల్‌లో మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్ ఇతరులు

### లండన్‌లో జరుగుతున్న డబ్ల్యుటిఎంలో మంత్రి దుర్గేష్, ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్

### అంతర్జాతీయ ప్రతినిధులకు అరకు కాఫీతో స్వాగతం

**విజయవాడ,నవంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిని ప్రపంచ పర్యాటక పటంలో సగర్వంగా నిలుపుతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్. అన్నారు. వరల్డ్ ట్రావెల్ మార్కెట్ ఎపి పర్యాటక ఖ్యాతిని వివరించామన్నారు. గ్లోబల్ టూరిజం మ్యాప్‌లో అందరిని ఆకర్షించే దిశలో నిలబెడతామని మంత్రి కందుల దుర్గేష్‌అన్నారు. ఇప్పటికే ప్రపంచం ఎపిని అత్యంత ఆహ్లాదకరమైన, ప్రకృతి సోయగాల ప్రదేశంగా గుర్తించిందన్నారు. లండన్‌లోని ఎక్సెల్ లండన్ వేదికగా నవంబరు 4 నుండి 6 వరకు జరుగుతోన్న వరల్డ్ ట్రావెల్ మార్కెట్ 2025 ఎగ్జిబిషన్‌లో మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్‌లు పాల్గొని రాష్ట్ర పర్యాటక వాణిని వినిపించారు. తొలి రోజు మంత్రి కందుల దుర్గేష్ సారథ్యంలోని బృందం బిజీబిజీగా గడిపింది.

తొలుత భారత పర్యాటక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌ను డిప్యూటీ హై కమిషనర్, దేశంలోని వివిధ రాష్ట్రాల పర్యాటకమంత్రులతో కలిసి మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర సంస్కృతి ప్రతిబింబించేలా కూచిపూడి నృత్యంతో ఎపి పర్యాటక స్టాల్‌ను అక్కడి ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. వరల్డ్ ట్రావెల్ మార్కెట్ వేదికగా ఏర్పాటు చేసిన ఎపి స్టాల్ ద్వారా రాష్ట్రంలోని ప్రకృతి సహజ సిద్ధ ప్రదేశాలు, చారిత్రాత్మక కోటలు, సుదీర్ఘమైన తీర ప్రాంతం, వారసత్వ సంపదను ప్రపంచ దేశాల పర్యాటకులకు తెలిపేలా వరల్డ్ ట్రావెల్ మార్కెట్ వేదికగా ప్రచారం కల్పించారు. అదే విధంగా దాదాపు 20కి పైగా అంతర్జాతీయ టూర్ ఆపరేటర్లు, హోటల్స్ ప్రతినిధులు, మైస్ ఇన్వెస్టర్లు,ప్రఖ్యాత ట్రావెల్ మాగజైన్స్ యజమానులు, మీడియా బ్లాగర్స్, అడ్వెంచర్ ట్రావెల్ కంపెనీలు, టైలర్ మేడ్ ట్రావెల్ కంపెనీ, ఆన్ లైన్ ట్రావెల్ మీడియా, టూరిజం బోర్డులు, కృతి రిటైల్ వెంచర్స్ ఎల్ఎల్‌పీతో విడివిడిగా సమావేశమై రాష్ట్ర పర్యాటక రంగంలో ఉన్న పెట్టుబడులకు ఉన్న విస్తృత అవకాశాలను, ఎపి పర్యాటక రంగ ప్రత్యేకతలను వివరించారు. ఎపి స్టాల్‌కు వచ్చిన అంతర్జాతీయ ప్రతినిధులకు >>2



## లాజిస్టిక్ హబ్‌గా ఎపిని మారుస్తాం

### దుబాయ్‌లో మంత్రి నారాయణ

**సచివాలయం, నవంబరు 4,ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని అన్నిరకాల లాజిస్టిక్ హబ్‌గా మార్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు పురపాలక శాఖమంత్రి నారాయణ వివరించారు. పెట్టుబడులు ఆహ్వానించేందుకు దుబాయ్‌లో రెండో రోజు కొనసాగుతున్న మంత్రి నారాయణ పర్యటనలో భాగంగా పెట్టుబడిదారులకు వివరించారు.రాష్ట్రానికి పెట్టుబడుల సాధనకోసం దుబాయ్‌లో వివిధ రకాల పారిశ్రామికవేత్తలతో మంత్రి మంగళవారం భేటీ అయ్యారు.ఇందులో భాగంగా అపరెల్ గ్రూప్ చైర్మన్ నీలేష్ వేద్‌తో కలసి ఫ్యాషన్, ఫుట్‌వేర్ >>2

## ట్రక్కును ఢీకొన్న కారు

### బారాబంకిలో ఘోర ప్రమాదం

### ఆరుగురు మృతి, పలువురికి తీవ్ర గాయాలు



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

**బారాబంకి, నవంబరు 4:** రాజస్థాన్, తెలంగాణలో జరిగిన సంఘటనలు మరవక ముందే యూపీలో మరో ఘోర రోడ్డు ప్రమాదం వెలుగు చూసింది. బారాబంకిలోని దేవా ఫతేపూర్ రహదారిపై ఓ కారును ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో స్పాట్‌లోనే ఆరుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయిగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరించారు. దేవా పోలీస్ స్టేషన్ ప్రాంతంలో మంగళవారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. దేవా ఫతేపూర్ హైవేపై వేగంగా దూసుకొచ్చిన ఒక ట్రక్కు కారును బలంగా ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఎని >>2



తుఫాన్ కారణంగా పంట నష్టంపై మంగళవారం కృష్ణా జిల్లాలో రైతులను ఆరా తీస్తున్న జగన్

# ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలి

### చంద్రబాబు తప్పిదంవల్లే పంటలకు పరిహారం రావడం లేదు..

### తూతూ మంత్రంగా ఇ-క్రాప్: మాజీ సిఎం జగన్ విమర్శ

**విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయం దండగ అన్న సిఎం చంద్రబాబు అదే ధోరణితో వ్యవహరిస్తున్నారని వైయస్సార్సీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ 18 నెలల్లో దాదాపు 16 ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయన్నారు. దాంతో రైతులకు నష్టం కలుగుతోందని, అయినా ఏ ఒక్క రైతును ఆదుకున్న దాఖలా లేదని మాజీ ముఖ్యమంత్రి, వెల్లడించారు. మొక్కుబడిగా చాలా తక్కువగా పెట్టుబడి సాయం, ఉచిత పంటల బీమా రద్దు, ఇన్‌పుట్ సబ్సిడీ రద్దు, పంటలకు లేని కనీస మద్దతు ధర, రైతులకు తగిన యూరియా కూడా సరఫరా చేయకపోవడం, చివరకు పంటలు కూడా కొనేవారు లేకపోవడంతో.. రాష్ట్రంలో ఈ కూటమి ప్రభుత్వంలో రైతులు నానా అగచాట్లు పడుతున్నారని ఆయన తెలిపారు. ఇప్పుడు తుపాన్‌లో నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని, వారికి న్యాయం జరిగేవరకు పోరాడతామని, రైతులకు అండగా వైయస్సార్సీ నిలుస్తుందని >>2

# ప్రజా దర్బార్‌కు అపూర్వ ఆదరణ



మంగళవారం ప్రజా దర్బార్‌లో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి లోకేష్

### నాలుగు గంటలపాటు 4 వేల మందిని పైగా కలిసి సమస్యలు తెలుసుకున్న మంత్రి లోకేష్

### అందరిని ఆప్యాయంగా పలుకరించి వినతుల స్వీకరణ

### 70వ రోజు ప్రజా దర్బార్

**మంగళగిరి, నవంబరు 4 ప్రభాతవార్త:** టిడిపి కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 70వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి లోకేష్‌ను కలిసి సమస్యలు విన్నవించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ప్రజలు, కార్యకర్తలు పార్టీ కార్యాలయానికి తరలివచ్చారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వారినుంచి వినతులు స్వీకరించారు. నాలుగు గంటల పాటు దాదాపు 4 వేలమందికిపైగా కలిసి వారి సమస్య లను స్వయంగా తెలుసుకున్నారు. ప్రతి విజ్ఞప్తిని పరిశీలించి సిబ్బందికి అప్పటి కప్పుడే ఆదేశాలు జారీచేశారు. కూటమి ప్రభుత్వంలో అందరికీ అండగా ఉంటా మని భరోసా ఇచ్చారు.

వైఎస్సార్సీ పాలనలో అక్రమ కేసులతో పాటు ఆస్తులు లాగేసుకున్నారు టిడిపి కార్యకర్తనైన తనపై వైఎస్సార్సీ పాలనలో అక్రమ కేసులు నమోదు చేయడంతో పాటు ఆ పార్టీ నేతల ప్రోద్బలంతో తన భూమిని బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, విచారించి తగిన న్యాయం చేయాలని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం బుడ్డేపుపేట గ్రామానికి చెందిన దనపాన హరికృష్ణ మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. విచారించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసాఇచ్చారు. తనకు వారసత్వంగా సంక్రమించిన వ్యవసాయ భూమిని తప్పుడు పత్రాలతో కబ్జా చేసేందుకు వైఎస్సార్సీ కార్యకర్త అన్నలదాసు జోసెఫ్ యత్నిస్తున్నారని, విచారించి తగిన న్యాయం చేయాలని గుంటూరు జిల్లా కాకుమాను గ్రామానికి చెందిన మెరిగల రవిబాబు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటా మని మంత్రి హామీ ఇచ్చారు. టిడిపి సానుభూతిపరుడిననే కక్షతో >>2



గూడ్సు బోగీలపైకి ఎక్కిన రైలు ఇంజన్

## గూడ్సును ఢీకొన్న ప్యాసింజర్ రైలు 2లో

### బిలాస్‌పూర్‌లో దారుణం.. దెబ్బతిన్న 3 బోగీలు

### 10 మంది మృతి, పలువురికి తీవ్ర గాయాలు

# 'భోగాపురం' 90% పూర్తి



మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి రామ్మోహాన్ నాయుడు

### ఇది దేశం గర్వించే విమానాశ్రయం: కేంద్రమంత్రి రామ్మోహాన్ నాయుడు

**విశాఖపట్నం, నవంబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచాన్ని గెలిచే శక్తి ఉత్తరాంధ్రకు ఉందని.. అందుకు వనరుగా భోగాపురం విమానాశ్రయం ఉపయోగపడాలని కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. మంగళవారం ఆయన భోగాపురం విమానాశ్రయ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, ఎస్పీ ఎ. ఆర్. దామోదర్ స్థానిక ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే లోకం మాధవి, మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, కలసి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామ్మోహాన్ నాయుడు మాట్లాడారు. రెండు నెలల క్రితం తాను పరిశీలనకు వచ్చేసరికి విమానాశ్రయ నిర్మాణ పనులు 86.61 శాతం పూర్తి అవ్వగా.. నేడు.. 91.70 శాతానికి చేరుకుందని తెలిపారు. కూటమి సర్కారు ఏర్పడిన తొలిరోజుల్లో.. తాను కేంద్రమంత్రిగా బాధ్యతలు తీసుకున్నసందర్భంలో సిఎం నారా చంద్రబాబునాయుడు.. >>2

5-11pg2exHMNWJQE.qxd:5-11pg2exHMNWJQE.qxd 1/1/02 7:11 AM Page 1





మంగళవారం సిఎం చంద్రబాబుతో భేటీ అయిన భారత హై కమిషనర్ విక్రమ్ దొరైస్వామి

# 'భోగాపురం' 90% పూర్తి

>> ఒక ఛాలెంజ్ గా ప్రాజెక్ట్ తీసుకోమన్నారని.. దానికి దీటుగానే డెడ్ లైన్ డిసెంబర్ 2026 కన్నా ముందుగానే వచ్చే సంవత్సరం జూన్ నాటికి విమానాశ్రయాన్ని ప్రారంభిస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఇంకా కేవలం 8.3 శాతం పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని.. ఈలోగా ఈ డిసెంబర్, జనవరి నాటికి వ్యాలీడేషన్ ఫ్లైట్‌ను నడపనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి సిఎం చంద్రబాబును ఆహ్వానించనున్నట్టు తెలిపారు. స్థానికంగా ఏవియేషన్ యూనివర్సిటీకి కూడా చంద్రబాబు నాయుడు ఆలోచనతో ముందుకు వెళ్తున్నట్టు స్పష్టం చేశారు. గడచిన పద్దెనిమిది నెలలలో ప్రధాని మోడీ మార్గదర్శనంలో దేశంలో అనేక చోట్ల విమానాశ్రయాలు నెలకొల్పామని.. అంతకుమించిన వృద్ధిని భోగాపురంలో చూస్తామని రామ్మోహన్ నాయుడు స్పష్టంచేశారు. భోగాపురం విమానాశ్రాయలో జరుగుతున్న పనుల తీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 14,15 తేదీల్లో ఇన్వెస్టర్ సమ్మిట్ విశాఖలో జరగనుందని.. విమానయాన శాఖకు సంబంధించి కూడా స్థానికంగా అభివృద్ధికి ఐదువందల ఎకరాలు అందుబాటులో ఉంచిన నేపథ్యంలో.. అందుకోసం సమ్మిట్‌లో ప్రెజెంటేషన్ కూడా సిద్ధం చేసినట్టు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవానికి ప్రధాని మోడీని ఆహ్వానించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని.. అల్లూరు సీతారామరాజు పేరుతోనే విమానాశ్రయం ప్రారంభం అవుతుందని స్పష్టంచేశారు.



శ్రీశైలం డ్యాం వ్యూపాయింటు వద్ద జారిపడ్డ కొండరాయి

# సమృద్ధిగా జలరవాణా వనరులు

>> మాంఛెస్టర్ యూనివర్సిటీ నుంచి నానోసైన్స్ ప్రొఫెసర్ రాధాబోయా, ఏఐ పాలసీ ల్యాబ్స్ ఫౌండర్ డైరెక్టర్ ఉదయ్ నాగరాజు, ఫ్లుయెంట్ గ్రిడ్ ప్రెసిడెంట్ రత్న గారపాటి, బ్రిటిష్ హెల్త్ ఇండస్ట్రీ అసోసియేషన్ ప్రతినిధి పాల్ బెంటన్ తదితరులు హాజరయ్యారు. ఏపిలోని టెక్నాలజీ రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని.. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోందని సిఎం వివరించారు. అమరావతిలోనూ వచ్చే జనవరి నాటికి ఏఐ క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ప్రారంభం కానుందని తెలిపారు. ఏపిలో ఏఐ వినియోగం, నిపుణుల తయారీ వంటి అంశాలతో పాటు ఎకోసిస్టం అభివృద్ధికి ఉన్న అవకాశాలను కూడా పరిశీలించాలని సిఎం స్పష్టం చేశారు. అలాగే అరుదైన భూగర్భ ఖనిజాల వెలికితీతపై వివిధ యూనివర్సిటీలు కూడా భాగస్వామ్యం వహించాలని తద్వారా వాటిని వెలికితీసి ప్రపంచ అవసరాలకు వినియోగించే అవకాశం ఉందని సిఎం స్పష్టం చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**సిఎంతో భారత్ హైకమిషనర్ భేటీ**

లండన్‌లోని భారత హైకమిషనర్ విక్రమ్ దొరైస్వామి సిఎం చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. యుకెలోని వివిధ యూనివర్సిటీలు ఏపితో నాలుగు అంశాల్లో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకునే అంశంపై చర్చించారు. ఏపిలో ఆయా యూనివర్సిటీ కేంద్రాలను ప్రారంభించే అంశం, కేంద్రం సహకారంతో జాయింట్ వెంచర్లు ఏర్పాటు చేసుకునే అంశంపై ఇరువురు చర్చించారు. అక్కడి యూనివర్సిటీలు ఇక్కడి విద్యా సంస్థలతో భాగస్వామ్యాలు కుదుర్చుకునే అంశంపై చర్చించారు. అలాగే యూనివర్సిటీలు, విద్యాసంస్థల మధ్య విద్యార్థుల ఎక్స్చేంజ్ అంశం, లైఫ్ సైన్సెస్, బయో జెనెటిక్స్, ఖనిజాల వెలికితీత, మెటల్స్ అంశాల్లో ఏపీ యుకె యూనివర్సిటీల మధ్య భాగస్వామ్యాల ఏర్పాటు గురించి చర్చ జరిపారు. అలాగే ఎఐ, సెమీ కండక్టర్, స్పేస్ టెక్నాలజీ, కోర్ ఇంజనీరింగ్, మెరైన్ ఇండస్ట్రీ 4.0 లో సహకారం గురించి కూడా ఇరువురు మధ్యా చర్చ జరిగింది. మరో పక్క అమరావతిలో వచ్చే జనవరి నాటికి ఎఐ, క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని సిఎం చంద్రబాబు తెలిపారు. లండన్‌లో పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సాంకేతిక రంగంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలను వివరించారు. విశాఖలో ఈ నెల 14,15 తేదీల్లో జరుగనున్న భాగస్వామ్య సదస్సుకు వారిని ఆహ్వానించారు. ఏపిలో ఉన్న అంతర్గత జల రవాణా మార్గాల ద్వారా అతి తక్కువ ఖర్చుతో సరకు రవాణా చేసేందుకు ఆస్కారం ఉందని వివరించారు. 'లాజిస్టిక్ కారిడార్ ద్వారా ఏపిని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఏం వినియోగం, నిపుణుల తయారీ వంటి అంశాలతో పాటు ఎకోసిస్టం అభివృద్ధికి ఉన్న అవకాశాలను పరిశీలించండి. అరుదైన భూగర్భ ఖనిజాల వెలికితీతకు వివిధ విశ్వవిద్యాలయాలు కూడా భాగస్వాములు కావాలి. వీటిని వెలికి తీయడం ద్వారా ప్రపంచ అవసరాలకు వాటిని వినియోగించవచ్చు' అని చంద్రబాబు పేర్కొన్నారు. సమావేశంలో ప్రముఖ నిర్మాణ సంస్థ అరుప్ గ్లోబల్ ఎఫైర్స్ డైరెక్టర్ జేమ్స్ కెన్నీ, డిజిటల్ రిస్క్ మేనేజ్‌మెంట్ కంపెనీ అల్టెరిన్, టెక్ ఎగ్జిక్యూటివ్ వైరెక్టర్ ఫ్రెడీ ఫూలాండ్, పీజీ పేపర్ కంపెనీ సీఈఓ పూనమ్ గుప్తా, బడ్లూఎంజీ యూనివర్సిటీ నుంచి గౌరవ్ మార్వాహా, నానోసైన్స్ ప్రొఫెసర్ రాధాబోయా, ఏఐ పాలసీ ల్యాబ్స్ ఫౌండర్ డైరెక్టర్ ఉదయ్ నాగరాజు, ఫ్లుయెంట్ గ్రిడ్ ప్రెసిడెంట్ రత్న గారపాటి, బ్రిటిష్ హెల్త్ ఇండస్ట్రీ అసోసియేషణ్ ప్రతినిధి పాల్ బెంటన్ తదితరులు పాల్గొన్నారు.

# 'కల్తీ నెయ్యి'లో మరికొందరు?

**ఇక సిట్ దర్యాప్తు కీలకం • 2022 నుంచి 24 దాకా నెయ్యి సరఫరా మూలాలపై ఆరా**

**తిరుమల, నవంబరు 4, ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల లడ్డూప్రసాదం తయారీకి కల్తీనెయ్యి సరఫరా బాగోతం వెనుక సిబిఐ సిట్ ప్రస్తుత దర్యాప్తు కీలకంగా మారింది. ఇప్పటికే ఈ కేసులో తొలిసూత్రధారిగా భావించిన టిటిడి బోర్డు మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఆంతరంగికుడు, వ్యక్తిగత సహాయకుడు చిన్నఅప్పన్నను గతవారం సిట్ అరెస్ట్ చేసి కటకటాల వెనక్కుపంపింది. అతని నుండి రాబట్టిన కీలక సమాచారంతో ఇప్పుడు ముందుకు కదులుతోంది. ఈకల్తీనెయ్యిపాపంలో ఇంకెందరికి ఉచ్చు బిగియనుందనేది టిటిడి వర్గాల్లో సంచలనం కలిగిస్తోంది. 2022వ సంవత్సరం నుండి 2024 ఏప్రిల్ వరకు సరపరా అయిన కల్తీనెయ్యి ఉదంతంలో రాజకీయ అరెస్టులతో బాటు టిటిడిమార్కెటింగ్, కొనుగోళ్ల విభాగంలో కూడా అరెస్టులు తప్పదనేది భయంగొల్పుతోంది. బోలేబాబా డెయిరీ నుండి నెయ్యి సరఫరా జరగడం, ఆ తరువాత నాలుగు డెయిరీలకు నెయ్యిసరఫరా చేసే టెండర్లు అప్పగించడం కూడా చిన్నఅప్పన్న పర్యవేక్షణలోనే సాగాయనేది సిట్ రాబట్టిన కీలక సమాచారం. ఈ సమాచారంతోనే మూడునాలుగురోజుల్లో మాజీలను విచారణకు పిలిచేందుకు నోటీసులు జారీ కానున్నాయనేది తెలుస్తోంది. 2022లోనే కల్తీనెయ్యి వ్యవహారంపై అప్పటి బోర్డు తీవ్రంగా పరిగణించినా ఎందుకు కేసు నమోదు చేయలేదు? నెయ్యి నాణ్యతపై పరిశీలనకు మైసూరుల్యాబ్‌కు పంపకపోవడం వెనుక కథనడిపిన కీలక సూత్రధారి ఎవరు అనేది తేల్చే పనిలో సిట్ అధికారులు నిమగ్నమయ్యారు. 2021 నుండి 2024వరకు నాలుగేళ్లలో 250కోట్ల రూపాయలు విలువైన 68లక్షల కిలోల నెయ్యిని టిటిడి సరఫరా చేసుకుందనేది సమాచారం. ఈ వ్యవహారంలో ఎంతమొత్తంలో కమీషన్ల రూపంలో చేతులు మారాయనేది ప్రాథమికంగా ఆధారాలు సిట్ చేతికి జిక్కాయి.

# శ్రీశైలం ఘాట్‌లో విరిగిపడ్డ కొండ చరియలు

## శ్రీశైలం రోప్‌వే వద్ద జారిపడ్డ బండరాయి

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబరు4, ప్రభాతవార్త:** గత రెండు రోజుల నుండి కురుస్తున్న బారీ వర్షాల కారణంగా శ్రీశైలం, సుండిపెంటలో వర్షం నీరు పొంగిపొర్లుతున్నాయి. రహదారులన్ని నీటి మడుగులతో నిండుకునాన్నయి. వర్షం నీటితో కొన్ని ప్రాంతాల్లో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులకు గురి అయ్యారు. ఈ నేపథ్యంలోనే శ్రీశైలం టు హైదరాబాద్ రహదారి ఘాట్ డ్యాం వ్యూపాయింట్ స్విచ్ యార్డ్ మధ్యలో కొండ మీద నుండి రాళ్లు జారి రోడ్డు ప్రక్కన పడ్డాయి. రాళ్లు జారిపడే క్రమంలో చెట్లు కూడా విరిగిపడ్డాయి. కొండ రాళ్లు జారిపడే క్రమంలో వాహనాల రాకపోకలు లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం లేదు. హైదరాబాద్, శ్రీశైలంకు వచ్చే వాహనాల రాకపోకలు కొనసాగుతునాన్నయి. అదే విధంగా శ్రీశైలంలో పాతళగంగ రోప్‌వే వద్ద పెద్ద బండరాయి జారి క్రిందకు పడింది. దానితోపాటు చెట్లు కూడా విరిగిపడ్డాయి. సమీపంలో అటువైపు ఎవ్వరు లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం లేదు. భక్తులు పాతళగంగ వైపు పుణ్యస్నానాలు అచరించే రహదారి కావడంతో విరిగిపడ్డ చెట్లను తొలగించే పనిలో అధికారులు, స్థానికులు నిమగ్నం అయ్యారు.

# గూడ్సును ఢీకొన్న ప్యాసింజర్ రైలు

**బిలాస్‌పూర్, నవంబరు 4:** ప్రయాణీకులతో వెళుతున్న మెమూరైలు ఎదురుగా వస్తున్న సరుకురవాణా గూడ్స్‌రైలును ఢీకొనడంతో కనీసం పది మంది మృతిచెందారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. బిలాస్‌పూర్‌లో మంగళవారం జరిగిన ఈప్రమాదంలో అనేక కోచ్‌లు పట్టాలు తప్పాయి. కాగామెము రైలు ముందుభాగం గూడ్స్ కంపార్టుమెంట్లపైకి ఎక్కింది. సీనియర్ రైల్వే అధికారులు, స్థానిక యంత్రాంగం మొత్తం స్పాట్‌కు చేరుకుని ప్రయాణీకులను రైలునుంచి దిగి ప్రత్యామ్నాయ రైళ్లలో పంపించారు. సాయంత్రం నాలుగు గంటలప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. వెంటనే అన్ని కోచ్‌లను తప్పించారు. తీవ్ర గాయాలపాలయిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. మెమూరైలు కోర్బాప్యాసింజర్ రైలు అని అధికారులు తెలిపారు. మొదటి రెండు బోగీలు, మొట్టమొదటి రిజర్వు బోగీ కూడా తీవ్రస్థాయిలో దెబ్బతిన్నది. రైల్వే అధికారులు బాధితుల సమాచారం కోసం అత్యవసర నంబర్లు ప్రకటించారు. అలాగే మృతుల కుటుంబాలకు తక్షణ పరిహారంకూడా ప్రకటించారు. మృతులకుటుంబాలకు రూ.10 లక్షలుచొప్పున తీవ్ర గాయాలపాలయినవారికి రూ.5లక్షలు చొప్పున మంజూరుచేసారు. అలాగే ప్రమాదంలో ఒకమోస్తరు గాయాలుపాలయినాసరే వారికి లక్ష పరిహారం తక్షణఖర్చుల కింద చెల్లిస్తున్నట్లు రైల్వేశాఖప్రకటించింది.

# ట్రక్కును ఢీకొన్న కారు

>> మిది మందిలో ఆరుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానిక వాహనదారులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వాహనంలో ఇరుక్కుపోయిన మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. అనంతరం రోడ్డుకు అడ్డంగా ఉన్న ట్రక్కు కారును క్రేన్ సాయంతో పక్కకు తీసి ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# ఎపిని మారుస్తాం

>> రంగాల్లో 14దేశాల్లో ప్రసిద్ధి పొందిన అపరెల్ గ్రూప్‌ను ఆహ్వనించారు. ట్రాన్స్ వరల్డ్ గ్రూప్ చైర్మన్ రమేష్ రామకృష్ణన్‌తో భేటీ అయిన అనంతరం షిప్పింగ్, లాజిస్టిక్స్ రంగంలో దుబాయ్ కేంద్రంగా అనేక దేశాల్లో వ్యాపారాలు నిర్వహిస్తున్న ట్రాన్స్‌వరల్డ్ గ్రూప్‌ను రావలసిందిగా కోరారు. రాష్ట్రంలో లాజిస్టిక్స్ రంగం అభివృద్ధికి సిఎం చంద్రబాబునాయుడు తీసుకుంటున్న నిర్ణయాలను వివరించిన మంత్రి ఎపిని లాజిస్టిక్ హబ్‌గా మార్చేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 14,15తేదీల్లో విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని ఆయా కంపెనీలకు ఆహ్వానం పలికారు మంత్రి నారాయణ.

# పర్యాటక పటంలోకి ఎపి

>> ఎపి సంస్కృతి ప్రతిబింబించేలా కూచిపూడి నృత్యంతో స్వాగతం పలికి, అరకు కాఫీని అందజేశారు. ఆంధ్రా ఫేమస్ పూతరేకులు రుచి చూపించారు. జీఐ ట్యాగ్ పొందిన ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలను ప్రదర్శించి వాటి ప్రత్యేకతలను, తయారీ విధానాన్ని వివరించారు. పలువురికి వాటిని బహుమతులుగా అందించారు. అనంతరం అంతర్జాతీయ మీడియా ప్రతినిధులతో మాట్లాడి రాష్ట్ర పర్యాటక రంగంలో తీసుకువచ్చిన నూతన పర్యాటక పాలసీ 2024-29, పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పన తదితర వివరాలను వెల్లడించి ఎపిలో పర్యాటక పెట్టుబడులను ఆహ్వానించారు. రాష్ట్ర పర్యాటక రంగంలో పెట్టుబడులు పెడితే భరోసా కల్పించే బాధ్యత మాది తెలిపారు. మంత్రి దుర్గేష్ భేటీ అయిన వారిలో పికాక్ టూర్ కంపెనీ సిఇఒ కన్నన్ శివనాథన్, రష్యాతో పాటు వివిధ దేశాలకు చెందిన అంతర్జాతీయ ట్రావెల్ ఎగ్జిబిటర్లు, మైనా ట్రావెల్ ఎండీ, మైస్ ఇన్వెస్టర్లు, 500 హోటల్స్ చైన్ యాజమాన్యం, సిగ్నేచర్ హాస్పిటాలిటీ గ్రూప్ సీఈవో రమేశ్ అరోరా, రాజస్థాన్ ఉప ముఖ్యమంత్రి తదితరులు ఉన్నారు. హై కమిషనర్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన డిన్నర్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ పర్యాటకాన్ని విశ్వవ్యాప్తం చేయడమే తమ లక్ష్యమని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో పిడుగులతో కూడిన వర్షాలు

**విజయవాడ, నవంబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి:** వాతావరణంలో నెలకొన్న పరిస్థితులతో ఏపీలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్‌జైన్ తెలిపారు. కోస్తా తీరానికి ఆనుకుని పశ్చిమమధ్య బంగాళా ఖాతంలో సముద్ర మట్టానికి సగటున 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని ఎండీ ప్రఖర్‌జైన్ వెల్లడించారు ఆవర్తనం ప్రభావంతో బుధవారం కోనసీమ, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, కడప, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వివరించారు. అలాగే మిగతా జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో ఎల్లుండిఅక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

# దొనకొండలో ప్రపంచస్థాయి కేన్సర్ సెంటర్

## దక్షిణ కొరియాకు చెందిన వరల్డ్ స్మార్ట్ సిటీస్ ఫోరం చైర్మన్ వెల్లడి

**విజయవాడ, నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం జిల్లా దొనకొండలో 25 ఎకరాల విస్తీర్ణంతో సుమారు రూ.4,260 కోట్ల (480 మిలియన్ డాలర్ల) వ్యయంతో 'చున్ జియాంగ్ ఉన్ చల్లా క్యాన్సర్ సెంటర్'ను నిర్మించనున్నట్లు దక్షిణ కొరియాకు చెందిన వరల్డ్ స్మార్ట్ సిటీస్ ఫోరం చైర్మన్ పీటర్ చున్ వెల్లడించారు. వరల్డ్ స్మార్ట్ సిటీస్ ఫోరం, చల్లా గ్రూప్, ఒమెక్సా బయాలజీస్, మేస్, ఐ హోల్డింగ్ సంస్థల భాగస్వామ్యంతో ఈ సెంటర్‌ను నిర్మించనున్నట్లు ఆయన ప్రకటించారు. విజయవాడలోని ఓ హోటల్‌లో సమావేశమైన ఆయా సంస్థల ప్రతినిధులు ప్రపంచస్థాయి క్యాన్సర్ సెంటర్ నిర్మాణానికి అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. అనంతరం విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పీటర్ చున్ మాట్లాడుతూ చున్ జియోంగ్ ఉన్ క్యాన్సర్ సెంటర్‌ను చెన్నైలో ప్రారంభించామన్నారు. స్మార్ట్ మెడికల్ సిటీ ప్రాజెక్టులో భాగంగా క్యాన్సర్ డయాగ్నసిస్, అంకాలజీ, క్యాన్సర్ చికిత్స, శస్త్రచికిత్సలు, 1500 పడకలతో ఇన్ పేషెంట్ వార్డు, నర్సింగ్ హాస్పటల్, మెడికల్ స్కూలు, హెలిపోర్ట్, హోటల్, నివాస సముదాయం, రెస్టారెంట్లు, బొటానికల్ గార్డెన్, పార్కు, క్యాన్సర్ మ్యూజియం, ఆరోగ్య సాంకేతిక కేంద్రం తదితరాలను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ ప్రాజెక్టుతో 4 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు.

'నేను ప్రకాశం జిల్లా వాసిని...నాకు జన్మ నిచ్చిన ప్రాంతంలో క్యాన్సర్ సెంటర్‌ను ఏర్పాటుచేయడం ఆనందంగా ఉంది. రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలన్న సిఎం చంద్రబాబు పిలుపుతో మరికొన్ని ప్రాజెక్టుల ఏర్పాటుకు సిద్దంగా ఉన్నాం' అని చల్లా గ్రూప్ చైర్మన్ చల్లా ప్రసాద్ చెప్పారు. ఒమెక్సా కో ఫౌండర్ డాక్టర్ రాజన్ గార్గ్ మాట్లాడుతూ పేదలకు మేలు చేసేలా అత్యాధునిక వైద్య సదుపాయాలతో క్యాన్సర్ సెంటర్‌ను నిర్మిస్తామని తెలిపారు. తాము సేవలను విస్తరించాలనే ఆలోచనలో ఉన్నప్పుడు చల్లా గ్రూప్ అధినేత చల్లా ప్రసాద్ సూచన మేరకు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్నట్లు తెలిపారు. అనుమతులు రాగానే నిర్మాణాన్ని ప్రారంభిస్తామన్నారు.

# గ్రామీణ రోడ్లకు 2000 కోట్లు

>> లకు దిశానిర్దేశం చేశారు. రహదారుల నాణ్యతలో రాజీపడబోమని పవన్ కల్యాణ్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో సమన్వయంతో ముందుకు సాగుతున్నాయి. ప్రతి నియోజకవర్గంలో రోడ్లు మెరుగుపడే విధంగా నిధులు సమకూరుస్తున్నాము. ఎక్కడా నాణ్యత విషయంలో రాజీపడవద్దు. రహదారుల నిర్మాణంలో నిబంధనలకు అనుగుణంగా, ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో పరిశీలించాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. రోడ్ల నిర్మాణం విషయంలో గత ప్రభుత్వం పూర్తి అలక్ష్యంతో వ్యవహరించింది. వివిధ మార్గాల్లో రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు వచ్చే వెసులుబాటు ఉన్నప్పటికీ, దానిని విస్మరించింది. కూటమి ప్రభుత్వం కేంద్ర సహకారంతో ఎప్పటికప్పుడు రాష్ట్రంలోని వివిధ అభివృద్ధి పనులకు నిధులు సాధిస్తోంది. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు. నిధులు పొందటంలో, వాటిని వినియోగించే ప్రక్రియలో సిఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు తగిన సూచనలు అందిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలని కృత నిశ్చయంతో ఉంది. ఇందులో అధికార యంత్రాంగం కీలక భూమిక పోషించాలన్నారు.

# జోగి బ్రదర్స్ కస్టడీకోసం ఎక్సైజ్ పోలీసుల పిటిషన్

**విజయవాడ, నవంబరు 4, ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో నిందితులు జోగి రమేష్, జోగి రాములను కస్టడీకి కావాలని కోరుతూ భవానీపురం ఎక్సైజ్ పోలీసులు పిటిషన్లు దాఖలు చేశారు. 10 రోజుల పాటు కస్టడీకి కావాలని కోరుతూ పిటిషన్‌లో పేర్కొన్నారు. నిందితుల నుంచి నకిలీ మద్యం తయారీ కుట్రపై కీలక విషయాలు రాబట్టాల్సి ఉందన్నారు. పిటిషన్లపై విజయవాడ ఎక్సైజ్ కోర్టు విచారణ జరిపింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించింది. తదుపరి విచారణను న్యాయస్థానం ఈనెల 4కి వాయిదా వేసింది. ఈ కేసులో ఏ18గా జోగి రమేష్, ఏ19గా జోగి రాములు ఉన్నారు. ప్రస్తుతం నిందితులు జోగి బ్రదర్స్ నెల్లూరు కేంద్రకారాగారంలో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. మరోవైపు నకిలీ మద్యం కేసులో నిందితులు జనార్ధనరావు, జగన్మోహన రావులను మరోసారి కస్టడీకి కోరుతూ ఎక్సైజ్ అధికారులు దాఖలు చేసిన పిటిషన్ పై న్యాయస్థానం విచారణ జరిపింది. 5 రోజులపాటు కస్టడీకి కావాలని ఎక్సైజ్ అధికారులు కోరారు. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 6వ తేదీకి వాయిదా వేసింది. నకిలీ మద్యం కేసులో తిరుమలశెట్టి శ్రీనివాసరావు కస్టడీ ముగిసింది. శ్రీనివాసరావును ఎక్సైజ్ అధికారులు ఐదు రోజులపాటువిచారించారు. కస్టడీముగియడంతో నెల్లూరు జైలుకు శ్రీనివాసరావును తరలించారు. ఇప్పటికే జోగి రమేష్, జోగి రామునుసైతం నెల్లూరు జైలుకు తరలించారు. జోగిరమేష్, ఆయన సోదరుడు రాముకు ఈనెల 13 వరకు రిమాండ్ విధించిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకూ నకిలీ మద్యం కేసులో నిందితుల సంఖ్య 23 కి చేరింది. నకిలీ మద్యం కేసులో ఏ18గా జోగి రమేష్, ఏ19గా జోగి రాము, ఏ20గా మనోజ్ కొఠారి, ఏ21గా సుదర్శన్, ఏ22గా సింధిల్, ఏ 23గా ప్రసాద్ ఉన్నారు.

# మద్యం కుంభకోణంలో ఎ-49గా అనిల్ చోఖ్రా

**విజయవాడ, నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ హయాంలో జరిగిన రూ.వేల కోట్ల మద్యం కుంభకోణం కేసు నిందితుల జాబితాలో మరొకరు చేరారు. ముడుపుల సొమ్ము రూటింగ్, మనీ లాండరింగ్ కోసం పెద్ద ఎత్తున డొల్ల కంపెనీలు ఏర్పాటు చేసిన ముంబయి వాసి అనిల్ చోఖ్రాను 49వ నిందితుడిగా చేరుస్తూ సిట్ అధికారులు తాజాగా విజయవాడ ఏసిబి కోర్టులో మెమో దాఖలు చేశారు. గత ప్రభుత్వంలో అత్యధికంగా మద్యం సరఫరా ఆర్డర్లు దక్కించుకున్న అదాన్ డిస్టిలరీస్, ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్, లీలా డిస్టలరీస్ సంస్థలు నాటి ప్రభుత్వ పెద్దలకు ముడుపులుగా చెల్లించాల్సిన మొత్తాన్ని ఓల్విక్ మల్టీ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్(ఉ11), క్రిపాటి ఎంటర్ ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్(ఎ 12), నైన్న మల్టీ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్(ఎ13), ట్రిఫెర్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్(ఉ14), వికోస్ ఎంటర్‌ప్రైజెస్ (ఎ15) తదితర డొల్ల కంపెనీల ఖాతాల్లో జమ చేసేవి. అక్కడి నుంచి మరికొన్ని కంపెనీల ద్వారా రెండు మూడు అంచెల్లో రూటింగ్ జరిగి, చివరిగా ముడుపుల సొమ్ము నగదు రూపంలో వైకాపా ముఠాకు, అంతిమ లబ్దిదారుకు చేరేది.

ఈ అక్రమ దందా కోసం పైన పేర్కొన్న డొల్ల కంపెనీలన్నీ అనిల్ చోఖ్రాయే ఏర్పాటు చేసినట్లు సిట్ గుర్తించింది. రికార్డుల్లో పేర్కొన్న చిరునామాల్లో అలాంటి కంపెనీలేవీ లేవని తేల్చింది. ఈ నేపథ్యంలో మరింత సమాచారం రాబట్టేందుకు మూడు రోజులుగా సిట్ బృందాలు ముంబయిలో సోదాలు చేస్తున్నారు. అనిల్ చోఖ్రాను ప్రశ్నిస్తున్నాయి.

మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద అనిల్ చోప్రాపై అనేక కేసులున్నాయి. గతంలో ఆయన్ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) అరెస్ట్ చేసింది. ముంబయి విడిచిపెట్టి వెళ్ళకూడదనే షరతుతో తర్వాత బెయిల్ లభించింది.

## వారం - వర్జ్యం

05-11-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
○ పౌర్ణమి సా.6.48
అశ్విని ఉ.9.39, స్వాతి కార్తె
వర్జ్యం : సా.6.01-7.25
దు.ఉ.11.29-12.15
శుభసమయం:.6.15-6.50, సా.4.30-5.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. నూతన ప్రయత్నాలు లాభిస్తాయి. సంఘంలో ప్రత్యేక గౌరవం లభిస్తుంది.

**వృషభం:** దూర ప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. నూతన వ్యాపారాలు పురోభివృద్ధి ఉంటాయి.

**మిథునం:** ఉద్యోగాలలో మంచి మార్పులు ఉంటాయి. ఆర్థిక పరిస్థితి అనుకూలం. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కర్కాటకం :** మీ మాట తీరు కొంత కటువుగా, ఎదుటి వారిని నొప్పించే విధంగా ఉంటుంది. జాగ్రత్త అవసరం.

**సింహం:** కుటుంబ సమస్యలు కొంత వరకు తీరుతాయి. వాహన యోగం. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**కన్య :** ఓర్పు, నేర్పుతో ముందుకు సాగుతారు. వృత్తి వ్యాపారాలలో లాభాలు పొందుతారు. నూతన కాంట్రాక్టులు లభిస్తాయి.

**తుల :** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. వస్త్రాల కొనుగోలు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా వుంటుంది.

**వృశ్చికం:** చిన్ననాటి మిత్రు సహాయ సహకారాలతో నూతన కార్యక్రమానికి శ్రీకారం చుడతారు. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

**ధనుస్సు:** మాట మీద నిలకడ లేని మనుషుల వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. జాగ్రత్తలు అవసరం. ఉద్యోగులకు బదిలీల సూచన.

**మకరం:** వ్యవహారాలలో తొందరపాటు వద్దు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం. నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు.

**కుంభం:** మీ ఆలోచనా విధానం మంచి మార్పు వస్తుంది. స్వల్ప ధనలాభం. సాంకేతిక విద్యావకాశాలు లభిస్తాయి.

**మీనం :** దూరపు బంధువుల నుండి వచ్చిన వార్త ఆనందం కలుగుతుంది. భూ వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలి

>> వైయస్ జగన్ ప్రకటించారు. మొంథా తుపాన్ వల్ల నష్టపోయిన పంటలు పరిశీలించడంతో పాటు, రైతులను పరామర్శించేందుకు వైయస్ జగన్ కృష్ణా జిల్లా పెనమలూరు, పెడన, పామర్రు, మచిలీపట్నం నియోజకవర్గాలలో పర్యటించారు. తాడేపల్లి నుంచి బయలుదేరిన ఆయనకు అడుగడుగునా జనం నీరాజనం పలికారు. మరోవైపు ప్రతిచోటా పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినా రోప్‌పార్టీలు, బారికేడ్లు ఛేదించుకుని జనం, అభిమానులు తరలిరాగా, రైతులు తమ గోడు చెప్పుకున్నారు. మొంథా తుఫాన్ ఏపిలో విధ్వంసమే సృష్టించింది. మంగళవారం కృష్ణా జిల్లాలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తుఫాన్ బాధిత రైతులను కలిశారు. పంట నష్టంపై ఆరా తీశారు. ప్రభుత్వం నుంచి ఏ మేరకు సాయం అందిందని ఆయన అడిగి తెలుసుకున్నారు. రైతుల్ని ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతు పరిస్థితి తెలుసుకోవాలంటే గ్రౌండ్ లోకి తిరిగి చూస్తే అర్థం అవుతుంది. ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా, నిర్దయగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. గోదావరి జిల్లాల నుంచి కర్నూల్ వరకు తుఫాను ఎఫెక్ట్ ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. గతంలో ఎప్పుడూ ఊహించని విధంగా పంట పొలాలు మొత్తం నీట మునిగాయి. తీవ్ర గాలులకు పంటలు దెబ్బతిన్నాయి. రైతుల ఆరుగాలంకష్టం కోల్పోయారు. పత్తి, మొక్క జొన్న, బత్తాయి పంటలు నాలుగు లక్షల ఎకరాల్లో మునిగాయి. 18 నెలల చంద్రబాబు ప్రభుత్వంలో 16 సార్లు ప్రకృతి విపత్తులు సంభవించాయి. 18 నెలలుగా ఒక్క రైతుకైనా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారా..? ఇన్సూరెన్స్ డబ్బులు, పెట్టుబడి సాయం అందిందా..? అనినిలదీశారు ప్రభుత్వాన్ని నిలదీశారు. పూర్తిగా ఈ ప్రభుత్వం రైతుల వెన్ను విరిచిందని ఆయన విమర్శించారు. చివరికి రైతులకు ఉచిత పంటల బీమా కూడా లేకుండా పోయింది. ఒక్కొక్క రైతు వేల రూపాయల నుంచి లక్షల్లో నష్టపోయారు. ఎరువులు కూడా బ్లాకులో కొనుక్కోవాల్సి వచ్చింది. ఇంత దారుణ పరిస్థితులు గతంలో ఎప్పుడూ లేవు. ఇన్ని కష్టాలతో పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. ప్రతీ అడుగులో కూడా రైతు నష్టపోతున్నారనన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు అండగా నిలబడ్డాం. ఒక్క రైతు కూడా భయపడలేదు.. మా ప్రభుత్వం అందరికీ భరోసా ఉంది. అన్న ఉన్నాడన్న ధైర్యంతో ఉండేవారు. డబ్బులు వస్తే తర్వాత సీజన్ పెట్టుబడి పెట్టడానికి డబ్బులు అందేవి.. ఏ రైతు కూడా ఈ ప్రభుత్వంలో సంతోషంగా లేరు. ఆర్బీకేల పరిధిలో సచివాలయంతో అనుసంధానమై ఈ క్రాప్ బుకింగ్ నమోదయ్యేది. రైతుకు ఎప్పుడు ఏ పంటకు ఇబ్బంది జరిగినా నష్టపరిహారం అందేది.. ప్రభుత్వం రైతులకోసం ఉంటుంది అనే భరోసా లభించేది. ఎక్కడ పంట రేట్లు తగ్గినా ప్రభుత్వం స్పందించేది.. మార్క్ ఫెడ్ ద్వారా మార్కెట్ లో కాంపిటీషన్ క్రియేట్ చేసి పంటలకు గిట్టుబాటు ధరలు ఇచ్చేవాళ్లం. సీఎం యాప్ సాయంతో గతంలో అన్నీ అందుబాటులో ఉండేవి.. 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశామని జగన్ గుర్తు చేశారు. ఈరోజు ఈ రైతు ఒకే విషయం చెప్పాడు. ఎక్కడా, ఏ రైతు వద్దకు, ఏ పొలం వద్దకు ఎవరూ ఎన్యుమరేషన్ కోసం రాలేదని అన్నారు.

# అపూర్వ ఆదరణ

>> అతిథి అధ్యాపకుడిగా పనిచేస్తున్న తనను వైఎస్సార్సీ హయాంలో విధుల నుంచి తొలగించారని, తిరిగి తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన ఉలిద్ర రవి మంత్రి నారా లోకేష్‌ను కలిసి విన్నవించారు. పరిశీలించి తగిన న్యాయం చేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలోని పారామెడికల్ విభాగంలో ఖాళీగా ఉన్న హెల్త్ అసిస్టెంట్ మేల్ పోస్టుల భర్తీకి తగిన చర్యలు తీసుకోవాలని అన్ ఎంప్లాయిస్ పారా మెడికల్ హెల్త్ అసిస్టెంట్(మేల్) అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తిచేశారు. టీడీపీ పాలనలో ఎంపీహెచ్ ఏ మేల్ పోస్టులను భర్తీ చేశారు. గత కొన్నేళ్లుగా హెల్త్ అసిస్టెంట్ మేల్ పోస్టులకు సంబంధించి ఎలాంటి నోటిఫికేషన్లు ఇవ్వడం లేదని మంత్రిదృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. ప్రకాశం జిల్లా అటవీ ప్రాంతంలోని గిరిజన చెంచు, ఆదివాసి గూడెంల్లో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నూతన పాఠశాలల మంజూరుకు తగిన చర్యలు తీసుకోవాలని నల్లమల గిరిజన చెంచు సంక్షేమ సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

05-11Pg3exHMNWJQEKR.qxd:05-11Pg3exHMNWJQEKR.qxd 1/1/02 6:19 AM Page 1



# తిరుపతి జిల్లాకు కుంకీ ఏనుగులు అవసరం లేదు

**- డిఎఫ్ఓ సాయిబాబా**

**తిరుపతి,నవంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లాలో అటవీప్రాంతంలో ఉన్న పరిస్థితుల్లో కుంకీ ఏనుగులు అవసరం లేదని తిరుపతి డిఎఫ్ఓ సాయిబాబా తెలిపారు. చిత్తూరు జిల్లాకే ఎక్కువ అవసరం ఉంటుందన్నారు. అలిపిరి నడకమార్గంలో చిరుతపులుల సంచారంతో భక్తులకు ఇబ్బందులు లేకుండా లైటింగ్‌ను పెంచుతున్నట్లుచెప్పారు. మంగళవారం ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. అలిపిరిలో 10, యూనివర్సిటీలో ఐదుమంది సిబ్బందిని నియమించి చిరుతల కదలికలను ట్రేస్ చేస్తున్నామన్నారు. వ్యర్థాలదగ్గర కుక్కలు, ఎలుకలు తిరుగుతున్నాయని, వాటిని తినడానికి చిరుతలు వస్తున్నాయని తెలిపారు. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే చిరుతల సంచారం ఉండదని డిఎఫ్ఓ కీలక వ్యాఖ్యలు చేశారు.



# శ్రీవారి ఆశీస్సులతో సకలం సుభిక్షం

**- మాజీ ఎస్ఇసి రమేశ్‌కుమార్**

**తిరుమల,నవంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనంతో, స్వామివారి ఆశీస్సులందుకోవడం ఆనందంగా ఉందని మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ తెలిపారు. కార్తీక మాసంలో మంగళవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి ఆయన ఆలయం వద్దకు విచ్చేశారు. ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఆలయంలోపలకు చేరుకుని తొలుత ధ్వజ స్తంభానికి నమస్కరించారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కెసిఆర్ సిఎం కావాలని కోరుకున్నా

**- బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి**

**తిరుమల,నవంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణరాష్ట్రంలో ఉన్న పరిస్థితుల్లో మళ్ళీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారిని వేడుకున్నానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శ్రీవారి ఆశీస్సులతో అన్ని కార్యాలు సజావుగా జరుగుతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ కెసిఆర్ సిఎం కావాలని ఆయన ఆకాంక్షించారు. మంగళవారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆయన ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# వైఎస్సార్సీ అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్ పర్యటనలో అపశ్రుతి

**విజయవాడ,నవంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీఅధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కృష్ణా జిల్లాలో పర్యటిస్తున్నారు. పెనమలూరు నియోజకవర్గంలోని మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాలలో జగన్ పర్యటన చేపట్టారు. ఈ పర్యటనలో అపశ్రుతి చోటుచేసుకుంది. వైఎస్ జగన్ కాన్వాయిలో ప్రమాదం జరిగింది. ఉయ్యూరు మండలం గండిగుంట వద్ద జగన్ కాన్వాయ్ వాహనాలు ఒక దానికొకటి పరస్పరం ఢీకొన్నాయి. ఈ ఘటనలో పలువురికి గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదం కారణంగా రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాల రాకపోకలు నిలిచిపోవటంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

# కొల్లేరు సరస్సు అభివృద్ధి కోసం అథారిటీ ఏర్పాటు

**విజయవాడ ,నవంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** కొల్లేరు వన్యప్రాణి సంరక్షణా ప్రాంతం, రామ్సార్ స్థలంగా గుర్తింపు పొందిన సరస్సును సుస్థిరంగా అభివృద్ధి చేయడం, జీవ వైవిధ్యాన్ని కాపాడడం కోసం అథారిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కొల్లేరు సరస్సు పరిరక్షణ, అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళిక రూపొందించడం అథారిటీ కీలక లక్ష్యంగా ఉంది. పర్యావరణ కాలుష్యం నియంత్రణ, నీటి నాణ్యత మెరుగుదల. చేపల వైవిధ్యం రక్షణ, సుస్థిర మత్స్యాభివృద్ధి. పర్యాటక అభివృద్ధి ద్వారా స్థానిక ప్రజలకు ఆదాయ అవకాశాలు. జీవ వైవిధ్యం సంరక్షణ, ఆక్రమించే జాతుల నియంత్రణ. సిల్టేషన్ నియంత్రణ, నీటి ప్రవాహ వ్యవస్థ పునరుద్ధరణ. ప్రతి మూడు నెలలకోసారి సమావేశం జరిపి పురోగతి సమీక్ష చేస్తారు...అథారిటీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షుడుగా ఉంటారు. ఉపాధ్యక్షులుగా పర్యావరణ, అరణ్య, విజ్ఞాన సాంకేతిక శాఖ ప్రధాన కార్యదర్శి,రెవెన్యూ, ఫిషరీస్, వ్యవసాయం, పంచాయతీ రాజ్, వాటర్ రిసోర్సెస్, టూరిజం, పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి, జిల్లా కలెక్టర్లు (ఏలూరు, భీమవరం, మచిలీపట్నం), బయోడైవర్సిటీ బోర్డు, విల్ డ్రెహ్ సభ్యులుగా ఉంటారు.



సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి

# రూ.113కోట్లతో గిరిజన వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పన

**మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**

వ్యాప్తంగా ఉన్న 9ఐటిడిఏ లోనున్న 757గిరిజన పాఠశాలల్లో మౌలికవసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం రూ.113 కోట్లను మంజూరు చేసినట్లు రాష్ట్రమహిళా అభివృద్ధి,శిశు సంక్షేమం,గిరిజన సంక్షేమ శాఖమంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు.ఇందులో రూ.83కోట్లను గిరిజన ఆశ్రమ పాఠశాలకు మరియు రూ.30కోట్లు గురుకుల పాఠశాలలకు ఇవ్వడం జరిగిందన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వేంటనే గిరిజన పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకై గత ఏడాది రూ.155కోట్లను వెచ్చించడం జరిగిందన్నారు.ఈ ఏడాది కూడా మరిన్ని మౌలిక వసతులను కల్పించాలనే లక్ష్యంతో రూ.113కోట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలో 757గిరిజన పాఠశాలలు ఉన్నాయని,వీటిలో 199గురు కులాలు, 558ఆశ్రమ పాఠవాలలు ఉన్నట్లు ఆమె తెలిపారు.వీటన్నింటిలో ఆర్ఓ ప్లాంట్లు,వాష్ రూమ్‌లు,ఇతర సదుపాయాలను కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు. వీటన్నింటినీ టాయిలెట్ల నిర్మాణానికి ఇప్పటికే 2,012టాయిలెట్లను స్వచ్ఛాంధ్రా కార్పొరేషన్ ద్వారా మంజూరు చేయడం జరిగిందని,వీటి నిర్మాణ పనులు ప్రగతిలో ఉన్నట్లు తెలిపారు.అదేవిధంగా ముఖ్యమంత్రి ఆదేశించినట్లుగా విద్యార్థులు వారి తల్లిదండ్రులతో మాట్లాడుకునే వీలుగా అన్ని వసతి గృహాల్లో ప్రిపెయిడ్ ఫోన్లు,కాయిన్ ఫోన్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. డిఎస్సీ ద్వారా 16వేల పోస్టులకు పైబడి ప్రభుత్వం భర్తీ చేయడం వల్ల అన్ని గిరిజన పాఠశాలల్లో ఉపాధ్యాయులు నిండుగా ఉన్నారని,ఇప్పటికే ఉన్న 1100మంది కాంట్రాక్టు ఉపాధ్యాయులు ఎవరి్ని తొలగించకుండా వారి సేవలను కూడా వినియోగించుకోవడం జరుగుతుందని తెలిపారు.150మంది మెరిటోరియస్ విద్యార్థులను గుర్తించి వారికి ఐఐటి,ఎన్ఐటి,నీట్ పోటీ పరీక్షల కోచింగ్‌ను పార్వతీపురం, సీతంపేటలలో అందజేయడం జరుగుతుందని, మరో కేంద్రాన్ని త్వరలోనే విశాఖపట్నంలో ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5వేల మిని అంగన్ వాడీలను మెయిన్ అంగన్ వాడీలుగా మార్చి ప్రతి కేంద్రానికి ఒక టీచర్‌ను,ఆయాను నియమించడం జరిగిందన్నారు. సాక్షం అంగన్ వాడీల్లో దృశ్యశ్రవణ విధానం ద్వారా విద్యాబోధన చేసేందుకు అవసరమైన టివి,ఫర్నిచర్‌ను కొనుగోలు చేసే నిమిత్తం ఒక్కొక్క సాక్షం అంగన్‌వాడీకి రూ.1.లక్ష చొప్పున మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హాయాంలో ఎటువంటి ట్రైకార్ రుణాలను మంజూరు చేయడం జరగలేదని, అయితే గిరిజనుల జీవనోపాధిని మెరుగుపర్చేందుకు తమ ప్రభుత్వం రూ.24కోట్లతో గోకులాలను మంజూరు చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా ట్రైకార్ రుణాలను కూడా అందజేయాలనే లక్ష్యంతో రూ.20కోట్లను కేటాయించడం జరిగిందని ఆమె తెలిపారు.ఉపాధి హామీ పథకం కింద 150రోజులపాటు పనిదినాలను గిరిజనులకు కల్పించడం జరుగుతుందన్నారు.శ్రీశైలం అటవీ ప్రాంతంలో 42గ్రామాలకు తాగునీటి సౌకర్యాన్ని కల్పించే ప్రాజెక్టును చేపట్టడం జరిగిందన్నారు.ఆయా ప్రాంతాల్లో ఉన్న చెంచులు,యానాదులకు ఆధార్‌కార్డులు,రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని,తద్వారా వారికి గృహాలు,తాగునీటి సౌకర్యాలు, అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటు చేసే చర్యలను చేపట్టడం జరిగిందన్నారు.పోడు వ్యవసాయం చేసుకునే గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ క్రింద భూపట్టాలను త్వరలో అందజేసే చర్యలను చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. సికిల్సెల్ ఏనిమియాతో బాధపడే గిరిజన మహిళలకు ఐరన్,క్యాల్షియమ్ ఔషధాలను అందజేయడం జరుగుతుందని,వీరికి ప్రత్యేక చికిత్స అందజేసేందుకు విశాఖపట్నం కెజిహెచ్‌లో ఒక ప్రత్యేక కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు.

# 5 వేల హెక్టార్లలో బీచ్‌శాండ్ లీజులకు ప్రయత్నాలు!

**- కేంద్ర గనుల శాఖకు ఎపిఎండిసి లేఖ**

**- బాక్సైట్ సేకరించిన భూములు బీచ్‌లాండ్‌కు వినియోగం**

**విజయవాడ, నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** అణుధార్మికతతో కూడిన అరుదైన ఖనిజాలు ఉండే బీచ్‌శాండ్ తవ్వకాల కోసం మరో 5 వేల హెక్టార్లలో లీజులు పొందేందుకు ఎపి ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ) ప్రయత్నాలు చేస్తోంది. శ్రీకాకుళం జిల్లా పరిధిలో మూడు లీజుల కింద 5వేల హెక్టార్లు కేటాయించారంటూ కేంద్ర గనుల శాఖ తాజాగా లేఖ రాసింది. గతంలో శ్రీకాకుళం జిల్లా గార మండలంలోని రెండు లీజులు, విశాఖప్టనం జిల్లా భీమిలి పరిధిలోని ఒక లీజు కలిపి మొత్తం మూడు లీజుల్లో వెయ్యి హెక్టార్ల బీచ్‌శాండ్ నిల్వలను ఎపిఎండిసికి కేంద్రం రిజర్వ్ చేసింది. అయితే రాష్ట్రమంతా కలిపి 16,604 హెకా ్టర్లలో బీచ్‌శాండ్ డిపాజిట్లు ఉన్నాయి. వీటిని 16 లీజులుగా దశల వారీగా ఇస్తామని గతంలో కేంద్రం తెలిపింది. తొలుత తీసుకున్న లీజుల్లో కార్యకలాపాలు ఆరంభిస్తే, మిగిలినవి కేటాయిస్తామని పేర్కొంది. దీంతో ఇప్పటికే తీసుకున్న వెయ్యి హెక్టార్ల మేర మూడు లీజుల్లో ప్రాజెక్ట్ చేపట్టే ప్రక్రియ మొదలైంది. దీంతో మరో 5 వేల హెక్టార్లు కేటాయించాలని కేంద్రాన్ని ఎపిఎండిసి కోరింది. బీచ్‌శాండ్ లీజుల్లో కొన్నిచోట్ల అటవీ ప్రాంతం ఉంది. ఆ భూములు సేకరించాలంటే ప్రత్యామ్నాయంగా అటవీ శాఖకు భూములు ఇవ్వాల్సి ఉంటుంది. అయితే గతంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా లోని ఏజెన్సీ ప్రాంతంలో బాక్సైట్ తవ్వకాల కోసం ఆ లీజులను ఎపిఎండిసికి కేటాయించారు. ఆ సమయంలో అక్కడి అటవీ భూములను ప్రత్యామ్నాయ భూములు ఇచ్చేందుకు... ఉమ్మడి కడప జిల్లాలోని జమ్మలమడుగు, మైదుకూరు ప్రాంతాల్లోని 1212 హెక్టార్లు ఎపిఎండిసి సేకరించింది. బాక్సైట్ ప్రాజెక్ట్ లేనందున వాటి కోసం సేకరించిన 1212 హెక్టార్ల భూములను బీచ్‌శాండ్ లీజుల్లోని అటవీ భూములకు ప్రత్యామ్నాయంగా ఇవ్వాలని భావిస్తున్నారు. ఇందుకు అనుమతివ్వాలంటూ కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రిత్వ శాఖకు ఎపిఎండిసి లేఖ రాసింది. ఎపిలోని బీచ్‌శాండ్‌లో ఇల్మెనైట్ నిల్వలున్నాయి. వీటితో పాటు రూటైల్, గార్నెట్, సిల్లిమినైట్, జిర్కాన్, మోనజైట్ ఖనిజాలున్నాయి. ఈ లీజుల్లో తవ్వే ఖనిజాలను సెరేషన్ ప్లాంట్ ద్వారా వేరుచేస్తారు. తర్వాత వాల్యూ ఎడిషన్ ప్లాంట్ ద్వారా వాటిని మరింత విలువైన ఖనిజాలుగా మారుస్తారు. ఇప్పటికే వెయ్యి హెక్టార్లలో బీచ్‌శాండ్ లీజుల్లో ప్రాజెక్ట్ అభివృద్ధి, నిర్వహణ కాంట్రాక్టును అదానీకి చెందిన అల్లూవియల్ హెవీ మినరల్స్ దక్కించుకుంది. 2029-30 నాటికి ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తుందని అంచనా వేస్తున్నారు. అప్పటి నుంచి ఎపిఎండిసికి ఏటా రూ.120 కోట్ల రాబడి రానుందని భావిస్తున్నారు.

# సీతమ్స్ కళాశాలలో మరో విద్యార్థి ఆత్మహత్య

**- ప్రేమ అంగీకరించలేదని కాలేజీ పై నుండి దూకి మృతి**

**చిత్తూరు, నవంబర్ 4 ప్రభాతవార్త:** చిత్తూరు మురకంబట్టు సీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మరో విద్యార్థి మంగళవారం కళాశాలపై నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. వారం రోజుల్లో చిత్తూరు సీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇది రెండవ సంఘటన. మూడు రోజుల క్రితం బిటెక్ 3వ సంవత్సరం విద్యార్థిని నందిని కళాశాల 3వ అంతస్తు నుండి కిందికి దూకి ఆత్మహత్యాయత్నంకు పాల్పడింది. ఈమె ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఈ ఘటన మరువకముందే సీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో రుద్రమూర్తి(17) ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం విద్యనభ్యసిస్తున్నాడు. ఈ క్రమంలో కళాశాలలో తమ క్లాసు అమ్మాయిని రుద్రమూర్తి గాఢంగా ప్రేమించినట్లు తెలిసింది. అయితే ఆ అమ్మాయి రుద్రమూర్తి ప్రేమను అంగీకరించకుండా తాము స్నేహంగా వుందామని, ప్రేమ, పెళ్ళి వద్దని పలుమార్లు చెప్పింది. అయినప్పటికీ రుద్రమూర్తి పట్టువదలని విక్రమార్కుడిలా ఆమెను ప్రేమలో దింపడానికి ప్రయత్నాలు చేస్తునే వున్నాడు. ఈ క్రమంలో సోమవారం సైతం రుద్రమూర్తి తమను ప్రేమించాలని ఆమెను కళాశాలలో కోరినట్లు తెలిసింది. ఆమె యధావిధిగా స్నేహంగా వుందాం! ప్రేమ, పెళ్ళి వద్దని హితబోధ చేసింది. ఈ క్రమంలో మంగళవారం ఇద్దరు పరీక్షకు హాజరయ్యారు. అమ్మాయి పరీక్ష రాసి వెళ్ళిపోగా, రుద్రమూర్తి మాత్రం పరీక్ష రాసిన అనంతరం తమ ప్రేమను తన ప్రేయసి నిరాకరించిందని భావించి కళాశాల 2వ అంతస్తుపై నుండి కిందికి దూకాడు. కళాశాల పై నుండి కిందికి దూకడంతో రుద్రమూర్తికి తీవ్రంగా గాయాలు అయ్యాయి. తీవ్రంగా గాయపడిన రుద్రమూర్తిని చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రుద్రమూర్తి మృతి చెందాడు. రుద్రమూర్తి చిత్తూరు మురుగానిపల్లికి చెందిన వాడు. ఈ మేరకు చిత్తూరు తాలుకా సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నిత్యబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వాస్పత్రిలో దౌర్జన్యంపై కేసు నమోదు

**- ఎ1గా జోగి రమేష్ భార్య శకుంతల, ఎ2, ఎ3గా కుమారులు**

**విజయవాడ, నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలీసులను దౌర్జన్యంగా తోసేసి విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో అద్దాలు పగులగొట్టిన ఘటనపై వైకాపా నేత జోగి రమేష్ భార్య, ఇద్దరు కుమారులు, మరికొందరిపై మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు. నకిలీ మద్యం కేసులో అరెస్టయిన జోగి రమేష్, రాములను న్యాయస్థానంలో హాజరుపరిచే ముందు పోలీసులు ఆదివారం రాత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా వైకాపా శ్రేణులు వీరంగం సృష్టించాయి. లోపలకు చొచ్చుకురాకుండా నిలువరిస్తున్నా ఆగకుండా ఆ పార్టీ అనుచరులు పోలీసులపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. ఆస్పత్రిలోని ఎమర్జెన్సీ వార్డు ప్రవేశ ద్వారం అద్దాలు పగులగొట్టారు. అక్కడే విధుల్లో ఉన్న మాచవరం ఎస్ఐ శంకరరావు వారిని అడ్డుకునే ప్రయత్నం చేయగా అతనిపై దౌర్జన్యం చేశారు. వీరిలో జోగి రమేష్ భార్య శకుంతల, కుమారులు రాజీవ్, రోహిత్ కూడా ఉన్నారు. ఈ ఘటనకు సంబంధించి బీఎన్ఎస్‌లోని 189(2), 324(3), రెడ్‌విత్ 190,3 పీడీపీపీఏలోని సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు. ఎ1గా జోగి రమేష్ భార్య శకుంతల, ఏ2గా పెద్ద కుమారుడు రాజీవ్, ఏ3గా చిన్న కుమారుడు రోహిత్‌లతో పాటు మరికొందరిని నిందితులుగా చేర్చారు.

ఘటన జరిగిన సమయంలో తీసిన వీడియోలను పోలీసులు పరిశీలిస్తున్నారు. మరో 10 నుంచి 15 మందిని నిందితులుగా చేర్చే అవకాశం ఉంది.

# రూ.50 కోట్లు దాటిన బ్రాహ్మణ కో-ఆపరేటివ్ సొసైటీ డిపాజిట్లు

**విజయవాడ, నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి బ్రాహ్మణ సంక్షేమ సంస్థకు అనుబంధంగా ఉన్న బ్రాహ్మణ కో-ఆపరేటివ్ సొసైటీ తొలిసారిగా డిపాజిట్ల సేకరణలో రూ.50 కోట్ల మైలురాయిని దాటింది. గత నెలాఖరుతో సొసైటీ డిపాజిట్లు రూ.50.99 కోట్లకు చేరాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత నుంచి ఇప్పటి వరకు బ్రాహ్మణులకు వివిధ అవసరాల కోసం రూ.81.95 కోట్లను రుణాలుగా మంజూరు చేసింది. 2016లో సిఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభమైన ఈ సొసైటీలో ప్రస్తుతం 79,625 సభ్యులు ఉండగా, 17 శాఖలతో నడుస్తోంది. ప్రాథమిక సహకార సంఘాల్లో అత్యధిక సభ్యత్వం గల సంఘంగా గుర్తింపు తెచ్చుకుంది.

వచ్చే ఏడాది మార్చి నెలాఖరు నాటికి లక్ష మందికి సభ్యత్వం, రూ.100 కోట్ల రుణాల పంపిణీని లక్ష్యంగా పెట్టుకున్నట్లు బ్రాహ్మణ సంక్షేమ సంస్థ చైర్మన్ కె.బుచ్చిరాంప్రసాద్ తెలిపారు. రాష్ట్రంలోని బ్రాహ్మణులంతా ఈ సొసైటీలో సభ్యత్వం తీసుకోవాలని వారి ఆర్థిక అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు వర్షాలు

**విజయవాడ,నవంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రెండు రోజుల పాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఈ మేరకు మంగళవారం ఆ సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే సమయాల్లో చెట్ల కింద నిలబడరాదని ఆ సంస్థ సూచించింది.

# అమరావతిలో రూ.150 కోట్లతో సెంట్రల్ లైబ్రరీ

# 10మున్సిపాలిటీల్లో రూ.1004 కోట్లతో నీటిసరఫరా ప్రాజెక్టులు

**రాజంపేట, నవంబరు 4 ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని అమరావతిలో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లతో పెద్ద ఎత్తున సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటుకు నిర్ణయించింది. ఈ పనులు చేపట్టేందుకు దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన ఆర్కిటెక్చర్ కన్సల్టెన్సీ ఏజెంట్లను టెండర్ల ద్వారా ఆహ్వానించింది. రెండు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో సెంట్రల్ లైబ్రరీని నిర్మించాలని టెండర్లలో పేర్కొంది. ఈ మేరకు ఆర్ఎఫ్‌పిని రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాల సంస్థ టెండర్లను పిలిచింది. అలాగే పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (యుఐడిఎఫ్) కింద రాష్ట్రంలో పది మున్సిపాలిటీల్లో నీటి సరఫరా పథకాలు, రెండు మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు రూ.1004.87 కోట్ల అంచనాతో రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం టెండర్లను పిలిచింది. రాష్ట్రంలోని జగ్గయ్యపేట, గుంటూరు, మాచర్ల పిడుగురాళ్లలో రూ.401.70 కోట్ల వ్యయంతో నీటి సరఫరా చేసేందుకు స్థానిక నీటి వల్ల ద్వారా ప్రాజెక్టులను చేపట్టనున్నారు. అలాగే నెల్లూరు, సూళ్లూరుపేటలో పారిశుద్ధ్యం ప్రాజెక్టులు చేపట్టనున్నారు. అదేవిధంగా పుత్తూరు,

గూడూరు, కావలి, కందుకూరు మున్సిపాలిటీలో నీటి సరఫరాకు రూ.603.17 కోట్ల వ్యయంతో చేపట్టనున్నారు. దీనికి సంబంధించి పబ్లిక్ హెల్త్ అధికారులు టెండర్లు ఆహ్వానించారు.

# తిరుమల సమాచారం

## గోవుల సంరక్షణ పై మరింత బాధ్యత

**- టిటిడి ఇఒ సింఘాల్ పరిశీలన**



**తిరుమల,నవంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడిలో గోసంరక్షణకు ప్రత్యేక స్థానం కల్పిస్తున్నారు. టిటిడి ఆధ్వర్యంలో తిరుపతిలోని ఎస్వీ గోసంరక్షశాల, తిరుమలలో గోశాల నిర్వహిస్తున్నారు. ఇక్కడ స్వదేశీ గోజాతులకు చెందిన ఆవులు ఉన్నాయి. వీటి ఆరోగ్యం, సంరక్షణపై గతంలో వెల్లువెత్తిన ఆరోపణలతో టిటిడి పాలనపై అనుభవం, అధికారులతో సమన్వయం చేసుకునే తత్వం కలిగిన ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ మంగళవారం ఉదయం ఉన్నఫళంగా తిరుపతిలోని ఎస్వీ గోశాలను పరిశీలించారు. గోశాలకు ఇన్‌ఛార్జిగా డిఎఫ్ఓ ఫణికుమార్‌నాయుడు వ్యవహరిస్తున్నారు. ఆయనకు రైతాంగం, గోమాతల సంరక్షణపై అవగాహన ఉంది. ఈ నేపథ్యంలో గోవుల ఆరోగ్యసంరక్షణ, నాణ్యమైన దాణా, ఏ సమయంలో ఎలాంటి ఆహారం అందించాలనే అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. గోశాలలో సిబ్బందితో మమేకమై వారితో కలసి ఫణికుమార్‌నాయుడు గోమాతలకు సేవలందిస్తున్నారు. మంగళవారం ఇఒ సింఘాల్ పరిశీలనలో గోవుల నిర్వహణ, గోవులకు అందుతున్న దాణా, వసతి, వైద్యం, తాగునీరు, పరిశుభ్రత అంశాలపై తనిఖీ చేశారు. దాదాపు 500 గోవులకు ఆధునిక వసతులతో నిర్మిస్తున్న సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ భవనాన్ని, గోవులు, పేయదూడలు ఉంటున్న షెడ్డును ఇన్‌ఛార్జి ఫణికుమార్‌నాయుడుతో కలసి ఇఒ పరిశీలించారు. గోశాలలో పశువులు, దాణా మిక్సింగ్‌ప్లాంట్, అగరబత్తీల యూనిట్ కార్యకలాపాలను ఆయన పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి వారినుండి ఉత్పత్తులు, వారి సమస్యలు తెలుసుకున్నారు.

## సంప్రదాయ ఆహారం అందించాలి

**- ఔషధవనం ఏర్పాటుపై అదనపు ఇఒ చౌదరి సూచనలు**



**తిరుమల,నవంబర్ 4ప్రభాతవార్త ప్రతినిధి:** భక్తులకు నాణ్యమైన రుచికరమైన సాంప్రదాయ ఆహారాన్ని అందించాల్సిన బాధ్యత హోటళ్ళు, దుకాణాదారులపై ఉందని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి ఉద్ఘాటించారు. త్వరలో భక్తులకు సేవలందించనున్న కొత్త హోటళ్ళు, జనతాక్యాంటీన్ల యాజమాన్యం భక్తులకు సాంప్రదాయ ఆహారాన్ని అందించాలన్నారు. పటిష్టమైన ప్రణాళికలు రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. మంగళవారం తిరుమల పద్మావతి అతిధిభవనంలోని సమావేశమందిరంలో అన్ని విభాగాల అధికారులతో సమన్వయసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దుకాణాదారులకు భక్తులకు అందించాల్సిన నాణ్యమైనసాంప్రదాయ ఆహారంపై సూచనలు చేశారు. తిరుమలలో పచ్చదనం పెంపుపై, భక్తులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు ఉద్యానవనాలు సుందరీకరణపై సూచనలు చేశారు. ఔషధవనాన్ని ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన ఎల్ఇడి బోర్డులు, శ్రీవారిసేవ, వైద్య,ఐటి.కల్యాణకట్ట విభాగాల పనితీరును సమీక్షించారు. ఈ సమావేశంలో రవాణ జిఎం శేషారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, డిప్యూటీ ఇఒ వెంకటయ్య, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, ఇఇ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ శుభాలు కలగాలి: ప్రముఖులు



**తిరుమల,నవంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలశ్రీ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు కలగాలని దేవుని ప్రార్థించినట్లు హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య తెలిపారు. మంగళవారం ఉదయంనైవేద్యాల విరామ సమయంలో ఆయన కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రూ.30లక్షలు విలువైన వెండి గంగాళం విరాళం



**తిరుమల,నవంబర్ 4ప్రభాత వార్తప్రతి నిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి హైదరాబాద్‌కు చెందిన జక్కారెడ్డి శ్రీనివాసులురెడ్డి 30లక్షలు రూపాయలు విలువైన వెండి గంగాళాన్ని విరాళంగా అందించారు. మంగళవారం ఉదయం శ్రీవారి ఆలయం ముందు ఆలయ అధికారులకు 22కిలోల వెండి గంగాళాన్ని అందజేశారు.

## 7న తిరుపతి పర్యటనకు డిసిఎం పవన్‌కల్యాణ్

**తిరుపతి,నవంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ రెండురోజుల తిరుపతి జిల్లా పర్యటనకు ఈనెల 7వతేదీ శుక్రవారం వస్తున్నారు. అటవీశాఖమంత్రి కూడా అయిన ఆయన 7,8తేదీల్లో రెండురోజులు మామండూరు అటవీప్రాంతాన్ని, పలమనేరులో పర్యటించనున్నట్లు జనసేనపార్టీ వర్గాలు తెలిపాయి

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ
రాయపూడి , అమరావతి- 522237. (ఏ.పి.)

నోటీసు

ఫైల్ నెంబర్: MAU61-LND00TH/175/2025-LND:
ఏపీ సిఆర్డీఏ చట్టం, 2014 సెక్షన్ 39(1) మరియు 41(3) కలిగిన అధికారాలను వినియోగిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(APCRDA), అమరావతి, ఈ ప్రకటన ద్వారా E-13 రహదారి పునర్వ్యవస్థీకరణను ప్రతిపాదిస్తోంది. ఈ రహదారి 50 మీటర్ల వెడల్పుతో పాత జాతీయ రహదారి నుంచి NH-16 వరకు ప్రతిపాదించబడింది. ఈ విస్తరణ నవులూరు గ్రామంలోని సర్వే నెం. 201, 200, 810, 224, 808, 799, 800, 802, 801, 803, 793, 792, 791 మంగళగిరి గ్రామంలోని సర్వే నెం.: 232 మరియు తాడేపల్లి గ్రామంలోని సర్వే నెం.: 372 మరియు గ్రామంలోని సర్వే నెం.: 6, 7, 8 & 10 మంగళగిరి-తాడేపల్లి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రతిపాదించబడింది.
ప్రతిపాదిత ఈ-13 రోడ్ విస్తరణ ముసాయిదా ప్రణాళిక మరియు సంబంధిత వివరాలను APCRDA వెబ్‌సైట్ http://crda.ap.gov.inలో, అలాగే అమరావతిలోని APCRDA కార్యాలయం, గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం, మంగళగిరి మండల తహసీల్దార్ (MRO) మరియు MPDO కార్యాలయాలలో, మంగళగిరి-తాడేపల్లి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో చూడవచ్చు.

ఫైల్ నెంబర్: MAU61-LND00TH/175/2025-LND:
ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టం 2014 నందు సెక్షన్ 39(1) మరియు 41(3) అధికారముల ప్రకారం, అమరావతిలోని APCRDA కార్యాలయం ప్రస్తుతం ఈ క్రింది వివరాల ప్రకారం E-15 రోడ్డును విస్తరించే ప్రతిపాదనను ప్రకటిస్తోంది. ఈ రోడ్ విస్తరణ ప్రతిపాదన ప్రకారం 30 నుండి 45 మీటర్ల మధ్య వ్యత్యాసంగా ఉన్న వెడల్పుతో ప్రధాన జిల్లా రహదారి MDR-104, 138 పై విస్తరించబడనుంది. ఇది నవులూరు గ్రామంలోని సర్వే నెం.357, 358, 351, 360, 359, 372, 356 & 113, 114, 112 లో మరియు మంగళగిరి గ్రామంలోని సర్వే నెం.8,10, 271/A, 297, 273, 271/B, 288, 293, 296, 295, 292, 271/C, 298, 303, 304, 276, 274/C, 274/డి, 302, 299, 274/A, 305, 309, 287, 258, 272, 260 & 254, 255, 256, 257, 111, 251, 250, 112, 41, 39, 40, 253, 279, 280, 234, 235, 236, 252, 249, 113లో విస్తరించనుంది. ఈ రోడ్ విస్తరణ ద్వారా అమరావతి రాజధాని నగరం గుంటూరు- మంగళగిరి రహదారికి అనుసంధానం కానుంది.
ప్రతిపాదిత ఈ-15 రోడ్ విస్తరణ ముసాయిదా ప్రణాళిక మరియు సంబంధిత వివరాలను APCRDA వెబ్‌సైట్ http://crda.ap.gov.inలో, అలాగే అమరావతిలోని APCRDA కార్యాలయం, గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం, మంగళగిరి మండల తహసీల్దార్ (MRO) మరియు MPDO కార్యాలయాలలో, మంగళగిరి తాడేపల్లి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో చూడవచ్చు.
ఈ ప్రకటన పబ్లిష్ అయిన తేదీ నుండి 30 రోజుల వ్యవధిలోగా ఏవైనా అభ్యంతరాలు/సూచనలు ఉన్న వ్యక్తులు లేదా సంస్థలు వాటిని రాతపూర్వకంగా క్రింది చిరునామాకు పంపవచ్చు:కమిషనర్, APCRDA, లెనిన్ సెంటర్, గవర్నర్ పేట్, విజయవాడ - 520002. అభ్యంతరాలు లేదా సూచనలు పంపే వారు వారి పేరు, చిరునామా, టెలిఫోన్/ఫ్యాక్స్ నంబరు మరియు ఈమెయిల్ చిరునామా తప్పనిసరిగా ఇవ్వాలి. సంప్రదించడానికి అవసరమైన వివరాలు లేకపోతే, అభ్యంతరాలు లేదా సూచనలు పరిగణనలోకి తీసుకోబడవు.
కమిషనర్, ఏ.పి.సి.ఆర్.డి.ఏ., విజయవాడ

వార్త

మన సమస్యలకు పరిష్కారాలు మన దగ్గరే ఉంటాయి. కానీ మనం ఎవరో పరిష్కరించుకోవాలని అనుకుంటామంతే.

-షేక్స్పియర్


# 'డిజిటల్' వంచనకు కళ్లెం ఎప్పుడు?

ఆర్థిక నేరాల జాబితాలో కొత్తగా చేరిన డిజిటల్ అరెస్టులు, కోట్లు కొల్లగొట్టడాలు వంటి మోసపూరిత వ్యవహారాలు విరివిగా జరగడంతో ఈ దేశానికి పెద్ద చిక్కొచ్చిపడింది. దేశం మొత్తం మీద రోజుకొక్కటైనా బయటపడుతోంది. ఈ ఏడాది సమాజానికి అతి పెద్ద సవాలు ఏదైనా ఉందంటే అది డిజిటల్ అరెస్టులే. జరిగిన సంఘటనలను విశ్లేషించుకుంటే బాధితులు ఎక్కువ మంది వృద్ధులే. దేశంలోనే ఇంతవరకు రూ.3 వేల కోట్లు మోసగాళ్ల ఖాతాల్లోకి చేరిపోయింది. వయోవృద్ధుల కష్టార్జితాన్ని, సంపదను, మోసగాళ్లు తేలికగా కొల్లగొట్టగలిగారంటే, దానికి పెట్టుబడి కేవలం జనంలో ఉండే భయమే. అరెస్ట్ అనే పదం వింటేనే భయపడతాం. ఇదెక్కడి గొడవరా బాబూ! అని నిట్టూర్పు విడుస్తాం. అలాంటిది కనీసం పోలీసుస్టేషన్‌కి వెళ్లకుండానే ఫోన్లోనే డిజిటల్ అరెస్ట్ అయ్యారు. అంటే ఇంక పైప్రాణాలు పైకే. ఈ బలహీనతను ఆసరాగా తీసుకుని డిజిటల్ అరెస్టులను కొత్త పదం సృష్టించారు. ఇది ఏ సాంకేతిక పద కోశంలోనూ కనపడని మాట. కనీసం పోలీసులకు పరిచయం లేని మాట. కానీ ఈ పదాన్ని సృష్టించి విశ్వామిత్రుడిని తలదన్నేలా విశ్వవ్యాప్తి చేయగలగటం విస్మయపరిచే విషయం. ఇది విస్తృత పరిధిగల అంశంగా సుప్రీంకోర్టు భావిస్తోంది. జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం కేంద్ర ప్రభుత్వం సమర్పించిన రహస్య నివేదికను పరిశీలిస్తోంది. ధర్మాసనం ముందుకు డిజిటల్ అరెస్టుల సమస్య ప్రస్తావనలోకి రావడంతో రానున్న రోజుల్లో ఈ అంశంపై గట్టి పరిష్కారం లభించే అవకాశం ఉంది. దీనిని అతి పెద్ద సవాలుగా స్వీకరిస్తోంది. న్యాయవ్యవస్థ కఠినమైన ఆదేశాలను జారీ చేసే విషయమై ఆలోచిస్తోంది. నేరగాళ్లను గుర్తించడంలో ఎలాంటి ఆటంకాలున్నా, చట్ట పరిధిలో నుంచి మినహాయింపు నిచ్చే విధంగా నిర్ణయిస్తుందని ఎదురు చూస్తున్నారు. డిజిటల్ అరెస్ట్ స్కామ్ మొదట్లో తాము ఊహించిన దానికంటే ఎక్కువగా ఉందని న్యాయవ్యవస్థ పరిధిలోనే పరిష్కారాలు, మార్గదర్శకాలు లభిస్తాయని పోలీసు వ్యవస్థ నమ్ముతోంది. మునుపటి విచారణలో, సుప్రీంకోర్టు మోఖికంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ దర్యాప్తు బాధ్యతను చేపట్టాలని ప్రతిపాదించింది. నకిలీ పత్రాలను ఉపయోగిస్తూ న్యాయమూర్తులు, పోలీసు అధికారులుగా నటిస్తూ మోసగాళ్ల మోసానికి డిజిటల్ పరికరాలే పరోక్షంగా సహకరిస్తున్నాయి. సైబర్ నేరాలు సరిహద్దుల అవతల నుండి ఉద్భవించాయని, "మనీ లాండరింగ్ ముఠాల" ద్వారా రూపొందించబడ్డాయని అటార్నీ జనరల్ వెంకటరమణి తన అభిప్రాయాన్ని కోర్టుకు నివేదించారు. డిజిటల్ అరెస్టుల వెనుక ఉన్న ఆర్గనైజేషన్ సైబర్ నేరాలు 'స్కామ్ కాంపౌండ్స్' నుండి ఉత్పన్నమవుతున్నాయి అనే అభిప్రాయపడ్డారు. హర్యానాలోని అంబాలాలో సీనియర్ సిటిజన్ జంట నుంచి రూ.1.05 కోట్లు వసూలు చేయడానికి మోసగాళ్ళు డిజిటల్ అరెస్టు పేరిట దోచుకున్న కేసును సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది. అయితే, దేశవ్యాప్తంగా అనేక నమోదవుతున్నాయని, అమాయక ప్రజలను, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లను, నేరస్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇతర అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్న విషయం న్యాయస్థానం ముందుకు వచ్చింది. 'ఆర్థిక కోణం మాత్రమే కాకుండా మానవీయ కోణం కూడా ప్రభావం చూపుతుంది. మోసపూరిత వ్యక్తులకు విదేశాలలో ఉపాధి హామీగా ఈ దగా ఉపయోగపడుతుంది. నేరస్థులున్యాయమూర్తుల ముఖాలను మార్ఫింగ్ చేస్తారు. కోర్టు గదులను నేపథ్యంగా చూపించి బాధితులకు కాల్‌చేస్తారు. డిజిటల్ ఆరెస్టుకేసుల్లో కఠిన శిక్షలు విధించాల్సిన అవసరం ఉందని సాక్షాత్తూ సుప్రీంకోర్టు త్రిసభ్యధర్మాసనం అభిప్రాయపడింది. విస్తృత స్థాయిలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అత్యున్నత న్యాయస్థానం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. తమకు ఒక పరిశీలనా నివేదికనిచ్చి సూచనలు చేసేందుకు అమికస్ క్యూరీని ఏర్పాటు చేసింది. సైబర్ నేరాలలోనే ఇది అతి కిరాతకమైన నేరం. ఈ రకం నేరం చేసే మోసగాళ్లు బెదరింపులకు పాల్పడుతూ, ఆడియో, విడియో కాల్స్‌తో ప్రధానంగా వృద్ధులను లక్ష్యంగాచేసుకుని పీడిస్తున్నారు. బాధితులను కాల్స్‌లోనే బందీలుగా చేసి, డబ్బులు చెల్లించేలా వత్తిడి తెస్తున్నారు. వారి బలహీనతలను ఆసరాగా చేసుకుని ఒక విధంగా చెప్పాలంటే మెస్మరైజ్ చేస్తున్నారు. కేంద్ర హోంశాఖ సిబిఐ సమర్పించిన రెండు నివేదికలను కోర్టు పరిశీలించింది. ఒకవేళ ఇలాంటి కేసుల్లో కఠినమైన ఆదేశాలు ఇవ్వకుంటే, ఈ సమస్య మరింత జటిలంగా మారుతుందని ధర్మాసనం పేర్కొన్నది. సైబర్ నేరాల కారణంగా ఎంతో మంది ఆర్థిక దోపిడీకి గురవుతున్నారు. ఈ కేసుల తీవ్రతను అర్థం చేసుకోకపోతే ఇకపై మరింత మంది మోసగాళ్ల గాలంలో పడిపోతారు. థాయ్‌లాండ్, నైజీరియా వంటి దేశాల నుంచి ఇలాంటి నేరాలు తొంగి చూస్తున్నాయి. ఇదే విషయమై ఇంతకుముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రొబేషనరీ ఐపిఎస్‌లను ఉద్దేశించి ప్రసంగించినప్పుడు డిజిటల్ అరెస్టు ముప్పు నుంచి ప్రజలను కాపాడాలంటే వారిని చైతన్యవంతుల్ని చేయడం ఒక్కటే తక్షణ కర్తవ్యంగా భావించాలని కోరారు. సైబర్ నేరగాళ్లు వీడియోకాల్స్ చేసి తాము పోలీసులమని తాము చెప్పినట్లు చేయకుంటే డిజిటల్ అరెస్టు చేస్తామని భయపెడతారు. కాగా అలాంటి సందర్భంలో ధైర్యం వహించి చాకచక్యంగా వ్యవహరించినప్పుడే ఇలాంటి ముప్పు నుంచి బయటపడతాం.



నువ్వు భయపడితే అది భయపెట్టేవాని సమర్థత కాదు, భయపడే అసమర్థత నీది.

ఎల్లెన్ గ్లాస్గో



మనిషి అన్నవాడు ముందు ఆత్మాభిమానం కలిగి ఉండాలి. ఆత్మాభిమానం లేనివాడు అసలు మనిషిగా ఎదగలేడు.

పాస్కల్

## ప్రజావాక్కు



### భయం కల్గిస్తున్న బస్ ప్రమాదాలు

తెలుగు రాష్ట్రాలలో బస్‌ప్రమాదాలు ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. వారంక్రితం కర్నూల్ సమీపంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్ అగ్ని ప్రమాదానికి గురై 25 మంది మరణించి వారం గడవక ముందే రంగారెడ్డి జిల్లాచేవెళ్ల సమీపంలో జరిగిన ఆర్టీసీబస్సు ప్రమాదంలో 19మంది మరణించడం బాధాకరం. పోలీసులు ప్రాథమిక దర్యాప్తులోటిప్పర్‌లో అధికంగా కంకర (గ్రావెల్) లోడింగ్ కారణంగానే ప్రమాదం సంభవించినట్లుగుర్తించారు. టిప్పర్‌వాహనంలోనియమిత సామర్థ్యాన్నిమించి మట్టిగుండు, కంకర లాంటి బరువైన పదార్థాలు లోడ్ చేయడంతో వాహనం సంతులనం కోల్పోయిందని అధికారులు పేర్కొన్నారు. వాహనం అధిక వేగంతో మలుపు తిరిగే సమయంలో బరువు అసమానంగా పడి నియంత్రణ తప్పి ఆర్టీసీ బస్సు ను ఢీకొట్టినట్లు స్పష్టమవుతోంది.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### కలికాలం

అధికార పదవుల కోసం పాకులాడ్డం మోసం చేసి ఎన్నికల్లో గెలవటం అనేది ఇప్పుడు చాలా సునాయాసంగా జరిగే పని. పురాణ, ఇతిహాసాల కాలంలోనూ ఇలానే మోసంచేసిరాజ్యాలను తమస్వాధీనంచేసుకునేవారు. అయితే ఆ కాలంలో రాజ్యాలను పోగొట్టుకుని అష్టకష్టాలు పడినా చివరికి వారికి న్యాయం జరిగేది. వారి రాజ్యం వారికి దక్కేది. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. సిబిఐ, ఇడి, ఎసిబి వంటి దర్యాప్తు సంస్థలతోపాటు ఈ మధ్య ఎన్నికల సంఘం కూడా అధికార పక్షానికి కొమ్ముకాస్తు వారికి అనుకూలంగా పనిచేస్తోంది. వారిని గెలిపించటం కోసం ఓట్లను తారుమారు చేస్తోంది.

- ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### నాణ్యమైన విద్య అందించాలి

రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో ఫీజు రియంబర్స్‌మెంట్, ఉపకార వేతన నిధులను విడుదల చేయకపోవడం వల్ల ప్రైవేట్‌కళాశాలల యాజమాన్యం ఆర్థికఇబ్బందులతో కళాశాలలను సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల విద్యార్థులకునాణ్యతతో కూడిన విద్యఅందడం లేదు. విద్యార్థులు తమభవిష్యత్తుగురించి ఆందోళనచెందుతున్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడ కుండా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బకాయి నిధులను విడుదల చేయాలి.

- బూర్గుపల్లి కృష్ణ యాదవ్, హైదరాబాద్

### పెరుగుతున్న అంతర్జాల నేరాలు

సాంకేతిక విప్లవం వేగంగా విస్తరిస్తోన్నంతలో, అంతర్జాల నేరాల కేసులు కూడా రోజురోజుకు పెరుగుతున్నాయి. స్నేహాలు, పరిచయాల కోసం రూపొందిన డేటింగ్ యాప్‌లు ఇప్పుడు నేరగాళ్లకు సులభమైన వేట వేదికలుగా మారాయి. యువత, ఒంటరి వ్యక్తులు స్నేహం కోసం అడుగుతారు. నేరగాళ్ల ఆ భావోద్వేగ అడుగునే దోపిడీగా మలుస్తున్నారు. హైదరాబాద్‌లో మలక్‌పేట యువకుడిపై ఈ మోసం గమనార్హం. టన్యా శర్మ" అనే పేరుతోపరిచయమైన మహిళ రూ. 1,950తో ప్రారంభించి, మొత్తం దాదాపు రూ. 6,49,840 వసూలు చేసింది. ఇదే ధోరణి దేశవ్యాప్తంగా వందలకేసుల రూపంలో ఉంది. మోసాల మూలం మానసిక బలహీనత, నేరగాళ్ల ఒంటరితనం, భావోద్వేగ ఆధారపడుదల, శారీరక ఆకర్షణలను గుర్తించి, నమ్మకాన్ని సంపాదించి, ఆర్థికంగాదోచుతారు. కొందరు దృశ్య సంభాషణలను రికార్డు చేసి భయపెట్టడం ద్వారా డబ్బు వసూలు చేస్తారు. బాధితులు భయంతో మౌనం పాటిస్తారు. ఫిర్యాదు చేయలేరు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### యువతకు ప్రేరణ

మహిళల క్రికెట్ ప్రపంచకప్ విజయం భారతీయ క్రీడా చరిత్రలో గర్వించదగిన ఘట్టంగా నిలిచింది. ఎన్నో సంవత్సరాల కష్టసాధన, పట్టుదల, క్రమశిక్షణ ఫలితంగా భారత మహిళా జట్టు ఈ ఘన విజయాన్ని సాధించింది. గతంలో పురుషుల జట్టుమాత్రమే ప్రపంచకప్ గెలిచి గర్వించగా, ఇప్పుడు మహిళా జట్టు కూడా ఆగౌరవాన్ని తెచ్చి భారత జెండాను అంతర్జాతీయ స్థాయిలో ఎగరవేసింది. ఈ విజయంలో ముఖ్యపాత్ర వహించిన కెప్టెన్ సాహసస్ఫూర్తి, ఆటగాళ్ల మధ్య ఐక్యత, సమయోచిత నిర్ణయాలు అన్నీ కలిసి భారత జట్టును విజయం వైపు నడిపించాయి. ప్రతిఆటగాళ్ల ప్రదర్శన భారత మహిళా క్రీడాకారిణుల ప్రతిభను ప్రపంచానికి చాటింది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### రైతు సమస్యలను పట్టించుకోండి

వ్యవసాయరంగం భారత ఆర్థికవ్యవస్థకు ఆధారస్తంభంగా నిలుస్తోంది. ప్రధానంగా, 2013 భూసేకరణ చట్టంప్రకారం, భూమిని కోల్పోయిన రైతులకు న్యాయమైన పరిహారం ఇప్పటికీ పూర్తిస్థాయిలోఅందడం లేదు. అలాగే, నూతన జాతీయ మార్కెటింగ్ విధానాన్ని పునఃసమీక్షించి, రైతుఉత్పత్తులకు అనుకూలమైనవిధంగామార్చాలి. రైతుకువాస్తవలాభంచేకూరేలా చేయాలి.

- కె.రామారావు, నల్గొండ జిల్లా

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సునామీపై అవగాహన అవసరం

**సునా మీ ప్రమాదం గురించి, అత్యవసర పరిస్థితుల్లో ఏమి చేయా లో ప్రజలకు తెలిసినప్పుడే ముందస్తు హెచ్చరిక వ్యవస్థ ప్రభావ వంతంగా ఉంటుందనే సూత్రంపై ఇది ఆధారపడి ఉంది. సునామీ సంసిద్ధత ప్రామాణిక స్థాయిని చేరుకోవడా నికి సహకార ప్రయత్నం ద్వారా ఇది సాధించబడుతుంది. ఈ కార్యక్రమం స్వచ్ఛందంగా ఆధారిత కమ్యూనిటీ పని తీరు గుర్తింపు కార్యక్రమంగా అమలు చేయబడుతుంది. ఇది జాతీయ, స్థానిక హెచ్చరిక, అత్యవసర నిర్వహణ సంస్థలు, ప్రభుత్వ అధికారులు, శాస్త్రవేత్తలు, కమ్యూనిటీ నాయకులు, ప్రజల మధ్య క్రియాశీల సహకారంగా సంసిద్ధత భావనను అర్థంచేసుకోవడాన్ని ప్రోత్సహిస్తుంది. జాతీయస్థాయిలో ఈ కార్యక్రమానికి జాతీయ విధానం, యంత్రాంగం మద్దతు ఇవ్వాలి. ఇక మన దేశంలో చూస్తే ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వ శాఖ నేషనల్ సునామీ రెడీబోర్డును ఏర్పాటు చేసింది. ఒడిషా రాష్ట్రంలోని వెంకట్రాయిపూర్, నోలియాసాహి గ్రామాలు మన దేశంలో మొట్టమొదటి హిందూ మహాసముద్ర సునామీ రెడీ కమ్యూనిటీలుగా ఉన్నాయి. హిందూ మహాసముద్ర ప్రాంతానికి ఉన్న మూడు సునామీ సర్వీస్ ప్రొవైడర్లలో భారతదేశం ఒకటిగా పనిచేస్తుంది.**

డి. జయరాం

సునామీలను నివారించడం సాధ్యం కానప్పటికీ, అత్యవసర సంసిద్ధత, సమయానుకూల హెచ్చరికలు, సమర్థవంతమైన ప్రతిస్పందన, ప్రభుత్వ సహాయం ద్వారావాటి ప్రభావాన్ని మనం తగ్గించవచ్చు. 2004 డిసెంబర్ 26న హిందూ మహాసముద్రంలో, ఇండోనేషియాలోని ఉత్తర సుమత్రా పశ్చిమ తీరంలో గల సిమెలుయే ద్వీపానికి ఉత్తరాన 6.8 నుంచి 9.1 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ భూకంపం సృష్టించిన సునామీ 18మీటర్ల (55.8 అడుగులు)ఎత్తు అలలతో ఇండోనేషియా, శ్రీలంక, థాయ్‌లాండ్, దక్షిణ భారతదేశం, టాంజానియా వరకు విధ్వంసం సృష్టించింది. 1964లో అలాస్కాలో 9.2 తీవ్రతతో సంభవించిన గుడ్ ఫ్రైడే భూకంపం తర్వాత ఇదే అతిపెద్ద భూకంపం. ఈ సంఘటన 21వ శతాబ్దంలో సంభవించిన మొదటి పెద్ద ప్రపంచ విపత్తుగా చరిత్రలో అత్యంత ఘోరమైన విపత్తులలో ఒకటిగా నిలిచిపోయింది. ఈ విపత్తులో అధికారిక లెక్కల ప్రకారం మన దేశంలో 10,136మంది మరణించారు. వీరిలో అత్యధిక మరణాలు తమిళనాడులో నమోదయ్యాయి. ఈ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, సునామీల పట్ల అవగాహన, సంసిద్ధత, ముందస్తు హెచ్చరిక, ప్రమాదకర ప్రభావాల ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచే లక్ష్యంతో 2015 డిసెంబరులో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ నవంబర్ 5ను ప్రపంచ సునామీ అవగాహన దినంగా గుర్తించింది. సునామీలపై ప్రజలందరికీ అవగాహన ఉండాలి. ఎందుకంటే 1998 నుండి 2018 మధ్య సునామీల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఇరవై వేల కోట్ల డాలర్ల నష్టం వాటిల్లింది. తీరప్రాంతాల్లో జనాభా అధికమవడం, సముద్ర మట్టం పెరుగుదల వంటి ఉమ్మడి ప్రభావాల కారణంగా భవిష్యత్తులో సునామీ మరణాల సంఖ్య ఇంకాపెరిగే అవకాశం ఉంది. ప్రపంచ సునామీ అవగాహన దినం అనేది జపాన్ మేధోమథనం నుంచి పుట్టింది. సునామీల ముప్పు ఉన్న దేశాలు వారివారి దేశాల ప్రజల తరలింపు మార్గాలను, కొత్త హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని, పిల్లలు యువతలో అవగాహన పెంచాలని వైపరీత్యాల ప్రమాదాలను తగ్గించే ఐక్యరాజ్యసమితి కార్యాలయం (యుఎన్డిడిఆర్ యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఫర్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్) కోరుతోంది. 'సునామీ' అనే పదం జపనీస్ భాష నుండి ఉద్భవించింది. ఇందులో 'త్సు'అంటే నౌకాశ్రయం, 'నామి' అంటే తరంగం అని అర్థం. సునామీ అనేది సాధారణంగా సముద్రం క్రింద లేదా సమీపంలోసంభవించే భూకంపాలతో సంబంధం ఉండి నీటి అడుగున అంతరాయం సృష్టించే భారీ తరంగాల శ్రేణిని సూచిస్తుంది.

మహాసముద్రాలలో నీటి స్థానభ్రంశం ద్వారా సునామీలు ఉత్పన్నమవుతాయి. భూకంపం సమయంలో సముద్రపు అడుగుభాగంలో ఉన్న టెక్టోనిక్ ప్లేట్ల కదలిక ద్వారా ఇవి సాధారణంగా సృష్టించబడతాయి. అయినప్పటికీ, అగ్నిపర్వత విస్ఫోటనాలు, హిమనదీయ శిల్పాలపతనం, ఉల్క ప్రభావాలు లేదా కొండచరియలు విరిగిపడటం వల్ల కూడా ఇవి సంభవించవచ్చు. అయితే అన్ని భూకంపాలు సునామీలకు కారణంకావు. భూకంపం సునామీని సృష్టించడానికి నాలుగు ముఖ్యమైన షరతులు అవసరమని నిపుణులు చెబుతున్నా



రు. ఇందులో మొదటది, భూకంపం సముద్రం అడుగున సంభవించాలి. రెండు, రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత కనీసం 6.5గా నమోదవ్వాలి. మూడు, భూకంపంతో భూమి ఉపరితలం చీలిపోవాలి. నాలుగు, భూకంప కేంద్రం భూమి ఉపరితలం నుంచి 70 కిలోమీటర్ల కంటే తక్కువ లోతులో ఉండాలి. 1883 ఆగస్టు 26న ఇండోనేషియాలోని క్రాకటౌ అగ్నిపర్వత విస్ఫోటనం అత్యంత విధ్వంసకర సునామీని సృష్టించింది. ఈ పేలుడు కారణంగా 135 అడుగుల ఎత్తుకు అలలు ఎగిసిపడగా, జావా, సుమత్రా దీవుల్లోని సుందా జలసంధి వెంబడి తీరప్రాంత పట్టణాలు, గ్రామాలు ధ్వంసమయ్యాయి. సుమారు 36,417 మంది మరణించారు. ఇటీవలి చరిత్రలో ఉల్కలు లేదా గ్రహశకల ప్రేరిత సునామీలు నమోదు కానప్పటికీ ఈఖగోళ వస్తువులు సముద్రాన్ని తాకితే నిస్సందేహంగా పెద్ద మొత్తంలో నీరు స్థానభ్రంశం చెంది సునామీని సృష్టిస్తుందని శాస్త్రవేత్తలు నొక్కి చెబుతున్నారు. తీరప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలలో అధిక జనాభా కేంద్రీకృతమై ఉండటం వలన, వీరు సునామీల ప్రమాదాలకు ఎక్కువగా గురవుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా లోతట్టు తీరప్రాంతాలు, చిన్న ద్వీపాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70 కోట్లకు పైగా ప్రజలు సునామీలతో సహా తీవ్రమైన సముద్రమట్ట సంఘటనలకు గురవుతున్నారని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ 2019 తెలిపింది. సునామీ ప్రమాదం గురించి, అత్యవసర పరిస్థితుల్లో ఏమి చేయాలో ప్రజలకు తెలిసినప్పుడు మాత్రమే ముందస్తు హెచ్చరిక వ్యవస్థ ప్రభావవంతంగా పనిచేస్తుందని యునెస్కో 2022 నివేదిక నివేదించింది. 2004 హిందూ మహాసముద్రసునామీ దుర్ఘటన ఫలితంగాహిందూ మహాసముద్ర పరీవాహక ప్రాంతంలోని 27దేశాలకు ప్రయోజనం చేకూర్చే సునామీ ముందస్తు హెచ్చరిక వ్యవస్థ సృష్టికి దారితీసింది. ఇంటర్ గవర్నమెంటల్ ఓషనోగ్రాఫిక్ కమిషన్ (ఐఓసీ) యునెస్కో సమన్వయంతో రూపొందించిన గ్లోబల్ సునామీ వార్నింగ్ సిస్టం ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఐఓసి యునెస్కో సునామీ కార్యక్రమం, సునామీ సర్వీస్‌ప్రొవైడర్లు, సమాచార కేంద్రాల మద్దతుతో, సునామీ ప్రమాదాన్ని అంచనా వేయడంలో, సునామీ ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను (ఇడబ్ల్యుఎస్) అమలు చేయడంలో ప్రమాదంలో ఉన్న కమ్యూనిటీలకు సంసిద్ధత చర్యల గురించి అవగాహన కల్పించడంలో సభ్యదేశాలకు మద్దతుఇస్తుంది. భారత ప్రభుత్వం భారత సునామీ ముందస్తు హెచ్చరిక కేంద్రాన్ని హైదరాబాద్‌లో అక్టోబర్ 2007 నుండి నిజ సమయ భూకంప పర్యవేక్షణ, సముద్రమట్ట టైడ్ గేజ్‌ల నెట్‌వర్క్‌తో 24 గంటలూ పనిచేసే విధంగా నెలకొల్పబడింది. సునామీసంసిద్ధతా కార్యక్రమం అనేది ఒక బహుళ స్థాయి కార్యక్రమం. సునామీ ప్రమాదం గురించి, అత్యవసర పరిస్థితుల్లో ఏమి చేయాలో ప్రజలకు తెలిసినప్పుడే ముందస్తు హెచ్చరిక వ్యవస్థ ప్రభావ వంతంగా ఉంటుందనే సూత్రంపై ఇది ఆధారపడి ఉంది. సునామీ సంసిద్ధత ప్రామాణిక స్థాయిని చేరుకోవడానికి సహకార ప్రయత్నం ద్వారా ఇది సాధించబడుతుంది. ఈ కార్యక్రమం స్వచ్ఛందంగా ఆధారిత కమ్యూనిటీ పని తీరుగుర్తింపు కార్యక్రమంగా అమలు చేయబడుతుంది. ఇది జాతీయ, స్థానిక హెచ్చరిక, అత్యవసర నిర్వహణ సంస్థలు, ప్రభుత్వ అధికారులు, శాస్త్రవేత్తలు, కమ్యూనిటీ నాయకులు, ప్రజల మధ్య క్రియాశీల సహకారంగా సంసిద్ధత భావనను అర్థంచేసుకోవడాన్ని ప్రోత్సహిస్తుంది. జాతీయస్థాయిలో ఈ కార్యక్రమానికి జాతీయ విధానం, యంత్రాంగం మద్దతు ఇవ్వాలి. ఇక మనదేశంలో చూస్తే ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వ శాఖ నేషనల్ సునామీ రెడీబోర్డును ఏర్పాటు చేసింది. ఒడిషా రాష్ట్రంలోని వెంకట్రాయిపూర్, నోలియాసాహి గ్రామాలు మన దేశంలో మొట్టమొదటి హిందూ మహాసముద్ర సునామీ రెడీ కమ్యూనిటీలుగా ఉన్నాయి. హిందూ మహాసముద్ర ప్రాంతానికి ఉన్న మూడు సునామీ సర్వీస్ ప్రొవైడర్లలో భారతదేశం ఒకటిగా పనిచేస్తుంది. ●

# అమానవీయతతో మనుగడ సాధ్యమా!

జోస్యుల వేణుగోపాల్

అక్కడ, ఇక్కడ అని లేకుండా ఎక్కువగా ప్రభుత్వ రంగంలో ఈనిర్లక్ష్యమనేది ప్రజలకు నరకంగా మారుతోంది. ఏ వ్యక్తికైనా, ఏ ప్రభుత్వ రంగానికైనా సొంత ఎజెండా తప్ప ప్రజా సంక్షేమం పట్టదు. అనేక పుణక్షేత్రాల్లో దర్శనాలకు, స్నానాలకు, వెళ్ళిన వాళ్ళు, అనేక పార్టీ మీటింగుల్లో అభిమానంతో నాయకుడి జెండా మోయడానికి వెళ్ళినవాళ్ల మృత్యువాత పడడం చూస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజల్ని గాలికొదిలేసిన ప్రభుత్వాలను చూస్తున్నాం. పరిశ్రమల్లోను, రోడ్డు ప్రమాదాలు, విమాన ప్రమాదాలకు ఎక్కువభాగం కారణం నిర్లక్ష్యమే. కరోనా సమయంలో ప్రపంచవ్యాప్తంగా అధికార యంత్రాంగాల నిర్లక్ష్య ధోరణే కోట్ల మంది ప్రాణాలు హరించింది. ప్రభుత్వ రికార్డుకలెన ఆధార్ కార్డ్ లాంటి వాటిల్లో అడ్రసు నమోదు చేసే సమయంలో ఇష్టా రీతిన తప్పులు రాసి దాన్ని సరిదిద్దడానికి మరలా వారి చుట్టే తిరగాల్సి రావడం ప్రజల దౌర్భాగ్యం. అనేక ప్రభుత్వాసుపత్రుల్లోను, బ్యాంకుల్లోను వచ్చే జనం కోసం ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయకుండా చిన్నస్థాయి ఉద్యోగి నుండి అధికార్ల దాకా అందరూ ప్రజల్ని విసుక్కుంటూ మహిళలు, పిల్లలు, పెద్దవాళ్లు అనేది లేకుండా, ప్రతిపనికి గంటల తరబడి క్యూలో నిలబెడుతూ వారి సహనానికి పరీక్ష పెడతారు. ఏ వ్యవస్థ అయినా అది ప్రజలవల్లే నడుస్తుందనేది గుర్తించరు. చెమటోడ్చి రూపాయి రూపాయి కూడగట్టిన సొమ్ము అనారోగ్య సమయంలోకొన్ని హాస్పిటల్స్‌లో నిర్లక్ష్యం వల్ల డబ్బు, ప్రాణాలు రెండూ పోతున్నాయి. ఇటీవల అంతులేని ఆశ్చర్యపోయే నిర్లక్ష్యం ఓ వ్యక్తి ప్రాణాల మీదకు తెచ్చిన సంఘటన తెలంగాణాలో చూశాం. హైదరాబాద్ ఏరియా హాస్పిటల్‌లో ఓ.పి. చీటి రాయడానికి ఒక వ్యక్తిని రూల్స్ కారణంగా నిరాకరించి నిర్లక్ష్యం చేయడమేకాక అదే వ్యక్తి స్పృహకోల్పోయిన సందర్భంలో సిబ్బంది చనిపోయినట్లుగా నిర్ధారించి మార్చురీకి పంపడం వారం తర్వాత అదృష్టం కొద్ది అతను బయట పడడం జరిగితే ఆ విలువైన ప్రాణం ఖరీదు చిన్న పొరపాటుగా చెప్తున్నారు. మన రాష్ట్రంలో ఒక కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సకాలంలో ట్రీట్‌మెంట్ జరగక ఒక గర్భవతి ప్రాణాలు కోల్పోయింది. ఒరిస్సాలోని ఒక మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో తప్పుగా ఇంజక్షన్ ఇచ్చినా కారణంగా ఏడు మంది మృతిచెందారు. మధ్యప్రదేశ్‌లో కరెంటు స్థంభాన్ని ముట్టు కున్న చిన్నారి కరెంట్ షాకుకు గురై మృతిచెందింది. ఈ ప్రమాదాలన్నీ బయటపడ్డవి. దేశవ్యాప్తంగా ఇంకా బయటికి రాని ఇలాంటివి లక్షలు, కోట్లు. ఒక నిర్లక్ష్యం ఎందరి ప్రాణాలు తీసుకున్నా తామరాకు మీద నీటిబొట్టులా తమకు అంటకుండా చూసుకుంటారు అందుకు బాధ్యులు. దీనికిప్రైవేటు, ప్రభుత్వ, ఏ రంగము మినహాయింపు కాదు. ఇక రోడ్డు ప్రయాణాల్లో అన్ని రకాల వాహన చోదకుల నిర్లక్ష్యం వారి ప్రాణాలతో పాటు మరెందరినో బలితీసుకుంటోంది. ప్రభుత్వాల విధి విధానాలను అమలుపరిచే విద్యుత్తు, నీరు, విద్య, వైద్య రంగాల్లో నిర్లక్ష్యం నిండు ప్రాణాలను బలితీసుకుంటోంది. ఇక న్యాయ వ్యవస్థల్లో నిర్లిప్తతతో ఎంతోమంది నిందలు మోస్తూ తీర్పులకోసం దీర్ఘ కాలంగా ఎదురు చూస్తున్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత వెంటనే జరిమానాలు, ప్రాణాలు నేలకొరిగిన తర్వాత పారితోషికాలు. లక్షలాది కుటుంబాల ఆరోగ్యాన్ని హరిస్తున్న మద్యపానాన్ని ప్రోత్సహిస్తాం, దాంతో సంభవించే మరణాలన్నిటికీ కాంపల్సేషన్స్ ఇస్తాం అని అంటారు. ప్రజలు ఎంత అప్రమత్తంగా ఉన్నా మన ప్రాణాలకు గ్యారెంటీ లేదు. వేల కోట్ల అప్పు లతో ఇస్తున్న ఉచిత పథకాల్లో నిర్వహణాలోపంపై నిర్లక్ష్యపు నీడ ప్రజలకు పీడగామారింది. పార్టీలు, ప్రతిపక్షాలు, ప్రభుత్వాలు ఒకరి నిర్లక్ష్యాన్ని మరొకరు ఎండగడుతూ నిం దిస్తూనే ఉన్నారు. ప్రతి పనిలో నిర్లక్ష్యం మనిషిని మానవ త్వం లేని శిలగా మారిస్తే, ఇది మానవ జాతి మనుగడకు, దేశాభివృద్ధికి ఆటంకం కలిగిస్తాయి. ●

# బిసి, ఎంబిసిలకు ఏదీ సమన్యాయం?

మన్నారం నాగరాజు

భారతదేశంలో చిన్న రాష్ట్రాల కోసం జరిగిన పోరాటాలు ఎప్పటికప్పుడు ఒక ప్రధాన రాజ కీయ అందెలాగా నిలిచాయి. భౌగో ళిక విస్తీర్ణం తగ్గి పరిపాలన సులభ తరం అవుతుందని, ప్రాంతీయ సమ స్యలు త్వరగా పరిష్కారం అవుతా యని, ప్రజలకు సమాన న్యాయం లభిస్తుందని ఆశతో ప్రజలు చిన్న రాష్ట్రాల కోసం కష్టపడ్డారు. తెలంగాణ, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరా ఖండ్ వంటి రాష్ట్రాల ఆవిర్భావం ఈ స్వప్నాన్ని నిజం చేసింది. అయితే ప్రశ్న ఏమిటంటే ఈ చిన్న రాష్ట్రాల్లో నిజంగా అన్ని వర్గాలకూ, ముఖ్యంగా బీసీలకు, రాజకీయ సమన్యాయం కలుగుతోందా? చిన్నరాష్ట్రాల కోసం పోరాటంలో ప్రధానంగా 'సమాన వనరుల పంపిణీ, సమాన రాజకీయ అవకాశాలు' అని తెలంగాణ ఉద్యమంలో కూడా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ముఖ్య భూమిక పోషించారు. పల్లె స్థాయి నుండి నగర స్థాయి వరకు వేలాది బీసీ నాయకులు, కార్య కర్తలు ఉద్యమంలో తలమునకలయ్యారు. ఆత్మగౌరవం స్థానిక పాలన, సొంత వనరులపై హక్కులనే నినాదాలు బీసీ సమాజంలో విశేష స్పందన కలిగించాయి. ముఖ్యమంత్రి మంత్రివర్గం, ముఖ్యమైన అధికార పదవుల్లో బిసిల శాతం అతి తక్కువగా ఉండటం గమనార్హం. చిన్నరాష్ట్రం ఏర్పడితే అధికారం సులభంగా అందుతుందని భావించిన బీసీల ఆశలు, వాస్తవ రాజకీయ కుతంత్రాల కిందనలిగిపోయాయి. రాజకీయ సమన్యాయం అనేది కేవలం పదవులు పంచుకోవడమే నిర్ణయాధికారం, విధానాల రూపకల్పనలో సమానపాత్ర కలిగి ఉండటమే. బీసీలు జనాభాలో 50శాతం పైగా ఉన్నా అసెంబ్లీ సీట్లలో, మంత్రివర్గంలో, లోక్‌సభ స్థానాల్లో వారి ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉండటం అసమానతను చూపిస్తుంది. ఒక చిన్నరాష్ట్రంలో భౌగోళిక సౌలభ్యం ఉన్నా, రాజకీయ నిర్ణయాలు సాంప్రదాయిక కులాధారిత శక్తుల చేతుల్లోనే ఉండటం, సమన్యాయం కేవలం నినాదంగా మిగిలిపోవడానికి కారణమవుతోంది. తెలంగాణ ఏర్పాటుకు ముందు బీసీ వర్గాలు ఉద్యమానికి వెన్నెముకలా నిలిచాయి. కానీ అవిర్భావం తరువాత మంత్రివర్గంలో, ముఖ్యపదవుల్లో వారికున్న ప్రాధాన్యం చాలా తక్కువ. ముఖ్య మంత్రిత్వ శాఖలు (హోంశాఖ, ఆర్థిక శాఖ, మున్సిపల్, రెవెన్యూ) బీసీలకు దూరంగానే ఉన్నాయి. గ్రామ, మండల స్థాయిలో కొంతమేర బీసీ నాయకులున్నా విధాన రూపకల్పనలో ప్రభావం చూపే స్థాయిలో అవకాశం తక్కువ. ఇక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిన్న రాష్ట్రాల ఏర్పాటు వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యాన్ని, చాలా స్పష్టంగా చెప్పారు "అధికార వికేంద్రీకరణ ద్వారా బహుజనులకు, ముఖ్యంగా సామాజికంగా వెనుకబడిన వర్గాలకు, నిజమైన రాజ్యాధికారం తేవాలి అని. ఈ ఆలోచన ప్రకారం, చిన్నరాష్ట్రాల ద్వారా అధికారం కొద్దిమంది చేతుల్లో కాకుండా, గ్రామాల నుంచి పట్టణాల వరకు సమానంగా పంచబడాలి. తెలంగాణరాష్ట్రం ఏర్పాటుకు జరిగిన ఉద్యమంలో ఈ భావజాలంకొంతవరకు ప్రతిఫలించింది. ఎందుకంటే, ఆ ఉద్యమంలో బడుగు బలహీన వర్గాలే కాకుండా, బీసీలు, ఎంబీసీలు, నిమ్నకులాలు




పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వీని రక్తం, చెమట, త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాకారమైంది. కానీ రాష్ట్రంఏర్పడి 11సంవత్సరాలు గడిచినా, అంబేద్కర్ కలలలోని 'నిజమైన ప్రజాధికారం' ఈ వర్గాలకు ఎంతవరకు చేరిందో ఆలోచిస్తే నిరాశ కలుగుతుంది. స్థానికసంస్థల నుంచే ప్రజాస్వామ్యానికి ప్రవేశం. నిమ్న కులాలకు చెందిన వ్యక్తులు రాజకీయ ప్రస్థానంలో ముందుకు రావాలంటే మొదటగా స్థానిక సంస్థలలో సర్పంచ్, కార్పొరేటర్, వార్డు కౌన్సిలర్ వంటి పదవులలో అవకాశాలు రావాలి. ఎందుకంటే, ఇవే రాష్ట్రఅసెంబ్లీలు, పార్లమెంటులకు పునాది రాళ్లు. కానీ వాస్తవం ఏమిటంటే, రాష్ట్రంలోని కొన్నిగ్రామాల్లో ఇప్పటికీ కొంత మంది కులాలవారికి ఒక్కసారి కూడా సర్పంచ్ పదవి దక్క లేదు ఒక కులానికి గ్రామంలో ఓటు శాతం ఉన్నా, ఆ స్థానాన్ని ఎప్పటికీ ఇతర శక్తివంతమైన కులాలే ఆక్రమిస్తారు. కారణం రిజర్వేషన్ విధానంలో వర్గీకరణ లేకపోవడం. 2014లో తెలంగాణలో జరిగిన సర్పంచ్‌ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించబడింది. ఇది కాగితం మీద మంచి శాతం అనిపిం చినా, వర్గీకరణ లేకపోవడం వల్ల రిజర్వేషన్ ఎక్కువగా ప్రభావవంతమైన బీసీ కులాలకే దక్కింది. మిగిలిన నిమ్మ, బలహీన బీసీ కులాలకు మాత్రం ప్రాతినిధ్యం దొరకలేదు. ఇక 2019లో రాష్ట్రంలో మొత్తంగా 12,751 గ్రామ పంచా యతీలున్నాయి. పంచాయతీల్లో 50 శాతానికి లోబడే రిజ ర్వేషన్లు ఉండాలన్న సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో బీసీ లకు 22,8శాతం, వారిలో 3146ఎస్టీలు, 2113 ఎస్సీలు, 3346లు, ఓపెన్ క్యాటగిరీలో 1417మందిసర్పంచ్‌లు బాధ్యతల్లోకి వచ్చినట్టు పంచాయతీరాజ్ గతంలో ఉన్నతాధికారులు వెల్లడించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పాలించిన పంచాయతీరాజ్ సంస్థలో బీసీ రిజర్వేషన్లు 34శాతం నుంచి 21శాతం తగ్గించి బీసీల నాయకత్వాన్ని ఎదగకుండా దెబ్బతీశారు. సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి బిసి రిజర్వేషన్లను 34 శాతం నుంచి 21 శాతానికి తగ్గించింది. అదీగాక ఇంకేవేవో తప్పుడు లెక్కలు చూపి కేవలం 18శాతం రిజర్వేషన్లు అమలుచేశారు. మొత్తం గ్రామ పంచాయతీలు సుమారు 12,751 కాగా 56శాతం జనాభా ఉన్న బీసీలకు 8822గ్రామ పంచాయతీలు దక్కాలి. గతంలో 34 శాతం రిజర్వేషన్లు ఇస్తే 4300 పంచాయతీలో బీసీలకు దక్కాలి. కానీ 2332 మాత్రమే కేటాయించారు. అంటే సుమారు22శాతం మాత్రమే దక్కాయి. దీంతో రెండు వేల గ్రామ సర్పంచులు 3వేల వార్డు మెంబర్లు బీసీలకు దక్కాల్సినవి దక్కకుండా పోయాయి. అట్లనే జెడ్పీటీసీ, ఎంపీటీసీ, జిల్లా పరిషత్ చైర్మన్, మండల్ పరిషత్ చైర్మన్ పదవుల్లో కూడా బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22 శాతానికి తగ్గించి బీసీల నాయకత్వాన్ని ఉద్దేశపూర్వకంగా అణచివేశారు. ప్రభుత్వం కూడా "వర్గీకరణ లేని రిజర్వేషన్" విధానం మార్పు చేసి, ప్రతి బీసీ ఉపవర్గానికి తగిన ప్రాతినిధ్యం, స్థానిక సంస్థల నుంచే అవకాశాలు రాజకీయశిక్షణ, ఆర్థిక సహాయం ఇవన్నీ కలిపి ఒక సమగ్రప్రణాళిక రూపొందించాలి. చిన్న రాష్ట్రాలు ఏర్పడితే బహుజనులకుఅధికారం వస్తుందని అంబేద్కర్ చెప్పినది సత్యమే. కానీ అధికారం సత్యంగా జనుల వద్దకు రావాలంటే, బహుజనులలోని అత్యంత వెనుకబడిన వర్గాలకు ముందుగా హక్కులు, అవకాశాలు ఇవ్వాలి. లేకపోతే, రాష్ట్రం చిన్నదైనా, అధికారం మాత్రం కొద్దిమందికే పరిమితం అవుతుంది. తెలంగాణ సాధనలో కష్టపడిన బీసీ, ఎంబీసీ, నిమ్న కులాలు నిజమైన రాజకీయ ప్రాతినిధ్యం పొందే రోజురాకపోతే, మనం అంబేద్కర్ కలలోని సమానత్వ రాజ్యానికి చాలా దూరంలోనే ఉన్నట్టే. మంత్రివర్గంలో ముఖ్య పదవుల్లో బీసీలకు నిర్దిష్ట శాతం రెజర్వేషన్ కల్పించాలి. బీసీవర్గాల నుండియువనాయకులకు శిక్షణ ఇచ్చి, రాజకీయాల్లో ప్రోత్సహించాలి. ●



# బీహార్‌లో ప్రచారానికి తెర

## - రేపటి పోలింగ్ కోసం ఓటర్లకు తాయిలాలు పంపిణీ - బరిలో తేజస్వి, డిప్యూటీ సిఎం, పలువురు మంత్రులు - ఇసి పకడ్బందీ ఏర్పాట్లు.. భద్రత కట్టుదిట్టం

**పాట్నా, నవంబరు 4:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి తొలి దశ ప్రచారం ముగిసింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా, వివిధ రాష్ట్రాల బిజెపి ముఖ్య మంత్రులు ఎన్‌డిఏ అభ్యర్థుల తరుపున ప్రచారం చేయగా, మహాకూటమి తరఫున కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, ఆర్‌జెడి అధ్యక్షుడు లాలూప్రసాద్ యాదవ్, సిఎం అభ్యర్థి తేజస్వి యాదవ్ హోరాహోరీగా ప్రచారం నిర్వహించారు. చివరి రోజున ఆయా పార్టీల నేతలు, స్టార్ క్యాంపెయినర్లు ర్యాలీలు, రోడ్ షోలతో హోరెత్తించారు. ఎన్నికల ప్రచారం ముగియగా, ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి అభ్యర్థుల తాయిలాలు పంపిణీకి శ్రీకారం చుట్టారు. కొన్ని ప్రాంతాల్లో ఓటర్లకు నగదు పంపిణీ చేస్తూ ఫ్లైయింగ్ స్క్వాడ్‌కు పట్టుబడ్డారు. భారీగా నగదు, మద్యం, వివిధ వస్తు సామాగ్రిని ఎన్నికల అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇక తొలి దశ ఎన్నికలకు సంబంధించి ఈనెల 6వ తేదీ గురువారం 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగనుంది. 1,314 మంది అభ్యర్థుల భవితవ్యం ఏమిటో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొని తీర్పు ఇవ్వనున్నారు. ఇందుకు సంబంధించిన ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇప్పటికే ఆయా పోలింగ్‌కు అవసరమైన సామాగ్రి ఎన్నికల సిబ్బందికి అందజేసింది. బుధవారం సాయంత్రానికల్లా ఆయా పోలింగ్ కేంద్రాలకు యంత్ర సామాగ్రితో చేరుకోనున్నారు. ఎన్‌డిఏ, ఇండియా కూటమి మధ్య తీవ్ర పోటీ నెలకొంది. అధికారం తిరిగి దక్కించుకోవాలని సిఎం నితీశ్ నేతృత్వంలోని ఎన్‌డిఏ, ఈసారి ఎలాగైనా విజయదుందుభి మోగించాలని ఆర్‌జెడి సిఎం అభ్యర్థి తేజస్వి యాదవ్ శ్రమటోడ్చారు. ఇటు ఎన్‌డిఏ, అటు ఇండియా కూటమికి తొలి దశ ఎంతో కీలకం. ఇక తొలి దశలోనే మహామహులు బరిలో ఉన్నారు. వీరిలో మహా కూటమి ముఖ్య మంత్రి అభ్యర్థి, ఆర్‌జెడి అగ్ర నేత తేజస్వి యాదవ్, డిప్యూటీ సిఎంలు సామ్రాజ్ చౌదరి, విజయ్ సిన్హా, మంత్రులు నితిన్ రాబిన్, మంగల్ పాండే, ప్రముఖ గాయని మైథిలీ ఠాకూర్, మాజీ కేంద్ర మంత్రి రాం క్రిపాల్ యాదవ్ భవితవ్యం పరీక్షించుకుంటున్నారు.



**మోడీపై ఖర్గే తీవ్ర వ్యాఖ్యలు**

**రాహుల్ పెళ్లి ఎప్పుడంటూ కేంద్రమంత్రి చురక**

పంచాయతీ నుంచి పార్లమెంట్ ఎన్నికల వరకు ఏదైనా ఎన్నిక జరిగినా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజీగా ప్రచారం చేస్తూనే ఉంటారని, ఇప్పుడు బీహార్‌లో కుమారుడి పెళ్లికి తిరుగుతున్నట్లుగా పర్యటిస్తున్నారంటూ ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజలు ఎన్నిసార్లు కేవలం మోడీ ముఖం చూసి ఓట్లు వేస్తారని ఆయన ప్రశ్నించారు. ఖర్గే వ్యాఖ్యలపై బిజెపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ఖర్గే గారూ, మీ యువరాజు రాహుల్ గాంధీ వివాహం ఎప్పుడైనా జరిగితే మాకు ఆహ్వానం పంపండి. ఆ వివాహానికి మేము తప్పకుండా హాజరవుతాం" అంటూ కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ వ్యంగ్యంగా అన్నారు.

# 'సర్'పై మమత భారీ నిరసన

## ఆందోళనకారులను ముందుండి నడిపించిన ముఖ్యమంత్రి

**కోల్‌కతా, నవంబర్ 4:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్‌లో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఆ ఆందోళనకు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నాయకత్వం వహించారు. మంగళవారం కోల్‌కతా వీధుల్లో నిర్వహించిన భారీ ర్యాలీని ముందుండి నడిపించారు. ఈ సమగ్ర సవరణ బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం కుమ్మక్కై నిర్వహిస్తోన్న నిశ్శబ్ద రిగ్గింగ్ అని తృణమూల్ కాంగ్రెస్ ఆరోపించింది. బెనర్జీతో పాటు ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీ కూడా పాల్గొన్నారు. మొత్తం 3.8 కిలోమీటర్ల మేర ఈ మార్చ్ కొనసాగింది. దాంతో ఆ దారులన్నీ తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలతో నిండిపోయాయి. అయితే ఈ నిరసనలపై బిజెపి తీవ్రంగా మండిపడింది. తీవ్రంగా మండిపడింది. భారత రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా టిఎంసి వ్యవహరిస్తోందని విమర్శించారు. మమతా బెనర్జీ దీనిలో లోపాలను ఎత్తి చూపాలనుకుంటే సుప్రీంకోర్టును ఆశ్రయించాలి అని వ్యాఖ్యలు చేశారు. రెండో దశలో 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సరవణను చేపట్టనున్నట్లు ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించిన విషయం తెలిసిందే. అండమాన్ నికోబర్, చత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, పుద్దుచ్చేరి, రాజస్థాన్,

తమిళనాడు, యుపి, పశ్చిమబెంగాల్‌లో జరగనున్న రెండో దశలో 51 కోట్ల మంది ఓటర్లు భాగం కానున్నారు అని తెలిసింది. ఇసి ప్రకటించినట్లుగా ఈ రోజు నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమైంది. ఇప్పటికే బీహార్ ఎస్ఐఆర్ పూర్తయిన సంగతి తెలిసిందే. ఎన్డీయే పార్టీలు మినహా ఇసి చేపట్టిన ఎస్ఐఆర్‌ను విపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. ఎన్నికల సంఘం ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ పేరిట బిజెపితో కలిసి ఓట్ల చోరీకి ప్రయత్నిస్తోందని విపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. గత కొన్నేళ్లుగా దేశంలో జరుగుతున్న అన్ని ఎన్నికల్లో ఇదే విధంగా ఓట్ల చోరీ జరిగిందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు చేసిన సంగతి తెలిసిందే.

# ఇజ్రాయెల్‌కు మద్దతిస్తే.. మా సహకారం ఉండదు

## అమెరికాకు తేల్చి చెప్పిన ఇరాన్



**టెహ్రాన్, నవంబరు 4:** ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేని అమెరికాను ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్ పాలనకు మద్దతు ఇవ్వడం ఆపేవరకు యుఎస్‌కు సహకరించేది లేదని తేల్చి చెప్పారు. టెహ్రాన్‌లో విద్యార్థులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఖమేనీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు స్థానిక మీడియా పేర్కొంది. ఇరాన్ సహకరించాలని అమెరికన్లు కోరుకుంటున్నారని ఖమేనీ అన్నారు. అయితే ఇజ్రాయెల్ పాలనకు మద్దతు ఇవ్వడం పూర్తిగా ఆపేసేంత వరకు యుఎస్‌కు ఇరాన్ సహకరించదన్నారు. సైనిక స్థావరాలను తొలగించడంతోపాటు మధ్యప్రాచ్యంలో అగ్రరాజ్యం జోక్యం చేసుకోవడం ఆపేస్తే దానితో కలుస్తామన్నారు. ఈ సందర్భంగా వాషింగ్టన్ అహంకారంతో వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. అమెరికాతో అణుచర్చలు తిరిగి ప్రారంభించడానికి తొందరపడటం లేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఇటీవల పేర్కొన్నారు. ఇదే క్రమంలో పరోక్ష చర్చలకు సిద్ధంగా ఉన్నామన్నారు.

**ఆ ప్రాంతంలోని హమాస్ ఉగ్రవాదులను వదిలిపెట్టం : నెతన్యాహు**

తమ నియంత్రణలో ఉన్న రఫా ప్రాంతంలోని 200 మంది హమాస్ ఉగ్రవాదులను వదిలిపెట్టమని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు. వారికి ఎలాంటి సురక్షిత మార్గం ఉండబోదని ప్రధాని కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా హమాస్‌ను నిరాయుధీకరణ చేసేందుకు నెతన్యాహు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించింది. ఆయుధాలను వదిలేయడానికి అంగీకరిస్తే హమాస్‌కు సురక్షిత మార్గాన్ని అందించేందుకు ఇజ్రాయెల్ అంగీకరించే అవకాశాలు ఉన్నాయంటూ స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దీంతోపాటు మిగిలిన బందీల మృతదేహాలను అప్పగిస్తే.. రెడ్‌క్రాస్ వాహనాల్లో ప్రత్యేక కారిడార్ నుంచి హమాస్ ఫైటర్లను తరలించే సాధ్యాసాధ్యాలను మధ్యవర్తులు చర్చించినట్లు అల్‌జజీరా వార్తాసంస్థ పేర్కొంది. అయితే, ఈ కథనాలను ఇజ్రాయెల్ ప్రభుత్వాధికారులు తీవ్రంగా ఖండించారు. ఇవి పూర్తిగా అసంబద్ధమైనవని ఆ దేశ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్ ఎక్స్‌లో రాసుకొచ్చారు. ఈ విషయంపై జాతీయ భద్రతా మంత్రి ఇటీమర్ బెన్‌గ్విర్ నెతన్యాహుతో సంప్రదింపులు జరిపారు. 200 మంది హమాస్ ఉగ్రవాదులను చంపాలని లేదా జైలులో పెట్టాలని డిమాండ్ చేశారు.

# హర్యానాలో క్రికెట్ కోచ్‌పై విచక్షణా రహితంగా కాల్పులు



## దుండగుల దాడిలో మృతిచెందిన క్రికెటర్, కోచ్

**గనౌర్,(హర్యానా), నవంబరు 4:** హర్యానాలోని గనౌర్ పట్టణంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. స్థానిక క్రికెటర్, కోచ్ అయిన రామ్‌కరణ్‌ను కొందరు దుండగులు కాల్చి చంపారు. సబ్‌డివిజనల్ ఆసుపత్రి సమీపంలో జరిగిన ఈ హత్యతో పట్టణంలో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కొనసాగుతున్న రాజకీయ కక్షలే ఈ హత్యకు దారితీశాయని పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసుల వివరాల ప్రకారం ముందురోజు సాయంత్రం ఆసుపత్రి వెలుపల రద్దీగా ఉండే ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. ఒక వాహనంలో వచ్చిన దుండగులు రామ్‌కరణ్‌పై విచక్షణారహితంగా కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారయ్యారు. తీవ్ర గాయాలపాలైన ఆయనను వెంటనే ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనను పలువురు ప్రత్యక్షంగా చూసినట్లు సమాచారం. ఈ హత్య వెనుక బలమైన రాజకీయ వైరం ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతుడి కోడలు ప్రస్తుతం వార్డ్ నెం 12 కౌన్సిలర్‌గా పనిచేస్తున్నారు. నిందితులలో ఒకరిగా భావిస్తున్న సునీల్ లంబూ గతంలో గనౌర్ మున్సిపల్ కౌన్సిల్‌కు యాక్టింగ్ చైర్మన్‌గా వ్యవహరించారు. గత మున్సిపల్ ఎన్నికల నుంచి ఈ రెండు కుటుంబాల మధ్య విభేదాలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ కాల్పుల ఘటనతో స్థానికంగా తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. వ్యాపారులు తమ దుకాణాలను మూసివేశారు. సోనేపట్ సీనియర్ పోలీస్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పోలీసులు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని, ఫోరెన్సిక్ బృందాలతో ఆధారాలు సేకరించారు. సమీపంలోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తు న్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గనౌర్ పోలీసులు నిందితులపై హత్య కేసు నమోదు చేశారు. నిందితులను పట్టుకు నేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణంలో అదనపు భద్రతను ఏర్పాటు చేశారు.

# ఫరీదాబాద్‌లో పట్టపగలే బాలికపై కాల్పులు!

**ఫరీదాబాద్, నవంబరు 4:** హర్యానా రాష్ట్రంలోని ఫరీదాబాద్ నగరంలో ఒక దుండగుడు నడిరోడ్డుపై 17 ఏళ్ల బాలికపై కాల్పులు జరిపాడు. కాల్పులకు తెగబడిన యువకుడు గత కొన్ని రోజులుగా ఆమెను వెంబడిస్తున్నాడు. ఈ ఘటన నగరంలోని ఒక ప్రైవేటు లైబ్రరీ వెలుపల చోటు చేసుకుంది. వీరిద్దరు నిత్యం ఆ లైబ్రరీకి వస్తున్నట్లు అక్కడి సీసీ కెమెరాలో రికార్డయిన దృశ్యాలను బట్టి తెలుస్తోంది. కాల్పులకు పాల్పడిన వ్యక్తి ఆ బాలిక దినచర్యను తెలుసుకుని నిత్యం ఆమె రాక కోసం వేచి చూస్తున్నాడని విచారణలో తేలిందని అధికారులు తెలిపారు. బాలిక సంఘటన స్థలానికి రావడానికి కొద్దిసేపటి ముందు నిందితుడు ఆ ప్రాంతానికి వచ్చి వేచి చూస్తున్నట్లు సీసీటీవీ ఫుటేజీలో గుర్తించారు.

# నేపాల్ జన్‌జెడ్ ఆందోళనలు చూసారు కదా! ఇప్పటికిప్పుడు మీ పిటిషన్ విచారణచేయలేం..

## అశ్లీలకంటెంట్ నిషేధంపై పిటిషన్ విచారణలో చీఫ్‌జస్టిస్ గవాయ్ హితవు





**న్యూఢిల్లీ, నవంబరు 4:** ఇంటర్నెట్ లో మితిమీరిపోతున్న అశ్లీల కంటెంట్ పై నిషేధం విధించాలంటూ దేశ అత్యున్నత న్యాయ స్థానంలో పిటిషన్ దాఖలైంది. విచ్చలవిడిగా అందుబాటులో ఉన్న ఈ అశ్లీల వీడియోలు, క్లిప్పులు ఎదిగే పిల్లల మనసులను కలుషితం చేస్తాయని, తీవ్ర దుష్పరిణామాలకు కారణమవుతాయని పిటిషనర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పిటిషన్ ను పరిశీలించిన సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని డివిజనల్ బెంచ్ కీలక వ్యాఖ్యలు చేసింది. నేపాల్ లో ఇటీవల జరిగిన జెన్ జెడ్ ఆందోళనలను ప్రస్తావించింది. ఇంటర్నెట్ లోని పలు సైట్లపై నిషేధం విధించడం వల్ల నేపాల్‌లో చోటుచేసుకున్న పరిణామాలు చూశారు కదా అంటూ పిటిషనర్ ను ప్రశ్నించింది. ఇప్పటికిప్పుడు ఈ పిటిషన్ ను విచారించలేమని చెబుతూ 4 వారాలకు వాయిదా వేసింది. ఈ నెల 23న సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ఈ పిటిషన్ పై విచారణకు ఆయన సుముఖంగా లేరని న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి. డిజిటలైజేషన్ తర్వాత దేశంలో ఇంటర్నెట్ వాడకం విపరీతంగా పెరిగిందని, చిన్నాపెద్దా తేడా లేకుండా, అక్షరాస్యతతో సంబంధం లేకుండా అందరూ నెట్ వాడుతున్నారని పిటిషనర్ చెప్పారు. కోవిడ్ తర్వాత చిన్నారుల్లో కూడా మొబైల్, ట్యాబ్, ల్యాప్ టాప్ వాడకం పెరిగిందని గుర్తుచేశారు. ఈ క్రమంలో ఇంటర్నెట్ లో అశ్లీల కంటెంట్ ను నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. పోర్న్ కట్టడికి సంబంధించి జాతీయ స్థాయిలో ఓ పాలసీ తీసుకురావాలంటూ కేంద్రాన్ని ఆదేశించాలని పిటిషనర్ కోర్టును అభ్యర్థించారు. ఇంటర్నెట్లో పోర్న్‌ను ప్రత్యక్షంగానో పరోక్షంగానో ప్రోత్సహించే సైట్లు కోట్ల సంఖ్యలో అందుబాటులో ఉన్నాయని పిటిషనర్ చెప్పారు. ఈ వెబ్ సైట్లకు కేంద్రం ఎందుకు అనుమతిస్తోందని ప్రశ్నించారు. ఒక్క మన దేశంలోనే 20 కోట్ల అశ్లీల వీడియోలు, వీడియో క్లిప్పులు ఆన్ లైన్ లో అమ్మకానికి ఉన్నాయని చెప్పారు. డిజిటలైజేషన్ తర్వాత ఆన్ లైన్ లో అశ్లీల కంటెంట్ కేవలం ఒక్క క్లిక్ తో అందరికీ అందుబాటులోకి వచ్చిందన్నారు. ఆన్ లైన్ లో విచ్చలవిడిగా అందుబాటులో ఉన్న ఈ అశ్లీల కంటెంట్ వల్ల ఎదిగే పిల్లల మనసులు కలుషితమవుతాయని, ఇది దుష్పరిణామాలకు దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# భారతీయ విద్యార్థులకు కెనడా వీసా షాక్!

## భారీ సంఖ్యలో వీసా దరఖాస్తుల తిరస్కరణ

**టొరంటో, నవంబరు4:** ఉన్నత విద్య కోసం కెనడా వెళ్లాలనుకుంటున్న భారతీయ విద్యార్థులకు ఆ దేశ ప్రభుత్వం గట్టి షాక్ ఇస్తోంది. ఒకప్పుడు భారతీయ విద్యార్థులకు ప్రధాన గమ్యస్థానంగా ఉన్న కెనడా, ఇప్పుడు వారి దరఖాస్తులను పెద్ద ఎత్తున తిరస్కరిస్తోంది. ఈ ఏడాది ఆగస్టు నెలలో భారతీయ విద్యార్థులు చేసుకున్న స్టడీ పర్మిట్ దరఖాస్తులలో ఏకంగా 74 శాతం తిరస్కరణకు గురైనట్లు ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2023 ఆగస్టులో ఇది కేవలం 32 శాతంగా ఉండటం గమనార్హం. కెనడా ప్రభుత్వం వరుసగా రెండో ఏడాది అంతర్జాతీయ విద్యార్థుల వీసాల జారీపై పరిమితులు విధించింది. దేశంలోకి వచ్చే తాత్కాలిక వలసదారుల సంఖ్యను తగ్గించడం, స్టూడెంట్ వీసాలకు సంబంధించి జరుగుతున్న మోసాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ కఠిన నిబంధనలను అమలు చేస్తోంది. ఈ కొత్త నిబంధనల ప్రభావం భారత్ నుంచి వచ్చే దరఖాస్తుదారులపై తీవ్రంగా పడింది. ఆగస్టు 2023లో 20,900గా ఉన్న భారతీయ విద్యార్థుల దరఖాస్తుల సంఖ్య, 2025 ఆగస్టు నాటికి కేవలం 4,515కు పడిపోయింది. వీసాల తిరస్కరణ వెనుక ప్రధాన కారణంగా వీసా మోసాలని కెనడా ఇమ్మిగ్రేషన్ విభాగం పేర్కొంది. 2023లో దాదాపు 1,550 దరఖాస్తులు నకిలీ అడ్మిషన్ లెటర్లతో వచ్చినట్లు గుర్తించామని, వాటిలో చాలా వరకు భారత్ నుంచే ఉన్నాయని తెలిపింది. గత ఏడాది పటిష్ఠమైన వెరిఫికేషన్ వ్యవస్థ ద్వారా 14,000కు పైగా నకిలీ లెటర్లను గుర్తించినట్లు వెల్లడించింది. దీంతో పాటు, విద్యార్థులు తమ ఖర్చుల కోసం చూపించాల్సిన ఆర్థిక నిల్వల నిబంధనలను కూడా కఠినతరం చేసినట్లు ఇమ్మిగ్రేషన్ శాఖ ప్రతినిధి వివరించారు. ఈ విషయంపై ఒట్టావాలోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. వీసాల జారీ కెనడా అంతర్గత విషయమైనప్పటికీ, ప్రపంచంలోనే అత్యుత్తమ ప్రతిభావంతులైన విద్యార్థులు భారత్‌లో ఉన్నారని, వారి వల్ల కెనడా విద్యాసంస్థలు ఎంతో ప్రయోజనం పొందాయని గుర్తు చేసింది. భారతీయ విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడంపై కెనడాలోని పలు ప్రముఖ యూనివర్సిటీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# కటకటాల వెనక్కి ఇజ్రాయెల్ సైనిక న్యాయవాది!



**టెల్ అవీవ్, నవంబరు 4:** ఇజ్రాయెల్ సైన్యంలో ఉన్నత స్థాయి న్యాయవాదిగా పనిచేసిన మేజర్ జనరల్ యిఫాత్ టోమర్ యెరుషాల్మి ఇప్పుడు కటకటాల వెనుక ఉన్నారు. వారం రోజుల వ్యవధిలో జరిగిన నాటకీయ పరిణామాలు దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తున్నాయి. ఉన్నపళంగా రాజీనామా చేయడం, కొద్దిసేపు అదృశ్యం కావడం, ఆ తర్వాత టెల్ అవీవ్ బీచ్‌లో కనిపించడం, చివరికి అరెస్ట్ కావడం వంటి పరిణామాలు ఇజ్రాయెల్‌ను కుదిపేస్తున్నాయి. పాలస్తీనా ఖైదీపై ఇజ్రాయెల్ సైనికులు అత్యంత దారుణంగా లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసులో కీలకమైన సర్వైలెన్స్ వీడియోను తానే లీక్ చేసినట్లు యిఫాత్ గత వారం అంగీకరించారు. సైనికుల దురాగతం తీవ్రతను బయటపెట్టేందుకే తాను ఈ పనిచేశానని ఆమె తెలిపారు. అయితే ఆమె చర్యపై ఇజ్రాయెల్‌లోని తీవ్రవాద రాజకీయ నాయకుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఒత్తిడికి తలొగ్గి ఆమె రాజీనామా చేసినప్పటికీ, ఆమెపై వ్యక్తిగత దూషణలు ఆగలేదు. ఈ క్రమంలో, యిఫాత్ తన కుటుంబానికి ఓ రహస్య సందేశం పంపి, కారును బీచ్ వద్ద వదిలి అదృశ్యమయ్యారు. ఆమె ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చనే ఆందోళనతో మిలిటరీ డ్రోన్లతో గాలింపు చేపట్టారు. చివరికి ఆదివారం రాత్రి ఆమె బీచ్‌లో ప్రాణాలతో కనిపించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కానీ, అప్పటి నుంచి ఆమెపై విమర్శల దాడి మరింత పెరిగింది. ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మద్దతుదారు, టీవీ వ్యాఖ్యాత యినోన్ మగల్ ఇక ఆమెను వేధించడం కొనసాగించవచ్చని ఎక్స్‌లో పోస్ట్ చేయడం వివాదాస్పదమైంది. యిఫాత్ ఫోన్‌లలో ఒకటి కనిపించకుండా పోవడంతో, సాక్ష్యాలను నాశనం చేయడానికే ఆమె ఆత్మహత్య నాటకమాడారని కొందరు ఆరోపిస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారం ఇజ్రాయెల్‌లో రెండేళ్లుగా యుద్ధం జరుగుతున్నప్పటికీ అంతర్గత విభేదాలు ఎంత తీవ్రంగా ఉన్నాయో చూపిస్తోంది. కోర్టు విచారణలో భాగంగా, మోసం, నమ్మకద్రోహం, న్యాయ విచారణకు ఆటంకం కలిగించడం వంటి అభియోగాలపై యిఫాత్ కస్టడీని బుధవారం వరకు పొడిగిస్తున్నట్లు జడ్జి ప్రకటించారు. ప్రస్తుతం ఆమెను సెంట్రల్ ఇజ్రాయెల్‌లోని మహిళల జైలులో ఉంచారు. ఇదే కేసుకు సంబంధించి మాజీ చీఫ్ మిలిటరీ ప్రాసిక్యూటర్ కల్నల్ మటన్ సోలోమెష్‌ను కూడా అరెస్ట్ చేసినట్లు ఇజ్రాయెల్ మీడియా తెలిపింది. 2024 జూలై 5న స్దే టెయిమాన్ సైనిక జైలులో పాలస్తీనా ఖైదీపై కొందరు సైనికులు విచక్షణారహితంగా దాడి చేసి, లైంగిక దాడికి పాల్పడ్డారని అభియోగాలున్నాయి.

# సంక్షిప్తంగా..

## బంగ్లా పాఠశాలల్లో మ్యూజిక్, పిఇటి టీచర్ల నియామకం రద్దు



ఢాకా, నవంబరు 4: **బంగ్లాదేశంలోని** పాఠశాలల్లో మ్యూజిక్, పిఇటి టీచర్ల నియామకాలను రద్దు చేస్తున్నట్లు అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో సంగీత, నృత్య ఉపాధ్యాయులను నియమించాలని అక్కడి విద్యా మంత్రిత్వ శాఖ ఇటీవల నిర్ణయం తీసుకుంది. అయితే ఈ చర్యలను ఇస్లాం వ్యతిరేక అజెండాగా అభివర్ణించిన బంగ్లా ఇస్లాం ఛాందసవాదులు యూనస్ ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తెచ్చారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా సృష్టించిన మ్యూజిక్, పిఇటి టీచర్ల పోస్టులను రద్దు చేస్తున్నట్లు విద్యా శాఖ అధికారి మసూద్ అక్తర్‌ఖాన్ ప్రకటన విడుదల చేశారు. ఈ పోస్టులను రద్దు చేయడానికి గల కారణాలను మీడియా ప్రశ్నించగా... ఆయన సమాధానం ఇవ్వడానికి నిరాకరించారు. స్థానిక మీడియా వర్గాలు వెల్లడించిన కథనాల ప్రకారం.. యూనస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బంగ్లాలో ప్రభుత్వ నిర్ణయాల్లో ఇస్లాం ఛాందసవాదుల జోక్యం పెరిగిపోతోంది.

## మణిపూర్‌లో ఎన్‌కౌంటర్.. నలుగురు ఉగ్రవాదులు హతం



**ఇంఫాల్, నవంబరు 4:** భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో యునైటెడ్ కుకీ నేషనల్ ఆర్మీ (యుకెఎన్ఎ)కి చెందిన నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. మణిపూర్‌లోని ఖన్పీ గ్రామంలో మంగళవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. భద్రతా బలగాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. ఖన్పీ గ్రామంలో 17 మంది యుకెఎన్ఎ ఉగ్రవాదులు దాగి ఉన్నారన్న సమాచారం మేరకు ఆర్మీ బలగాలు, అసోం రైఫిల్స్‌కు చెందిన పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ డాన్ పేరుతో గాలింపు చేపట్టారు. ఈ సందర్భంగా ఉగ్రవాదులు బలగాలపై కాల్పులు జరిపారు. దాంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. మరో ఉగ్రవాదిని బలగాలు అదుపులోకి తీసుకున్నాయి. మిగతా 11 మంది ఉగ్రవాలు పారిపోయారు.

## సూపర్‌పవర్‌గా ఎదుగుతున్న భారత్: అలెగ్జాండర్ స్టబ్

**హెల్సింకి, నవంబరు 4:** ప్రపంచ రాజకీయాల్లో భారత్ ప్రాముఖ్యత అంతకంతకూ పెరుగుతోన్న వేళ, ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా, చైనాల తర్వాత ప్రపంచంలో తదుపరి సూపర్ పవర్‌గా భారత్ నిలుస్తుందని ఆయన జోస్యం చెప్పారు. అదే సమయంలో, ఇంతటి ప్రాధాన్యత కలిగిన భారత్‌కు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్‌సి)లో శాశ్వత సభ్యత్వం లేకపోవడం సరికాదని స్పష్టం చేశారు. తాను భారత్‌కు గొప్ప అభిమానినని పేర్కొన్నారు. విదేశీ వ్యవహారాల్లో భారత్ అనుసరిస్తున్న స్వతంత్ర విధానాలను ఆయన ప్రశంసించారు. అంతర్జాతీయ వేదికలపై, ముఖ్యంగా ఐక్యరాజ్యసమితిలో భారత్ వంటి దేశాల పాత్ర మరింత పెరగాల్సిన అవసరం ఉందని స్టబ్ అభిప్రాయపడ్డారు. భద్రతా మండలిని సంస్కరించాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు.

## ముందుగా మేం అణుపరీక్షలను పునరుద్ధరించం: పాక్



**ఇస్లామాబాద్, నవంబరు 4:** రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణ్వాయుధాలను పరీక్షిస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇస్లామాబాద్ స్పందించింది. ఈ విషయంపై పాకిస్థాన్‌కు చెందిన ఓ ఉన్నతాధికారి అంతర్జాతీయ మీడియాకు వివరణ ఇస్తూ.. తామెప్పుడు ఇతర దేశాల కంటే ముందుగా అణు పరీక్షలను పునరుద్ధరించబోమన్నారు. అణు పరీక్షలను నిర్వహించిన మొదటి దేశం కాదని.. అదేవిధంగా అణుపరీక్షలను తిరిగి ప్రారంభించే మొదటి దేశంగానూ తాము ఉండబోమని స్పష్టం చేశారు. ఈ విషయంపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ సైతం స్పందించారు. బాధ్యతాయుతమైన అణ్వాయుధ దేశంగా చైనా ఎల్లప్పుడూ ఆత్మరక్షణ అణువ్యూహాన్ని సమర్థిస్తుందన్నారు. అణు పరీక్షలు నిలిపి వేయాలనే విషయంలోనూ తాము అదే నిబద్ధతకు కట్టుబడి ఉంటామన్నారు.

5-11pg6exHMNWJQE.qxdo/p:5-11pg6exHMNWJQE.qxd 1/1/02 6:00 AM Page 1



# అమరావతి అభివృద్ధికి రూ.32,500 కోట్లు



- నిధుల సమీకరణకు సిఆర్‌డిఏ ప్రణాళికలు
- ఎడిబి, వరల్డ్ బ్యాంక్ నుంచి రూ.14,000 కోట్లు
- ఎన్‌ఏబిఎఫ్ఐడి నుంచి రూ.10 వేల కోట్లు
- నాబార్డు నుంచి రూ.7,000 కోట్లు రుణాలు
- ఎపిపిఎఫ్‌సి నుంచి రూ.1500 కోట్లు మంజూరు
- మరింత వేగంగా రాజధాని పనులు

విజయవాడ, నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని అభివృద్ధి చేయడానికి రూ. 32,500 కోట్ల నిధులు సమీకరించేందుకు రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సిఆర్‌డిఏ) ప్రణాళికలు సిద్ధం చేసింది. అందుకోసం ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు, నాబార్డు సహాత పలు ఆర్థిక సంస్థల నుంచి రుణం తీసుకోవాలని నిర్ణయించింది. కాగా, ఇప్పటికే సిఆర్‌డిఏ ప్రపంచ బ్యాంకు, ఎడిబిల నుంచి రూ.15,000 కోట్ల రుణం తీసుకుంది. హడ్కో నుంచి తీసుకున్న రూ.11 వేల కోట్లతో కలిపి మొత్తం రూ.26,000 కోట్ల లోన్ తీసుకుంది. ఇప్పుడు మరిన్ని నిధుల సమీకరణ కోసం ప్రయత్నిస్తోంది.



రూ.32,500 కోట్లలో.. ప్రపంచ బ్యాంకు, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు (ఏడీబీ) సంయుక్తంగా రూ.14,000 కోట్ల రుణం మంజూరు చేయనున్నాయి. ఇక నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ (ఎన్‌ఏబిఎఫ్ఐడి) నుంచి రూ.10,000 కోట్లు నిధులు సమకూరనున్నాయి. నాబార్డు రూ.7000 కోట్లు సమకూర్చనుండగా.. ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఎపిపిఎఫ్‌సి) రూ. 1500 కోట్లు మంజూరు చేయనుంది. ఎపిపిఎఫ్‌సి ఇవ్వనున్న లోన్‌పై ఇప్పటికే ఒప్పందం కూడా కుదిరింది.

అమరావతి ప్రాజెక్టుపై ప్రపంచ బ్యాంకు మొదటినుంచి సానుకులంగానే ఉంది. రాజధాని నిర్మాణం కోసం లోన్ ఇచ్చేందుకు 2019కి ముందు నుంచే సిద్ధంగా ఉంది. మాజీ ముఖ్యమంత్రి జగన్ హయాంలో పనులు ముందుకు సాగకపోవడం వల్ల ఈ ప్రక్రియ నిలిచిపోయింది. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ప్రపంచ బ్యాంకుతో సంప్రదింపులు జరిపారు. ఈ నేపథ్యంలో రూ.15,000 కోట్లు లోన్ ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంకు ఆమోదం తెలిపింది. ఈ మొత్తంలో ప్రపంచ బ్యాంకు, ఎడిబి సంయుక్తంగా సుమారు రూ.13,500 కోట్లు ఇచ్చాయి. మిగతా రూ.1,500 కోట్లు మ్యాచింగ్ గ్రాంట్ కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. కాగా, ఈ నిధులతో సిఆర్‌డిఏ 50 పనులు చేపడుతుతోంది. రాజధాని నిర్మాణం కోసం ఇటీవల మరో రూ.14 వేల కోట్లు రుణం ఇచ్చేందుకు కూడా ప్రపంచ బ్యాంకు, ఎడిబి ఆసక్తి చూపించాయి. దీనికి సంబంధించిన ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ఈ వారంలోనే కేంద్ర ఆర్థిక శాఖకు అందజేసే అవకాశం ఉంది. కేంద్రం ఓకే చెబితే.. ప్రపంచ బ్యాంకు, ఎడిబిల బోర్డుల ఆమోదం కోసం ఫైల్ వెళ్తుంది. కాగా, ఈసారి కూడా ఈ రూ.14,000 కోట్లలో కొంత మొత్తాన్ని మ్యాచింగ్ గ్రాంట్‌గా సమకూర్చాల్సి వస్తుంది. మరి గతంలో లాగానే దాన్ని కేంద్రం ఇస్తుందా లేక రాష్ట్ర ప్రభుత్వమే భరించాలా అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ రుణం మంజూరు అయితే.. రాజధాని అభివృద్ధి పనుల్లో వేగం పెరుగుతుంది.



స్వర్ణముఖి నది తీరాన స్నానఘట్టాల దృశ్యం

# శ్రీకాళహస్తీరాలయంలో భక్తుల ఇబ్బందులెన్నెన్నో...

**ఈశ్వర భక్తులతోపాటు... అయ్యప్ప భక్తుల తాకిడి**

**స్నానాలకు కటకట... పనిచేయని స్నానఘట్టాల షవర్లు**

**నదిలో స్నానం చేద్దామంటే అనువుగా లేని చోటు**

శ్రీకాళహస్తి, నవంబరు 4 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయానికి కార్తీక మాసం ప్రారంభం నుంచి అయ్యప్ప భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. ప్రతి రోజూ శబరిమల వెళ్ళు తెలుగు రాష్ట్రంలోని అయ్యప్ప భక్తులు, అలాగే దర్శనం చేసుకొని తిరుగు పయనంలో శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తులు రాత్రి బస చేసి వేకువ జామున స్నాన మాచరించి స్వామి వారిని దర్శించుకోవటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ఆలయానికి వచ్చే భక్తులు 'స్వర్ణముఖి తీరాన' కైలాసనాధ స్నానఘట్టాలను ఏర్పాటు చేసారు. ఇక్కడ మహిళలు, పురుషులు వేర్వేరుగా స్నాన మాచరించటానికి స్నాన ఘట్టాలను ఏర్పాటు చేసారు. వాటికి షవర్లు ఏర్పాటు చేసారు. భక్తుల సౌకర్యార్థం సదుపాయాలు కల్పించుటకు దేవస్థానం లక్షలు వెచ్చిస్తుంది. కానీ పర్యవేక్షణ కొరవడుతుంది. భక్తులు పడుతున్న బాధలను దేవస్థానం అధికారులు పట్టించుకోవటం లేదు. ప్రస్తుతం స్నాన ఘట్టాల్లో వాల్స్ పనిచేయక పోవటంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. స్నానమాచరించి దర్శనానికి వెళ్ళాలంటే కొళాయిలు పని చేయటం లేదు. పని చేస్తున్న ఒకటి ఆర కొళాయిల వద్ద గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తుంది. ఓ వైపు సూర్యోదయానికి ముందే స్వామి అమ్మవార్లను దర్శించు కోవాలనుకునే భక్తులకు నిరాశ తప్పటం లేదు. స్వర్ణముఖి నదిలో దిగి స్నానమాచరిద్దామనుకుంటే 'ఇసుకాసురుల దాహానికి' నదిలో మడుగులు ఏర్పడ్డాయి. ఎక్కడ కాలుపెడితే ఏమౌతుందో అని భయభ్రాంతులు అవుతు న్నారు. అధికారులు స్పందించి స్నానఘట్టాల వద్ద కొళాయిలు సరిచేసి భక్తులకు స్నానమాచరించే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# 7న కళ్యాణదుర్గానికి మంత్రి లోకేష్

- మహిళలతో ప్రత్యేక సమావేశం
- 8న కనకదాసు విగ్రహం ఆవిష్కరణ
- ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



అనంతపురం, నవంబరు 4 ప్రభాత వార్త బ్యూరో: తెలుగుదేశం పార్టీ యువనేత, మంత్రి నారా లోకేష్ ఈ నెల 7, 8 తేదీల్లో అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియో జకవర్గానికి వస్తు న్నారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆహ్వానం మేరకు మంత్రి నారా లోకేష్ ఇక్కడికి వస్తున్నారు. 7న కళ్యాణదుర్గంలో ఆ నియోజకవర్గంలోని మహిళా మణులతో ఎమ్మెల్యే సురేంద్ర బాబు ఏర్పాటు చేసే ప్రత్యేక సమావేశంలో మంత్రి లోకేష్ పాల్గొననున్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్న లక్ష్యంతో వారికి దిశ దశను మంత్రి లోకేష్ ద్వారా తెలియజేయాలన్న ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 7వ తేదినే పార్టీ క్రియాశీలక కార్యకర్తలను కూడా కలుసుకుని, ఆ రోజు రాత్రి కళ్యాణదుర్గంలోనే బస చేయనున్నారు. 8వ తేదిన కురుబ కులస్తుల ఆరాధ్య దైవమైన కనకదాసు జయంతి ఉత్స వాలలో కళ్యాణదుర్గంలో మంత్రి లోకేష్ పాల్గొననున్నారు. ఇందులో భాగంగా ఎక్కడా లేనివిధంగా కళ్యాణదుర్గంలో కనకదాస సర్కిల్‌లో 9.50 అడుగులతో తయారు చేసిన కనకదాస విగ్రహాన్ని కూడా మంత్రి నారా లోకేష్ చేతులు మీదుగా ప్రారంభించనున్నారు. కనకదాస సర్కిల్‌ను అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు భారీ సన్నాహాలు చేస్తున్నారు.

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వాల్మీ కులతోపాటు కురుబలు కూడా ఎక్కువగా ఉన్నందున భారీ కనకదాసు విగ్రహాన్ని ఏర్పాటు చేసి మంత్రి నారాలోకేష్ చేతులు మీదుగా ఆవిష్కరింప చేయాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు గట్టి ప్రయత్నాల్లో ఉన్నారు. అందులో భాగంగా మంత్రి నారా లోకేష్ కళ్యాణదుర్గం రాక ప్రోగ్రాం కూడా ఖరారైంది. మంగళవారంలో మంత్రి నారాలోకేష్ పర్యటన విజయవంతం చేయాలన్న ఆలోచనతో ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఎంపిలు అంబికా లక్ష్మినారాయణ, బికె పార్థసారథి, జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా ఎస్పీ డి.జగదీష్, ఇతర అధికారులతో పాటు టిడిపి నాయకులు అవినాష్, తేజ, బోరంపల్లి ఆంజినేయులు తదితర ముఖ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. 7, 8 తేదీల్లో జరగబోయే కార్యక్రమాలను మంత్రి నారా లోకేష్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు గట్టి పట్టుదలతో ఉన్నారు.

# ఆదరణ 3.0కి రూ.వెయ్యి కోట్లు

- చేతివృత్తిదారులను ప్రోత్సహించడమే లక్ష్యం
- మంత్రి ఎస్.సవిత వెల్లడి



విజయవాడ, నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: చేతివృత్తిదారులను ప్రోత్స హించేందుకు ఆదరణ 3.0 పథానికి రూ.వెయ్యి కోట్లు కేటాయించినట్లు బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మంత్రి సవిత మీడియాతో మాట్లాడుతూ . బిసిలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రతి బిసి కుటుంబం నుంచి ఒకరు పారిశ్రామికవేత్తగా ఎదరాలన్నదే ప్రభుత్వ లక్ష ్యమన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో అధికంగా లబ్ధిపొందేది బిసిలేనని, మెగా డిఎస్సిలోను బిసి వార్గాల అభ్యర్థులు అధిక సంఖ్యలో ఎంపికయ్యారని వెల్లడించారు. ఆదరణ పథకం అమలుపై కార్పొరేషన్ డైరెక్టర్లు, ఛైర్మన్లు సలహాలు, సూచనలు ప్రభుత్వానికి నివేదించి పథకాన్ని మరింత పారదర్శకంగా ఎటువంటి లోపాలు లేకుండా అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.

**నేతన్నలను అన్ని విధాలా ఆదుకుంటాం**

నేతలన్నలనను అన్ని విధాల అభివృద్ధి చేయ డమే ప్రభుత్వ లక్ష ్యమని చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయం లో మంత్రిని చేనేత ఐక్య కార్యాచరణ సమితి నాయ కులు కలిశారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆప్కో షోరూములు, ఆన్‌లైన్‌లో విక్రయాలు పెంచేలా చర్యలు తీసుకుంటు న్నట్లు మంత్రి తెలిపారు. మొంథా తుపాను కారణంగా నష్టపోయిన నేత కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుం టుందని చెప్పారు. 50 కిలోల బియ్యం, నిత్యావ సరాలు పంపిణీ చేయడంతోపాటు, నూలు, ఇతర రసా యనాలు నీటి పాలైన నేత కార్మికులకు రూ.5 వేలు సాయం చేస్తున్నట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో చేనేత ఐక్య కార్యాచరణ సమితి నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, పి.బాలకృష్ణ, రామనాథం, పూర్ణచంద్ర బాబు, కోటేశ్వరరావు, బాలజి, కుమారి, రామారావు కృష్ణారావు తదితరులు ఉన్నారు.

**లోకోమోటర్ దివ్యాంగులకు ఉచితంగా త్రీ వీలర్ మోటర్ సైకిళ్లు**

# 25లోగా దరఖాస్తులు చేసుకోవచ్చు

విజయవాడ, నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో అర్హులైన లోకోమోటర్ దివ్యాంగులకు ఉచితంగా రెట్రోఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాల మంజూరు పథకానికి అర్హులై అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర దివ్యాంగులు, వృద్ధుల సహాయ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బి. రవిప్రకాష్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుకూల వాహనం నడపడానికి అవసరమైన డ్రైవింగ్ లైసెన్స్ ఉండి, రెగ్యులర్ డిగ్రీ, ఆ పై ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులు, పదో తరగతి ఉత్తీర్ణులై స్వయం ఉపాధితో జీవిస్తూ రాష్ట్రానికి చెందినవారై ఉండాలన్నారు. అర్హులైన వారు, పూర్తి వివరాలకు సంబంధిత వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా 25 నవంబరు 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలని రవిప్రకాష్ రెడ్డి తెలియజేశారు.



మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేస్తున్న ఎస్పీ తుషార్ డూడి

# భారీగా మొబైల్ ఫోన్లు రికవరీ

**చిత్తూరు ఎస్పీ తుషార్ డూడి వెల్లడి**

చిత్తూరు, నవంబరు 4 ప్రభాతవార్త: చిత్తూరు క్రైం పోలీసులు చాట్‌బాట్, సిఇఐఆర్ సేవల ద్వారా మంగళవారం మరో 63 లక్షల రూపాయల విలువైన 315 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. చిత్తూరు పోలీసు గెస్ట్‌హౌస్‌లో మంగళవారం ఎస్పీ తుషార్ డూడి 'మొబైల్ రికవరీ మేళా'ను నిర్వహించి ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు పోలీసులు స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లను అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 13 దశల్లో 8.55 కోట్ల రూపాయల విలువైన 4,106 మొబైల్ ఫోన్లను చాట్‌బాట్, సిఇఐఆర్ సేవల ద్వారా స్వాధీనం చేసుకుని మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారికి అందజేసినట్లు వివరించారు. మొబైల్ ఫోన్‌ను ఎలాంటి ఫిర్యాదు లేకుండా, పోలీస్ స్టేషన్‌కు వెళ్ళకుండా, ఎఫ్ఐఆర్ నమోదు కాకుండా, ఇంట్లో కూర్చొని పోలీసు వారి చాట్‌బాట్, సిఇఐఆర్ సేవల ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను మళ్ళీ పొందవచ్చునన్నారు. జిల్లాలో 13వ విడతలో 315 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందిస్తున్నా మన్నారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను చిత్తూరు క్రైమ్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ ఉమామహేశ్వర్‌రావుతో పాటు చాట్‌బాట్ సిబ్బంది బాపూజీ, రఘురామన్‌ల ఆధ్వర్యంలో మొబైల్ ఫోన్లను రికవరీ చేశారన్నారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు మన రాష్ట్రంలోనిదే కాకుండా ఇతర రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందిస్తున్నామన్నారు. మొబైల్ ఫోన్లకు సంబంధించి మరిన్ని పెండింగ్‌లు వున్నాయని వాటిని సైతం త్వరలో రికవరీ చేస్తామన్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థలు జవాబుదారీతనంతో పనిచేయాలి

**శాసన సభ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్**



విజయవాడ, నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రభుత్వ రంగ సంస్థలు పారదర్శ కంగా, జవాబుదారీతనంతో పనిచేయాలని రాష్ట్ర శాసన సభ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ అన్నారు. మంగళ వారం కూన రవికుమార్ అధ్యక్షతన రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్, రాష్ట్ర వైద్య సేవలు. మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొ రేషన్, ఎపి ఏవియేషన్ కార్పొరేషన్, ఎపి ఎయిర్‌పోర్ట్స్ అభివృద్ధి కార్పొరేషన్ కార్యకలా పాలపై కమిటీ సమీక్షి ంచింది. కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి నిధులు పొందుతున్న ప్రతి సంస్థ విధిగా గణాంకాలు, ఆడిట్, విత్తం వివరాలు పక్కాగా ఉండాలన్నారు. ప్రతి ఆర్థిక సంవత్స రంలోగా తనిఖీలు పూర్తి కావాలని స్పష్టం చేశారు. శాసన సభ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ ప్రభుత్వ రంగ సంస్థల పని సామర్థం, జవాబుదారీతనాన్ని పరిశీలిస్తుందని చెప్పారు. సంస్థలు మంచి పనితీరుతో పనిచేయడం వలన ఆదాయం పెరుగుటకు అవకాశం ఉందని తెలిపారు. ప్రతి సంస్థ వార్షిక కార్యకలాపాలు, వార్షిక ఆదాయం, వ్యయంపై విధిగా నివేదికలు సమర్పించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి సంస్థ కార్యకలా పాలను క్షుణ్ణంగా విచారణ చేశారు. ఆడిట్ అభ్యంతరాలను సైతం సంస్థలు సమర్పించాలని ఆయన చెప్పారు. సంస్థలు నిర్దేశిత కాలంలో సమర్పించక పోవడానికి అంతర్యాలను ఆరా తీసారు. వచ్చే బడ్జెట్ సమావేశాల నాటికి నివేదికలు తాజా పరచాలని ఆదేశించారు. ఎపి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ మినహా ఇతర అధికారులు హాజరు కావడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ సమీక్షను నిర్వహించలేదు. డెయిరీ డెవల ప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ హాజరు కాకపోవ డంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్పొరేషన్ ఇతర అధికారులు హాజరు కావడం పట్ల సమీక్షను నిర్వహించలేదు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్, గిడ్డి సత్యనారాయణ, కుమార్ రాజా వర్మా, వసంత వెంకటకృష్ణ ప్రసాద్, బుమ్మిరెడ్డి రామగోపాల రెడ్డి, ఎపి అటవీ అభివృద్ధి సంస్థ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డా.ఎస్.ఎస్.శ్రీధర్, రాష్ట్ర వైద్య సేవలు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గిరీషా, ఎపి ఎయిర్ పోర్టుల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్ ఆదిత్య, కాంట్రాక్టర్ ఇషాక్ భాషా, గౌతు శిరీష ఐతబతుల ఆనందరావు, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజా వలి, డిప్యూటీ కలెక్టర్ విజయ లక్ష్మి, కమిటీ సహాయ కార్యదర్శి యు.నాగమునయ్య, ప్రిన్సిపాల్ ఆడిట్ అండ్ అకౌంట్స్ జనరల్ కార్యాలయ సీనియర్ ఆడిట్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# కార్తీక పౌర్ణమి సందర్భంగా పటిష్ట భద్రతా చర్యలు

నెల్లూరు క్రైమ్, నవంబరు 4 ప్రభాతవార్త: ప్రజలు సురక్షితంగా, ప్రశాంతంగా కార్తీక పౌర్ణమి పండుగ జరుపుకోవాలని ఎస్పీ అజిత వేజెండ్ల ఆకాంక్షించారు. కార్తీక పౌర్ణమి సంద ర్భంగా నేడు జిల్లా పరిధిలోని శివాలయాలు, పవిత్ర దేవాలయాలు తదితర ప్రాంతాల్లో కూడా భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో, జిల్లా పోలీస్ శాఖ పటిష్ట భద్రతా చర్యలను చేపట్టిందని ఎస్పీ పేర్కొన్నారు. భక్తుల భద్రత, సౌకర్యం దృష్ట్యా అన్ని సబ్ డివిజన్ల పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఆలయాల వద్ద పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రద్దీ అధికంగా ఉన్న ప్రదేశాల్లో క్యూలైన్ వ్యవస్థలు, పార్కింగ్ సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ అంశాలను సమగ్రంగా పర్య వేక్షించాలని ఆమె ఆదేశించారు. భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకునే విధంగా క్యూలైన్‌లు ఎటువంటి ఆటంకం లేకుండా ఉండేలా, మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లల కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని, నిరంతర గస్తీ ఏర్పాటు చేయాలని సూచించారు. నదీ, సముద్రం తదితర స్థాన వాటికల వద్ద అప్రమత్తంగా ఉంటూ నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. రద్దీగా ఉండే ఆలయాలు, ఘాట్ల వద్ద తోపులాటలు, తొక్కిసలాటలు జరగకుండా క్యూ లైన్లలో మాత్రమే ముందుకు సాగాలన్నారు. రద్దీ అధికంగా ఉన్న సమయాల్లో ప్రజలు సహనం పాటించి, పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**తుపాను బాధితులను పరామర్శించే అర్హత**

# జగన్‌కు లేదు: మంత్రి సవిత

విజయవాడ, నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: మొంథా తుపాను బాధితులను పరామర్శించే అర్హత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లేదని మంత్రి ఎస్.సవిత అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తుపాను ఎప్పుడు రాష్ట్రంపై ప్రభావం చూపుతన్నా ఆయన రాష్ట్రంలో ఉండరని విమర్శించారు. తుపాను నష్టం అంచనాలు పూర్తయి కేంద్రానికి నివేదిక కూడా వెళ్లిపోయాక ఇప్పుడు పరామర్శ అంటూ జగన్ వెళుతున్నారని మండిపడ్డారు. రైతులను అప్పుడు ఇప్పుడు ఎప్పుడు ఆదుకున్న పార్టీ టీడీపీ, కూటమి ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. జగన్ అధికారంలో ఉండగా అమరావతి రైతులను ముప్పుతిప్పలు పెట్టారని, ఇప్పుడు రైతుల పరామర్శ అంటారా అంటూ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి హయంలో కేంద్రం ఇచ్చే సాయంతో కలుపుకుని ఏడాదికి ఇచ్చింది రైతుభరోసాగా రూ.13,500 మాత్రమే అని చెప్పుకొచ్చారు. కానీ కూటమి సర్కార్ ఏడాదికి రూ.20 వేలు అన్నదాత సుఖీభవ కింద అందిస్తోందని, రైతుల సంక్షేమం చూస్తోందని తెలిపారు. రైతు అమ్మిన ధాన్యానికి డబ్బులు ఇవ్వకుండా జగన్ సర్కార్ ఎగవేస్తే వాటిని కూటమి తీర్చిందని చెప్పారు. పంట కొనుగోలు చేసిన 24 గంటల నుంచి 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తోందని మంత్రి సవిత పేర్కొన్నారు.

**దళిత, గిరిజన పారిశ్రామికవేత్తలకు**

# వందశాతం రాయితీలివ్వాలి

విజయవాడ, నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోని దళిత, గిరిజన పారిశ్రామికవేత్తలకు రాయితీలను నూరు శాతం వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. 7,675 దళిత, 1,320 గిరిజన పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం రూ.1,200 కోట్ల రాయితీలను తక్షణమే విడుదల చేయాల్సి ఉందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి రాయితీలు అందకపోవడంతో దళిత, గిరిజన పారిశ్రామికవేత్తలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు రాష్ట్రం స్వర్గధామమని దేశ విదేశాల్లో పెట్టుబడిదారుల వెంటపడి అనేక రాయితీలు కల్పిస్తుందని, రాష్ట్రానికి చెందిన దళిత, గిరిజన పారిశ్రామికవేత్తలకు ఏళ్ల తరబడి రాయితీలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేయడం సరైందికాదని అన్నారు. గత నాలుగేళ్లుగా వీరికి ఒక్క రూపాయి చెల్లించకపోవడం దుర్మార్గమని వెల్లడించారు. విశాఖ భాగస్వామ్య సదస్సుకు రూ.300 కోట్లు కేటాయించిన ప్రభుత్వం, దళిత, గిరిజన పారిశ్రామికవేత్తల రాయితీల చెల్లింపునకు కేవలం రూ.206 కోట్లు కేటాయించడాన్ని తప్పుబట్టారు.

# కేంద్ర 8వ వేతన సంఘాన్ని ఏర్పాటుచేస్తూ గెజిట్ జారీ

గుంతకల్లు రైల్వే, నవంబరు 4 ప్రభాతవార్త: కేంద్ర 8వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటుచేస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. జస్టిస్ రంజన ప్రకాశ్ దేశాయ్ అధ్యక్షతన పార్ట్ టైం సభ్యుడిగా ప్రొఫెసర్ పులక్ ఘోష్, మెంబర్ సెక్రటరీగా పంకజ్ జైన్‌లను నియమించారు. కేంద్ర ప్రభుత్వ సర్వీసులలోని మంత్రిత్వశాఖల పనితీరు, వేతన విధానం, సుప్రీంకోర్టు, వివిధ రాష్ట్రాల హైకోర్టులు, కేంద్ర పాలిత రాష్ట్రాల న్యాయాధికారుల వేతనాలు, ఉత్పాదకత ప్రతిపాదిత బోనస్ చెల్లింపు ప్రక్రియ, గ్రాట్యుటీ, జాతీయ పెన్షన్ పథకం, ఏకీకృత పెన్షన్ పథకాలను సమీక్షి ంచి, అధ్యయనం చేసి నిర్ణీత 18 నెలలలోపు నివేదికను సమర్పించాలని కేంద్రం తన గెజిట్ నోటిఫికేషన్‌లో 8వ వేతన సంఘాన్ని ఆదేశించింది.

# అవినీతి రహితంగా పనిచేయండి: డిఆర్‌ఎం



గుంతకల్లు రైల్వే, నవంబరు 4, ప్రభాతవార్త: రైల్వే సిబ్బంది అవినీతి రహితంగా పనిచేసి రైల్వే పరువు ప్రతిష్టలను కాపాడాలని డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా అన్నారు. విజిలెన్స్ వారోత్స వాల సందర్భంగా మంగళ వారం స్థానిక రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అత్యాశతో అక్రమార్జన లకు పాల్పడి విజిలెన్స్, సిబిఐలకు పట్టుబడి అవమానాలను ఎదుర్కోవడం కంటే ఉన్న దాంట్లో సంతృప్తి పొందాలన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడే వారికి సమాజంలో ఎంత మాత్రం విలువ ఉంటుందనేది ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. కేవలం సదరు వ్యక్తులపైనే కాకుండా దాని ప్రభావం కుటుంబ వ్యవస్థపై సైతం తీవ్రంగా ఉంటుందని పేర్కొన్నారు. విజిలెన్స్ వారోత్స వాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో హిందీ భాషలో తాండూరుకు చెందిన లోకో పైలట్ రవి రాబర్ట్ ముర్మకు ప్రథమ బహుమతి లభించగా, గుత్తిలో లోకో పైలట్‌గా పనిచేస్తున్న భోలా ప్రసాద్‌కు ద్వితీయ బహుమతి లభించింది.

అలాగే ఆంగ్లభాషలో నంద్యాలకు చెందిన సీనియర్ ఏఎల్‌పి అఖిల్ సింగ్‌కు ప్రథమ బహుమతి లభించగా, ధర్మవరంకు చెందిన లోకో పైలట్ వి.కిశోర్ కుమార్‌కు ద్వితీయ బహుమతి లభించింది. విజేతలకు డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే విజిలెన్స్ ఉన్నతాధికారులు బి.శివప్రసాద్, ఎస్ ఆర్ షెల్కే, డిపిఓహెచ్ ఎల్ఎన్ ప్రసాద్, ఆయా విభాగాల సంబంధిత అధికారులు రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# బెదిరింపులకు భయపడం

**- వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి విమర్శ**

అనంతపురం, నవంబరు 4 ప్రభాతవార్త బ్యూరో: అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భూ కబ్జాలు, దౌర్జన్యాలు, డబుల్ రిజిస్ట్రేషన్లపై ప్రశ్నిస్తే వ్యక్తిగత బెదిరింపులకు పాల్పడుతున్నారని, మీ బెదిరింపులతో మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తే భయపడే ప్రసక్తి లేదని వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. జిల్లా వైసిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. జిల్లాలో అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల అవినీతి, దౌర్జన్యాలు, కబ్జాలను ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని విమర్శించారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తనకు 450 ఎకరాలు ఉన్నాయని ఆరోపించారని ఆ భూములు ఎక్కడు న్నాయో చూపిస్తే మంచిదని ఎద్దేవా చేశారు. తమ కుటుంబం సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో కొనసాగుతున్నా ప్రజా సంక్షేమం కోసమే పని చేశామని, తమ చరిత్ర తెరిచిన పుస్తకం లాంటిదని ఆయన స్పష్టం చేశారు. మీ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. మీ దౌర్జన్యాలు, అక్రమార్జనలపై పోరాడుతూనే ఉంటామని హెచ్చరించారు. బెదిరింపులతో మా గొంతు నొక్కే ప్రయత్నం చేసినా వెనకడుగు వేసే ప్రసక్తి ఉండదని ఆయన స్పష్టం చేశారు.

కరువు మండలాల ప్రకటనలో అనంతపురం జిల్లాలో ఒక్క మండలాన్ని కూడా ప్రకటించక పోవడంతో జిల్లా రైతాంగానికి తీరని అన్యాయం జరిగే అవకాశం ఉంద న్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతిని ధులు, అధికారులు కళ్లు తెరిచి కరువు మండ లాలుగా ప్రకటించే దిశగా చర్యలు తీసుకో వాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల పక్షాన ఉద్యమిస్తామని ఆయన హెచ్చరిం చారు. విలేకర్ల సమావేశంలో రైతు విభాగం జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెన్నోభిలేసు, ఎస్సీ సెల్ నగరాధ్యక్షులు పసలూరు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీనివాస కళ్యాణంలో పట్టువస్త్రాలు సమర్పించిన స్పీకర్ అయ్యన్న దంపతులు

**నర్సీపట్నంలో వైభవంగా స్వామివారి కళ్యాణ మహోత్సవం -కనులారా తిలకించి తరించిన వేలాది మంది భక్తులు**

నర్సీపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త:

నర్సీపట్నంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం సోమవారం 8వ పేజీలో



### రాష్ట్రానికి గూగుల్ కంపెనీ రావడం

# విద్యార్థులకు సువర్ణావకాశం




**మొబైల్ టెక్నాలజీని అభివృద్ధికి ఉపయోగించుకోండి .. 'మన దేశం - మన రాష్ట్రం - మన ఆవిష్కరణలు' సదస్సులో స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

విశాఖపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త :

సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతూ.. అందరికీ అందుబాటులోకి వచ్చిన ఈ కాలంలో, సెల్ ఫోన్స్ వల్ల విద్యార్థులకు ఎన్నో నష్టాలున్నాయని, వాటి పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సూచించారు. 'మన దేశం - మన రాష్ట్రం - మన ఆవిష్కరణలు' అంశంపై కె ఎల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో విశాఖలోని శ్రీ చైతన్య కళాశాల స్టీల్ ప్లాంట్ ప్రాంగణంలో జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ.. సెల్ ఫోన్స్‌లో వస్తున్న అసభ్య సన్నివేశాలు, చిత్రాలు, సంభాషణల కారణంగా విద్యార్థుల మనసు చెడు దారి వైపు మళ్ళుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై విద్యార్థులలోనూ, తల్లిదండ్రులలోనూ అలాగే సమాజం మొత్తంలో ఆలోచన, చైతన్యం రావలసిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని దేశాభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యా రంగం చాలా అభివృద్ధి చెందిందని, ఎన్నో ఉన్నతమైన కోర్సులు అందుబాటులోకి వచ్చాయని, విద్యార్థులు వారికి నచ్చిన కోర్సులు చదువుకుని అభివృద్ధిలోకి రావాలని అన్నారు. రాష్ట్రానికి గూగుల్ కంపెనీ రావడం శుభ పరిణామం అని, ఆ కంపెనీ రావడం కోసం ముఖ్యమంత్రి గారి కృషి అనిర్వచనీయమని కొనియాడారు. ఎన్నో దేశాలు, రాష్ట్రాలు ఇటువంటి కంపెనీల కోసం పోటీ పడుతున్నా యని, అటువంటి తరుణంలో మన రాష్ట్రానికి కంపెనీలు రావడం విద్యార్థులకు సువర్ణ అవకాశమని అన్నారు. యువత అన్ని రంగాల్లో రాణించాలని, అలాగే రాజకీయాలలోకి కూడా యువత రావాలని పిలుపుని చ్చారు. పరిశోధనల్లో విద్యార్థులు చూపిస్తున్న చొరవ ప్రశంసనీయమని అయ్యన్నపాత్రుడు కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ డీన్ రఘు కుమార్, ఏజీఎం శ్రీనివాసరావు, కె ఎల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ షణ్ముఖ్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ హెచ్. ఎస్. ఆర్. మూర్తి, జోనల్ హెడ్ రాధాకృష్ణ పాల్గొన్నారు. అనంతరం ఇంటర్ మార్కుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మెమెంటోలు, మెడల్స్ అందజేశారు.

# విశాఖలో భూప్రకంపనలు




**భూకంప కేంద్రం రిక్టర్ స్కేల్‌పై 3.7 తీవ్రత -పలు ప్రాంతాల్లో కంపించిన భూమి -భయాందోళనలకు గురైన జనం**

8లో

(ప్రభాతవార్త - విశాఖపట్నం)

విశాఖ నగరంలోని కొన్ని ప్రాంతాల్లో మంగళవారం తెల్లవారుజామున స్వల్పంగా భూమి కంపించింది. ఆరిలోవ, అడవివరం, రుషికొండ, మాధవధార, అక్కయ్యపాలెం, హెచ్ బి కాలనీ, అల్లిపురం, ఎండాడ మధురవాడ, మహారాణిపేట, కైలాసపురం తదితర ప్రాంతాల్లో తెల్లవారుజామున 4.16 నుంచి 4.20 గంటల మధ్య స్వల్ప భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. సింహాచలం పరిసరాల్లో కూడా స్వల్పంగా భూమి కంపించింది. అలాగే భీమిలి బీచ్ రోడ్డులో పెద్ద శబ్దంతో భూప్రకంపనలు 8వ పేజీలో

# స్టీల్‌ప్లాంట్ పర్మినెంట్ ఉద్యోగాల పేరిట టోకరా



**భార్యాభర్తల నుండి రూ. 91 లక్షలు మోసం -ఐదుగురు నిందితుల అరెస్టు -మోసం చేసిన డబ్బుతో ఆస్తులు కొనుగోలు చేసిన వైనం -ఈ కేసులో మరో ఎనిమిది మంది ప్రమేయం - త్వరలో వారిని కూడా అరెస్టు చేస్తామన్న పోలీసులు**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువ దంపతులను మోసం చేసి కోట్లాది రూపాయలు తీసుకున్న కేసులో ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..గాజువాక చెట్టివాణిపాలెం ప్రాంతంలో సినగం అలేఖ్య (24)) వినాయక రావు దంపతులు నివాసం ఉంటున్నారు. అలేఖ్య డయాలసిస్‌లో డిప్లొమా చేసింది.. ప్రస్తుతం ఆమె నర్సింగ్ చదువుతోంది. ఆమె భర్త బి.టెక్ చదివి ఉద్యోగం కోసం చూస్తున్నాడు. ఈ దంపతులు మంచి ఉద్యోగం చేయాలనే ఆలోచనలో 8వ పేజీలో

## కార్యకర్తలకు బీమా పత్రాలు అందజేసిన గంటా


9లో

## మంగళగిరిలో జనవాణి కార్యక్రమంలో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్


8లో

## సమన్వయంతో భాగస్వామ్య సదస్సుకు పటిష్ఠ ఏర్పాట్లు

**సీపీ, జేసీ, డీసీపీలతో కలిసి సమీక్షించిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్**


8లో

## 'లంకవానిపాలెం' సమస్యలపై కదిలిన యంత్రాంగం

**అభివృద్ధి పనులపై హామీలు -సమస్యలపై సర్పంచ్ దొరబాబు ఇచ్చిన ఫిర్యాదుతో కదిలిన యంత్రాంగం.. -గ్రామానికి మంచిరోజులు వచ్చాయంటూ ప్రజలు కితాబు**


8లో

## సైబర్ నేరగాళ్లకు సిమ్ కార్డులు, సోషల్ మీడియా ఖాతాలు సమకూరుస్తున్న ముఠా అరెస్ట్




**ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవు -విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి**

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

కస్టమర్ల ఐడీలతో వాళ్లకే తెలియకుండా నకిలీ సిమ్ కార్డులను యాక్టివేట్ చేస్తారు. ఆ తర్వాత ఒక్కో సిమ్ కార్డుతో సుమారు ఐదు నుంచి ఆరు జిమెయిల్ అకౌంట్స్ క్రియేట్ చేస్తారు. ఆ తర్వాత సోషల్ మీడియా అకౌంట్స్ తెరిచి వాటితో, బ్రాండ్స్ ప్రమోషన్స్, యూట్యూబ్ న్యూస్ పెంచడంతోపాటు కాంబోడియా థాయిలాండ్ దేశాలలో ఉన్న సైబర్ ముఠాలకు సోషల్ మీడియా అకౌంట్స్ 8వ పేజీలో

## జిల్లాలో నేడు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అనకాపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త:

జిల్లాలో రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ బుధవారం పలు విద్యుత్ అభివృద్ధి కార్య క్రమాల్లో పాల్గొననున్నారు. ఉదయం 9 గంటలకు అనకాపల్లిలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఏర్పాటు చేసిన స్థానిక కార్యక్రమంలో పాల్గొని, 10 గంటలకు ఏపీఈపిడీసీఎల్ సర్కిల్ కార్యాలయానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 10.45 గంటలకు చౌడువాడలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తితో కలిసి సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవం చేసి ప్రజా సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.15 గంటలకు కింతలిలో (33/11 కె.వి) సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.

### చింతూరు మన్యంలో అటకెక్కిన

# అంగన్వాడీ భవనాల నిర్మాణం


10లో

**అసౌకర్యాలతో అవస్థలు పడుతున్న 22వేల మంది చిన్నారులు -గత ప్రభుత్వ నిర్వాకం- అంగన్వాడీ చిన్నారులకు శాపం**

## మంగళగిరిలో జనవాణి కార్యక్రమంలో అర్జీలు

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

మంగళగిరిలో జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన 'జనవాణి'లో పలువురు నుంచి విశాఖ దక్షిణ ఎమ్మెల్యే, జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అర్జీలను స్వీకరించారు. తమ సమస్యల్ని విన్నవించుకొనేందుకు పెద్ద ఎత్తున జనం తరలి వచ్చారు. తెలియచేశారు. సత్వరం పరిష్క రించాల్సిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. అప్పటికప్పుడు పరిష్కారం కాని సమస్యలపై సంబంధిత అధికారులకు, ఆ ప్రాంత నేతలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జనసేన పార్టీ సీనియర్ నాయకులు వేణు, ఇతర పెద్దలు పాల్గొన్నారు.

## విశాఖపట్నం డెబ్ట్స్ రికవరీ ట్రైబ్యునల్‌లో ప్రత్యేక లోక్ అదాలత్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన డెబ్ట్స్ రికవరీ ట్రైబ్యునల్ విశాఖపట్నం పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక లోక్ అదాలత్ ను ఈ నెల 14 న నిర్వహించనున్నట్లు డెబ్ట్స్ రికవరీ ట్రైబ్యునల్ (డిఆర్టి), రిజిస్ట్రార్ పి. సి. థామస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా తమ కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడానికి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని బ్యాంకులు/ఆర్థిక సంస్థలు మరియు వాదించే పక్షాలు/వ్యక్తులకు డిఆర్టి రిజిస్ట్రార్ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ విశాఖపట్నం డాబా గార్డెన్స్‌లోని సాయిబాబా వీధిలో గల డిఆర్టి కార్యాలయంలో జరుగుతుందని థామస్ తెలిపారు.

## స్టీల్‌ప్లాంట్ పర్మినెంట్ ఉద్యోగాల పేరిట టోకరా

7వ పేజీ తరువాయి ..

ఉన్నారు. అది గ్రహించిన వారి బంధువులు శ్రీహరిపురం, మల్కాపురం కు చెందిన మచ్చ సజిని, మచ్చ వెంకట నారాయణ దంపతులు విశాఖ స్టీల్ ప్లాంట్‌లో పర్మినెంట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని ఓ ముఠాగా ఏర్పడి వాళ్ళను నమ్మించారు. అంతేగాక నారాయణ స్టీల్ ప్లాంట్‌లో కాంట్రాక్టర్‌గా పని చేస్తున్నాననీ, తనకి మంచి కనెక్షన్లు ఉన్నాయనీ కూడా చెప్పాడు. ఒక్కో వ్యక్తికి రూ. 50 లక్షలు ఇస్తే ఒక సంవత్సరంలో ఉద్యోగం పక్కా, డబ్బు చాలా సేఫ్‌గా ఉంటుందనీ నమ్మించారు ఉద్యోగం వచ్చేవరకు వడ్డీ కూడా ఇస్తామని హామీ ఇచ్చారు.. దీంతో వారి మాటలను విశ్వసించిన అలేఖ్య దంపతులు ఏప్రిల్ 2023 నుండి ఆగస్టు 2024 వరకు రూ. 91 లక్షల 36 వేల 500 రూపాయలు ఇచ్చారు. ప్రధాన నిందితురాలు సజినికి రూ.19 లక్షల 18 వేలు, ఆమె భర్త నారాయణకు రూ. 6 లక్షల 2 వేలు, మరో వ్యక్తి శన్ముఖకు రూ.15 లక్షల 2 వేలు రామ్‌ప్రసాద్‌కు . ఇంకో వ్యక్తి రూ. 6 లక్షల 43 వేల 500, మరో మహిళ అనితకు రూ. 6 లక్షల 96 వేలు. డబ్బు ఫోన్ పే, బ్యాంకు ట్రాన్స్‌ఫర్, సి డి ఎం మెషిన్, నగదును చెల్లించారు.. ఇది ఇలా ఉండగా రోజులు గడుస్తున్నా ఉద్యోగాలు రాకపోవడంతో నిలదీశారు..దీంతో మోసగాళ్లు ఏదో సాకులు చెప్పి వాయిదా వేస్తూ వచ్చారు. చివరికి ఆగస్టు 2024లో ఆఖరి సారి కూడా రూ. 30 వేలు తీసుకున్న తర్వాత అందరూ కలిసి ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి పారిపోయారు. దీంతో బాధితులు గాజువాక పోలీసులకు సెప్టెంబర్ 30వ తేదీన ఫిర్యాదు చేశారు.. దీంతో గాజువాక సీఐ పార్థసారథి నేతృత్వంలోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. అనంతరం ప్రధాన నిందితురాలు సజిని మోసం చేసిన డబ్బుతో శ్రీహరిపురం, పెదగంట్యాడలో రెండు ఇళ్ళు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. నారాయణ ఐదు లారీ ట్రైలర్లు కొన్నట్టు గుర్తించారు..మిగిలిన నేరస్తులు సీరాపు శన్ముఖ ఆదిత్య కుమార్ (20),సీరాపు రామ్‌ప్రసాద్ (24),సీరాపు అనిత (41) లు ఆస్తులు కొనడంలో సహాయం చేసినట్టు పోలీసులు గుర్తించారు.. ఈ మేరకు నిందితులను మంగళవారం పెదగంట్యాడ వద్ద పట్టుకున్నారు. వాళ్ళ మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు తామే మోసం చేశామని పోలీసుల వద్ద ఒప్పుకున్నారు.

ఈ కేసులో ఇంకా 8 మంది నిందితులు ఉన్నారని వాళ్ళను కూడా త్వరలో పట్టుకుంటామని గాజువాక సీఐ పార్థసారథి తెలిపారు. వాళ్ళు కొన్న ప్రాపర్టీలన్నీ గుర్తించి స్వాధీనం చేసుకుంటామని, అలేఖ్యకు డబ్బు తిరిగి ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి లక్షల రూపాయలు అడిగితే జాగ్రత్తగా ఉండాలని సూచించారు.. ప్రభుత్వ ఉద్యోగాలకి డబ్బు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు.. ఇలాంటి మోసాలు జరిగితే వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు..సరైన ఉద్యోగాలకి ఎప్పుడూ లంచం అడగరనీ,అడిగితే అది 100 శాతం మోసమే అన్నట్టు గుర్తించాలని గాజువాక సీఐ పార్థసారథి సూచించారు

## 'లంకవానిపాలెం' సమస్యలపై కదిలిన యంత్రాంగం

(ప్రభాతవార్త ప్రతినిధి-అనకాపల్లి)

జిల్లాలోని కోటపాడు మండలం, లంకవానిపాలెం గ్రామ ప్రజలకు శుభవార్తే.. అధికార యంత్రాంగం కదిలింది. పంచాయతీ సర్పంచ్ వేచలపు దొరబాబు ఫిర్యాదుతో సమస్యల పరిష్కారానికి హామీలు లభించాయి. ఎట్టకేలకు గ్రామాభివృద్ధిపై దృష్టిసారించింది యంత్రాంగం. నిర్లక్ష్యం.. పలు అభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించి.. అభివృద్ధికి తన తోడ్పాటును అందిస్తానంటూ ఎంపీడీఓ సాంబశివరావు మంగళవారం లంకవానిపాలెంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన స్పష్టంచేశారు. లంకవానిపాలెం గ్రామ ఉపాధి హామీ పథకంలో చోటుచేసుకున్న అక్రమాలు, అధికారుల నిర్లక్ష్యంపై గ్రామ సర్పంచ్ వేచలపు దొరబాబు సీఎం కార్యాలయానికి, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామంలో బహిరంగ సభను నిర్వహించారు. ఆ సభలో వివిధ అంశాలపై చర్చించారు. ఆ సభలో కూలీలు వివరించిన అంశాల ఆధారంగా ఎంపీడీవో సాంబశివరావు.. తమ సిబ్బంది చేసిన పొరపాట్లను అంగీకరించి, కూలీలకు బహిరంగంగా క్షమాపణ చెప్పారు. ఇకముందు ఇలాంటి తప్పులు జరగకుండా వ్యక్తిగతంగా పర్య వేక్షణ చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో అన్యాయంగా తొలగించబడిన వీ.ఆర్.పీలను తిరిగి నియమించి, ఉపాధి హామీ పథకం సక్రమంగా కొనసాగేందుకు తానే స్వయంగా లంకవానిపాలెం ఫీల్డ్ అసిస్టెంట్ బాధ్య తలు నిర్వర్తిస్తానని ప్రకటించారు. ఈ నిర్ణయంతో గ్రామంలోని కూలీలందరూ ఆనందం వ్యక్తం చేశారు. అధికారు లు కూడా తమ తప్పులను అంగీకరించి, ఇకపై ఇలాంటి లోపాలు జరగకుండా చర్యలు తీసుకుం టామని చెప్పారు. కూలీలు "మాకు పని లేక వలసలకు వెళ్ళాల్సి వస్తోంది" అని బాధ వ్యక్తం చేయగా, ఎంపీడీవో సాంబశివరావు "వందరోజుల ఉపాధి హామీ పనులు నిరంతరంగా అందేలా చూస్తాను" అని హామీ ఇచ్చారు.

### సర్పంచ్ దొరబాబు ప్రశ్నలకు మౌనమేలా?

సర్పంచ్ దొరబాబు సంధించిన ప్రశ్నలకు అధికారులు.. సిబ్బంది మౌనం వహించారు. ఏపీవో, ఇతర ఉపాధి అధికారులు సమాధానాలు చెప్పలేక మౌనంగా వుండిపోయారు. ఈ పరిస్థితిని చూసిన ఎంపీడీవో సాంబశివరావు వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది కారణంగా నిలిచిపోయిన వాటర్ ట్యాంక్ పనులను వెంటనే ప్రారంభించి, వచ్చే ఏడాది జనవరి చివరి నాటికి పూర్తి చేస్తామని ఎంపీడీవో బహిరంగంగా ప్రకటించారు.

### వీఆర్పీ శ్రీనివాస్‌కు గ్రామస్థుల మద్దతు

ఇంతకుముందు అన్యాయంగా తొలగించబడిన వీఆర్పీ పెనగంటి శ్రీనివాస్‌ను కొనసాగించాలంటూ గ్రామ కూలీలందరూ డిమాండ్ చేశారు. అయితే మానసిక ఒత్తిడి కారణంగా ఆయన "ఇక వీఆర్పీగా కొనసాగలేను" అని ఎంపీడీవోకి తెలిపారు. అయినా కూడా కూలీలు, "మాకు పనిచేసేది, అర్థం చేసుకునేది ఆయనే" అని మద్దతు తెలపడం చూసి అధికారులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఎంపీడీవో సాంబశివరావు ఈ పరిస్థితిని గమనించి, "మా అధికారుల తప్పిదం వల్లే ఈ స్థితి ఏర్పడిరది, అందుకే క్షమాపణ కోరుతున్నాను. ఇక ముందు ఇలాంటి పొరపాట్లు జరగవు" అని గ్రామ సభలో ప్రజలకు హామీ ఇచ్చారు.

### సర్పంచ్ ఫిర్యాదు వల్లే పరిష్కారం

గ్రామ సర్పంచ్ వేచలపు దొరబాబు.. రాష్ట్ర, కేంద్ర, జిల్లా స్థాయిలోని అన్ని అధికారులకు ఫిర్యాదులు అందించడం వల్లే ఈ సమస్య వెలుగులోకి వచ్చిందంటూ గ్రామస్తులు వివరిస్తున్నారు. ఎంపీడీవో సాంబ శివరావు ఈ విషయంపై మాట్లాడుతూ, "ఇలాంటి సమస్యలు కూడా గ్రామాల్లో ఉన్నాయా అని తెలుసు కోవడం ఆశ్చర్యం. ఈ ఉదంతం ఇతర అధికారులకు కూడా ఉదాహరణగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు. ఇకపై ఇలాంటి లోపాలు జరగకుండా కలెక్టర్‌కి నివేదిక పంపించి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో స్పష్టంచేశారు.

### గ్రామ ప్రజల అభినందనలు

ఇంత వేగంగా స్పందించి సమస్య పరిష్కారం చేసినందుకు గ్రామ ప్రజలు, ఉపాధి హామీ కూలీలు ఎంపీడీవో సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలిపారు. "సమస్యను బహిరంగంగానే పరిష్కరించిన మొదటి అధికారి" అంటూ ఆయనను ప్రశంసించారు.

## విశాఖలో..

7వ పేజీ తరువాయి ..

వచ్చాయి. నగరంలోని కొన్ని చోట్ల శబ్దాలు వచ్చినట్టు కొంతమంది స్థానికులు చెబుతున్నారు. అయితే తెల్లవారుజాము కావడంతో ప్రకంపనలు వచ్చినట్టు ప్రజలకు తెలియలేదు. చాలా తక్కువ మందికి మాత్రమే భూమి కంపించినట్టు తెలిసింది. అల్లూరి జిల్లా జి మాడుగుల వద్ద భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భూగర్భం 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం గుర్తించారు. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలు పై 3.7 గా నమోదైంది. విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో కూడా అక్కడక్కడ భూప్రకంపనలు సంభవించాయి. ఈ భూప్రకంపనల వలన ఎలాంటి నష్టం వాటిల్లలేదని అధికారులు తెలిపారు.

## శ్రీనివాస కళ్యాణంలో పట్టువస్త్రాలు సమర్పించిన స్పీకర్ అయ్యన్న దంపతులు









7వ పేజీ తరువాయి ..

అంగరంగ వైభవంగా, కనుల పండువగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమానికి ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, వారి సతీమణి చింతకాయల పద్మావతి కుటుంబ సమేతంగా హాజరయ్యారు. స్వామివారి కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకుని, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, వారి కుటుంబ సభ్యులు చింతకాయల విజయ్, ఆయన సతీమణి డాక్టర్ సువర్ణ, చింతకాయల రాజేష్.. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ శ్రీనివాస స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ దివ్య కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు నర్సీపట్నం పట్టణం, పరిసర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ, మంగళ వాయిద్యాల సవ్వడితో స్వామివారి కళ్యాణం అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగింది. భక్తుల గోవింద నామ స్మరణలతో ఆ ప్రాంతం మార్మోగిపోయింది. వేలాది మంది భక్తులు స్వామివారి దివ్య కళ్యాణాన్ని కన్నులారా చూసి, భక్తి పారవశ్యంతో పులకించిపోయి, తరించారు.స్పీకర్ అయ్యన్న.. టీటీడీ వారు నర్సీపట్నం లో ఇంత అద్భుతంగా స్వామి వారి కళ్యాణం జరిపినందుకు నర్సీపట్నం ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కళ్యాణానికి డీసీసీబీ చైర్మన్ కోన తాతరావు, హౌసింగ్ చైర్మన్ తాతయ్య బాబు, దాడి రత్నాకర్, ప్రముఖులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్లకు సిమ్ కార్డులు

7వ పేజీ తరువాయి ..

అందిస్తారు. ఈ విధంగా సిమ్ కార్డ్స్ దందా ద్వారా సైబర్ నేరస్తులకు సహకరిస్తున్న ఓ ముఠాను విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు.. ఈ ముఠాలో ప్రధాన నిందితుడు వోడాఫోన్ సిమ్ డిస్ట్రిబ్యూటర్ కావడం విశేషం.. ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. సైబర్ క్రైమ్ నియంత్రణ చర్యలో భాగంగా, నిడదవోలులో వోడాఫోన్ మొబైల్ సిమ్‌ల డిస్ట్రిబ్యూషన్ వ్యాపారం పేరుతో కస్టమర్ల ఐడీలను వాడి కస్టమర్ లకి తెలియకుండా వందలాది నకిలీ సిమ్ కార్డులను అక్రమంగా యాక్టివేట్ చేస్తునారనే పక్క సమాచారం మేరకు నిడదవోలు, తాడేపల్లిగూడెం కి చెందిన ఇద్దరు వ్యక్తుల కదలికలపై పత్యేకమైన నిఘా పెట్టారు.. సాంకేతిక పరిజ్ఞానంతో అదుపులోకి తీసుకొని విచారించగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం కి చెందిన గంట రామకృష్ణ నిడదవోలులో వోడాఫోన్ డిస్ట్రిబ్యూటర్ తీసుకొని సిమ్లను ఆక్టివేట్ చేసేవాడు .ఈ క్రమంలో సదరు గంట రామకృష్ణ , అతని సహాయకుడు వెస్ట్ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం కి చెందిన అడపా కొండబాబు(37) తో కలిసి అధిక సంపాదన పై దురుద్దేశం కలగడం చేత, పి ఓ ఎస్ (పాయింట్ ఆఫ్ సేల్) వద్ద కి వచ్చిన కస్టమర్లు దగ్గర ఐరిస్ తంభ (వేలిముద్ర) సరిగా పడలేదని చెప్పి రెండోసారి వాళ్ల దగ్గర నుంచి ఐరిస్ అండ్ వేలిముద్ర లు తీసుకొని కస్టమర్ పేరు మీద ఇంకో నెంబర్ ని యాక్టివేట్ చేసేవాడు. ఇలా అతను సుమారుగా 500 నుండి 600 సిమ్ లు సిమ్ముల వరకు యాక్టివేట్ చేసి ఈ సిమ్ లను సైబర్ నేరాలకి పాల్పడే వారికి అందించేవారు.అందులో మరి కొన్ని కొండబాబు, శరత్ , వెంకటేశ్ అనే వ్యక్తిలకి అందించేవాడు. సదరు కొండబాబు, శరత్ , వెంకటేశ్ ఆ సిమ్ లు ద్వారా యూట్యూబ్, జిమెయిల్, ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్ అండ్ ఆర్కుట్ కి యూజర్ ఐడి క్రియేట్ చేసి ఇల్లీగల్ బెట్టింగ్ యా ప్రమోషన్స్ చేయటం , యూట్యూబ్ లో ఉన్న వీడియోస్ కి పెయిడ్ బేసిక్ వ్యూ పెంచటం, నకిలీ సోషల్ మీడియా అక్కౌంట్స్ ఓపెన్ చేయటం వంటి అసంగీక కార్యకలాపాలు చేసేవారు.ఈ విధంగా క్రియేట్ చేసిన నకిలీ సోషల్ మీడియా అకౌంట్ వెరిఫికేషన్ కి ఓటిపి సదరు జిమెయిల్ కి రావడం జరిగేది అందుకుగాను అధిక సంఖ్యలో జిమెయిల్ అకౌంట్ అవసరం ఉన్నందున నకిలీ ద్వారా ఎలా వేల సంఖ్యలో ఫేక్ జీమెయిల్ అకౌంట్ ను క్రియేట్ చేసి తద్వారా వేల సంఖ్యలో నకిలీ సోషల్ మీడియా అకౌంట్లు ఓపెన్ చేసేవారు .ఇలా ఓపెన్ చేసిన కొన్ని సోషల్ మీడియా అకౌంట్లో థాయిలాండ్ కాంబోడియన్ దేశాల్లో ఉన్న సైబర్ నేరస్థులకు అందజేసే వారికి సాయం చేసేవారు. అందులో కొన్ని రోజులు తర్వాత ఫేక్ యాక్టివేటెడ్ సిమ్ లు తిరిగి ఇచ్చేసేవారు. ఆ సిమ్ లను ఆక్టివ్ గా ఉంటే యూపీ సి పెట్టి ఇతర నెట్వర్క్ ఏజెంట్లుకి ఎక్స్చేంజి/అమౌంట్ ఇచ్చి అదిక మొత్తం లో డబ్బాలు సంపాదించేవారు. ఈ విధంగా కస్టమర్ తెలియకుండా వేరొక సిమ్ ను యాక్టివేట్ చేసి దానిని సబ్ ఏజెంట్ అయిన వెంకటేష్ ద్వారా యాక్టివేట్ అయిన సిమ్ లును కొండబాబు , శరత్ లు తీసుకోవడం జరుగుతుంది.

### నేర విధానం...

నెట్‌వర్క్ ఆపరేటర్‌లు డిస్ట్రిబ్యూటర్‌కు సిమ్ యాక్టియేషన్ కోసం అవసరం ఉన్న ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉన్న ఎం పవర్ యాప్‌ను ఉపయోగించే సౌకర్యం కోసం, డిస్ట్రిబ్యూటర్‌కు ప్రత్యేకమైన (ఎం పవర్) మొబైల్ నంబర్‌ను కేటాయిస్తాడు. డిస్ట్రిబ్యూటర్, ఎం పవర్ యాప్‌లో ప్రమోటర్ల మొబైల్ నంబర్లను జోడిస్తాడు. ప్రమోటర్లు ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉన్న స్మార్ట్ కనెక్ట్ యాప్‌కి యాక్సెస్ పొందుతారు. డిస్ట్రిబ్యూటర్ ప్రతి నెల కనీసం 250 కొత్త సిమ్‌లను యాక్టివేట్ చేయాలి, అందులో 50-60 సిమ్‌లు మొబైల్ నంబర్ పోర్టబిలిటీ (ఎం ఎన్ పి) కోసం ఉండాలి ు ఇవన్నీ నిర్ణయించిన గేట్ ప్రమాణాల ప్రకారం ఉండాలి. ఒక సిమ్‌ను యాక్టివేట్ చేయడానికి, ప్రమోటర్లు కస్టమర్ యొక్క ఐడెంటిఫికేషన్ ప్రూఫ్‌లు సేకరించాలి, ఐరిస్ స్కాన్ చేయాలి, కస్టమర్ ఫోటో మరియు ప్రమోటర్‌తో సెల్ఫీ తీయాలి, అలాగే లిబయోమెట్రిక్ డేటా (అంగులి ముద్ర)లిను నమోదు చేయాలి. డీలర్లు, ఫ్రీ లాంచర్లు, ఇతర నెట్‌వర్క్ డిస్ట్రిబ్యూటర్లు నెలవారీ లక్ష్యాలను చేరుకోవడం, అధిక ఇన్సెంటివ్‌లు పొందడం కోసం ప్రధాన డిస్ట్రిబ్యూటర్‌ను సంప్రదించవచ్చు. వారు వివిధ నెట్‌వర్క్‌లలో ప్రమోటర్లు లేదా సబ్-ఏజెంట్లుగా రిజిస్టర్ అయి, ఒకే ఐడీ ప్రూఫ్‌లు మరియు ఐరిస్ స్కాన్‌లను ఉపయోగించి, ఒకేసారి అనేక సిమ్‌లను యాక్టివేట్ చేస్తారు, ఇది చాలా సందర్భాల్లో కస్టమర్‌కు తెలియ కుండానే జరుగుతుంది. అవుట్‌లెట్లు, స్టోర్లలో, ప్రమోటర్లు సిమ్ అప్‌గ్రేడ్ (ఉదా: 4జీ నుంచి 5జీ) కోరే లేదా సిమ్ పోయిందని తెలిపే కస్టమర్ల నుండి ఐడీ ప్రూఫ్‌లు మరియు ఐరిస్ స్కాన్‌లను సేకరిస్తారు. కొన్ని సందర్భాల్లో, కస్టమర్‌కి తెలియకుండానే సిమ్‌లు యాక్టివేట్ చేయబడుతున్న ఘటనలు కూడా చోటు చేసు కుంటున్నాయి. కొన్ని డిస్ట్రిబ్యూటర్లు ఎంఎన్ పి లక్ష్యాలు చేరుకోవాలనే ఉద్దేశంతో అదనపు సిమ్ లు తయారు చేసి వాటిని వాణిజ్య ప్రయోజనాలకు అమ్మే సందర్భాలు ఉన్నాయి. ఇవి తరచుగా బాహ్యులకు రూ.30-40 తక్కువ ధరలో విక్రయిస్తారు. వీటిని నకిలీ ఇమెయిల్ ఖాతాలు తయారుచేసుకోవడం, జాలీగా దుర్విని యోగాలు చేయడం వంటి నేరకార్యాలకు ఉపయోగిస్తారు. ఒకే సిమ్‌కు సుమారు 3-4 నకిలీ ఇమెయిల్ ఐడీలు సృష్టించి, అవన్నీ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్, స్నాప్‌చాట్, యూట్యూబ్, వాట్సాప్, ఫ్లిప్‌కార్ట్ వంటి వివిధ సోషియల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లకు లింక్ చేస్తారు. ఈ నకిలీ అకౌంట్లును తప్పుడు రివ్యూలు పోస్ట్ చేయడం, వ్యూయర్‌షిప్ గణాంకాలను మోసపూరితంగా మార్చడం, అలాగే డిజిటల్ ఫ్రాడ్, టాస్క్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ స్కామ్‌లు, ఓటిపి ఫ్రాడ్‌లు, క్రెడిట్ కార్డ్ మోసాలు వంటి సైబర్ నేరాలకు వినియోగిస్తారు.ఈ కేసులో ప్రధాన ముద్దాయి అంతర్జాతీయ సైబర్ నేరస్థులతో పనిచేస్తున్నందు కోసం ప్రత్యేక బృందాల ద్వారా పట్టుకుని అరెస్టు చేయడం జరుగుతుందనీ ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు..

## ఈ నెల 21 నుంచి వచ్చే 19 వరకు ఘనంగా మార్గశిర మాసోత్సవాలు



**భక్తుల రద్దీకి తగ్గట్లు పక్కా ఏర్పాట్లు చేయాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ -భక్తులే పాలు, పసుపు, కుంకుమలతో అభిషేకం చేయటంపై వైదిక కమిటీ పునరాలోచించాలని విజ్ఞప్తి -వీఐపీ, వీవీఐపీల దర్శనాలు నిర్ణీత వేళల్లోనే జరిగేలా ఆలయ, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలి**

విశాఖపట్టణం, నవంబర్ 4, ప్రభాతవార్త:

ఈ నెల 21 నుంచి వచ్చే 19వ తేదీ వరకు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం పరిధిలో జరగనున్న మార్గశిర మాసోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ప్రణాళికతో చర్యలు చేపట్టాలని, ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, వాహనాలకు పార్కింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. ప్రతి గురువారం ఏవీఎన్ కళాశాల దిగువ నుంచి వాహనాలు దారి మళ్లించుట, శుక్ర, శనివారాల్లో టౌన్ కొత్త రోడ్డు నుంచి మెయిన్ రోడ్డు వరకు ట్రాఫిక్ మళ్లించాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా సరిపడా క్యూలైన్లు, మంచినీటి సదుపాయం, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, ఎక్కడికక్కడ డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు శాఖ సూచనల మేరకు అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు అమర్చాలని ఆలయ అధికారులను ఆదేశించారు. నిత్యాన్నదానం, ప్రసాదం కౌంటర్, క్యూలైన్ల వద్ద సరిపడా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఎక్కడికక్కడ సూచిక బోర్డులు, వికలాంగులకు వీల్ చైర్లు, ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. అన్ని విభాగాల అధికారులతో ఆలయ సమీపంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డుకు ఆనుకొని ఉన్న దుకాణాలను వెనక్కి జరపాలని, ట్రాఫిక్ అంతరాయం, భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సేవా సంఘాలు, ఎన్.ఎస్.ఎస్., ఎన్.సి.సి. వాలంటీర్లను వినియోగించుకొనే ప్రక్రియ పారదర్శకంగా ఉండాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

### భక్తులే స్వయంగా అభిషేకాలు చేయటంపై వైదిక కమిటీ పునరాలోచించాలి

ఆలయానికి వచ్చే భక్తులే స్వయంగా పాలు, పసుపు, కుంకుమ, పుష్పాలు అమ్మవారిపై వేసి అభిషేకాలు చేయటంపై వైదిక కమిటీ ఒకసారి పునరాలోచన చేయాల్సి ఉందని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పూజా సామగ్రిని భక్తుల నుంచి పూజారులు లేదా వాలంటీర్లు తీసుకొని అమ్మవారికి సమర్పించేలా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటే బాగుంటుందని అభిప్రాయపడ్డారు.

ఇలా చేస్తే భక్తులకు త్వరితగిన దర్శనాలు కల్పించడానికి వీలు కలుగుతుందని, రద్దీని నియంత్రించగలమని పేర్కొన్నారు. దీనిపై పోలీసు అధికారులు కూడా ఏకాభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఈవో శోభారాణి స్పందిస్తూ... వైదిక కమిటీ దృష్టిలో పెట్టి తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. నవంబర్ 19వ తేదీ నాటికే అన్ని రకాల పనులు పూర్తి చేయాలని, ముఖ్యంగా బారికేడ్లు పెట్టేయాలని ఆలయ అధికారులను కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు. వర్షం పడే అవకాశం ఉన్నందున రైన్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని, క్యూలైన్లలో చిన్న పిల్లలకు పాలు, బిస్కెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ప్రసాదం, తాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వీఐపీ, వీవీఐపీల దర్శనాలు నిర్ణీత వేళల్లోనే జరిగేలా ఆలయ, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని నొక్కి చెప్పారు. ఇందులో ఎలాంటి రాజీపడాల్సిన పని లేదని తేల్చి చెప్పారు. దీనికి అందరూ సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఏర్పాట్లపై సంబంధిత అధికారులంతా ఒకసారి జాయింట్ ఇన్స్పెక్షన్ చేయాలని సూచించారు. గురువారాల్లో ఆ ప్రాంతంలో నడిచే ఆర్టీసీ బస్సు సర్వీస్ రూట్లను మార్చాలని, పోలీసు అధికారులతో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఆర్ఎంను ఆదేశించారు. అనంతరం ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ను కలెక్టర్, ఇతర అధికారుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆలయ ఈవో కె. శోభారాణి, కార్యనిర్వాహక అధికారి సి.హెచ్.వి. రమణ, ఏఈవో రాజేంద్ర, పోలీసు అధికారులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో భాగస్వామ్య సదస్సుకు పటిష్ఠ ఏర్పాట్లు

విశాఖపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త

ఈ నెల 14, 15వ తేదీల్లో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరగనున్న ప్రపంచ స్థాయి భాగస్వామ్య సదస్సు నిర్వహణకు అధికారులంతా సమన్వయంతో పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. కలెక్టరేట్ మీటింగు హాలులో మంగళవారం పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, డీసీపీలు మేరీ ప్రశాంతి, లతామాధురి ఇతర అధికారులతో కలిసి ప్రాథమిక ఏర్పాట్లపై సమీక్షించారు. ఇప్పటి వరకు ఆయా శాఖల పరిధిలో జరిగిన పనులు, తీసుకున్న చర్యలు, చేసిన ఏర్పాట్లపై ఆరా తీశారు. సీఐఐ అధికారులతో కలిసి జిల్లా అధికారులు సంబంధిత ఏర్పాట్లు పక్కాగా చేయాలని, సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలని హితవు పలికారు. 9వ తేదీ లోగా పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. స్పాట్ రిజిస్ట్రేషన్ కు అవకాశం లేదని, దానికి తగ్గట్లు సీఐఐ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రితో పాటు, గవర్నర్, ఉప రాష్ట్రపతి కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యే అవకాశం ఉందని, అన్ని రకాల భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రధాన కార్యక్రమం, అనుబంధ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు చెప్పారు. లైజన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అతిథుల రాక, కార్యక్రమంలో పాల్గొనుట తదితర అంశాల్లో జాగ్రత్త వహించాలని చెప్పారు. ప్రధాన కార్యక్రమం వద్దకు ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు ఎలా వస్తారు.. ఆ రూట్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు అధికారులకు సూచనలు చేశారు. గాలా డిన్నర్ వద్ద సంబంధిత ఏర్పాట్లను చూసుకోవాలని, అన్ని రకాల సంస్కృతులను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

### భద్రతాపరమైన చర్యలకు అనుగుణంగా సహకారం అందించాలి : సీపీ

దేశ, విదేశాల నుంచి ప్రముఖులు విచ్చేస్తున్న క్రమంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాల్సి ఉందని, దీనికి అనుగుణంగా అధికార యంత్రాంగం, సీఐఐ నుంచి సహకారం కావాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి పేర్కొన్నారు. అన్ని ప్రధాన కూడళ్లు, వేదికల వద్ద సీసీటీవీ కెమెరాలు పెట్టాలని, డ్రోన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎంట్రీ, ఎగ్జిట్ గేట్ల వద్ద అధికార ప్రతినిధులు, సీఐఐ ప్రతినిధులు ఉండాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఫోటోతో కూడిన ఐడీ కార్డును ధరించాలని సూచించారు. వీఐపీలకు, వెహికల్స్ అందించే పాసులపై క్యూఆర్ కోడ్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భోజనాల వద్ద ఎలాంటి తోపులాటలు, అసౌకర్యానికి తావులేకుండా పక్కా చర్యలు చేపట్టాలన్నారు. రియల్ టైం మానటరింగ్ కు అనుగుణంగా డ్యాష్ బోర్డుతో కూడిన రూం కావాలని, అన్ని సీసీటీవీ కెమెరాలను ఆన్లైన్ స్ట్రీమింగ్ కు అనుసంధానం చేయాల్సిన అవసరముందని సీపీ పేర్కొన్నారు. కార్యక్రమానికి వచ్చే అతిథులు, ఇతర అధికారుల వివరాలను 10వ తేదీ లోగా అందజేయాలని సీఐఐ ప్రతినిధులను కోరారు.

## రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలకు తర్లువాడ విద్యార్థి



ఆనందపురం, నవంబర్ 4, ప్రభాతవార్త:

జిల్లా స్థాయిలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తర్లువాడ విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. తర్లువాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న మజ్జి ఆదర్ష్ పోటీలలో 1500 మీటర్లు, 3000 మీటర్లు పరుగు పందెంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.జ్యోతి వ్యాయామ ఉపాధ్యాయుడు పొన్నాడ మాధవరావు, ఉపాధ్యాయులు ఆదర్ష్ ను అభినందించారు.

## సైన్స్ సంబరాల పోటీలలో ఆనందపురానికి ప్రథమ స్థానం

ఆనందపురం, నవంబర్ 4, ప్రభాతవార్త:



జన విజ్ఞాన వేదిక ప్రతి ఏడాది ఉన్నత పాఠశాలల స్థాయిలో నిర్వహించే సైన్సు సంబరాలు పోటీలలో ఆనందపురం ఉన్నత పాఠశాల జట్టు ప్రథమ స్థానం సాధించింది. ఆనందపురం ఉన్నత పాఠశాలలో మంగళ వారం జరిగిన ఈ పోటీలలో 10 ఉన్నత పాఠశాలలకు చెందిన 13 జట్లు సభ్యులు హాజరయ్యారు. అందులో ఆనందపురం జట్టు ప్రథమ స్థానం, శిర్లపాలెం జట్టు ద్వితీయ స్థానం, గొట్టుపల్లి జట్టు తృతీయ స్థానం, సాధించాయి. ఈ మేరకు ప్రథమ స్థానం సాధించిన జట్టు ఈనెల 23న జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొననుంది. హెచ్‌ఎం కే.కామేశ్వరరావు ఉపాధ్యాయులు జట్టు సభ్యులకు సర్టిఫికెట్లు, మెమెంటోలు బహుకరించారు.

## ముత్యాల కవచధారిగా యోగ సిద్ధాంజనేయ స్వామి



విశాఖపట్నం నవంబర్ 4 ప్రభాతవార్త

జాతీయ రహదారి సూర్యా నగర్ 2లో వేంచేసి ఉన్న శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామి కార్తీకమాసం 2వ మంగళవారం సందర్భంగా ముత్యాల కవచధారిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు ఎ శ్రీకాంత్ ఆచార్యులు శ్రీ పాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో సింధూర అర్చన, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించి రూప దీప నైవేద్య మంత్రపుష్పములు సమర్పించారు. ఆలయ సన్నిధానంలో భక్తులచే సామూహికంగా సుందరాకాండ పారాయణం జరిగింది. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు యశోద దంపతులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు, పరిసర ప్రాంతవాసులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## డిసిసిబి చైర్మన్‌తో భీమిలి నియోజకవర్గం పిఏసిఎస్ చైర్మన్‌ల భేటీ

ఆనందపురం, నవంబర్ 4, ప్రభాతవార్త:



విశాఖ జిల్లా డీసిసిబి చైర్మన్ కోన తాతారావును భీమిలి నియోజకవర్గంలోని వివిధ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్ పర్సన్‌లు మంగళవారం కలిసి ఆయనతో పలు సమస్యలను చర్చించారు. ఈ సందర్భంగా సంఘ చైర్మన్ లు పలు విషయాలను డిసిసిబి చైర్మన్ కోన తాతారావు దృష్టికి తీసుకొని వెళ్లారు. షేర్ కాపిటల్ పై వడ్డీని సంఘాలకు జమచేయాలని, ఈ-క్రాఫ్ సర్టిఫికెట్ లేకుండా రైతులకు రుణాలు మంజూరకు అవకాశం కల్పించాలని కోరారు. వ్యవసాయ రుణాలు, బంగారు ఆభరణాల పై వడ్డీరేట్లను తగ్గించాలని, రైతుకు కావలసిన స్థూల సూక్ష్మ యంత్ర పరికరాలు, ఎస్టీ అధర్ లోన్స్ మంజూరకు నిధులను అందించాలని, సహకార సంఘాలకు భవనాలు, ప్రహరీ గోడలు నిర్మించాలని కోరారు. ఆనందపురం మండలంలోని పి.ఎ.సి.ఎస్ చైర్మన్లు గంట్రెడ్డి సోంబాబు, రౌతు నాగరాజు, పాండ్రంకి అప్పలరాజు, పద్మనాభం మండల చైర్మన్లు బర్నాలసత్య శ్రీనివాసరావు, అన్నమయ్య, శ్రీరాములు, గణేష్, భీమిలి మండలం చైర్మన్లు, జి.ఎల్లయ్య పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు శిర్లపాలెం విద్యార్థులు

ఆనందపురం, నవంబర్ 4, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా పాతవలస జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖ పట్నం (విశాఖ, అనకాపల్లి, అల్లూరి) జిల్లా స్థాయి అండర్-14 వాలీబాల్ పోటీలు జరిగాయి. ఆ పోటీలలో పాల్గొన్న శిర్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు పాసల శ్యాంచంద్, మారిక వంశీలు అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి విశాఖపట్నం జిల్లా తరపున ఆడబోతున్న జట్టు సభ్యులగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు బుత్తల సత్యం మాట్లాడుతూ వారు కర్నూలు జిల్లా శ్రీకాళహస్తిలో ఈ నెలలో జరగబోయే రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయిని శారద, గ్రామస్థులు అభినందించారు.

## నేత్రపర్వంగా గరుడ సేవ



సింహాచలం, నవంబర్ 4, ప్రభాతవార్త

శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి గరుడ సేవ నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగాఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని మండపంలో అధిష్టింపజేశారు. భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమ శాస్త్రం విధానంలో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా... "కోటి సంతకాల" సేకరణ




గాజువాక,నవంబర్ 4,ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రులు కాలేజిలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "కోటి సంతకాల" సేకరణ నిర్వహించారు. జీవీఎంసీ 68వ వార్డ్‌లో వార్డ్ కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్, వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ ఆధ్వర్యంలో మంగళ వారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గాజువాక నియోజక వర్గం వైకాపా పరిశీలుకులు తైనాల విజయకుమార్, నియోజక వర్గం సమన్వయ కర్త తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని ప్రజల నుంచి మేధావుల నుంచి సంతకాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టిన 17 కొత్త మెడికల్ కాలేజీలను ఇప్పటి కూటమి ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి అప్పగించాలనే విధంగా తీసుకున్న నిర్ణయాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. దీనికి నిరసనగా రాష్ట్రవ్యాప్తం గా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దీనిలో భాగంగా 68వ వార్డులో సంతకాల సేకరణ ప్రారంభించామని పేర్కొన్నారు. ఇది కేవలం రాజకీయ అంశం కాదని రాబోయే తరాల వైద్య విద్యార్థుల భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రజలు స్వచ్ఛందంగా పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపు నిచ్చారు. సంద్రాన నూకరాజు, పల్లా చినతల్లి, జీలకర్ర నాగేంద్ర, జీవీ రమణ రెడ్డి, వరదాడ చిట్టిబాబు, గొంతెన శ్రీనివాసరావు, నేలపాటి సత్యవతి, నేలపాటి శ్యామ బాబు, గొంతెన వెంకటలక్ష్మి, వి.సత్యవతి, శ్రీనివాస రెడ్డి, సతీష్, శ్రీనివాస్, గుర్రం త్రినాథ్, గుర్రం రాజేష్, కోటి, ఈశ్వర్, గవర గోవింద్, అంబటి విజయ, శ్రీరామ్ మూర్తి, హుస్సేన్, పోలవరపు శ్రీహరి, రొక్కం వెంకటరావు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ 'రచ్చబండ'...కోటి సంతకాల సేకరణ

గాజువాక,నవంబర్ 04 ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గ 76వ వార్డు వైకాపా అధ్యక్షులు మంత్రి శంకర్ నారాయణ ఆద్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా గాజువాక పరిశీలికులు తైనాల విజయకుమార్, గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి, జాతీయ ఐఎన్టియుసి కార్యదర్శి మంత్రి రాజశేఖర్ పాల్గొని మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. 76వ వార్డు నడుపూరు గాంధీ పార్క్ వద్ద ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటిజేషన్‌కు చదువుకునే విద్యార్థులు,యువత అధిక సంఖ్య లో స్వతహాగా పాల్గొని ప్రయివేటికరణకు వ్యతిరేకంగా సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో గాజువాక మహిళా అధ్యక్షురాలు పల్లా చినతల్లి మార్ధపూడి పరదేశి,చిక్కా సత్యనారాయణ, జివి రమణ రెడ్డి,జిలకర్ర నాగేంద్ర నాయకులు ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోల్డ్ స్టోరేజ్‌లో పశు మాంసం నిల్వ..విజిలెన్స్ నిఘాతో బయటపడిన వైనం



ఆనందపురం, నవంబర్ 4, ప్రభాతవార్త:

సముద్ర ఉత్పత్తులు నిల్వ చేయడానికి వినియోగించే కోల్డ్ స్టోరేజ్‌లో పశు మాంసం నిల్వ చేస్తున్న విషయం విజిలెన్స్ విశారణలో బయటపడింది. ఈ మేరకు విజి లెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆనందపురం పోలీసులు విశారణ దర్యాప్తు చేస్తున్నారు. దిబ్బడిపాలెం వద్ద ఉన్న మెరైన్ కోల్డ్ స్టోరేజ్‌లో సముద్ర ఉత్పత్తులతో పాటు పశు మాంసాన్ని కూడా పెద్దఎత్తున నిల్వ చేస్తున్నట్టు విజిలెన్స్ అధికారులకు సమాచారం అందింది. ఈ మేరకు విచారణ జరిపిన అధికారులు తనిఖీ చేయగా అక్కడ 189 టన్నుల పశుమాంసం నిల్వ ఉన్నట్టు కనుగొన్నారు. రెండు నెలలు నుంచి నిల్వ ఉన్నట్టు భావిస్తున్నారు. ఈ మేరకు ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరపాలని విజిలెన్స్ అధికారులు ఆనందపురం పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆ మాంసం ఎక్కడ నుంచి వచ్చింది? ఎవరు తెచ్చి నిల్వ చేశారు? అన్న విషయాలపై ఆనందపురం పోలీస్‌లు పూర్తి స్థాయి విచారణ జరుపుతున్నారు.

## కార్యకర్తలకు బీమా పత్రాలు అందజేసిన గంటా

ఆనందపురం, నవంబర్4, ప్రభాతవార్త

ఆనందపురం, పద్మనాభం మండలాల్లో ప్రమాదవశాత్తు మరణించిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పార్టీ తరపున బీమా పత్రాలు అందిం చారు. ఈమేరకు మంజూరైన రూ.15 లక్షల పత్రాలను మంగళవారం ఎం.వి.పి. కాలనీలోని క్యాంప్ ఆఫీస్‌లో అందజేశారు. ఆనందపురం మండలం శిర్లపాలెం గ్రామానికి చెందిన కోరాడ సత్యవతి, వేములవలసకు చెందిన గెడ్డం సావిత్రి, పద్మనాభం మండలం బాందేవపురం గ్రామానికి చెందిన పొట్నూరు పైడిరాజు కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున బీమా పత్రాలను ఇచ్చారు. గంటా మాట్లాడుతూ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా నిలబడుతుందని తెలిపారు. ప్రపంచంలోనే కార్యకర్తల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన ఏకైక పార్టీ టీడీపీ మాత్రమేనని అన్నారు. కార్యక్రమంలో నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, గంట్రెడ్డి రమేష్, సాగి కృష్ణమూర్తి రాజు, కాళ్ల సత్యనారాయణ, బంగారు నాయుడు, అప్పలనాయుడు, అంగటి రాము, బమ్మిడి తారక్ తదితరులు పాల్గొన్నారు.

## భార్య మందలించిందని అదృశ్యమైన వ్యక్తిని కుటుంబీకులకు అప్పగించిన పోలీసులు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మద్యం సేవిస్తున్నాడని భార్య మందలించడంతో ఓ వ్యక్తి ఇంటి నుండి బయటికి వెళ్లి అదృశ్యం అయ్యాడు. దీంతో తిరిగి ఆ వ్యక్తిని టూటౌన్ పోలీసులు విశాఖలో గుర్తించి ఆయన కుటుంబ సభ్యులకు అప్పగించారు. వివరాల్లోకి వెళితే ఎండా కొండలరావు (51) విజయవాడ గీతా మందిర్ రోడ్డులోని ఉంటూ ఓ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. ఇంట్లో జీతం డబ్బులు ఇవ్వకుండా మద్యం సేవించేవాడు. దీంతో కొండలరావును భార్య మందలించడంతో నవంబరు 30న విశాఖ చేరుకున్నాడు. అయితే గతంలో కూడా కొండలరావు ఇంట్లో చెప్పా పెట్టకుండా బయటకు వెళ్లేవాడు. విజయవాడ స్థానిక పోలీస్ స్టేషన్ లోని తన భర్త అదృశ్యమైనట్టు భార్య ఫిర్యాదు చేసింది. ఇది ఇలా ఉండగా ఆదివారం రాత్రి కొండలరావు విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని ఓ బార్‌లోని పూటుగా మద్యం సేవించి, రోడ్డు పై పడి ఉండడాన్ని పోలీసులు గుర్తించారు. టూటౌన్ సీఐ వీవీసీఎం ఎర్రం నాయుడు ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ జీ. శ్రీనివాసరావు కొండలరావును పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. కొండలరావును ఆరా తీయగా, జరిగిన విషయాన్ని పోలీసులకు వివరించాడు. కొండలరావు కుటుంబ సభ్యులను పిలిపించి అతనిని పోలీసులు అప్పగించారు.

## కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విదానాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలి..

పద్మనాభం, నవంబరు 4, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విదానాల పట్ల ప్రజలను చైతన్యవంతం చేయాలని భీమిలి నియోజకవర్గ వైసీపీ ఇనచార్జి మజ్జి చిన్నశ్రీను కోరారు. మంగళవారం గందవరం గ్రామంలో ఎంపీపీ కె.రాంబాబు, సర్పంచ్ మురళీరాజు ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ప్రైవేటీ కరణకి వ్యతిరేకంగా కోటి సంతక సంతకాల సేకరణ కార్యక్రమంను నిర్వహించారు. చిన్నశ్రీను మాట్లాడుతూ పేద ప్రజలకి నష్టం చేసే వైద్య, విద్యా వ్యవస్థలను ప్రైవేటీకరణ చేస్తున్న కూటమి ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలని ఆయన దుయ్యబట్టారు. అలాగే ఎన్నికలలో ఇచ్చిన హామీలను నేటివరకు నెరవేర్చని ఆయన ఆరోపించారు. సంవత్సరమున్నర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకి చేసింది శూన్యమని ఆయన అన్నారు. ముందుగా గ్రామంలో ర్యాలీ చేసారు. ఆయనకి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. నాయకులు పీలా గోవింద్, బి.సత్యనారాయణ, తాలాడ పద్మనాభం, గాడు అప్పలరాజు, బోని చైతన్య పాల్గొన్నారు.

## ఎంపీపీ చొరవతో పద్మనాభం ఎస్.టి.కాలనీలో మంచినీటి బోరు ఏర్పాటు

పద్మనాభం, నవంబరు 4,ప్రభాతవార్త



మండల కేంద్రమైన పద్మనాభం గ్రామంలో ఉన్న ఎస్‌టి కాలనీ ప్రజల మంచినీటి సౌకర్యార్థం మంగళవారం మంచి నీటి ఏర్పాటు కి ఎంపీపీ కె.రాంబాబు పూజచేసారు. మండల పరిషత్ నిధులు సుమారు లక్ష రూపాయలతో ఈ మంచినీటి బోరును ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిటీసీ కె లక్ష్మి, నాయకులు తాలాడ పద్మనాభం,కె.ఎర్రినాయుడు, బోని చైతన్య, పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప సేవా పీఠం తృతీయ వార్షికోత్సవం

పద్మనాభం, నవంబరు 4, ప్రభాతవార్త



మండలంలో మద్దిగ్రామంలో వేంచేసియున్న శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప సేవాపీఠం తృతీయ వార్షికోత్సవంను మంగళవారం గురు స్వామి సామవేదం బదిరికావాసు, ఎంపీపీ కె.రాంబాబు ఆధ్వర్యంలో భక్తులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భం గా అర్చకులు వాసు, సీతారామస్వామి వేదమంత్రాలతో అయ్యప్ప స్వామి, శివునికి వేకువజాము నుండి ఉదయం వరకు అయ్యప్ప మాల ధరించిన ప్రతి ఒక్కరితో పంచామృత అభిషేకాలు, గణపతి హెూమాలు చేయించారు. అనంతరం మాదవరపు పెంచలనాయుడు, నరసింహరావు ఆర్థిక సాయంతో సుమారు వెయ్యమంది స్వాములకు అన్నదానం చేసినట్లు రాంబాబు చెప్పారు. గత ఏడాది కూడా వీరే అన్నదానం చేసారు. ఎండిఒ రూపేష్, భీమిలి వైసీపీ అధ్యక్షుడు గాడు శ్రీను,గ్రామ ప్రజలు అయ్యప్పకి పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుగత సత్యనారాయణ, కె.నారాయణరావు, బుగత శ్రీను, పాల్గొన్నారు.

## ఆరిలోవలో కోటి సంతకాలు, రచ్చబండ కార్యక్రమం



ఆరిలోవ, నవంబర్ 4, ప్రభాతవార్త

మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసే ప్రభుత్వ నిర్ణయాని కి వ్యతిరేకంగా తూర్పు నియోజకవర్గం స్థానిక 12వ వార్డు నెహ్రూ నగర్‌లో వార్డ్ అధ్యక్షులు మొల్లి హేమంత్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూర్పు నియోజకవర్గం పరిశీలకులు చింతకాయల సన్యాసి పాత్రుడు, నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలు ఆమోదించబడ్డాయని, వాటిలో జగనన్న ప్రభుత్వంలో ఏడు మెడికల్ కాలేజీలు పూర్తిగా నిర్మాణం అయ్యాయని, మిగిలిన పది కాలేజీలను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం... ఇప్పుడు వాటిని ప్రైవేటీకరణకు చర్యలకు దారితీస్తూ పేద ప్రజలకు తీవ్రమైన అన్యాయం చేస్తుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని మెడికల్ కాలేజీలు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ విభాగం అధికార ప్రతినిధి అల్లంపల్లి రాజబాబు రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ ప్రధాన కార్యదర్శి సత్తి మందారెడ్డి జిల్లా ప్రచార విభాగం ప్రధాన కార్యదర్శి జ్యోతి ప్రకాష్‌తో పాటు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జల్లెడ పట్టారు..!

### పెందుర్తి పీఎస్ పరిధిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



నేరాల నియంత్రణకు, అసాంఘిక సంఘవిద్రోహశక్తుల భరతం పట్టేందుకు పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పెందుర్తి ఇన్స్పెక్టర్ కె.వి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 5.30 గంటల నుండి 7.30 గంటల వరకు జేఎన్ఎన్యుఆర్‌ఎం కాలనీ, అయ్యప్ప నగర్ ప్రాంతాలను జల్లెడ పట్టారు. ఈ ఆపరేషన్ సందర్భంగా సరైన పత్రాలు లేని కారణంగా 12 వాహనా లను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు గుర్తించి పట్టుకన్నారు. వారి నుంచి 41 మద్యంలో సీసాలు,3బీర్ సీసాలను స్వాధీనం చేసుకున్నారు.

## బిగ్ బాస్ ఫేమ్ శ్రీజ దమ్ముకు ఆత్మీయ సత్కారం

### ప్రోత్సాహకుల అభిమానం మరువలేనిది -ఆడపులిగా హౌస్‌లో గుర్తింపు సంపాదించుకున్న ఓటు వేసిన వారందరికీ కృతజ్ఞతలు

విశాఖపట్నం, నవంబరు 4,ప్రభాతవార్త



బిగ్ బాస్ సీజన్ 9లో ఐదు వారాలకు పైగా తన ఆటపాట లతో మెప్పించిన శ్రీజ దమ్ముకు కుటుంబ సభ్యులు.. సన్నిహి తులు ఆత్మీయ సత్కారం నిర్వ హించారు. మంగళవారం అక్కయ్యపాలెం రైతు బజార్ వద్ద సాయి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో శ్రీజ దమ్ము అభినందన సభ జరిగింది. శ్రీజ బాబాయ్.. పిన్ని గంట్ల శ్రీనుబాబు సత్యవతి దంపతులు నిర్వహించిన ఈ సభలో శ్రీజ దమ్ము మాట్లాడుతూ తనను బిగ్ బాస్‌లో ప్రోత్సహించిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సాఫ్ట్ వేర్ రంగంలో ఏడాదికి 25 లక్షల వేతనం పొందుతున్న తాను కేవలం బిగ్ బాస్‌పై ఫ్యాషన్ తోనే వెళ్లడం జరిగింది అన్నారు.. కామనర్‌గా అగ్నిపరీక్షతో పాటు అనేక ఈవెంట్‌లలో విజయం సాధించి బిగ్ బాస్ హౌస్ లోకి అడుగు పెట్టానన్నారు. లక్షలాది మంది పోటీ పడినప్పటికీ ఎవరికి రాని అవకాశం తనకు లభించింది అన్నారు. ఐదు వారాలకు పైగా తాను హౌస్‌లో కొనసాగానని ఆ సమయంలో తనకు ఎంతో మంది ఓటు వేసి మద్దతుగా నిలిచారన్నారు.. తెలుగు రాష్ట్రాల లో అనేకమంది ప్రోత్సాహకులు తనను ఆదరించారన్నారు. తాను బయట ఎలా ఉంటానో బిగ్ బాస్ హౌస్ లో అదే రీతిన తన ఆట తీరును ప్రదర్శించాను అన్నారు. ఆడ పులిగా తనకు గుర్తింపు లభించింది అన్నారు. అయితే ఎలిమినేషన్ పద్ధతి సరిగ్గా లేకపోయినప్పటికీ తాను ప్రజల హృదయాలను గెలుచు కున్నా నని అంతకుమించిన కప్పు మరోటి ఉండదన్నారు. పలువురు శ్రీజ దమ్మును ఘనంగా సత్కరించారు. శ్రీజ తండ్రి దమ్ము శ్రీనివాసరావు లావణ్య దంపతులు తన కుమార్తెను ప్రోత్సహించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు..కేవలం కుటుంబ సభ్యులు అంతా పాల్గొనీ శ్రీజ దమ్ముకు ఘనంగా సత్కారం చేశారు.

## విద్యా సంస్థల వాహనాల యాజమాన్యానికి, డ్రైవర్లకు అవగాహన

విశాఖపట్నం, నవంబరు 4,ప్రభాతవార్త



రాష్ట్ర రవాణా కమీషనర్ ఆదేశాల మేరకు విద్య సంస్థల వాహనాల యాజమాన్యనికి,డ్రైవర్లకు మంగళవారం రవాణా శాఖ కార్యాలయంలో రవాణా, పోలిస్ శాఖ అధికారులు అవగా హన నిర్వహించారు. యాజమాన్యనికి, డ్రైవర్స్‌కి వాహనాలలో అత్యవసర ద్వారం, వాహనవేగ పరిమితి, అగ్ని ప్రమాద హెచ్చరిక అలారం గురించి అవగాహన కల్పించారు. 60సం, దాటినా వారిని డ్రైవర్స్‌గా నియమించరాదన్నారు.ట్రాఫిక్ సీఐ దాశరథి మాట్లాడుతూ స్కూల్ బస్సులలో పిల్లల భద్రతకు ప్రాదాన్యత ఇవ్వాలన్నారు.రహదారి నియమనిబంధనలు అతిక్రమించి స్కూల్ బస్సులను నడపరాదని,అతిక్రమిస్తే మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఎప్పటికప్పుడు వాహన డ్రైవర్స్‌కి తగు సూచనలు ఇవ్వాలని పేర్కొన్నారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు సేకరణ



విశాఖపట్నం, నవంబరు 4,ప్రభాతవార్త

జీవీఎంసీ 51వ వార్డు మహత్ కాలనీలో వైసీపీ నేతలు మెడికల్ కాలేజిలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ పాల్గొని ప్రతి గడపకు వెళ్ళి మెడికల్ కాలేజ్ ప్రవేటికరణ వ్యతిరేకరణ సంతకాల సేకరణ చేసారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల పేద మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందకుండా పోయే ప్రమాదం ఉందన్నారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీలు గ్రామీణ ప్రాంతాలలో, పెద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు.ప్రైవేటీకణ వల్ల వైద్యం ఖరీదైపోయి సామాన్యులకు అందకుండా పోతుందని, ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రజలంతా కలిసికట్టుగా పోరాడాలని,కోటి సంతకాల సేకరణ ద్వారా ప్రభుత్వానికి తెలపాలన్నారు.కార్యక్రమంలో పొన్నాడ అప్పారావు మాస్టర్, మెట్ట దమయంతి, పైడి ప్రతాప్, కొత్తపల్లి రాణి, వెంకటరమణ,పైడిరాజు, కింతల వరహాల రాజు,గణేష్ చిన్నారావు, భాను చందర్, మాదాల నాగలక్ష్మి, రామారావు,ఎర్ని బాబు, భాస్కర్, పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను మోసం చేశాననే మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

### సూసైడ్ నోట్లో వివరణ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



తాను ప్రిపేర్ అవుతున్న కోర్సులో ఉత్తీర్ణత పొందాననీ తల్లిదండ్రులకు అబద్ధం చెప్పాడు.. అయితే ప్రతిరోజు తల్లిదండ్రు లను తాను మోసం చేశానని మదనపడ్డాడు. ఆ మనోవ్యధను భరించలేక తీవ్ర మనస్థాపానికి లోనై యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొబ్బరి తోట ప్రాంతంలో వెలుగు చూసింది.. పోలీసులు తెలిపిన వివరాల్లో ఎలా ఉన్నాయి.. ఆరిలోవకు చెందిన పద్మనాభుని అఖిల్ వెంకట వంశీకృష్ణ, తన తల్లిదండ్రులతో సీఏ పరీక్షలు వ్రాసే నిమిత్తం, కొబ్బరితోటలో ఒక గది అద్దెకు తీసుకున్నాడు. ఈ క్రమంలో తాను సీఏ పాసయ్యానని అతను తన తల్లిదండ్రులకు చెప్పుకున్నాడు. వాస్తవానికి అతను సీఏ పరీక్షలు కూడా వ్రాయలేదు. దీంతో తన తల్లిదండ్రులను మోసం చేస్తున్నానని భావించిన వంశీకృష్ణ మనస్తాపంతో మంగళవారం హీలియం గ్యాస్ సిలెండర్ తెచ్చుకుని, తన ముఖానికి ప్లాస్టిక్ కవర్తో కవర్ చేసుకుని, గ్యాస్ మాస్క్ ద్వారా గ్యాస్ను పీల్చుతూ ప్రాణాలు వదిలాడు. ఉదయం నుంచి ఇంట్లో నుంచి అతను బయటకు రాకపోవటంతో స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ వీ వీ సీఎం ఎర్రంనాయుడు సంఘటనా స్థలానికి చేరుకుని గడియ విరగ్గొట్టి లోనికి వెళ్లి చూడగా ముసుగులో చనిపోయివున్నాడు. మృతుడు తండ్రి పద్మనాభుని శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఈతగాళ్లు ప్రతిభ

### రాసస్థాయి పోటీలకు ఎంపిక

( ప్రభాతవార్త -విశాఖపట్నం)



నగర పరిధి ఎంవీపీ కాలనీలో వున్న ఎస్3 స్పోర్ట్స్ ఎరేనాలో ఈ నెల 2వ తేదీన జరిగిన '10వ వింటర్ సబ్-జూనియర్ అండ్ జూనియర్ విద్యార్థులు ఇంటర్-డిస్ట్రిక్ట్ ఛాంపియన్‌షిప్ - 2025'లో క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబర్చారు. కోచ్‌లు చిన్ని బాబు, భార్గవ మార్గదర్శకత్వంలో శిక్షణ పొందిన ఈతగాళ్లు పలు పతకాలు సాధించి, కొందరు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు.

### ప్రధాన విజయాలు:

మనస్వి (గ్రూప్ 2): రాష్ట్ర స్థాయి పోటీకి ఎంపికయ్యారు. సమన్విత (గ్రూప్ 3): రాష్ట్ర స్థాయి 100 మీ. బటర్‌ఫ్లైకు, మణ్విత (గ్రూప్ 4) 3 బంగారు పతకాలు.. వీరితో పాటు పలువురు పతకాలు పొందడంతో పాటు... రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

Main tab page 5_23_Main tab page 5_23.qxd 11/4/2025 11:29 PM Page 1






# చింతూరు మన్యంలో అటకెక్కిన అంగన్వాడీ భవనాల నిర్మాణం

**- అసౌకర్యాలతో అవస్థలు పడుతున్న 22వేల మంది చిన్నారులు. గత ప్రభుత్వ నిర్వాకం అంగన్వాడీ చిన్నారులకు శాపం**

**చింతూరు నవంబర్ 5 ప్రభాతవార్త**

చింతూరు మన్యంలో అంగన్వాడీ భవనాల నిర్మాణం అట్టకెక్కింది. గత తొమ్మిది సంవత్సరాలుగా భవనాల నిర్మాణం పూర్తి కాకపోవడంతో నిర్మాణ దశలోనే ఆ భవనాలు శిధిలావస్థకు చేరుతున్నాయి. గత ప్రభుత్వ నిర్వాకంతో విలీన మండలాల్లో సుమారు 52 భవనాల నిర్మాణం అర్థాంతరంగా నిలిచిపోయింది. ఈ నాలుగు మండలాలతో పాటు అప్పటి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని అనేక మండలాల్లో ఈ అంగన్వాడీ భవనాల పరిస్థితి నేటికీ ఇదే రకంగా ఉన్నట్టు సమాచారం. భవనాల నిర్మాణం పూర్తికాక ముక్కుపచ్చలారని చిన్నారులకు నిలువ నీడ లేక అసౌకర్యాల ఆ మధ్య ఆ చిన్నారులు అవస్థలు పడుతున్నారు. ఇది జగమెరిగిన సత్యమే, అయినా సంబంధిత ఏ అధికారి కూడా ఈ అంగన్వాడీ భవనాల దుస్థితిపై నేటికీ రివ్యూ సమావేశం నిర్వహించి ఆ భవనాల నిర్మాణాన్ని ఎలా పూర్తి చేయాలి? అనే దాని కోసం ఒక్క చిన్న ఆలోచన కూడా చేయకపోవడం విచారకరం. 201617 సంవత్సరంలో అప్పటి టిడిపి ప్రభుత్వం కన్వర్జేషన్ పనులు 2015 క్రింద అంగన్వాడీ భవనాల నిర్మాణాన్ని అప్పటి తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ మంజూరు చేశారు. ఒక్కో భవనానికి ఏడు లక్షల రూపాయలు కేటాయించగా అందులో ఐదు లక్షల రూపాయలు ఎంజిఎన్ఆర్ఇఎస్ నిధులు, రెండు లక్షల రూపాయలు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ నుంచి ఇచ్చేలా ఈ భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సాంకేతిక అనుమతులు డి అర్ నే. 508/2016 17 లో వీటికి అనుమతులు మంజూరు చేశారు. అప్పుడు ప్రారంభమైన ఈ భవనాల నిర్మాణం నేటికి పూర్తి కాలేదు. అప్పటి వైసిపి ప్రభుత్వ హాయంలో నిర్మాణం లో ఉన్న భవనాల గురించి పట్టించుకోక పోవడం కానీ, వాటి వైపు ఏ అధికారి కూడా కన్నెత్తి చూడకపోవడంతో భవనాలు పూర్తి కాకుండానే శిధిలావస్థకు చేరే పరిస్థితి నెలకొంది. ఇక అసలు విషయానికి వస్తే అంగన్వాడీ భవనాల నిర్మాణంతో పాటు అంగన్వాడీలకు సమాజంలో ఎంతో ప్రత్యేక గుర్తింపు ఇవ్వాల్సి ఉంటుంది. మన దేశ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేది నేటి యువతరం.నేటి బాలలే రేపటి పౌరులు. మన దేశంలో పుట్టిన ప్రతి బిడ్డ కులం, మతం అనే తారతమ్యం లేకుండా ఆరోగ్యవంతమైన వాతావరణంలో పెరిగి ఈ దేశ భవిష్యత్తులో వారు పెరిగి పెద్దవాళ్లై కీలక భూమిక పోషించాల్సి ఉంటుంది. అంగన్వాడీ కేంద్రంలో తన భవిష్యత్తుకు మొదటి బాటలు వేయాల్సి ఉంటుంది. అమ్మ ఒడితో పాటు అంగన్వాడీ బడి ఆ చిన్నారుల పెరుగుదలలో కీలకపాత్ర పోషిస్తుంది పసిబిడ్డలకు అనారోగ్య సమస్యలు రాకుండా వారిలో సరైన పెరుగుదల ఉండేలా పౌష్టికాహారం, మందులు, వ్యాక్సిలు అందించి వాటితో పాటు ఆటపాటలతో కూడిన విద్యాబుద్ధులను ఆ



చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తారు. చిన్నారులు ఆరోగ్యంగా ఎదగటానికి అంగన్వాడీ కేంద్రంలో ఆహ్లాదకర వాతావరణం దోహదపడుతుంది. అటువంటి సౌకర్యాలు అంగన్వాడీ కేంద్రంలో కల్పించాలి. ఇలాంటి సేవలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించడం అనేది సర్వసాధారణ విషయం. ప్రతి గ్రామం, కాలనీలో దాదాపు 250 కుటుంబాలకు ఒక అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ అంగన్వాడీ కేంద్రాలకు తరచూ వైద్య ఆరోగ్య సిబ్బంది సందర్శించి అక్కడ చిన్నారులకు టీకాలు వేయడం, మందులు, బాలింతలకు వైద్య సేవలు, వారి పోషణ గర్భిణీ స్త్రీలకు టీకాలు, వారి కాన్పు సమయంలో ఎటువంటి సమస్య రాకుండా వారికి టీకాలు, బరువు నిర్ధారణ, చిన్నారుల బరువు నిర్ధారణ పెరుగుదల వంటి అంశాలను స్పష్టంగా అంగన్వాడీ కేంద్రంలో పరిశీలిస్తారు. చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందించి అక్కడే వారికి భోజన సౌకర్యం ఉండటంతో గ్రామాల్లో పొలం పనులకు వెళ్లే చిన్నారుల తల్లులు వారి పిల్లలను అంగన్వాడీ కేంద్రాల వద్ద వదిలి పొలం పనులకు సైతం వెళ్లడంలో అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల తల్లిదండ్రులకు తోబుట్టువులుగా పనిచేస్తాయి. ఇటు వంటి ఎన్నో సేవలు అందించే అంగన్వాడీ కేంద్రాలు నేడు సరైన ఆలనా, పాలన లేక అవస్థలు పడాల్సిన పరిస్థితి దాపురించింది. నేటి చిన్నారులే రేపటి పౌరులుగా మారి ఈ దేశ భవిష్యత్తులో కీలకపాత్ర వారే పోషిస్తారు. దేశ భవిష్యత్తుకు బంగారు బాటలు కూడా ఈ అంగన్వాడీ కేంద్రాలే పునాదులు. అందుకోసం మన భారత ప్రభుత్వం 1975లో ఐసిడిఎస్ అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో ఆరు సంవత్సరాల లోపు చిన్నారుల నుండి అప్పుడే పుట్టిన శిశువు వరకు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా సేవలందిస్తారు. జనన, మరణాలు ఇక్కడే నమోదు చేయబడతాయి. అంగన్వాడీ సెంటర్ పరిధిలో ఉన్న ప్రతి కుటుంబ వివరాలు అంగన్వాడీ కార్యకర్త వద్ద సిద్ధంగా ఉంటాయి. కానీ పాలకులు, అధికారులు పెద్దగా పట్టించుకోకపోవడంతో అంగన్వాడీ వ్యవస్థల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. నేటికీ అనేక చోట్ల అంగన్వాడీ కేంద్రలకు భవనాలు లేక సరైన సౌకర్యాలు లేక, చిన్నారులు ఆడుకునే స్థలం లేక,అసలు భవనాలే లేక, పూరిగుడిసెల్లో,అద్దె కొంపల్లో, మురికికూ పల్లో,రేకుల షెడ్లు, తాటాకు గుడిసెల్లో, అంగన్వాడీ కేంద్రాలు నడపాల్సిన దుస్థితి ఏర్పడింది. దాంతో చిన్నారులు పిచ్చి మొక్కలు, బురద పురుగు బూసితో అసౌకర్యాలతో స్నేహం చేయాల్సి వస్తుంది. అంగన్వాడీలకు సంబంధించిన పూర్తి సమాచారం సంబంధిత ఉన్నతాధికారుల వద్ద ఉన్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నట్టు తాజా పరిస్థితి స్పష్టం చేస్తుంది. ఒక్క చింతూరు డివిజన్లోని నాలుగు మండలల్లో దాదాపు 442 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. వాటిలో సగం వాటికి భవనాలు లేవు. ఉన్నవాటిలో సగం శిదిలావస్థలో ఉన్నాయి ఈ కేంద్రాల ద్వారా సుమారు 22 వేల మంది చిన్నారులు, గర్భిణీలు, బాలింతలుసేవలు పొందుతున్నారు. కానీ ఎక్కడైనా సరైన సౌకర్యాలు మాత్రం లేవు. 52 భవనాల నిర్మాణాన్ని చేపట్టి తొమ్మిది సంవత్సరాలు అయింది. కోట్ల రూపాయల నిధుల ఏమయ్యాయో తెలియదు. ఎన్ ఆర్ఇ జి ఎస్ ద్వారా చేపట్టిన ఈ భవనాల నిర్మాణం గురించి పట్టించుకునే నాధుడు లేడు. అసలు భవనాల నిర్మాణాన్ని చేపట్టిన పంచాయతీరాజ్ అధికారుల వద్ద అంగన్వాడీ కేంద్రాలు మంజూరైన జీవో కాని రికార్డులు కూడా సరిగా లేవని అవి కూడా చెద తినేసినట్టు వినికిడి. ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నతా ధికారులు ఈ భవనాల నిర్మాణాన్ని పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. అనేక చోట్ల భవనాల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి చిన్నారులకు సౌకర్యాలు కల్పించాల్సిన కీలక బాధ్యత పాలక ప్రభుత్వంపై అధికారులు పై ఉన్నదనేది గుర్తుంచుకోవాలి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఐసిడిఎస్ ఐటిడిఏ అధికారులు స్పందించి ఈ భవనాల నిర్మాణం ఎందుకు ఆగిపోయింది, ఎక్కడెక్కడ ఏ భవనాల పరిస్థితి ఏంటి? వాటిని పూర్తి చేయించడానికి చేపట్టాల్సిన చర్చ చర్యలు ఏంటి?లేదా వాటి నిర్మాణానికి కావాల్సిన అంచనాలను పునపర్శీలించి కొత్త ఎస్ ఎస్ ఆర్ రేట్ల ప్రకారం అంచనాలు తయారుచేసి, అవసరమైన నిధులు కేటాయించి మళ్లీ ఆ భవనాల నిర్మాణాన్ని పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలి. ఆ విధంగా ప్రభుత్వం ఉన్నదా అధికారులు చర్యలు చేపట్టి ముంపు మండలాల్లో అర్ధాంతరంగా నిలిచిపోయిన అంగన్వాడీ భవనాలు పూర్తి చేయించడానికి చర్యలు తీసుకోవాలన్నదే ఈ కథనం సారాంశం. దానిపై చింతూరు నుంచి ప్రభాత వార్త అందిస్తున్న ఈ ప్రత్యేక కథనం. ఈ ప్రత్యేక కథనంపై అధికారులు స్పందించాలని, సమస్య పరిష్కారం కావాలని కోరుతూ..

## డిగ్రీ కళాశాల ఆవరణలో అక్రమ కట్టడాలను తొలగింపు

**పాడేరు,నవంబర్4, ప్రభాతవార్త**



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్మించిన అక్రమ కట్టడాలను మంగళవారం తొలగించారు. కళాశాల ఆఫీస్ వెనుక భాగంలో ఉన్న స్థలంలో కొంతమంది ఆక్ర మించి రేకు షెడ్లను నిర్మించారు. వెంటనే జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ దృష్టికి ప్రిన్సిపాల్ తీసుకు వెళ్లగానే వెంటనే కలెక్టర్ స్పందించి రెవిన్యూ సిబ్బంది వాటిని తొలగించాలని ఆదేశించారు దీంతో అక్రమ కట్టడాలను రెవిన్యూ సిబ్బం ఔది స్పందించి తొలగించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయి కళాశాల సిబ్బంది రెవెన్యూ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. అక్రమ కట్టడాలను సంయుక్త కలెక్టర్ సాహిత్,పాడేరు తహశీల్దార్ అరుణ చంద్ర,విఆర్ఓ మర్రిచెట్టు రాంనాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు గిరికైలాస క్షేత్రంలో జ్వాలా తోరణం కార్యక్రమం

**పాడేరు, నవంబర్ 4, ప్రభాతవార్త**



పాడేరు గిరికైలాస క్షేత్రంలో ఈ నెల 5వ తేదీ బుధవారం 7 గంటల 30 నిమిషాల నుంచి 8 :45 నిమిషాల వరకు జ్వాలా తోరణం కార్యక్రమం నిర్వహించనున్నామని ఆలయ ధర్మకర్త కొట్ట గుల్లి సింహాచలం నాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివపార్వతుల ఊరేగింపు,పల్లకీ సేవ అనంతరం జ్వాలాతోరణం ఆలయం వద్ద జరగనుందని అయన తెలిపారు. అలాగే దీపోత్సవ కార్యక్రమాలు. నృత్య ప్రదర్శనలు,ఆకాశ దీపారాధన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నామని కావునా ఈ జ్వాల తోరణకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు కోరారు.

## భక్తులకు అలా కమిటీ అన్న ప్రసాదం ఏర్పాటు

**- కార్తీక పౌర్ణమి సందర్భంగా నేడు అన్నసమారాధన**

**పాడేరు,నవంబర్ 4, ప్రభాతవార్త**



పాడేరు,నవంబర్4, ప్రభాతవార్త: పాడేరు శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మ వారి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాడేరు మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్ పర్తన పిన్నయ్య దొర చేతులు మీదగా అన్నా సమారాధాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు.. ఆలయ కమిటీ సభ్యులు రామకృష్ణ, బోనంగి వెంకటరమణ, కిల్లు చంద్రమోహన్ కుమార్, దగ్నేటి ఫలాసి రాము, కొణతాల సతీష్ గబలంగి శంకర్రావు, లకేరత్నా బాయి, కొమ్మోజి వెంకటరమణ,పలాసి రమణమ్మ, కూర రాము, ఆలయ కమిటీ సేవకులు మత్స్య కొండబాబు, గిడ్డి లక్ష్మమ్మ,మోద స్వరూప, మరియు వాలే కమిటీ గుమస్తాలు ఏ. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఈ నెల 5 వ తేదీన (బుధవారం) పాడేరు అమ్మవారి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా హోమో జయ స్వామీజీ వారి ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించాలని ప్రధాన కార్యదర్శి కోటిబాబు కోరారు.

## సీజన్‌లో పంటల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు

**గూడెం కొత్తవీధి నవంబర్ 4, ప్రభాతవార్త**



గూడెం కొత్త వీధి మండలం,జర్రెల సచివాలయం వంతాడపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు సీజన్ లో తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేస్తూ ముఖ్యంగా తుఫాన్ తర్వాత వారి పంటలలో తాలుగింజలు (చొప్ప గింజలు) అక్కడక్కడ కనిపిస్తున్నాయని,దీని నివారణకు ప్రాఫినిపోస్ పిచికారి చేయించవలసిందిగా రైతులకు వివరించారు. అదే విధంగా రాజ్మా పంటకు వేప నూనె పిచికారి చేయాలని చెప్పడం జరిగింది. మరియు రాయతి పై సైకిల్ వీడర్లు అందిస్తున్నామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.గిరిబాబు, కూటమి నాయకులు అశోక్, విష్ణుమూర్తి, సంతోష్ మరియు రైతు సేవ కేంద్రం సిబ్బంది మధన్ మోహన్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు వినాయకగుడికి స్థల కేటాయింపు

**- సుఖాంతమైన కాకరపాడు ప్రభుత్వ స్థల వివాదం**

**కొయ్యూరు, నవంబర్ 4, ప్రభాతవార్త**



గత కొన్ని రోజులుగా వివాదాస్పదంగా మారిన కాకరపాడు వినాయక గుడి స్థల విషయమై జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ సిబ్బంది స్పందనతో సుఖాంతంగా ముగిసింది. స్థానిక రెవెన్యూ సిబ్బంది వినాయకుడు గుడికి స్థలం కేటాయించి అప్పగించారు. మండలంలోని చీడిపాలెం పంచాయితీ కాకరపాడు హైవే ఆనుకుని ఉన్న వినాయక గుడి రోడ్డు విస్తరణతో తొలగింపబడడంతో అదే గ్రామంలోని హైవే రోడ్డును ఆడుకొని ఉన్న సర్వే నెంబర్ 59 /1 లో రెండు సెంట్లు స్థలంలో గుడి నిర్మాణానికి గాను స్థలాన్ని శాఖా పరంగా అనుమతించాలని గ్రామస్తులు కోరగా, అప్పట్లో గ్రామానికి చెందిన మరొకరు ఆ స్థలం తమ ఆధీనంలో ఉన్నదంటూ అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఈ స్థలవివాదం మొదలైంది . అయితే గ్రామస్తుల విన్నపంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో స్థానిక రెవిన్యూ సిబ్బంది గుడి నిర్మాణానికి స్థలం కేటాయించడంతో సమస్య పరిష్కారమైనట్టయింది. దీనితో గ్రామస్తులంతా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, స్థానికరెవెన్యూ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## శిశు గృహలో మేనేజర్,ఆయా పోస్టులకు ఇంటర్వ్యూలు

**పాడేరు,నవంబర్4, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా మరియు శిశు సంక్షేమ శాఖకు సంబందించిన "శిశు గృహలో" మేనేజర్ మరియు ఆయా పోస్టులకు ఇంటర్వ్యూలను పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూ లకు జిల్లా సెలక్షన్ కమిటీని జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ పాడేరు ఆర్డీవో లోకేశ్వరరావు అధ్యక్షతన మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి జాన్సీ బాయి ఆద్వర్యంలో ఫైనల్ జస్టిస్ మెంబర్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, నేచర్ స్వచ్ఛంద సంస్థ మరియు జిల్లా బాలల సంరక్షణ అధికారులతో ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ యొక్క ఇంటర్వ్యూలకు "శిశు గృహ" లో మేనేజర్, 01 పోస్టుకుగాను 03 అభ్యర్థులు హాజరుకాగా, 3 ఆయా పోస్టులకు 12 మంది అభ్యర్థులు హాజరయ్యారు. దీంతో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు కమిటీ నిర్వహించింది.

## దోకులూరు సచివాలయాన్ని సందర్శించిన పాడేరు డిఎస్పీ

**పాడేరు, నవంబర్ 4, ప్రభాతవార్త**



పాడేరు డిఎస్పీ సహాభాజ్ అహ్మద్, పాడేరు సిఐ దీనబంద్, పాడేరు ఎస్ఐ సురేష్ పాడేరు మండలం దోకులూరు సచివాలయాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ యువత గంజాయికి దూరంగా ఉండాలని నాటు సారాయి ఎవరు త్రాగవద్దని నాటు సారాకు కూడా దూరం గా ఉండాలన్నారు. అదేవిధంగా చెడుపు వంటి మూఢనమ్మకాలను ఎవరు నమ్మవద్దని అవగాహన చేసారు. ప్రజలందరూ కలిసిమెలిసి ఎటువంటి గొడవలు లేకుండా జీవించాలని గ్రామాలాభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలని డీఎస్పీ సహాభాజ్ అహ్మద్ సూచించారు.

## కాకరపాడు ప్రధాన కూడలిలో బస్సుషెల్టర్ కరువు..!

**- ఎండ, వానలతో ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు**

**కొయ్యూరు నవంబర్ 4 ప్రభాతవార్త**



మండలంలోని ప్రధానమైన హైవే రోడ్ లోని కాకరపాడు మూడు రోడ్ల జంక్షన్లో బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు ఎండ, వానలకు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే ఈ కాకరపాడు జంక్షన్‌లో బస్ షెల్టర్ లేకపోవడంపై అంతా విస్మయం వ్యక్తం చేస్తు న్నారు. జాతీయ రహదారి 516ఇ నిర్మాణంలో భాగంగా రోడ్డు వెంబడి అక్కడక్కడ ఉన్న పాత బస్ షెల్టర్ లను విస్తరణలో భాగంగా తొలగించి, వాటి స్థానే నూతన బస్సు షెల్టర్లను నిర్మించిన హైవే రోడ్డు నిర్మాణ నిర్వాహకులు, అదే రోడ్డుపై ప్రధాన కూడలిగా ఉన్న, మండల కేంద్రమైన కొయ్యూరు కు వెళ్లే మార్గమైన కాకరపాడులో మాత్రం పాత బస్ షెల్టర్ తొలగించినప్పటికీ, నూతనంగా బస్సు షెల్టర్ నిర్మించకపోవడంపై ప్రయాణికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ కూడలిలో బస్ షెల్టర్ నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## బూర్జ పంచాయతీని అరకులోయ మండలంలో విలీనం చేయాలి

**అరకు రూరల్, నవంబర్ 4, ప్రభాతవార్త**





అల్లూరి సీతారామరాజు జిల్లా, హుకుంపేట మండలంలో ఉన్న బూర్జ పంచాయతీని అరకులోయ మండలంలో విలీనం చేయాలని మంగళవారం బూర్జ పంచాయతీ వాసులు నిరసన చేపట్టారు. నిరసన కార్యక్రమంలో బూర్జ నుండి వయా మాడగడ మీదుగా అరకులోయ మండలానికి కేవలం 15 కిలోమీటర్లు మాత్రమేనని, ఉప్ప పంచాయతీ కేంద్రం గా వద్దని పేర్కొంటూ బూర్జ పంచాయతీ కేంద్రంలో 14 గ్రామస్తులు పంచాయతీ కేంద్రంలో ప్రధాన రహదారిలో ర్యాలీ, నిరసన, ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. బూర్జ అరకులోయ లో వీలినం చేయాలని స్థానికులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. హుకుంపేట మండల ప్రయాణానికి 45 కిలోమీటర్లు దూరం తగ్గుతుందని, ఏ మండల కేంద్రానికి చేరుకోవాలన్నా, అరకులోయ మీదుగా ప్రయాణం తప్పని పరిస్థితని, లేదా బూర్జ గ్రామ పంచాయతీ ప్రత్యేక మండలంగా స్థానిక గ్రామస్తులు విజ్ఞప్తి చేసారు. అరకులోయ మండలానికి సమీపంలో సుమారు 15 కిలోమీటర్ల దూరంలో బూర్జ గ్రామం ఉందని, మండలాలు విస్తరణలో భాగంగా బూర్జ గ్రామ పంచాయతీ అరకులోయ మండల కేంద్రానికి వీలినం చేయాలని స్థానిక గ్రామస్తులు డిమాండ్ చేశారు. అరకు లోయ మండలానికి చేరుకోవటానికి రవాణా సదుపాయం ఉందని, ఉప్ప మండల కేంద్రం ప్రకటిస్తే ప్రయాణానికి సౌకర్యం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. మండలాలు విస్తరణలో భాగంగా మారుమూల గ్రామలైన బూర్జ, బస్కి, వాళాసి, వేంగడ, పైనంపాడు, గత్తుమ్, పట్టం, గ్రామాపంచాయతీలు కలిపి నూతన మండలంగా మండలం ఏర్పాటు చేస్తే దూర భారం తగ్గుతుందని, ప్రయాణానికి సమయం మిగులుతుం దని, బూర్జ గ్రామ గిరిజనులు విజ్ఞప్తి చేశారు. విజయనగరం రాజుల కాలంలో, బ్రిటిష్ వారి పాలన కాలంలో అనంతగిరి సంస్థానంలో బూర్జ గ్రామం ఉండేదని, బూర్జ పంచాయతీకి సమీపంలో 15 కిలోమీటర్ల దూరంలో అరకులోయ మండల కేంద్రం కలిగి ఉందని, అరకులోయ మండలానికి బూర్జ గ్రామపంచాయతీ విలీనం చేయాలని, గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో చిన్నబాబు, భాస్కర్ రావు, బోడన్న, చిన్నం నాయుడు, పండు, గసన్న, మోహన్ రావు, రాము, రామమూర్తి,సోమర, రామకృష్ణ, హరిమూర్తి, నినిమజ్జి, వెంకటస్వామి, జాన్ బాబు, భీమ రాజు, కొండప్ప, మాణిక్యం, సుబ్బయ్య, ప్రహ్లాద్,రవిశంకర్, రాజారావు, నాగేశ్వరరావు, తుంబవలస పటకదవడ, జాతరవలస, వచనరంగిని, దుంబ్రిగూడ సల్తాంగి, కొండయ్యపాడు, చులిపకోని, సొంటరి పాడు గ్రామ ప్రజలు, బూర్జ గ్రామస్తులు తదితరులు, పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతీ రైతుకి అన్నదాత సుఖీభవ

**- స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ వేగవంతం చేయాలి**

**- జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్**

**పాడేరు, నవంబర్ 4, ప్రభాతవార్త**



డి పట్టా భూమి, ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూమి, జిరాయితీ భూమి లో పంట పండించే ప్రతి రైతుకి అన్నదాత సుఖీభవ పథకం అందేలాగా చూడాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అన్ని మండలాల తహసిల్దార్, మండల సర్వే అధికారుల, గ్రామ రెవెన్యూ, సర్వే, పౌర సరఫరాల శాఖ అధికారులతో వారాంతపు రెవెన్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందడానికి సంబంధిత పత్రాలు అందజేయడంలో ఆలస్యం కాకూడదని అధికారులకు ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ కు వచ్చిన ఫిర్యాదులు వెనువంటనే పరిష్కరించాలని దీనిపై తాసిల్దార్ శ్రద్ధ చూపాలని, ఎస్ ఎల్ ఎ పీరియడ్ దాటకుండా చూడాలని పేర్కొన్నారు. ఇల్లు స్థలాల పట్టాలు తీసుకున్న లబ్ధిదారులు ఇల్లు నిర్మాణంలో జాప్యం ఎందుకు ఉందని ఆరా తీశారు. రీ సర్వే ప్రక్రియలో గ్రామం యొక్క సరిహద్దుల లో ఉన్న సంబంధిత శాఖ భూములకు నోటీసులు ఇవ్వాలని తెలిపారు. అటవీ, రెవెన్యూ సమస్యలు ఉన్న గ్రామాలలో సమస్యలు వేగవంతంగా పరిష్కరించాలన్నారు. ఆన్లైన్ పద్ధతిలో టెక్నికల్ సమస్యలు ఉంటే కలెక్టరేట్ ఈడీఎం కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. స్మార్ట్ కార్స్ పంపిణీలో జాప్యం ఎందుకు అవుతోందని ఆరా తీసి, పంపిణీ త్వరితగత చేయాలని ఆదేశించారు. మైగ్రేషన్ లేదా గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఉన్న స్మార్ట్ రేషన్ కార్డుదారుల వివరాలు పక్కాగా తెలుసుకొని, కార్డు రద్దు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో రేషన్ డిపోలన్నీ ఆన్లైన్ చేయాలని పౌరసరఫరాల శాఖకు ఆదేశించారు. వృద్ధులకు ఇంటి వద్దకే నిత్యవసర సరుకులు అందించాలని రేషన్ డిపో డీలర్స్ కు ఆదేశించారు. తాసిల్దారులను, గ్రామ రెవెన్యూ అధికారులను రేషన్ డిపోలు తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటీడీఏ పిఓ తిరుమణి శ్రీ పూజ, జిల్లా రెవెన్యూ అధికారి కే.పద్మలత, ఏడి రీ సర్వే కే దేవేంద్రుడు, జిల్లా పౌరసరఫరాల అధికారి వి.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వై.సి.పి బలోపేతానికి నూతన పంచాయతీ కమిటీ కృషిచేయాలి

**గూడెంకొత్తవీధి, నవంబర్ 4, ప్రభాతవార్త**



జీకే వీధి వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ ఆధ్వర్యంలో, దామనపల్లి సర్పంచ్ మరియు అల్లూరి సీతరామరాజు జిల్లా కోశాధికారి కుందేరి రామకృష్ణ అధ్యక్షతన ఈరోజు మంగళవారం దామనపల్లి పంచాయితీలో " నూతన పంచాయితీ కమిటీలు ఎన్నిక "కార్యక్రమం నిర్వహించడం జరిగింది.దామనపల్లి పంచాయితి పార్టీ అధ్యక్షులుగా సాగిన సత్తి బాబు. ప్రధాన కార్యదర్సులుగా గెమ్మెల నాగేశ్వరావు,కొర్ర గోవిందరావు,సాగిన కృష్ణ మూర్తి, అరుకు యిర్మీయా ,సీందేరి సూరిబాబు ,తగ్గి ఈశ్వరరావు ,సంపరి భాస్కర్ ,గెమ్మెల బాబురావు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మహిళా విభాగం పంచాయితీ అధ్యక్షురాలుగా గసుముల సావిత్రి ,ప్రధాన కార్యదర్సులు గెమ్మెల చిలకమ్మా ,మాతే సోములమ్మ ,సడ్డ నూకరత్నం,కిల్లో నూకరత్నం. రైతు విభాగం అధ్యక్షులుగ కుందేరి నాగరాజు,సీందేరి అప్పారావు,వండలం తెల్లన్న దొర.వంతల లింగయ్య ,కంకిపాటి రాజారావు ,మర్రి సత్తి బాబు. యూత్ విభాగం అధ్యక్షులుగా సీందేరి రాజు ,ప్రధాన కార్యదర్శులుగా, సింగారి నూకరాజు ,సాగిన శ్రీను, కొర్ర అజయ్,సాగిన రాజు బాబు,క్రిస్టియన్ విభాగం అధ్యక్షులుగా పూసర్ల దేవసహాయం,పాంగి సుబ్బారావు,మర్రి కృష్ణ,చెర్రీకి బాలరాజు ,వంతల చిట్టి బాబు. వాలంటీర్ విభాగం అధ్యక్షులుగా కిల్లో కృష్ణ ,ప్రధాన కార్యదర్శులుగా చెర్రీకి ప్రశాంత్ ,గబుళంగి నరేష్ ,వంతల మహేష్ కుమార్,సోషల్ మీడియా అధ్యక్షులుగా సీందేరి కర్రయ్య, ప్రధాన కార్యదర్శులు గా కొర్ర ఈశ్వర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల ఎస్.టి సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ రావు,మండల ఆర్టిఐ విభాగం అధ్యక్షులు గా సోబోయ్ రామూర్తి, జర్రెల పంచాయితీ ప్రధాన కార్యదర్శి జోభ స్వామినాధం, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## కూనవరం మండలం తహసిల్దార్‌గా జె. ధర్మేంద్ర

**కూనవరం, నవంబర్ 4, ప్రభాతవార్త**



కూనవరం మండల తహసిల్దార్ గా జె. ధర్మేంద్ర మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. చింతూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్గా పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు రావడం జరిగింది. గతంలో ఇక్కడ పని చేసిన తహసిల్దార్ శ్రీనివాసరావును ఎటపాక మండలానికి బదిలీపై వెళ్లడం జరిగింది.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 11/4/2025 11:28 PM Page 1






# ఏకతా యాత్రన్ ఫర్ యూనిటీ ర్యాలీలో పాల్గొన్న ఎంపీ సీఎం రమేష్, కలెక్టర్,ఎస్పీ

**అనకాపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త**

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా"సర్దార్ 150 – ఏకతా యాత్ర" రన్ ఫర్ యూనిటీ ర్యాలీని అనకాపల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. శారదా నది బ్రిడ్జి నుండి సూర్యనారాయణ స్వామి మందిరం వరకు సాగిన ఈ ర్యాలీకి ఎంపీ డాక్టర్ సీఎం రమేష్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా తదితర అధికారులు హాజరయ్యారు. వేలాదిమంది విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ సీఎం రమేష్ మాట్లాడుతూ దేశ ఐక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన



మార్గం యువతకు ప్రేరణనిచ్చేదిగా ఉందన్నారు. ప్రతి పట్టణం, ప్రతి గ్రామంలో ఇలాంటి ఐక్యతా యాత్రలు నిర్వహించడం ద్వారా యువతలో దేశభక్తి, ఐక్యతా భావం మరింతగా పెంపొందుతుందని తెలిపారు. ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు కలిసి దేశ ఐక్యత కోసం పనిచేయడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆత్మస్ఫూర్తిని ప్రతి యువకుడు అనుసరించాలని,"ఒక భారత్ – ఉత్తమ భారత్" నినాదం మనమందరినీ ఒక తాటిపైకి తెస్తుందని తెలిపారు. యువతలో ఐక్యతా, దేశభక్తి భావన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలన్నారు. ఏకతా యాత్రలో"ఒక భారత్ – ఉత్తమ భారత్" నినాదాలు మార్మోగాయి. ర్యాలీలో దాడి రత్నాకర్, కోట్ని బాలాజీ, సురేంద్ర మోహన్ తదితర కూటమి నాయకులు, బీజేపీ నాయకులు, యువమోర్చా సభ్యులు పాల్గొన్నారు.

## మత్తు వదులుదాం మంచి సమాజం కోసం పోరాడుదాం

**చోడవరం, నవంబర్ 4, ప్రభాతవార్త**




విద్యార్థి, యువతను తప్పు దోవ పట్టిస్తున్న సమాజ వినాశనానికి కారణమవుతున్న మద్యం, మత్తు పదార్థాలు, గంజాయిని, అశ్లీల సినిమాలను, వెబ్ సిరీస్ లను ప్రభుత్వం తక్షణమే నిషేధించాలనీ కోరుతూ మంగళవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ (పిడిఎస్ఓ), నవ యువ సమాఖ్య (ఎన్. వై. ఎస్) ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. అనంతరం అవగాహన సదస్సు నిర్వహించారు. సందర్భంగా మద్యం, మత్తు పదార్థాలు, గంజాయిని నిషేధించాలని నినదిస్తూ స్థానిక వినాయకుడు గుడి దగ్గర నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ లక్ష్మీపురం రోడ్డు మీదగా శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నందారపు భాస్కర్ అధ్యక్షత జరిగిన సదస్సులో ముఖ్య వక్త డాక్టర్ పి. శకుంతల రావు మాట్లాడుతూ విద్యార్థులు, యువత నేడు ఈ మద్యం, మత్తు పదార్థాలు, గంజాయికి అలవాటు పడి తమ చదువును, జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, వీటి నుండి యువత బయటపడాలని అన్నారు. పిడిఎస్ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఏ. సురేష్ మాట్లాడుతూ విద్యార్థి, యువకుల జీవితాలను నాశనం చేస్తున్న సమాజానికి హానికరమైన గంజాయి, మద్యం, మత్తు పదార్థాలను ప్రభుత్వం తక్షణమే నిషేధించాలని అన్నారు. ఇంతటి ప్రమాదకరమైన విద్యార్థి,యువతరం మత్తును వదిలి అందరికీ విద్య, వైద్యం ఉపాధి లభించే మంచి సమాజం కోసం పోరాడాలని పిలుపిచ్చారు.ఓపిడిఆర్ రాష్ట్ర నాయకులు గౌరీ శంకర్ మాట్లాడుతూ ఆడవారిపై అత్యాచారాలు జరగడానికి, రోడ్డు యాక్సిడెంట్ లకు, కుటుంబ కలహాలకు ఈ మత్తు పదార్థాలే ప్రధాన కారణాలు అన్నారు. ప్రతి గ్రామానికి మద్యం షాపులు నడుపుతున్న ప్రభుత్వం పాఠశాలను ఎందుకు నడపట్లేదని దుయ్యబట్టారు.స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కన్వీనర్ ఓ .లక్ష్మీ కుమారి మాట్లాడుతూ మద్యం, గంజాయి తాగి అటు వారి ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటూ మరోకవైపు ఆడపిల్లలపై అత్యాచారాలు, దాడులకు యువతరం పాల్పడుతున్నారని కాబట్టి ఈ మద్యం, గంజాయిని నిర్మూలించనంతవరకు ఆడవారిపై దాడులు ఆగవన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ నాయకులు కే.వరహాల నాయుడు, బి. వరుణ్, ఎం. తరుణ్, ఎన్ వై ఎస్ నాయకులు పి.రమేష్, వై. రాజు, కే. శివశంకర విద్యార్థులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ లైఫ్‌స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ అవగాహన

**చోడవరం, నవంబర్ 4, ప్రభాతవార్త**



భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన"వికసిత్ భారత్ లైఫ్‌స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్" లో భాగంగా, జాతీయ మేధో సంపత్తి అవగాహన మిషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం మంగళవారం చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో"శపథ సమారోహ్"మేధో సంపత్తి హక్కుల ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో మేధో సంపత్తి హక్కుల ప్రాముఖ్యత, సృజనాత్మక ఆలోచనల రక్షణలో వాటి పాత్ర గురించి అవగాహన పొందారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ కళాశాలలో ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, మేధో సంపత్తి హక్కుల ప్రాముఖ్యత, సృజనాత్మక ఆలోచనల రక్షణలో వాటి పాత్ర గురించి అవగాహన పెంపొందించుకోవాలని తెలియజేశారు. సమన్వయకర్త డాక్టర్ లక్ష్మీ మంగమ్మ, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఐవివి సత్యవతి ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రత్న భారతి, బిల్హమ్మ, డి మాల్యాద్రి,ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు హెచ్ సుధీర్, అప్పలనాయుడు, డాక్టర్ మల్లి బాబు డాక్టర్ సంధ్య శ్రీ ,డాక్టర్ జ్యోతి,డాక్టర్ సూర్యవతి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ కృష్ణారావు, వెంకటేష్ డాక్టర్ వాసిరాజు, రామలక్ష్మి ,సరస్వతి ,కుమార్ శ్రీనివాసరావు ,కెమిస్ట్రీ సంతోష్ ,కోమల, హేమ గణేష్ ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్రారంభమైన పేట డైవర్షన్ బ్రిడ్జి పనులు

**చోడవరం, నవంబర్ 4, ప్రభాతవార్త**



చోడవరం వడ్డాది మధ్యలో బి ఎన్ రోడ్డులో విజయరామరాజుపేట వద్ద గల తాచేరు డైవర్షన్ బ్రిడ్జి పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. నాలుగు రోజులపాటు ఈ పనులు జరుగనున్నాయి. ఇటీవల సంభవించిన తుఫాన్ మూలంగా డైవర్షన్ బ్రిడ్జి కొట్టుకుపోవడంతో గత ఐదు రోజులుగా రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఉమ్మడి విశాఖ జిల్లాలో గల చోడవరం నుంచి నర్సీపట్నం మాడుగుల పాడేరు వంటి ప్రాంతాలకు పూర్తిగా రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు చొరవ చూపి మంగళవారం నుంచి డైవర్షన్ బ్రిడ్జి పనులు ప్రారంభించారు. ఈసారైనా సరే ఈ పనులు మరింత పకడ్బందీగా జరిగే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో నిర్మించిన ఈ బ్రిడ్జి అప్పటి వరద వరదలు మూలంగా కొట్టుకుపోయింది. దీంతో రెండు మాసాలపాటు ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడ్డారు. ఈనేపథ్యంలో సుమారు 16 లక్షల రూపాయలతో మరల డైవర్షన్ బ్రిడ్జి నిర్మించిన నెల రోజుల్లోనే మరోసారి వరద తాకిడికి గుర్రై విమర్శలకు దారి తీసింది. 16 లక్షల పనులలో నాణ్యత లోపించిందంటూ విమర్శిస్తున్నారు. కాబట్టి ఈసారైనా సరే నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని గ్రావెల్ వేయడంతో పాటు సిమెంట్ పనులు కూడా చేపడితే కాస్త బలంగా ఉంటుందని సూచిస్తున్నారు.

## ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం ప్రారంభం

**గొలుగొండ నవంబర్ 4, ప్రభాతవార్త**



ప్రకృతి వ్యవసాయం సాగుకు సామకూర్చే సేంద్రీయ ఎరువులు తయారీ విధానం పై అవగాహన పెంచుకోవాలని ఇంచార్జ్ ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలో ఉన్న వెలుగు డిఆర్డిఏ మన్యం వీరుడు గొర్రెలు మేకలు ఉత్పత్తిదారుల ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాన్ని సమకూర్చినట్లు తెలిపారు. కేంద్రం ద్వారా ప్రకృతి వ్యవసాయం సాగు విధానంలో పాల్గొని అన్ని సేంద్రీయ ఎరువుల తయారీ వాటి ద్వారా పండించే పంటలకు ప్రాధాన్యత కల్పిస్తామని ఏపీఎం కరుణానిధి అన్నారు. రైతులంతా ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకొని సాగులో నూతన వరవడి తీసుకురావాలని అన్నారు. మండలంలో రైతులు పండించిన ఆర్గానిక్ పంటలను ఎక్కడ ప్రదర్శించారు. జీవామృతం తయారీ, సేంద్రియ ఎరువు ఎలా ఆధునికరించాలో తెలిపే విధంగా ఇక్కడ ప్రదర్శన ఇచ్చారు. కార్యక్రమంలో రైతులు గొర్లి సత్యనారాయణ, పెట్ల నారాయణమూర్తి పండించిన పంటలను ఇక్కడికి తీసుకొచ్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎసి ఏపీఎం అమ్మాజీ, నూకరత్నం, అకౌంటెంట్ రాజేశ్వరి ఉమా, సీసీలు శ్రీదేవి పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి అభివృద్ధి పాలన భేష్

**అనకాపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి జనసేన పార్టీలో చేరుతున్నట్లు మండల యువ నాయకులు మళ్ల రామ జోగినాయుడు ప్రకటించారు. మంగళవారం నాగులాపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గెలిచిన నాటి నుంచి అభివృద్ధికి పాటు పెడుతున్నారని అన్నారు. తనతో పాటు యువత జనసేనలో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## వరిలో సుడిదోమ.. తక్షణ చర్యలు చేపట్టాలి

### - వ్యవసాయ అధికారి "ఉమా ప్రసాద్"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుల్లిపాడు,దోసల పాడు గ్రామాల్లో వరి పొలాలు క్షేత్ర పర్యటన మంగళవారం నిర్వహించారు. వరి లో సుడి దోమ నివారణ కు తగిన చర్యలు చేపట్టాలని రైతులకు పలు సూచనలు చేశారు. పైమెట్రోజిన్ 50 డబల్యూ ఎస్ మందు 0.6 గ్రా (లేదా) ఎకరాకు 120 గ్రాములు, డైనోటేఫ్యురాన్ 20 ఎస్ జి 0.4 గ్రా/(లేదా) ఎకరాకు 80 గ్రాములు, ట్రైఫ్లుమిజోపైరిమ్ – 96 మి.లీ. ఎకరాకి చొప్పున పై మందులలో ఒకదానిని దుబ్బు మొదళ్ళ వద్ద బాగా తడిచేలా పిచికారి చేయాలని క్షేత్రస్థాయి పర్యటనలో రైతులకు వివరించారు. ఎకరాకు కనీసం 150 లీటర్ల నీరు తక్కువ కాకుండా కలుపుకొని పొలమంతా సమానంగా, మొదళ్ళు కూడా తడిచేలాగా పిచికారి చేయాలని. దోమకి మందు కొట్టేటప్పుడు పొలం చుట్టూ గట్లు ఆనుకొని ముందుగా పిచికారీ చేసి తర్వాత అలా చుట్టూ కొడుతూ, లోపలికి (మధ్యలోకి) బొంగరం లాగా మందు కొట్టాలని. పొలంలో నీటిని తీసివేసి, సాయంత్రం సమయంలో పిచికారి చేయడం ఉత్తమమైన పద్ధతిని రైతులకు వివరించారు. నీరు నిలబడకుండా ఎప్పటికప్పుడు పొలం నుండి నీరు తీసివేసి. పొలాన్ని అడపాదడపా ఆరబెట్టాలని తెలిపారు. సిఫారసు చేసిన మోతాదులో మాత్రమే నత్రజని ఎరువులు వాడాలి తప్ప వేరే వాడడానికి వీలు లేదని సూచించారు. పొలంలో అక్కడక్కడా దీపపు కాంతి ఎరలను ఏర్పాటు చేయాలని కోరారు. అంకురం దశలో (అడుగు పొట్ట దశలో) ఎకరాకు 20 కిలోల యూరియా + 15 ఈ క్షేత్ర పర్యటన లో ఏ ఈ ఓ సత్యనారాయణ, శ్రీనివాస్, ఆర్ ఎస్ కె సిబ్బంది లావణ్య, శిరీషా,ప్రశాంతి, రైతులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

**ఎలమంచిలి, నవంబర్ 4, ప్రభాతవార్త**

ఎలమంచిలి 33/11, పెద్దపల్లి సబ్ స్టేషన్ పరిధిలో 11కేవీ కొక్కిరాపల్లి రూరల్ 11 కెవి పెద్దపల్లి 24 గంటల పట్టణ పరిధిలో కొక్కిరాపల్లి, వెంకటాపురం, అత్తిలి వారి చెరువు, మర్రిబంద, పెద్దపల్లి, గొల్లల పాలెం, మంత్రిపాలెం, చిన్న షేక్ కిల్లపాలెం, కొక్కిరాపల్లి, వెంకటాపురం, ప్రాంతాలలో నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆర్డిఎస్ఎస్ పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయబడినని విద్యుత్‌శాఖ ఏఈ రాజశేఖర్ తెలిపారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

## ఒక చెట్టు పొట్టిది.. మరో చెట్టు పొడుగుది.!

**నక్కపల్లి,ప్రభాతవార్త**



ప్రస్తుత పరిస్థితుల్లో ఎరువులు వాడితే గాని ఎదగని మొక్కలను చూస్తున్నాం.. కానీ ఈ రెండు చెట్లు ప్రకృతి ప్రసాదించిన వరాలను పొందుతూ ఆయా.. యా.. చెట్లు ఎదుగుతూ వాటిని చూసే వారిని ఆశ్చర్యపరిచే విధంగా ఆయా ప్రాంతాల్లో కనిపిస్తున్నాయి. మండలంలోని నక్కపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న చెత్త సంపద కేంద్రం వద్ద రెండు పొట్టి బొప్పాయి చెట్లు "ప్రభాతవార్త "కంటపడింది.! కంటబడిన ఆ పొట్టి బొప్పాయి చెట్లు చూస్తే చెట్టు నిండా కేజిన్నర దాటే బొప్పాయి కాయలు కనిపించాయి.. ఆశ్చర్యం కలిగింది.! ఎటువంటి ఎరువులు లేకుండా పిట్ట కొంచెం.. కూత ఘనం అన్న చందంగా ఈ రెండు పొట్టి బొప్పాయి చెట్లు కనిపించాయి. అక్కడ ఆ విధంగా కనిపిస్తే మండలంలోని పెద్ద బోధి గల్లం ఉన్నత పాఠశాల ఆవరణలో అత్యంత రీతిలో



ఎదిగిన బాదం చెట్టు కనిపించింది. ఎక్కడైనా బాదం చెట్టు చూస్తే చిన్నగా కనిపిస్తోంది.. కానీ ఎటువంటి రక్షణ లేని చోట ఇంత పొడవైన బాదం చెట్టు కనిపించడం ఆశ్చర్యం.. ఏ చెట్టునైనా.. ఏ మొక్కనైనా ప్రకృతి సిద్ధమైన రీతిలో సంరక్షించే రీతిలో చర్యలు చేపడితే మంచి ఫలాలు పొందడానికి అవకాశం ఉంటాది.. అనడానికి ఈ పొట్టి చెట్టు.. ఈ పొడుగు చెట్టు.. నిదర్శనం..!

## ప్రజా వైద్యం... ప్రజల హక్కుమాజీమంత్రి గుడివాడ అమర్

**అనకాపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త**



ప్రజా వైద్యం, ప్రజల హక్కు అని, ఆ హక్కుల కోసం పోరాడుతున్నామని మాజీమంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్ అన్నారు. స్థానిక నెహ్రూ చౌక్‌లో కోటి సంతకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి కోటి సంతకాలు సేకరణ రచ్చ బండ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వం విద్య, వైద్యం కు పెద్ద పీట వేస్తే కూటమి ప్రభుత్వం మాత్రం తాము రూపొందించిన మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తుందని అన్నారు. మాజీ పార్లమెంటు సభ్యురాలు బీవీ సత్యవతి మాట్లాడుతూ మధ్యతరగతి విద్యార్థుల కోసం జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం వలన పేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల కార్యక్రమంలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, పార్టీ నాయకులు మలసాల భరత్ కుమార్, దంతులూరి దిలీప్ కుమార్, మందపాటి జానకి రామరాజు, జాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితులను ఆదుకోవాలి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితులను పూర్తి స్థాయిలో స్థాయిలో ఆదుకో కుండా ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ఈనెల పద్నాలుగు, పదిహేను తేదీలలో శంఖుస్థాపన ఎలా చేస్తారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్ ప్రశ్నించారు. మంగళవారం మూలపర్ర లో జరిగిన నిర్వాసితులతో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ అర్హత కలిగిన అందరికీ ప్యాకేజీ ఇవ్వాలని, వివాహ అయిన ఆడపిల్లలు కు భూ సేకరణ సందర్భంగా అధికారులు ఇచ్చిన హామీ మేరకు ప్యాకేజీ ఇవ్వాలి, మూలపర్ర, తుమ్మల పేట, తమ్మయ్యపేట గ్రామాలలో ఇళ్ళు కు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులు అందరికీ ఆర్ కార్డు లు ఇవ్వాలని, వెంటనే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణం ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ఎంత తొందరగా ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ కు భూములు అప్పగించాలని ఆత్రుత తప్ప భూములు, ఇళ్ళు కోల్పోయి సర్వం త్యాగం చేసిన నిర్వాసితులను ఆదుకోవడానికి చర్యలు చేపట్టకపోవడం నిర్వాసితులను నిలువునా దగా చేయడమే అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు పూర్తి స్థాయిలో పునరావాసం, పునర్నిర్మాణం పూర్తి స్థాయిలో పరిష్కారం చేయకుండా ఎటువంటి పనులు చేపట్టకోడదని తెలియజేస్తున్నా చట్టాన్ని ఎందుకు అమలు చేయరని ప్రశ్నించారు. చట్టాలను అమలు చేయాల్సిన ప్రభుత్వమే నిర్వాసితును మోసం చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. నిర్వాసితులను పూర్తి స్థాయిలో ఆదుకో కుండా ఎటువంటి పనులు చేపట్టి కూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంటమ్మ,భవానీ, కళావతి, లలితమ్మ, లక్ష్మి, ముసలమ్మ,అమ్మాజీ,రమణ, అప్పారావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా సంఘాల్లో..మన డబ్బులు..మన లెక్కలు పై అవగాహన

**గొలుగొండ నవంబర్ 4, ప్రభాతవార్త**



డ్వాక్రా సంఘాల సభ్యుల పొదుపు.. రుణాలపై ఎప్పటికప్పుడు తగిన సమాచారం పొందేలా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన మన డబ్బులు..మన లెక్కలు పై గ్రామయిక సంఘాలతో అవగాహన కార్యక్రమాలు ఐకెపి ఏపిఎం కరుణానిధి నిర్వహించారు. మండలంలో ఉన్న ఏడు క్లస్టర్ల పరిధిలో రామయ్యకి సంఘాలతో మమేకమై మన డబ్బులు మన లెక్కలు నిర్వహణ అంశాలపై వివరించారు. ప్రతి సంఘంలో సభ్యుల యొక్క పొదుపు, తీసుకున్న రుణం ఎప్పటికప్పుడు చెల్లింపులు పై ఈ నూతన యాప్ ద్వారా సమాచారం తెలుసుకోవచ్చన్నారు. ప్రతినెల ప్రతి సంఘంలో సభ్యుల సమావేశం, అనంతరం చర్చించుకునే అంశాలను ఈ యాప్ లో పొందుపరిచే అవకాశం ఉందని ప్రతి ఒక్కరు ఈ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సభ్యులకు ప్రతి అంశాన్ని వాయిస్ ద్వారా కూడా వినిపిస్తుందని తెలియజే అనంతరం గ్రామయిక సంఘాలతో కలిసి ర్యాలీలు నిర్వహించారు. పొదుపు అప్పులపై సమగ్ర నివేదికను అందించే మన డబ్బులు మన లెక్కలు యాప్ ను ప్రతి సభ్యురాలు డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సీసీలు, సిఏలు, గ్రామయిక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రశంస పత్రాలు పంపిణీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



భగవాన్ సత్యసాయిబాబా శతవర్ష జన్మదినోత్సవం సందర్భంగా జోన్ ఇన్ ఛార్జ్ ఎన్.విశ్వేశ్వరరావు, సత్య సాయి సేవా కార్యకర్తలు కొత్త భగవాన్, కక్కిరాల సురేష్ ల ఆధ్వర్యంలో పలు పాఠశాలలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్ లో ఎనిమిదవ తరగతి విద్యార్థి అర్లంకి జగదీష్ ద్వితీయ బహుమతి సాధించినట్లు విశ్వేశ్వరరావు తెలియజేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మంగళవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎస్.జయశ్రీ చేతులమీదుగా విజేతలకు ప్రశంసాపత్రములు అందజేశారు. వీరితోపాటు పాఠశాల స్థాయిలో ప్రధమద్వితీయతృతీయ స్థానాలు పొందిన చిన్నారులకుకూడా ప్రశంసాపత్రములు అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎస్.ఫాల్గుణ రావు, ఎ.వి.ఎల్.ఎన్.కుమారి, శ్రీదేవి,రమేష్ బాబు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి నూతన ఎంపీడీవోగా చైతన్య.. బాధ్యతలు స్వీకరణ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బి. చైతన్య మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహించిన దెందుకూరు సీతారామరాజు నుంచి చార్జ్ తీసుకున్నారు. సబ్బవరం మండలం పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తూ ఇటీవల పదోన్నతి పొందడంతో ఎంపీడీవో గా ఇక్కడకు వచ్చారు. నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన చైతన్యకు ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి లతోపాటు పంచాయతీ కార్యదర్శులు పివిపి రాజశేఖర్ ,మజ్జి శ్రీనివాసరావు, నర్సింగరావు, చిన్నమనాయుడు, జయ ప్రకాష్, కిరణ్ లతో పాటు సచివాలయం ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చైతన్య మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పెద్ద ఎత్తున అమలయ్యే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడి పని చేద్దామని చెప్పారు. మండలానికి సంబంధించిన పలు విషయాలు పై పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ,గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది తో మాట్లాడారు.

## దార్లపూడి విద్యార్థులు క్రీడా ముత్యాలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



విశాఖపట్నంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రీడా పోటీలలో దార్లపూడి విద్యార్థినిలు పి. నాగ మోనిక, జె .తారకలక్ష్మి లు బాలికల విభాగం ట్రిపుల్ జంప్ పోటీలో విజేతలుగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరి ప్రతిభ పట్ల ప్రధానోపాధ్యాయులు జాన్ మోతు షెలా, వ్యాయామ ఉపాధ్యాయిలు నిర్మల, లోవరాజు లు విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ క్రీడల వలన మానసిక పరిణితి క్రీడా నైపుణ్యాలు, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించడం వంటి మంచి లక్షణాలు విద్యార్థులు ఏర్పరచుకుంటారని తెలియజేశారు. ఈనెల 21, 22 తేదీల్లో పల్నాడు జిల్లా వినుకొండలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనపరచాలని వ్యాయామ ఉపాధ్యాయిని నిర్మల విద్యార్థులకు సూచించారు.

## ఉచిత పశు వైద్య శిబిరం..

### - డాక్టర్ సి హెచ్ ఎం ఎం గంగాధర్..

**ఎలమంచిలి, నవంబర్ 4, ప్రభాతవార్త**



మండలంలోని లక్కవరం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ విశాఖపట్నం, పశు వర్ధక శాఖ అనకాపల్లి సౌజన్యంతో రాష్ట్రీయ గోకుల్ మిషన్ నిధులతో ఉచిత పశు గర్భకోశ చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ డాక్టర్ ఎం చంద్రశేఖర్, ఎలమంచిలి సహాయ సంచాలకులు సిహెచ్ ఎంఎం గంగాధర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసంచాలకులు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ లింగ నిర్ధారిత ద్వారా ఆడ పేయ్యలను పుట్టించడం గురించి, పిండ మార్పిడి పద్ధతి గురించి వివరించారు. పశువుల్లో వచ్చే సీజనల్ వ్యాధులు పట్ల పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో 39 పశువులకు గర్భకోస పరీక్షలు, 66 పేయ్యలకు నట్లు నివారణ మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సోమలింగపాలెం పశువైద్యాధికారి ఎల్ కన్నయ్య నాయుడు, ఎస్ సౌజన్య, మొబైల్ వెటర్నరీ డాక్టర్ బి హరిప్రియ, రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాడి రైతులు పాల్గొన్నారు

## 7న ఇండియా హాకీ ఫెడరేషన్ శతదినోత్సవ వేడుకలు: కొటారు నరేష్

**ఎలమంచిలి, నవంబర్ 4, ప్రభాతవార్త**



ఇండియా హాకీ ఫెడరేషన్ సంస్థ ఏర్పడి నవంబర్ 7వ తేదీ నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా భారతదేశంలో హాకీ ఇండియా ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని హాకీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సంఘం ఆదేశాలతో ఆగి అనకాపల్లి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో హాకీ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా హాకీ అసోసియేషన్ కన్వీనర్ నరేష్ తెలిపారు. ఏడో తారీఖున పట్టణంలోని హాకీ క్రీడాకారులు ర్యాలీ, సీనియర్ క్రీడాకారులను సన్మానించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

Main tab page 8_Main tab page 8.qxd 11/4/2025 11:30 PM Page 1



## డిస్ట్రిక్ట్ అకడెమిక్ ఫోరంఖి (డిఎఫ్) ఏర్పాటు

**- టెన్త్ వందశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పనిచేయాలి: జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మజీరావు**

**పాడేరు, నవంబర్ 4, ప్రభాతవార్త**




అన్ని పాఠశాలల్లో విద్య నాణ్యతను పెంచడం అభ్యాస ఫలితాలను మెరుగుపరచడం లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్యా శాఖ చేపడుతున్న అనేక విద్యా కార్యక్రమాలు మరియు సంస్కరణలన్నింటినీ సమర్థవంతంగా పర్యవేక్షించడానికి, జిల్లా స్థాయిలో ఖిడిస్ట్రిక్ట్ అకడెమిక్ ఫోరంఖి(డిఎఎఫ్)జిల్లా విద్యా వేదికఖి ను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మజీరావు పేర్కొన్నారు.. ఈ ఫోరం మొదటి సమావేశం పాడేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. జిల్లా స్థాయిలో పాఠశాల విద్యా ప్రమాణాల పెంపు లక్ష్యంగా దిశానిర్దేశం చేయడం, విద్యార్థుల సామర్థ్య నిర్మాణానికి మద్దతు ఇవ్వడం మరియు పాఠశాల విద్యలో జవాబుదారీతనాన్ని నిర్ధారించడం వంటి బాధ్యతలను నిర్వర్తించనుందన్నారుఈ వేదిక చైర్ పర్సన్ గా జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మజీరావు పాటోజు వైస్ చైర్‌పర్సన్ గా సమగ్ర శిక్ష ఎపి సి వి.స్వామి నాయుడు, మెంబర్ కన్వీనర్ (ఉన్నత పాఠశాలలు)గా అసిస్టెంట్ కమీషనర్ (పరీక్షలు) ఆర్.శశి కుమార్, మెంబర్ కన్వీనర్ (ప్రాథమిక పాఠశాలలు) గా డైట్, భీమిలి సీనియర్ లెక్చరర్ షేక్ అల్లాఉద్దీన్ నియమించారు. ఇతర సభ్యులుగా డి సి ఇ బి సెక్రటరీ కే..సువర్ణ రాజు, ఏం ఈ ఓ లు కే.క్రిష్ణమూర్తి,పీబీ వివివి ప్రసాద్, ఒక్కో సబ్జెక్టుకు నలుగురు చొప్పున మొత్తం 28 మంది సబ్జెక్ట్ నిపుణులు, ప్రైమరీ లెవెల్ సబ్జెక్ట్ నిపుణులు 04 గురు సభ్యులుగా కలిగి ఉంటారు.ఈ సందర్భంగా బ్రహ్మజీరావు పాటోజు మాట్లాడుతూ జిల్లా లోని ప్రతీ విద్యార్థి రాబోయే ఎస్ ఎస్ సి మార్చ్ 2026 పరీక్షలలో మంచి మార్కులతో పాస్ అయ్యే విధంగా ప్రతీ స్కూల్ వంద శాతం ఉత్తీర్ణత నమోదు లక్ష్యంతో డి ఎ ఎఫ్ పని చేయాలని, జిల్లా స్థాయిలో ప్రతీ విద్యా కార్యక్రమాన్నీ సమర్థవంతంగా పర్యవేక్షించాలని అయన సూచించారు. ఈ కార్యక్రమంలోజిల్లా విద్యాశాఖాధికారి బహ్మజీరావు పాటోజు, సమగ్ర శిక్ష ఏ పీ సి వి.స్వామి నాయుడు ,జిల్లా అసిస్టెంట్ కమీషనర్ (పరీక్షలు) అర్. శశి కుమార్, భీమిలి సీనియర్ లెక్చరర్ షేక్ అల్లాఉద్దీన్, డి సి ఇ బీ సెక్రటరీ కె.సువర్ణ రాజు, ఏం ఈ ఓ లు వివిధ మండలాల నుండి వచ్చిన సబ్జెక్ట్ నిపుణులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని ప్రాణాలను కాపాడిన సచివాలయ సిబ్బంది

**గూడెం కొత్తవీధి నవంబర్ 4, ప్రభాతవార్త**



గూడెం కొత్తవీధి మండలం ఆర్ వి నగర్ సచివాలయంలోని సిబ్బంది వెల్ఫర్ అసిస్టెంట్ జోస్, అగ్రికల్చర్ అసిస్టెంట్ సాగిన కృష్ణా, వెటర్నరీ అసిస్టెంట్ జయరాం, మాజీ వాలంటరీ బీమరాజు, ఆది కర్మయోగి యోజన కార్యక్రమాన్ని నిర్వహించడానికి కే.వెదురుపల్లి గ్రామానికి వెళ్లారు. అయితే ఆ గ్రామంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయునికి హఠాత్తుగా గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న సచివాలయం సిబ్బంది పాఠశాలకు హుటాహుటిన వెళ్లి ఉపాధ్యాయునికి సిపిఆర్ చేసి ప్రాణాలను రక్షించారు. గూడెం కొత్తవీధి మండలం కే వెదురుపల్లి ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయునిగా (ఎంటిఎస్) గా పనిచేస్తున్న ఎన్.వి.వి.ఎస్.ఎన్ మూర్తి మంగళవారం ఎప్పటిలాన్ని విధులకు హాజరయ్యారు మధ్యాహ్నం భోజనం చేస్తుండగా గుండెపోటు వచ్చి కింద పడిపోవడంతో అక్కడే ఉన్న మరో ఉపాధ్యాయుని అప్రమత్తమై గ్రామంలోకి వెళ్లి బిర్స ముండా జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడానికి వెళ్లిన జీకే వీధి సచివాలయం 2 సిబ్బంది వారికి విషయం తెలియజేయడంతో హుటాహుటిన వచ్చి సుమారు 15 నుండి 20 నిమిషాలు పాటు సి.పి.ఆర్ చేసి ప్రాణాలను రక్షించగలిగారు. అనంతరం ఆర్ వి నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి ఉపాధ్యాయుని తరలించి చికిత్స చేయించారు. గుండెపోటు వచ్చి కుప్పకూలిపోయిన ఉపాధ్యాయునికి సచివాలయం సిబ్బంది సిపిఆర్ నిర్వహించి నిండు ప్రాణాన్ని బ్రతికించటంతో పలువురు సచివాలయం సిబ్బందిని అభినందించారు.

## ఘనంగా జరుగుతున్న పాఠశాల ఉత్సవాలు

**రంపచోడవరం, నవంబర్ 4, ప్రభాతవార్త**



ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల రాష్ట్రస్థాయి ఉద్భవ్ 2025 ఉత్సవాలు రెండవ రోజు ఘనంగా నిర్వహించడం జరిగిందని గురుకులాల జాయింట్ కార్యదర్శి వై.వి.ఎస్ .ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండలం మారేడుమిల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల 2025 కల్చరల్, లేటరరీ ఫేస్ట్, కళా ఉత్సవం కార్యక్రమానికి గురుకులాల జాయింట్ కార్యదర్శి వైవి యస్. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం రాష్ట్రస్థాయి ఉద్భవ్ 2025 ఆరోవ మోడల్ రెసిడెన్సి పాఠశాలల ఉత్సవాలు మారేడుమిల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఎంపిక చేయడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో మొత్తం 28 మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు కలవని ఆయన అన్నారు. ఈ ఉత్సవానికి బాలురు 346 మంది, బాలికలు 634 మంది మొత్తం 980 మంది 28 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు ఈ ఉత్సవాలకు రావడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఇతర సిబ్బంది 300 మంది రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సెక్రెటరీలు మధుసూదన వర్మ, నెట్ కన్సల్టెంట్ ఎం జి. కిషోర్, ప్రిన్సిపాల్ శ్రీ శ్రీనివాస శర్మ, తహసిల్దార్ బాలాజీ, ఎంపీడీవో కిషోర్ కుమార్, అదేవిధంగా రెండవ రోజు ప్రిన్సిపాల్ శంకర్ ప్రసాద్ ఎప్పటికప్పుడు పరివేక్షించి ఎటువంటి ఇబ్బందులకు తావు లేకుండా పర్యవేక్షించడం జరిగింది.

## మండల బిజెపి అధ్యక్షులుగా రాజబాబు

**రాజవొమ్మంగి, నవంబరు 4, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండల బిజెపి పార్టీ అధ్యక్షులుగా లోసుల రాజబాబు ను ఎంపిక చేయడం జరిగిందని బిజెపి పార్టీ సెక్రటరీ ఈరోజు స్వప్నకుమారి తెలిపారు. మంగళ వారం రాజవొమ్మంగి మండల కిర్రాబు గ్రామంలో సమావేశం జరిగింది. ఈసందర్భంగా నూతనంగా బిజెపి అధ్యక్షులుగా రాజబాబు ఎంపిక కావడంతో పార్టీ కండువా వేసి పూలమాలలతో స్వప్నకుమారి సత్కరించారు. కేంద్ర ప్రభుత్వం గ్రామస్థాయిలో అందిస్తున్న అన్ని పథకాలపై ప్రజల్లో వెళ్లి అవగాహన కల్పిస్తానని రాజబాబు అన్నారు. ఐదేళ్ల పాటు మండల బిజెపి అధ్యక్షులుగా తాము సూరిబాబు పని చేసినట్లు స్వప్న కుమారి వెల్లడించారు. ఈకార్యక్రమంలో స్వప్నకుమారి, ఈరే కొండబాబు, రుద్రపాటి గున్నయ్య, బొర్రా నరేంద్ర, ఈరే రాజబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ చైర్మన్ కు ఎమ్మెల్యే అర్జీపై బస్సు సర్వీసుకు సర్వే

**రాజవొమ్మంగి, నవంబరు 4, ప్రభాతవార్త**



ఏలేశ్వరం డిపో నుండి తాళ్లపాలెం వరకూ కొనసాగుతున్న ఆర్టీసీ బస్సు సర్వీసును కాకరపాడు మీదుగా నర్సీపట్నం వరకూ కొనసాగించాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి ఆగస్టు 20 తేదీన ఆర్టీసీ చైర్మన్ కె. నారాయణరావుకు అర్జీ ఇచ్చారు. దీనిపై మంగళవారం ఏలేశ్వరం డిపో మేనేజర్ సత్యనారాయణ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ట్రాన్స్ పోర్ట్ మేనేజర్ శ్రీనివాసరావు లు రూట్ సర్వేను చేశారు. నివేదికను ఉన్నత స్థాయి అధికారులకు పంపుతామని సత్యనారాయణ అన్నారు. ఎమ్మెల్యే శిరీషాదేవి పాడేరు జిల్లా కేంద్రానికి వెళ్ళడానికి ఒక బస్సు సర్వీస్ ఉందని ఇంకో బస్సు కావాలని, అడ్డతీగల నుండి ప్రతీ రోజు ఉదయం ఒక బస్సు సర్వీస్ కావాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సత్యనారాయణ, డి. పి. టి. ఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం..లోదొడ్డి బస్సు సర్వీసు పునరుద్ధరణ చేయాలని విన్నపం

**రాజవొమ్మంగి, నవంబరు 4, ప్రభాతవార్త**



ఏలేశ్వరం.. గొంటువానిపాలెం మీదుగా లోదొడ్డి ఆర్టీసీ సర్వీసును పునరుద్ధరణ చేయాలని జడ్పీటీసీ వడుగుల జ్యోతి, వైస్సార్సీపీ నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు ఆధ్య రమేష్ లు ఏలేశ్వరం డిపో మేనేజర్ సత్యనారాయణ ను మంగళవారం రాత్రి జడ్డంగి లో కోరారు. రాజవొమ్మంగి నుండి అడ్డతీగలకు ఉదయం బస్సు సర్వీసు కావాలని జడ్పీటీసీ మేనేజర్ ను అడగడం జరిగింది. బస్సు సర్వీసులు కొనసాగటానికి ఏలేశ్వరం రహదారి ఇబ్బందిగా మారిందన్నారు. నూతన సర్వీసులకు డి. పి. టి. ఓ కు తెలుపాలన్నారు. ఈకార్యక్రమంలో వడుగుల జ్యోతి, ఆధ్య రమేష్ పాల్గొన్నారు.

## పి.హెచ్.సిల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలి

**- అడిషినల్ డి. యం అండ్ హెచ్. ఓ డా. సరిత**

**రాజవొమ్మంగి, నవంబరు 4, ప్రభాతవార్త**





పి. హెచ్. సి ల్లో ప్రసావాల సంఖ్యను పెంచాలని రంపచోడవరం అడిషినల్ డి.యం అండ్ హెచ్. ఓ డా సరిత మండలంలో గల మూడు పి.హెచ్.సిల వైద్యాధికారు లకు ఆమె సూచించారు. మంగళ వారం మూడు పిహెచ్‌సిల్లో అన్ని విభాగాలను ఆమె తనిఖీలను నిర్వహించారు. లాగరాయి పి.హెచ్.సి చుట్టూ ప్రహరీగోడ, అంబులెన్సు, మహిళా సూపర్ వైజర్ కావాలని సమస్యలను డా.శరత్‌చంద్ర ఆమెకు తెలిపారు. రాజవొమ్మంగి పి. హెచ్.సిని తనిఖీ చేసారు. లాగరాయి, రాజవొమ్మంగి పి.హెచ్.సి. ల్లో సమావేశాలను నిర్వహించి తగు సూచనలను చేశారు. జడ్డంగి పి. హెచ్.సి లో వైద్య, ఆశ వర్కర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా. సరిత మాట్లాడుతూ మాతా, శిశు మరణాలు జరుగకుండా ప్రతీ వైద్య సిబ్బంది పని చేయాలన్నారు. ప్రతీ గర్భిణీలను సకాలంలో రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. హెచ్.బి తక్కువగా ఉన్నవారిని పి. హెచ్. సి కి తరలించడానికి. కృషి చేయాలన్నారు. జడ్డంగి పి.హెచ్. సి భవనం కారిపోతుందని, ప్రహరీ గోడ, నైట్ వాచ్ మెన్, పలు సమస్యలను ఆమె దృష్టికి తెచ్చారు. ఈకార్యక్రమంలో డా. శరత్ చంద్ర, డా.సుష్మ, డా.సతీష్, డా. పావని, డా.నాగార్జున, హెచ్. వి లు రమాబాయి, అప్పలనర్స, బి. వెంకటరమణ, నీలాద్రి లక్ష్మి, సి.హెచ్.ఓ విల్సన్ బాబు, పద్మావతి, యంపి హెచ్. ఐ ఓ నాగవాసు, హెల్త్ అసిస్టెంట్ శ్యామ్యూల్, యం. ఎల్.హెచ్.పిలు, ఏ.ఎన్.యంలు, ఆశలు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ పోటీల్లో శ్రీ అక్షర విద్యార్థులు ప్రతిభ : మండలంలో ఫస్ట్ ప్రైజ్ సాధించిన విద్యార్థినులు

**పాడేరు, నవంబర్ 4, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ జన విజ్ఞాన వేదిక ఆద్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు 2025 పాడేరు తలారిసింగి మైదానంలో మండల స్థాయిలో పోటీలు మంగళవారం నిర్వహించారు.ఈ పోటీల్లో పాడేరు మండలం నుంచి అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.మండల స్థాయి చెకుముకి సైన్స్ పోటీల్లో పాడేరు శ్రీ అక్షర ఉన్నత పాఠశాల విద్యార్థినులు మొదటి బహుమతి సాధించారు. దీంతో అక్షర ఉన్నతి పాటశాల విద్యార్థినులకు ప్రశంసా పత్రాలను నిర్వాహకులు చేతులు మీదుగా అందజేశారు. సైన్స్‌లో ఫస్ట్ ప్రైజ్ సాధించిన విద్యార్థినులకు పాఠశాల ప్రిన్సిపాల్ ఐ.రాజేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

## అప్పన్నపాలెంలో జాతీయ గౌరవ దినోత్సవ సభ

**రాజవొమ్మంగి, నవంబరు 4, ప్రభాతవార్త**



బిర్స ముండా 150 వ జయంతి సందర్భంగా మంగళవారం శరభవరం పంచాయితీ అప్పన్నపాలెం గ్రామంలో సర్పంచ్ లోతా రాజ్యలక్ష్మీ అధ్యక్షతన జాతీయ గౌరవ దినోత్సవ సభ జరిగింది. ఈసందర్బంగా ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పి. యం. జన్ మాన్ లో గృహాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలకు జననీ సురక్ష యోజన, సోలార్ విద్యుత్ అనేక పదకాలను అందిస్తున్నట్లు వివరించారు. గిరిజనులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను ఇస్తున్నట్టు మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు అన్నారు. అనంతరం శరభవరం లో స్వాతంత్ర సమరయోధులు ద్వారబందాల చంద్రయ్య విగ్రహానికి ఎంపిడిఓ యాదగిరేశ్వరరావు, చైర్మన్ లక్ష్మణరావు పూలమాలలను వేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రాజ్యలక్ష్మి, ఏ.యం.సి చైర్మన్ లక్ష్మణరావు, ఎంపిడిఓ యాదగిరేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శి శివ, సచివాలయ ఉద్యోగులు, స్థానికులు పాల్గొన్నారు.

## సంజాయిషీ అడగండి: పాడేరు ఎంపిపి రత్నకుమారి ఆదేశాలు

**పాడేరు, నవంబర్ 4, ప్రభాతవార్త**






సర్వసభ్య సమావేశంలో సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిస్కరించుకోవచ్చని ప్రజాప్రతినిధులు వస్తె సమావేశాలకు అధికారులు గైర్హాజరు అయితే ఎవరికి సమస్యలు చెప్పుకుంటారని సమావేశాలకు రాని సంబంధిత మండల అధికారులకు నోటీసులు ఇవ్వాలని పాడేరు ఏంపీపీ సోనారి రత్నకుమారి ఆదేశించారు. పాడేరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీడీఓ తేజ్ రతన్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపిపి రత్నకుమారి మాట్లాడుతూ సర్వసభ్య సమావేశాలకు అధికారులు రాకపోతే ప్రజా ప్రతినిధుల సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని గైర్హాజరు అవుతున్న ఆయా శాఖల అధికారులకు నోటీసులు ఇచ్చి సంజాయిషీ కోరాలని ఎంపిపి రత్నకుమారి ఎంపీడీఓ ను ఆదేశించారు.ఎన్ని సార్లు ప్రజా ప్రతినిధులు ఫిర్యాదులు చేసినా అధికారుల్లో స్పందన రాకపోవడం బాధాకరమన్నారు.సర్వ సభ్య సమావేశంలో పంచాయితీల్లో గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలు సర్పంచులు ఎంపీటీసీలు అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళారు. అధికారులు తీరుపై ప్రజా ప్రతినిధులు అసంతృప్తి వ్యక్తంచేశారు.సమావేశంలో ఎంపీడీఓ కార్యాలయం పరిపాలనాధికారి వేణుగోపాల రావు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## మండల స్థాయి చెకుముకి సంబరాలు విజయవంతం

**రాజవొమ్మంగి, నవంబరు 4, ప్రభాతవార్త**



జనవిజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు 2025 కు సంబందించిన మండలస్థాయి పోటీ పరీక్షలు రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ పోటీల్లో గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు ఉన్నత పాఠశాల (రాజవొమ్మంగి) మండల మొదటి స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజవొమ్మంగి ద్వితీయస్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జడ్డంగి తృతీయ స్థానాన్ని సాధించారు. రాజవొమ్మంగి హెచ్. యం.ఆరుమిల్లి ఆదిలక్ష్మి విన్నర్స్ కి ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు, పార్టిసిపేషన్ బహుమతులుగా సీల్డ్, మెమెంటోస్, మెడల్స్ బహూకరించారు. యం.ఇ.ఓ సత్యనారాయణ దొర మాట్లాడుతూ సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. జన విజ్ఞాన వేదిక జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు తీగల బొజ్జియ్య మాట్లాడుతూ ఈ పరీక్ష 11 మండలాల్లో 87 టీములు పరీక్ష నిర్వహించడం జరిగిందని ఇందులో ప్రథమ స్థానం వచ్చిన వాళ్లకు జిల్లాస్థాయిలో నవంబర్ 23న ఉంటుందన్నారు. అనంతరం ప్రథమ, ద్వితీయ, తృతీయ వచ్చిన టీములకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు కెవివి సత్యనారాయణ దొర, సూరయ్య రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఆదిలక్ష్మి, ఇంచార్జి ప్రధానో పాధ్యాయులు సి. హెచ్. శివ కృష్ణ, తీగల బొజ్జియ్య, యుటిఎఫ్ అధ్యక్షులు పరిశిక సుబ్బారావు , ప్రధాన కార్యదర్శి కానెం శ్రీను, జిల్లా కార్యదర్శి మిర్యాల రమేష్, బోర్డు డైరెక్టర్ దాసరి పైడిమల్లి, ఉపాధ్యక్షులు గోలగాని శ్రీను, జిల్లా కౌన్సిలర్ పి. రమణ పాల్గొన్నారు.

## లబ్బర్తి గ్రామంలో వైద్యశిబిరం

**రాజవొమ్మంగి, నవంబరు 4, ప్రభాతవార్త**



లబ్బర్తి గ్రామంలో మంగళవారం లాగరాయి పి. హెచ్. సి వైద్యాధికారి డా.శరత్ చంద్ర ఆధ్వర్యంలో వైద్య శిభిరాన్ని నిర్వహించారు. 26 మందికి డా. శరత్ చంద్ర వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. జ్వరాలు, సాదారణ వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని, వెంటనే పి. హెచ్. సి కి వచ్చి వైద్య సేవలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి. హెచ్. ఓ డి. విల్సన్ బాబు, హెల్త్ అసిస్టెంట్ రాజబాబు, ఏ. ఎన్. యం వెంకటలక్ష్మి, ఆశవర్కర్స్ పాల్గొన్నారు.

## అన్నిరకాల ఆయుర్వేద వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి...!

**కూనవరం, నవంబర్ 4, ప్రభాతవార్త**



కూనవరం మండలం కోతుల గుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆయుర్వేద ఆసుపత్రిలో అన్ని రకాల ఆయుర్వేద వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ బిఎస్ ఎం షమీమ్ తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి 4 గంటల వరకు అన్ని రకాల వ్యాధులకు కోతులగుట్ట సీహెచ్సీలో ఉన్న ఆయుర్వేద వైద్యశాలలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆయుర్వేద మందులు అందజేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా కీళ్ల నొప్పులు, నడుము నొప్పి, నరాల బలహీనత, కిడ్నీలో రాళ్లు,ఇతర కిడ్నీ సంబంధిత వ్యాధులు, కాలేయ సంబంధిత వ్యాధులు, షుగర్, కడుపులో మంట, కడుపు ఉబ్బరం, చర్మవ్యాధులు, స్థూలకాయం, స్త్రీలకు సంబంధించిన వ్యాధులు, సంతాన సాఫల్య మొదలగు వ్యాధులకు మందులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని కూనవరం మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## పేదలకు వైద్యవిద్యను దూరం చేసే కూటమి కుట్ర

**రాజవొమ్మంగి, నవంబరు 4, ప్రభాతవార్త**



పేదలకు వైద్య విద్యకు కూటమి దూరం చేస్తుందంటూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మంగళవారం రాజవొమ్మంగి గాంధీ బొమ్మ సెంటర్ వద్ద మండల వైస్సార్సీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. సంతకాల సేకరణ చేశారు. ఈకార్యక్రమంలోపార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ సప్ప సత్య చంద్రా రాణి, వైయస్సార్సీపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేశ్వర రాజు,మండల యువజన అధ్యక్షులు నాగులపల్లి కుశరాజు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు ఆద్య రమేష్, కో ఆప్షన్ సభ్యులు ఆడప కామేష్ గారు, రాష్ట్ర యువజన విభాగ జనరల్ సెక్రెటరీ కొంగర మురళీకృష్ణ,, రాజవొమ్మంగి పంచాయతీ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ కనిగిరి దుర్గాప్రసాద్ , కనిగిరి వీరబాబు, అవుగడ్డ సత్తిబాబు, వెన్నా నూకరాజు పాల్గొన్నారు

## చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతం

**కూనవరం, నవంబర్ 4, ప్రభాతవార్త**



జన విజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల స్థాయిలో జరిగిన చెకుముకి సైన్స్ సంబరాలు 2025 కార్యక్రమం విజయవంతమైంది. దీనికి సంబందించిన పరీక్షలు జడ్పీహెచ్ఎస్ కూనవరం పాఠశాలలో నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యం పాఠశాలలు హాజరయ్యారు. ప్రభుత్వ రంగం నుండి మొత్తం 6 పాఠశాలలు, ప్రైవేట్ రంగం నుండి 2 పాఠశాలలు సైన్స్ సంబరాలల్లో పాల్గొన్నారు. ప్రభుత్వం రంగం నుండి అత్యధికంగా జడ్పీహెచ్ఎస్ కూనవరం విద్యార్థులు మార్కులు సాధించి మండల స్థాయి లో ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రైవేట్ సెక్టార్ నుండి విక్టోరియా మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు అత్యధికంగా మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించారు. ఈ పాఠశాలలు విద్యార్థులు నవంబర్ 23వ తేదిన జరిగే జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల పరీక్షలకు అర్హతలు సాధించినట్లు మండలస్థాయి ఇంచార్జ్. పి. కన్నారావు అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారి లక్ష్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్పారావు, ఏ. నాగేశ్వరావు, చందు, అరుణ, దేశయ్య తదితరులు పాల్గొన్నారు.

## రహదారి సమస్య పరిస్కారానికి గిరి జనులు ధర్నా..

**- నోటీసులు జారీ చేసిన పోలీసులు**

**రాజవొమ్మంగి, నవంబరు 4, ప్రభాతవార్త**



ఏలేశ్వరం మండలం జె. అన్నవరం నుండి రమణయ్య పేట వరకూ రహదారి పై ప్రయాణం నరకంగా మారింది. అల్లూరి.. కాకినాడ జిల్లాలను కలిపే అత్యవసర ఆర్. అండ్ బి. రహదారి గోతులుమయంగా మారడంపై సమస్యను పరిష్కరించాలంటూ గత నెల8 తేదీన గొంటువానిపాలెం గ్రామ శివారున గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘం నాయకులు రాస్తారోకో వంటావార్పు చేయడం జరిగింది. ఈధర్నాపై అడ్డతీగల పోలీస్ స్టేషన్ లో బి. ఎన్. ఎస్ సెక్షన్ లు 126, 265, 292, 190 క్రింద కేసు నమోదు చేసినట్లు అడ్డతీగల ఎస్. ఐ వినోద్ తెలిపారు. ఈ కేసులో 18 మందికి మంగళవారం జడ్డంగి పోలీస్ స్టేషన్ లో అడ్డతీగల పోలీస్ స్టేషన్ ఏ. ఎస్. ఐ వీరభద్రరావు, హెచ్. సి శ్రీనివాస్ లు చికిలింత సర్పంచ్ కోండ్ల సూరిబాబు, జర్తా రాజు, పాండవులు సత్యనారాయణ, కోసూరి అప్పలరాజు, జనుమూరి దొరబాబు, ముర్ల దేవుడు, ఇలా 18 మందికి నోటీసులను అందించారు.

## అల్లూరి జిల్లా జంగాలమెట్టలో భూ ప్రకంపనలు

**పాడేరు, నవంబర్ 4, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా సింగర్భ పంచాయితీ జంగాలమెట్ట గ్రామంలో భూమ్మి కంపించడంతో అగ్రామాల గిరిజనులు భయాందోళనకు గురై ఇళ్ళ నుంచి ప్రాణ భయంతో బయటకు పరుగులు తీసారు.వివరాల్లోకి వెళితే..అలూరి జిల్లా జి.మాడుగులలో జంగాలమెట్ట గ్రాంలో మంగళవారం తెల్లవారుజామున 4:19 గంటల సమయంలో భూకంపం రావడంతో ఇల్లనుంచి ప్రశ్న భయంతో బయటకు పరుగులు తీయగా ఇంట్లో ఉన్న సామాన్లు చెల్లా చెదురుగా పడిపోవడంతో పాటు భూకంపం ప్రభావంతో గోడ కూలీ పోయింది. రిక్టర్ స్కేల్ పై 3.7 గా నమోదు కావడంతో సింగర్భా పంచాయితీ జంగాలమెట్ట గ్రామంలో భూమి కంపించడంతో గ్రామంలో ఉన్న పాంగి సింగన్న ఇంట్లో ఉన్న సామాన్లు క్రిందపడిపోవడం అలాగే గోడ నెమ్మదిగా కూలిపోవడం జరిగిందన్నారు. తెల్లవారు జామున భూ ప్రకంపనలు వచ్చాయని టీవీల్లో రావడంతో మాగ్రామంలో భూ కన్పప వచ్చిందని భావించి భయాందోళనకు గురయ్యారు. భూమి లోపల పది కిలోమీటర్ల లోతులో భూకంపం రావడంతో దీని ప్రభావంతోనే ఇక్కడ భూమి కంపించి ఉంటుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అల్లూరి జిల్లా ఏజెన్సీ జి.మాడుగుల మండలం జంగాల మెట్ట ప్రాంతంలో భూ ప్రకంపనలు రావడంతో ఏజెన్సీ ప్రజలు భయాందోళన గురవుతున్నారు. ఐతే జోన్ 2లో ఉన్నందున ఎటువంటి ఆందోళనలు ప్రజలు చెందనవసరం లేదని నిపుణులు పేర్కొంటున్నారు.





## చెకుముకి సైన్స్ పోటీల్లో విజేత ఏపీ మోడల్ స్కూల్ జట్టు

మెరకముడిదాం, నవంబర్ 4, ప్రభాతవార్త

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయిలో జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో గర్భాం ఏపీ మోడల్ స్కూల్ జట్టు విజేతగా నిలిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. మండలంలో 9 ఉన్నత పాఠశాలల, ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీ విద్యార్థులు 13 జట్లుగా ఏర్పడి ఈ పోటీల్లో పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు ఎం.చంద్రశేఖర్, టి.ధర్మశ్రీ హాజరయ్యారు. వీరి సమక్షంలోనే పోటీలు నిర్వహించి గర్భాం మోడల్ స్కూల్ జట్టును విజేతగా ప్రకటించారు. విజేతలకు మండల విద్యాశాఖ అధికారులు చేతుల మీదుగా బహుమతులు,ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రథమ స్థానం పొందిన ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి, జన విజ్ఞాన వేదిక బాధ్యులు రఘునాథరాజు, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి మండల చిన్న వెంకటప్పలనాయుడు, మెరకముడిదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంబంగి తిరుపతిరావు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు,డి భూపతి, రమణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేందుకు కూటమి సర్కారు కుట్ర

### వైకాపా కోటిసంతకాలు సేకరణ సభలో వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షుడు మజ్జి ఆక్షేపణ

గరివిడి నవంబర్,4 ప్రభాతవార్త



పేద విద్యార్థులకు వైద్య విద్య అందకుండా చేసేందుకు కూటమి సర్కారు కుట్ర పన్నిందని, అందులో భాగమే ప్రభుత్వ కళాశాలలు ప్రైవేటు వారికి ధారాదత్తం చేస్తున్నారని జిల్లా వైకాపా అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆక్షేపించారు. ప్రభుత్వ కళాశాలలు ప్రైవేటు పరం చేయడాన్ని నిరసిస్తూ శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జిల్లా వైకాపా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు మండల వైకాపా అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో వైకాపా చేపట్టిన కోటిసంతకాలు సేకరణ కార్యక్రమం మండలంలోని ఏనుగువలస, బాగువలస, వెదుళ్ళవలస, కుమరాం, కొండదాడి గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. ఎంపిపి ప్రతినిధి,వైకాపా అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వర రావు, వైస్ ఎంపిపి గుడివాడ శ్రీరాములు నాయుడు, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు లెంక శ్రీరాములు నాయుడు, యలకల అప్పలనాయుడు, యడ్ల అప్పారావు, వెదుళ్ళవలస సర్పంచ్ గుడివాడ తమ్మి నాయుడు,వైకాపా నాయకులు బమ్మిడి కార్తీక్, పల్లి జగదీష్, కొనిసి కళ్యాణ్ చక్రవర్తి, వలిరెడ్డి లక్ష్మణ రావు, రాంబాబు, పాల్గొన్నారు.

## సహాయ్ ఇరవై వసంతాలు సేవలతో నూతన కార్యక్రమం



గరివిడి నవంబర్,4 ప్రభాత వార్త

గరివిడి సహాయ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పడి ఇరవై వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో డిసెంబర్‌లో నూతన కార్యక్రమం నిర్వ హించేందుకు సంస్థ సభ్యులు తీర్మానించారు. ఈ మేరకు స్థానికంగా నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సంస్థ గౌరవాధ్యక్షులు,గరివిడి మండల జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, అధ్యక్షులు ఉప్పు శ్రీనివాసరావు, కోశాధికారి బడిగంటి సీతారాం, ప్రతినిధులు ఏ.సత్య శ్రీనివాస్, బమ్మిడి కార్తీక్, మేదరమెట్ల వెంకటేశ్వర రావు పాల్గొని పలు అంశాలపై చర్చించారు. అనంతరం 20 వసంతాల సహాయ్ అనే కార్యక్రమం వచ్చే నెలలో నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారు. రక్త దానంతోపాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన సహాయ్ సంస్థ ఇరవై ఏళ్ళ ప్రస్థానంలో సేవలతో మరో ముందడుగు వేసేందుకు చేస్తున్న సన్నాహాలు విజయవంతం కావాలని ఆశిద్దాం. కాగా సమావేశంలో సంస్థ సభ్యులు గణేష్, రమణ, కల్లూరి శ్రీను, పక్కి శ్రీను, కంది రామారావు, శంకర రావు, ఇక్బాల్ షరీఫ్, గేదెల పైడి నాయుడుపాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు చెకుముకి సైన్స్ ప్రతిభ పరీక్షలు దోహదం

గరివిడి నవంబర్,4 ప్రభాతవార్త



విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకత వెలికి తీసేందుకు చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్షలు దోహదికారిగా నిలుస్తాయని వక్తలన్నారు. జన విజ్ఞాన వేదిక బాద్యులు ఏ సత్య శ్రీనివాస్, ఇతర జెవివి ప్రతినిధులు ఆధ్వర్యంలో మంగళవారం శ్రీరాం నగర్ గోదావరి దేవి షరాఫ్ సీనియర్ సెకండరీ పాఠశాలలో నిర్వహించిన చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్షలు విజయవంతంగా ముగిసాయి. మండలంలోగల 13 పాఠశాలలకు చెందిన 39 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మండల విద్యాశాఖాధికారి 2 డి.అప్పన్న, శ్రీరాం విద్యాపీఠ్ కార్యదర్శి బలిజేపల్లి రవి, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు, కొండపాలెం ఉన్నత పాఠశాల హెచ్ ఎం.డి.రాము, వెదుళ్ళవలస ఉన్నత పాఠశాల హెచ్‌ఎం.జామి ఈశ్వరరావు, సత్య శ్రీనివాస్, కుసుమ కుమారి తదితరులు మాట్లాడుతూ విద్యార్థుల్లో విజ్ఞాన కుసుమాలు వికసించేందుకు పరీక్షలు దోహద పడతాయన్నారు. కాగా జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ పరీక్షలకు ప్రభుత్వ పాఠశాల నుండి గరివిడి ఉన్నత పాఠశాల విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాల నుండి గోదావరి దేవి షరాఫ్ సీనియర్ సెకండరీ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు.

## కంటి సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి : తహశీల్దార్ డి ధర్మరాజు

చీపురుపల్లి నవంబర్ 4, ప్రభాతవార్త



కళ్ళకు సంబంధించిన వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని చీపురుపల్లి తాసిల్దార్, రెడ్ క్రాస్ అధ్యక్షులు డి ధర్మరాజు అన్నారు. మంగళవారం చీపురుపల్లి మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ, రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యం లో సంయుక్తంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం వద్ద నిర్వహించిన మెగా నేత్ర వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి నేత్ర పరీక్షలు నిర్వహించగా సుమారు 150 మందికి పరీక్షలు నిర్వహించి 32 మందికి సర్జ చికిత్సలు అవసరం ఉన్నట్లు గుర్తించారు. అవసరమైన రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు, విజయ నగరంలోని పుష్పగిరి ఆసుపత్రి ఆప్తాలమిక్ సిబ్బంది ద్వారా సర్జ చికిత్సలు జరిపి అవసరమైన కళ్లజోలు కూడా పంపిణీ జరుపుతున్నట్లు ఆయన వివరించారు. విజయనగరం ఇండియన్ రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ మెంబర్, మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బివి గోవిందరాజులు, విజయనగరం పుష్పగిరి ఆసుపత్రి పి ఆర్ ఓ నాగరాజు ఆప్తమిక్ సిబ్బంది సంస్థ ప్రతినిధి ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పోటీలతోనే ప్రతిభ బయటపడుతుంది..

చీపురుపల్లి నవంబర్ 4 ప్రభాతవార్త



విద్యార్థుల మధ్య పోటీ తత్వంతోనే వారి ప్రతిభను గుర్తించగలమని మండల విద్యాశాఖ అధికారులు బూసి నాయుడు, విజయ్ కుమార్‌లు అన్నారు. మంగళవారం చీపురుపల్లి మండలంలోని విద్యాశాఖ కార్యాలయంలో 13 పాఠశాలల విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక విద్యాశాఖ సారథ్యంలో చెకుముకి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో సుమారు 42 మంది విద్యార్థులు పాల్గొన్నగా ప్రభుత్వ పాఠశాల నుండి కర్లాం జెడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవగా, ప్రైవేటు పాఠశాల నుండి సిద్దార్థ హై స్కూల్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు హాజరుకానున్నారని నిర్వాహకులు వివరించారు. జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు వి మోహన్ రావు బి అప్పలస్వామి జీ రమణ ఎన్ఎస్ అధికారి శ్రీనివాసరావు ఉపాధ్యాయులు కంది గోపి తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశీ ఇంటింటా స్వదేశీ వస్తువులను ప్రోత్సహిద్దాం..



పార్వతీపురం, నవంబర్ 4 ప్రభాతవార్త

ఆత్మనిర్భర భారత్ స్వయం సమృద్ధి భారత్ ప్రతి ఇంట స్వదేశీ ఇంటింటా స్వదేశీ వస్తువులను ప్రోత్సహిద్దాం అనే నినా దంతో ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్వదేశీ-స్వాభిమా నం-స్వాలంబన అనే కార్యక్రమాన్ని గరుగుబిల్లి మండల కేంద్రంలో ముందుగా బిజెపి జెండా ఆవిష్కరణ చేసుకొని ముఖ్యఅతిథి విచ్చేసిన గొర్లె భానోజీరావు పార్వతీపురం మన్యం జిల్లా జనరల్ సెక్రటరీ, రెడ్డి గింగోపాలం నాయుడు జిల్లా ఓబీసీ మోర్చ అధ్యక్షులు, బిజెపి గరుగుబిల్లి మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి అశోక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుపుకొనడం జరిగినది. ప్రభుత్వానికి మనందరం సంఘాలుగా మద్దతు తెలియజేయ ట్లిందని భానుజీరావు తెలియజేయడం జరిగినది. మండల జనరల్ సెక్రెటరీ ఉద్దవోలు సత్యనారాయణ, బిజెపి సీనియర్ నాయకులు పెదిరెడ్డి గౌరినాయుడు, తుమ్మగుంట శంకర్రావు, రౌతు వినోద్ కలిసెట్టి నరసింగరావు పాల్గొన్నారు.

## వార్డులో సమస్యలుంటే పరిష్కరించుకుందాం..

బొబ్బిలి నవంబర్ 4 ప్రభాతవార్త



మీ వార్డులో సమస్యలు ఉంటే అందరం కలిసికట్టుగా పరిష్కరించుకుందామని వార్డు ఇన్ఛార్జిలతో జనసేన అధ్యక్షుడు కిరణ్ అప్పల స్వామి అన్నారు. జనసేన పార్టీ కార్యాలయంలో వార్డు ఇన్ఛార్జిలతో మీ వార్డులో క్రింద స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి బొబ్బిలి పట్టణం మన నాయకుడు తెలియజేయాలని అన్నారు. వార్డు సమస్యలపై మీరు ప్రత్యేకంగా ఇంటింటికి వెళ్లి తెలుసుకోవాలని అన్నారు. రెండు రోజుల్లో వాటి సమస్యలపై నివేదికను తయారుచేసి మనం పార్టీ కార్యాలయం స్థానిక ఎమ్మెల్యేకి తెలియజేయాలి అన్నారు. పెద్దింటి మనోజ్ కుమార్ లంక శ్రీనివాస్ పుల్లిపి సురేష్ ఎర్ర మోహన్ మొక్క రా సాయి శంకర్ వెలగాడ శ్రీను చిట్టాలు సందీప్ నవ 10 అప్పలరాజు సంచన గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి

గరివిడి నవంబర్,4 ప్రభాతవార్త

మండలంలోని కొండపాలెం, దేవాడ, శేరీపేట,గరివిడి బంగారమ్మ కాలనీ, కుమరాం, బొర్రావాని గొల్లలపాలెం, కొండదాడి గ్రామాల్లో గత కొంతకాలంగా వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న 9 మంది రోగులకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. సీఎం సహాయ నిధి నుండి మంజూరైన 8 లక్షల,39 వేల,207 రూపాయలు మొత్తాన్ని ఆయా గ్రామాల్లో దీర్ఘకాలిక రోగులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం అందుకున్న వ్యాధిగ్రస్తులు టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపిపి పైల బలరాం, మండల టిడిపి అధ్యక్షులు ఎల్.సురేష్, టిడిపి నాయకులు సాయి రాజు,గెద్దవలస సర్పంచ్ తుమ్మగుంట సూరినాయుడు,చీపురుపల్లి ఏఎంసి చైర్మన్ రేగాన రామారావు, డైరెక్టర్ గొట్టిముక్కల సత్తిరాజు, తూత శ్రీను,దుక్క రామకృష్ణ,పెంటయ్య దొర,సీరపు శ్రీను తదితర దేశీయులు పాల్గొన్నారు.



## రేషన్ కోసం ఆ గట్టునుంటవా ఈ గట్టుకోస్తవా ..!

### డిపోరైస్ కావాలంటే సెలేపేరు దాటల్సిందే

సాలూరు నవంబర్ 4 ప్రభాతవార్త

ఈ చిత్రం చూసి ఈమధ్య మొంథాతుఫాన్ కారణంగా తమఇళ్ళు వదలి సర్కార్ ఏర్పటు చేసిన శిభిరాలకు వేలుతున్న శరణార్ధులు అనుకుంటే మీరు తప్పులో కాలేసినట్లే ప్రతీనెల చౌకీదార్ డిపోరైస్ కోసం ఆ ఒడ్డున ఉన్న వీలేజ్ ట్రైబల్స్ ఈ ఒడ్డున ఉన్న టౌన్ లోకి రావాలంటే ఒట్టిగెడ్డ దాటల్సిందే.ఈ గిరిపుత్రుల ఏటి కష్టాలు ఏమిటో ఒకసారి చూద్దాం. సాలూరు మండలం కూతవేటు దూరంలో ఉన్న నేలిపర్తి పంచాయితీలో వంగరగుడ్డి వలస, పుల్లేరుగుడ్డి వలస, బట్టివలస గిరిజన గ్రామాలు ఉన్నాయి.ఈ వీలేజీల పరిధిలో 250 రేషన్ కార్డులు ఉండగా వారు ప్రతీనెల రేషన్ కోసం ఆ గ్రామాల నుండి బయలుదేరి మధ్యన ఉన్న ఒటిగెడ్డ దాటి 4 కిలోమీటర్లు పట్టణానికి చేరుకొని చౌకీదారు రేషన్ డిపో వద్ద సరుకులు తీసుకొని వాటిని భుజాలపై అతికష్టం మీద గెడ్డ దాటుకొని తిరిగి వెళ్లవలసిన పరిస్థితి నెలకొంది. వర్షాకాలంలో ఇంకా సరాసరి ఒట్టిగడ్డ వరద నీరువచ్చి ఎప్పుడు పొంగుతుందో తెలియక భయం భయంగా వ్యక్తిగత అవసరాల కోసం పట్టణానికి రావలసి వస్తుందని గిరిజనులు వాపోతున్నారు. అలాగే మాఓట్లు కోసం రాజకీయ నాయకులు వస్తారని మాపాట్లు ఎవరు పట్టించుకుంటారని ఆవేదన చెందుతున్నారు.



## పల్లె నుండి ఢిల్లీ వరకూ రాష్ట్ర స్థాయిలో ఎంపికైనా పి.వినీత

బలిజిపేట నవంబర్ 4ప్రభాతవార్త

మండలంలో అరసాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పి.వినీత జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు స్టాండ్ బై ప్లేయర్‌గా ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు పి ఈశ్వరరావు వ్యాయామ ఉపాధ్యాయులు పి.బాలకృష్ణ తెలియజేశారు. ఇటీవల జరిగిన మండల డివిజన్ జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ చూపి రాష్ట్ర జట్టుకు ఎంపికైన వినీత శుక్రవారం నుండి సోమ వారం వరకు కొవ్వూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ చూపినందుకు జాతీయ స్థాయి పోటీలకు జట్టులో స్థానం సంపాదించినట్లు తెలిపారు.విజయానికి దోహదపడిన ఉపాధ్యాయులకు మిత్రులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## మత సామరస్యంతో మెలగండి : మండల రెవెన్యూ తహాశీల్దార్ ఆకుల సులోచన రాణి

మెరకముడిదాం, నవంబర్ 4, ప్రభాతవార్త



మండలంలో బైరిపురంలో గర్భాం రెవిన్యూ పరిధిలో ఉన్న స్థలంలో ఇటీవల గ్రామానికి చెందిన క్రైస్తవ మతస్థులు సమావేశ మందిరాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అయితే ఈ సమావేశ మందిరంలో రాత్రి వేళల్లో అధిక శబ్దంతో మైక్ సెట్లను వేస్తున్నారని దీంతో విద్యార్థులు పోటీ పరీక్షలకు చదవలేకపోతున్నారని, రైతులు పొలాల్లో కష్టపడి వచ్చి రాత్రి వేళల్లో ఈ శబ్ద కాలుష్యం వలన నిద్రలేమి రాత్రులు గడుపుతున్నారని అనుమతి లేని స్థలంలో గ్రామ నడిబొడ్డున ఈ సమావేశ మందిరాన్ని ఏర్పాటు చేశారని బైరిపురం, కొత్త వీధి గర్భాం వాస్తవ్యులు కొంతమంది మండల రెవెన్యూ తహసీల్దార్‌కి ఫిర్యాదు చేశారు. గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు ప్రాప్తికి మంగళ వారం రెవిన్యూ తహ శీల్దార్ ఆకుల సులోచన రాణి, బైరిపురం వీఆర్వో, బుధ రాయవలస ఎస్సై జె.లోకేష్ కుమార్ గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ఉన్న ఇరుపక్షాలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గ్రామస్తులంతా మతసామరస్యాన్ని పాటించాలని, తహశీల్దారు సూచించారు. బుధ రాయవలస ఎస్సై జె.లోకేష్ కుమార్ మాట్లాడుతూ అధిక శబ్దాలతో మైక్ సెట్లను వేయరాదని, మైక్‌సెట్‌లు వేసేందుకు అనుమతులు తప్పనిసరి అని అన్నారు.

## గొర్ల సీతారాంపురంలో సీఈవో పరిశీలన

బొబ్బిలి, నవంబరు 4 ప్రభాతవార్త

మండలంలో గొర్ల సీతారాంపురం పంచాయతీ జిల్లా పరిషత్ సీఈవో పరిశీలించారు. ఐవిఆర్ ఎస్ కాల్స్ గురించి ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. తడి చెత్త పొడి చెత్త ప్రతిరోజు తీసుకెళ్తున్నారో లేదో అడిగి తెలుసుకున్నారు వాటర్ ట్యాంక్ నీటిని ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తున్నారలేదని స్థానికులను అడిగి తెలుసుకున్నారు ఈయన వెంట ఎంపీడీవో రవికుమార్ పంచాయతీ కార్యదర్శి ఇంజనీరింగ్ అసిస్టెంట్ అంబాసిడర్లు పాల్గొన్నారు. తాగునీరు సక్రమంగా అందుతున్నదా లేదని తెలుసుకున్నారు.

## రామభద్రపురం మేజర్ పంచాయతీలో ముమ్మరంగా చెపడుతున్న పారిశుధ్యపనులు :చింతల రామకృష్ణ



రామభద్రపురం,నవంబరు 4 ప్రభాతవార్త

రామభద్రపురం మేజర్ పంచాయతీలో పారిశుధ్య పనులు ముమ్మరముగా చెపడుతున్నట్లు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ చెప్పియున్నారు ఈయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరి ఆరోగ్యం క్షేమం కలుగు చేయుటకు భారీగా ప్రొక్లిన్ పెట్టి ప్రతి వీధిలోని కాలువలలో చెత్తను తీయపించారు ప్రతి వీధి సంధులలో మురుగును తొలగించారు. బోర్లు వద్ద క్లోరైనేషన్ చేయించారు నీటి ట్యాంక్ లలో క్లోరైనేషన్ చేయించారు, విష జ్వరాలు రాకుండా దోమలు అరికట్టుటకు ఫాగ్గింగ్ చేసారు ఈ పారిశుధ్య పనులు ప్రతి వీధిలో ఎటువంటి చెత్త చేదారాలు లేకుండా చేస్తున్నట్టు చూస్తున్నారు.

## చెత్తనునుండి సంపదను పర్యవేక్షిస్తున్న ఎం.కిరణ్ కుమార్

రామభద్రపురం,నవంబరు 4 ప్రభాతవార్త



డిడిఓ ఎం.కిరణ్ కుమార్ కొండ కింగువ, ఇట్లా మామిడి పల్లి గ్రామపంచాయతీలను శానిటేషన్, ఎస్‌డబ్ల్యుపిఎస్ షర్ప్స్, పనితీరును పర్యవేక్షించడానికి ఈరోజు వెళ్లారు. ఎస్‌డబ్ల్యుపి ఎస్ షర్ప్స్ నుంచి సంపద ఏ విధంగా సృష్టించాలో అది గ్రామపంచాయతీకి ఏ విధంగా ఉపయోగపడాలో సలహాలు సూచనలు తెలియజేశారు. జిల్లా అధికారితో పాటు ఎంపిడివో సిబ్బంది పాల్గొన్నారు.

## డోలి మోతలు ఉండకూడదు.. ఏడు కోట్లతో 13 రహదారులు అభివృద్ధి




కొమరాడ,నవంబర్ 4, ప్రభాతవార్త

డోలీమోతలు ఉండరాదు అన్న లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కురుపాం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. మంగళవారం మసిమండ పెద్ద శాఖ గ్రామపంచాయతీలలో గిరిశిఖర గ్రామాలకు మంజూరైన రహదారులకు ఆమె భూమి పూజ చేశారు. ఆమె మాట్లాడుతూ కొమరాడ మండలంలో 13 గ్రామాలకు ఏడు కోట్ల రూపాయలతో రహదారుల నిర్మాణం ఐటీడీఏ పార్వతీ పురం ఇంజనీరింగ్ అధికారుల ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు చెప్పారు. కొమరాడ మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో నిర్మాణం పూర్తయిన ల్యాబ్‌ను స్టేజ్‌ను ప్రారంభించారు. మండల విద్యాశాఖ అధికారి భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అదనపు తరగతి భవనానికి శంకుస్థాపన చేపట్టారు. ఈ కార్యక్రమం మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ శేఖర్ పాత్రుడు ఆధ్వర్యంలో జరిగింది. ఐటిడిఎ ఈఈ మణిరత్నం, ఏఈ గౌరునాయుడు, ఎంపీడీవో రమేష్, మండల విద్యాశాఖ అధికారి2 చిన తిరుపతి, కురుపాం ఏఎంసీ వైస్ చైర్మన్ గార గౌరీ శంకర్‌తో పాటు తెదేపా నాయకులు కృష్ణం నాయుడు, గొట్టాపు త్రినాధం,వి రాఘవేంద్రరావు, జగదీష్, బలరాం భానోజీ రావు, బత్తిలి శ్రీనివాసరావు, నూకరాజు ,గండి క్రిష్ణ ,శ్రీకాంత్,గొర్లి లక్ష్మణరావు, మజ్జి కిరణ్ పడాల హరిప్రసాద్, బురిడి వేణు, సుందర్ రావు, గోపి, శరత్ మరలా కిషోర్ మురళి జనసేన, బిజెపి మండల పార్టీ కన్వీనర్లు శ్రీకర్,సురేష్, అనంత,ఉపేంద్ర,ప్రసాద్, శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.


## పేద విద్యార్థులు డాక్టర్లు కాకూడదా.. వైసిపి నిరసనగళం..

చీపురుపల్లి నవంబర్ 4 ప్రభాతవార్త



పేద విద్యార్థులు మెడిసన్ చదువుకొని డాక్టర్లుగా కాకూడదా అని చీపురుపల్లిలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్తకంఠంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు చీపురుపల్లి మండలంలోని గ్రామాల వారీగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకముగా గ్రామాల వారీగా మంగళవారం జి అగ్రహారంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వైస్సార్ పార్టీ జనరల్ సెక్రటరీ ఇప్పిలి అనంతం, జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మండలం వైస్సార్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు, యుత్ అధ్యక్షులు బెల్లాన వంశీ, పాల్గొన్నారు. రచ్చబండ కార్యక్రమం నిర్వహించి, గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వలన జరిగే నష్టాలను వివరించారు. ప్రజల నుండి సేకరించిన కోటి సంతకాలను గవర్నర్కు విజ్ఞాపన పత్రం ద్వారా అందజేయను ఉన్నామన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మామంత్రిత్రి బొత్స సత్యనారాయణ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ సూచనల మేరకు ప్రతి గ్రామానికి వెళ్లి మెడికల్ కాలేజీల ప్రవేటు చెయ్యడం వలన కలిగే నష్టాలను, ఇబ్బందులను ప్రజలకు వివరిస్తున్నామని ఈ సందర్భంగా వారు వివరిస్తూ కోటి సంతకాల సేకరణ-45 రోజుల ప్రజా ఉద్యమం. ద్వారా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని తెలిపారు. స్థానిక నాయకులు ఎంపీటీసీ కోసిరెడ్డి నాగమణి గరడి రామదాసు ముల్లు పైడ్రాజు గవిడి సురేష్ రౌతు పైడిరాజు బూరాడ మహేష్ తల చెట్ల రాము కుసిరెడ్డి రమణ కంచుపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితులకు ఎప్పుడు న్యాయం చేస్తారు..



శృంగవరపుకోట,నవంబర్4,ప్రభాతవార్త..

జిందాల్ నిర్వాసితులకు ఎప్పుడు న్యాయం చేస్తారని జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు చల్లా జగన్ ప్రశ్నించారు.మండలంలోని బొడ్డవరలో నిర్వహిస్తున్న జిందాల్ నిర్వాసితుల నిరసన నిరాహారదీక్షల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సమస్యల పరిష్కరించాలని గత 137 రోజులుగా ఉద్యమం చేస్తుంటే ఒక్కరు కూడా బాధితుల వైపు కన్నెత్తి చూడకపోవడం అన్యాయమన్నారు.కంపెనీ కడతారన్న ఆశతో భూములు ఇస్తే మాజీవితం వల్లకాడిగా మారిపోయిందన్నారు.జిందాల్ బాధితులకు న్యాయం చేసేవరకు వారికి అండగా ఉంటూ పోరాటం సాగిస్తామని ఆయన తెలిపారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years



## దివ్యాంగులకు అండగా జనకల్యాణ్ సమాఖ్య

పార్వతీపురం, నవంబర్4, ప్రభాతవార్త:

స్థానిక స్వచ్ఛంద సేవ సంస్థ జనకళ్యాణ సమాఖ్య వారి ఆధ్వర్యంలో మండలం డొకిశీల జెఎస్‌కె ఆఫీసులో ఎనేబుల్ ఇండియా, యాక్సిస్ బ్యాంక్ పౌండేషన్ వారి సహాయ సహకారంతో "రాజాం ఆర్సెటి "వారి ప్రోత్సాహంతో గర్వ్ సే కేంద్రంను ప్రారంభించడం జరిగింది. జెకెఎస్ సెక్రటరీ నిధిల్ వర్గీస్ మాట్లాడుతూ ఇది పూర్తిగా దివ్యాంగుల సంక్షేమం, వారి, జీవన ఉపాధిని మెరుగు పరుచుకొనుటకు ఉపయోగపడుతుందని అన్నారు.డిఆర్‌డిఏ డిపిఎం ఎల్.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం పట్ల మావంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని అన్నారు. జెకెయస్ సిబ్బంది, 3 మండలాల నుండి సర్పంచ్‌లు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## గణిత స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా ఉప విద్యాశాఖ అధికారి రమణ

నెల్లిమర్ల, నవంబర్ 4, ప్రభాతవార్త



గణిత స్టడీ మెటీరియల్‌ను పదో తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి కెవి రమణ అన్నారు. నగర పంచా యతీ పరిధిలోని జరజాపుపేట ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు శివుకు బంగారయ్య విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం సేవా దృక్పథంతో ముందుకు వచ్చి తన సొంత సొమ్ముతో 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా "గణిత దీప్తి" పేరిట స్టడీ మెటీరియల్‌ను సమకూర్చారు. ఆ పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఉపవిద్యా శాఖ అధికారి రమణ తన చేతుల మీదుగా ఈ స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామేశ్వరి ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



## రేగ సర్పంచ్ మరణం పార్టీకీ తీరని లోటు ఎంపీపీ శ్రీనివాస్

లక్కవరపుకోట నవంబర్ 4 ప్రభాతవార్త

మండలం లోని రేగ గ్రామం పంచాయతీ ప్రెసిడెంట్ గా వున్నా రావాడ నీల కంఠం అనారోగ్యం కారణంగా గత కొంత కాలంగా ఇబ్బంది పడుతూ మంగళ వారం మారణించడము జరిగింది. ఆయన మృతి పట్ల పలువురు వైసీపీ నాయకులు సంతాపం తెలిపారు ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు మంగళవారం రేగ గ్రామం వెళ్లి అయన పార్థివ దేహానికి నివాళులు అర్పించీ కుటుంబం సభ్యులకు దైర్యం చెప్పారు వైసీపీ పార్టీ కుటుంబంకీ అండగా ఉంటుంది అన్నారు. ఎంపీపీ మాట్లాడుతు మృతుడు నీల కంఠం మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో అనంతరం వైసీపీ పార్టీ లో వుంటూ ప్రజలకు సేవ చేయాలి అని నిరంతరం ప్రయత్నం చేసే వారని సర్పంచ్‌గా నాలుగున్నర ఏళ్ళు గ్రామాబివృద్ధకి కృషి చేసారని అనారోగ్యం రూపంలో అయన మృతి చేదండి దురదృష్టంగా పేర్కొన్నారు. అయన లేని లోటు పార్టీకీ పూడ్చలేనిది అని ఇటు వైసీపీ పార్టీకీ అలాగే అతను సర్పంచ్‌గా వున్నా గ్రామానికి తీరనిలోటు అని అన్నారు ఎంపీపీ తో పాటు రేగ సర్పంచ్ గణేష్ ఇతర గ్రామాల సర్పంచ్ లు ఎంపీటీసిలు పాల్గొన్నారు నీలకంఠం అంతిమక్రియలు బుధవారం జరుగుతాచని కుటుంబ సభ్యులు తెలిపారు

## దేశ రాజధానిలో మన యువత ప్రతిభను చాటాలి : ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

పార్వతీపురం, నవంబర్4, ప్రభాతవార్త:



దేశ రాజధాని ఢిల్లీలో మన యువత క్రీడల్లో తమ ప్రతిభను కనబరిచి మన్యం జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళ వారం జిల్లా యువజన సర్వీసుల శాఖ, సెట్విజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి యువజనోత్సవం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మన యువత జిల్లాలో తమ ప్రతిభ కనబరిస్తే వారికి ఢిల్లీ వెళ్ళేందుకు తమ సొంత డబ్బులతో ఫ్లైట్ టికెట్స్ చేయించి, ఢిల్లీలో ఉన్న రోజులకు ఉచితంగా వసతి కల్పించి, అక్కడ ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసేందుకు తాను ముందుకు వస్తామన్నారు. యువత వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వజూనియర్ కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది, డిస్టిక్ ఇంటర్మీడియట్ అధికారి, జిల్లాస్థాయి యువ జనోత్సవంఅధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి తోనే దేశాభివృద్ధి సాధ్యం : పార్టీ సీనియర్ నాయకుడు నీలకంఠం



నెల్లిమర్ల, నవంబర్ 4, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఇప్పిలి నీలకంఠం అన్నారు. స్థానిక మండల బిజెపి కార్యాలయంలో మంగళవారం జరిగిన బిజెపి పార్టీ ప్రవాస్ యోజన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు మైపాడు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో దేశ ప్రజల పేదరిక స్థాయి తగ్గిందని, ఆర్థిక స్థాయి పెరిగిందని అన్నారు. బిజెపి పాలన దేశ ప్రజలు కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. నెల్లిమర్ల నగర పంచాయతీ పదో వార్డ్ కౌన్సిలర్, టిడిపి నాయకురాలు నరవ రామలక్ష్మి బిజెపిలో చేరారు. కొండగుంపాం గ్రామానికి చెందిన నడుపూరు వెంకట్రావు, పతివాడ లక్ష్మణ్ రావు కూడా బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కడువాలు వేశారు. పార్టీ బలోపేతం, స్థానిక ఎన్నికల్లో పోటీ తదితర అంశాలపై చర్చించారు. పార్టీ నాయకుడు బూర్లె శ్రీధర్, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు మైపాడ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చందక గోవింద్. పార్టీ నాయకులు ఆల్తి నల్లి బాబు,దోమ కామేశ్వరి, మైపాడ మహేశ్వరి, బూసరి గౌరీ శంకర్, చందక రమణ, నడిపేన నారాయణ మూర్తి, కృష్ణారావు, దోమ నాగార్జున, మానుకొండ మాధవిలత తదితరులు పాల్గొన్నారు.

## 16 మందిపై బైండోవర్ కేసులు...

గజపతినగరం, నవంబర్ 4, ప్రభాతవార్త



బెల్ట్ షాపుల కేసుల్లో పట్టుబడిన 16 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు స్థానిక ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జే.జనార్దన్ రావు తెలిపారు. ఆయన అందించిన వివరాల ప్రకారం, స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల బొండపల్లి మండలంలో బెల్టు షాపుల కేసుల్లో గతంలో పట్టుబడిన 14 మంది వ్యక్తులను, అలాగే ఇద్దరు అనుమానిత బెల్టు షాపుల నిర్వాహితులను మంగళవారం తహసీల్దార్ డోల రాజేశ్వరరావు ఎదుట హాజరు పరిచారు. వీరిలో 14 మందికి బి.ఎన్.ఎస్. ఎస్ చట్టం 129 అనుసరించి, 128 ప్రకారం ఇద్దరు వద్ద నుంచి ఒక సంవత్సరం కాల పరిమితికి రెండు లక్షల రూపాయలకు బాండులను తీసుకుని బైండ్ ఓవర్ కేసులను నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఐ లు పి. నరేంద్ర కుమార్, పి. శాంతిలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్. ఎం. డి. జె. భాషా, కానిస్టేబుల్ వి. అప్పారావు పాల్గొన్నారు.



## రెండు బస్సు ప్రమాదాలు.. ఇద్దరికి గాయాలు

మక్కువ నవంబర్ 4 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద సాలూరు నుండి దుగ్గేరు వెళ్లేందుకు వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో మక్కువ గ్రామానికి చెందిన విశ్రాంతి ఉపాధ్యాయుడు ఆకుల తవిటి నాయుడు గాయపడ్డారు. మంగళవారం తవిటి నాయుడు మధ్యాహ్నం ఇంటికి సరుకులు కొనుగోలు చేసేందుకు వచ్చి తిరిగి వెళుతుండగా, అదే సమయంలో దుగ్గేరు వెళ్లేందుకు మక్కువ ప్రధాన రహదారి వద్ద డ్రైవర్ బస్సును టర్న్ తీసుకోను సందర్భంలో అతనిని ఢీకొన్నట్లు తెలుస్తుంది. తవిటి నాయుడు కాలుకు తీవ్ర గాయం కావడంతో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. చెముడు రహదారిలో ఆర్టీసీ డిపో నిరుపయోగంగా ఉన్నప్పటికీ ప్రధాన రహదారిలో ఆర్టీసీ బస్సులను తిప్పడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు. నిరుపయోగంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ను ఉపయోగంలోకి తీసుకువస్తే ఇట్లాంటి ఘటనలు పునారావృతం కాకుండా ఉంటాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి చెముడు రహదారిలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ను ఉపయోగంలోకి తీసుకొని ప్రయాణికులు బస్టాండ్ వద్ద బస్సులు ఎక్కేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుకుంటున్నారు.

## పాఠశాల బస్సు ఢీకొని వ్యక్తి గాయాలు:

ములక్కాయ వలస గ్రామం వద్ద బైక్ పై వస్తున్న వ్యక్తిని ప్రైవేట్ స్కూల్ బస్సు మంగళవారం ఉదయం ఢీకొంది. ఈ ఘటనలో బైక్ నడుపుతున్న మెకానిక్ జగదీష్ కు గాయాలయ్యాయి. దీంతో జగదీష్ ను చికిత్స నిమిత్తం బొబ్బిలి ఆసుపత్రికి తీసుకు వెళ్లినట్లు సమాచారం. ప్రమాదానికి కారణమైన స్కూల్ బస్సును పోలీసులు స్టేషన్ వద్ద ఉంచారు. డ్రైవర్ నిర్లక్ష్యమా లేక ఇంకేమైనా కారణాలు ఉన్నాయన్నది పోలీసులు దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## గర్ల్స్ హైస్కూల్లో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్

గజపతినగరం, నవంబర్ 4 (ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. పాఠశాల స్థాయిలో ప్రథమ ,ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు మండల స్థాయిలో పరీక్ష చేపట్టగా, మరుపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు పి. పావని, వి. సాయి సందీప్, డి.అంకిత ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ఈ విద్యార్థులు ఈనెల 23న జిల్లాస్థాయి చెకుముకి టెస్ట్ లో పాల్గొననున్నట్లు మండల నిర్వాహకులు నారాయణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. రమేష్ కుమార్, సైన్స్ ఉపాధ్యాయులు ఏ. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాల్సిందే

### -గంగంపేట ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో



**వీరఘట్టం, నవంబర్ 4 ప్రభాతవార్త**

విద్యార్థుల విద్యాబుద్ధులు, ఇతర సౌకర్యాలు పరిపుష్టిగా ఉండాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిందేనని ఎంపీడీవో బి.వెంకటరమణ అన్నారు. మంగళవారం మండలంలోని గిరిజన గ్రామమైన గంగమ్మపేట లోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులకు అవసరమయ్యే భోజన సౌకర్యాలు ఎలా ఉన్నాయి, వారికి ఏ మేరకు సరిపడినంతగా పెడుతున్నారా లేదా, మెనూ ప్రకారం భోజనాలు తయారు చేస్తున్నారా లేదా అంటూ ఆయన స్వయంగా పరిశీలించారు. అలాగే క్లాస్ రూములకు వెళ్లి విద్యార్థుల యొక్క సామర్థ్యతను అడిగి తెలుసుకున్నారు. పలు సబ్జెక్టులకు సంబంధించి విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలను రాబెట్టుకున్నారు. అలాగే ఉపాధ్యాయులు సకాలంలో వస్తున్నారా లేదా, విద్యను ఏ విధంగా బోధిస్తున్నారంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పరిసరాలు ఏ విధంగా ఉన్నాయో ఆయనే చూసి గమనించారు. అంతటితో ఆగకుండా విద్యార్థులతో కలిపి భోజనాన్ని చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సలహాలు, సూచనలు చేశారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని, వారిని ఆరోగ్యంగా చూసుకుంటూ వారికి రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు.

## బందపల్లి ఆశ్రమ పాఠశాల ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం సస్పెన్షన్

**సీతంపేట, నవంబర్ 4 ప్రభాతవార్త:**

సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెళియాపుట్టి మండలం బందపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంగా పనిచేస్తున్న వై.సుజాత విధి నిర్వహణలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం పట్ల సస్పెండ్ చేసినట్లు సీతంపేట ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బందపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న వై.సుజాతపై ఆరోపణలు రావడంతో మొదటగా చార్జ్ మెమో జారీ చేశామని, అనంతరం సదరు ఉపాధ్యాయిని ఇచ్చినటువంటి వివరణ సంతృప్తికరంగా లేకపోవడంతో తదుపరి చర్యగా ఆమెను సస్పెండ్ చేసినట్లు పీవో తెలిపారు. విచారణ నిమిత్తం విచారణ అధికారిగా టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తిని నియమించినట్లు పీవో తెలిపారు.

## పలు ప్రభుత్వ శాఖలపై పియుసి చైర్మన్ కూన సమీక్ష సమావేశం

**ఆమదాలవలస, నవంబర్, 4 ప్రభాతవార్త**



ఏపీ రాజధాని అమరావతిలో పలు ప్రభుత్వ సంస్థల పనితీరుపై సమీక్షా సమావేశం మంగళ వారం ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ రవికుమార్ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్, తదితర శాఖల పనులు, ఆర్థిక లావాదేవీలు, ప్రాజెక్టుల పురోగతిపై ఈ సమావేశంలో విస్తృతంగా ఎమ్మెల్యే రవికుమార్ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా కూన రవికుమార్ మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా సంస్థల పనితీరు కార్యకలాపాలు సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పనులు విషయంలో అధికారులు పారదర్శకత, సమయపాలన, నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని అన్నారు. ప్రాజెక్టులు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని ఆయన అధికారులకు ఆదేశించారు. సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష జరగగా, త్వరితగతిన పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులకు కోరారు. ఈ కార్యక్రమంలో పియుసి కమిటీ సభ్యులు, సంబంధిత సంస్థల మేనేజింగ్ డైరెక్టర్లు, ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు అదనపు భవనం నిర్మాణం చేయండి



**కవిటి, నవంబర్ 4 (ప్రభాతవార్త)**

మండలం కవిటి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అదనపు భవనం నిర్మాణం అవసరమైం దని గుర్తించిన స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, ఎస్ఎంసి చైర్మన్ కలిసి ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అశోక్ మాట్లాడుతూ విద్యార్థుల కొరకు మెరుగైన వసతులు కల్పించడం అత్యవసరమని, అదనపు భవనం కొరకు నిధులు కేటాయించి పనులు జరిగేటట్లు చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ జడ్పీటీసీ బెందాళం రమేష్, మాజీ సర్పంచ్ ఆరంగి మధుబాబు, ఎస్ఎంసి చైర్మన్ పొల్లాయి జోగారావు, బి. తిరుమలకుమార్, వజ్జ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం వార్షిక నివేదికపై కార్యక్రమం

**కంచిలి, నవంబర్ 4 ప్రభాతవార్త:**



కొల్లూరు పంచాయతీలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం వార్షిక నివేదిక (వివిధ రకముల పనులు కోసం )కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటీడీపి అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, ప్రతినిధి లక్ష్మీనారాయణ, ప్రదీప్, కామేష్, ధర్మారావు, చంద్రయ్య, ఏపీఓ ధనుంజయ, టీసీ, సచివాలయం సిబ్బంది వెంకటరావు, మోహిని, మహిళా పోలీస్, ఫీల్డ్ అసిస్టెంట్, మెట్‌లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 5వేలు రూపాయలు ఆర్థిక సాయం



**కంచిలి, నవంబర్ 4 ప్రభాతవార్త**

కంచిలి మండలం సాలినపుట్టుగ గ్రామంలో మొంథా తుఫాన్ ధాటికి ఇంటి గోడ కూలిపోయి నిరాశ్రయులైన సాలిన ఢిల్లీరావు కుటుంబాన్ని ఎమ్మెల్సీ నర్తు రామారావు పరామర్శించి, నర్త రామారావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. అనంతరం అఖిల భారత యాదవ మహాసభ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులుగా మళ్ళీ ఎమ్మెల్సీ నర్తు రామారావుని ఎన్నుకున్న సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు మధు వెంకట్రావుకు సాలినపుట్టుగ గ్రామ పెద్దలు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పైల దేవదాస్ రెడ్డి, మృత్యుంజయరావు, ధర్మారావు, రామదాసు, లక్ష్మణమూర్తి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడలకు ఎంపికైన విద్యార్థికి ఆర్థిక సాయం



**వీరఘట్టం, నవంబర్ 4 ప్రభాతవార్త :**


తోటి వారికి సాయం చేయాలనే దృక్పథం ఉండాలే గాని, అది ఏ రూపంలోనైనా చేయొచ్చు. క్రీడల్లో రాణిస్తూ, వాలీబాల్ టోర్నమెంట్‌లో జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారునికి ప్రోత్సహించేందుకు వీలుగా పదివేల రూపాయలు నగదును అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. పాలకొండలోని శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ దూబ పద్మావతి ఇటీవల చిత్తూరు జిల్లా పలమనేరులో జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన పాలకొండకు చెందిన యామల అభిషేక్‌ను క్రీడల్లో రాణించేందుకు ఈ ప్రోత్సాహాన్ని అందించారు. మెరుగైన వైద్య సదుపాయాలు లేని పాలకొండ పట్టణంలో, పేద, మధ్య తరగతి రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించడమే కాకుండా ఆర్థికంగా కూడా కొంత వెసులుబాటు కల్పిస్తూ పేదలకు అండగా నిలుస్తుంది ఈ శ్రీ విజయ ఆసుపత్రి. ఎండి పద్మావతి ఔదార్యాన్ని ఈ ప్రాంత ప్రజలు ఆమెకు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

## నేడు సీతంపేట ఆసుపత్రి సందర్శించనున్న కేంద్ర బృందం

**సీతంపేట, నవంబర్4 ప్రభాతవార్త**

సీతంపేట ఏరియా ఆసుపత్రిని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖకు చెందిన బృందం బుధవారం సీతంపేటలో సందర్శించనున్నట్లు ఆసుపత్రి వర్గాలు మంగళవారం తెలిపాయి. కేంద్ర ప్రభుత్వం అందజేసే వివిధ నిధులు ఏ మేరకు గిరిజన ప్రాంతాలలో వైద్య అవసరాల నిమిత్తం సద్వినియోగం చేస్తున్నారు అనే దానిపై ఈ బృందం అధ్యయనం చేయనున్నట్లు తెలిపారు.

## రాధాకృష్ణ మందిరంలో చతుర్దశి పూజలు



**కంచిలి, నవంబర్ 4 ప్రభాతవార్త:**

స్థానిక రాధాకృష్ణ మందిరంలో మంగళవారం చతుర్దశి పూజలు ఘనంగా జరుపుకున్నారు. కార్తీక మాసంలో ముఖ్యమైన రోజుల్లో చతుర్దశి కూడా ఎంత శుభమైన దినం. మంగళవారం కంచిలిలో గల మహిళలందరూ రాధాకృష్ణ మందిరంలో రాధాకృష్ణ మూర్తులకు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ఆలయ పూజారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**సరుబుజ్జిలి, నవంబర్ 4 ప్రభాతవార్త**

మండలంలో తెలికిపెంట పంచాయతీ తెలికిపెంట గ్రామానికి చెందిన నడిమింటి ఉగాదికి ఇటీవల తీవ్రంగా పక్షవాతం రావాడం వల్ల ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న విషయం తెలిసిన ఎల్ పి ఎమ్ అగ్రహారంనకు చెందిన పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి తంగి రామకృష్ణ మంగళవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తంగి రామకృష్ణారావు, రాంబాబు, కనపాక చిన్న తదితరులు పాల్గొన్నారు.



## చిరుధాన్యాల ఆహారంతో పోషకాలు

**ఆమదాలవలస, నవంబర్ 4 ప్రభాతవార్త**

చిరుధాన్యాల సాగు, విలువధారిత ఉత్పత్తుల తయారీపై ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రంలో మూడు రోజుల వృత్తి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పోషక విలువలు వాటిని తీసుకోవడం వల్ల మధుమేహ వ్యాధిని గుండె జబ్బుల నుండి కొన్ని రకాల క్యాన్సర్ల భారీ నుండి రక్షిస్తుందని గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ సునీత వివరించారు. రాగులలో రెండు గ్లాసుల్లో పాలు తీసుకోవడంలో కాల్షియం ఎంతో ఒక గ్లాసు రాగి జావ తీసుకోవడం వల్ల అంతా క్యాల్షియం లభ్యమవుతుందని, వీటిలో ఖనిజ లవణాలు ఉండడం వలన వీటిని పోషక గనులుగా పేర్కొన్నారు. వీటిని మన రోజువారి ఆహారంలో ఒక భాగంగా తీసుకోవడం మంచిదని ఉట్టుకూరు కెవికె గృహవిజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.ప్రశాంతి తెలిపారు. ఉట్టుకూరు నుండి చిరుధాన్యాల ప్రాథమిక ప్రాసెసింగ్, సెకండరీ ప్రాసెసింగ్, వాటి మిషనరీ గురించి ఆన్‌లైన్‌లో శిక్షకులకు శిక్షణను అందించారు. బ్రాండింగ్ ప్యాకింగ్ మార్కెటింగ్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాగి మురుకులు, జొన్న పకోడీ, రాగి పకోడీ, జొన్న రిబ్బన్ పకోడీ, రాగి లడ్డు వంటి ఆహార పదార్థాలను తయారు చేయడం డాక్టర్ సునీత నేర్పించారు. కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ హరి కుమార్, డాక్టర్ కిరణ్ కుమార్, గ్రామీణ మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## జాగ్రత్తల మధ్య భారీ వాహనం తరలింపు

**కొత్తూరు, నవంబరు 4 ప్రభాతవార్త**



ఒడిశాలో నిర్మాణం జరుగుతున్న ఆక్సిజన్ ప్లాంటు నిర్మాణానికి అవసరమైన భారీ యంత్ర పరికరాలను తీసుకువెళ్తున్న భారీ వాహనాలను మంగళవారం కొత్తూరు మండల పరిధి గుండా అధికారులు తగు జాగ్రత్తలతో తరలించారు. వాహనం ప్రయాణ సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా విద్యుత్ శాఖ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. భారీ వాహనం సురక్షితంగా వెళ్లేందుకు ఉదయం నుంచే విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేశారు. విద్యుత్ లైన్లు మరియు స్తంభాలకు ఎటువంటి ప్రమాదం కలగకుండా శాఖ సిబ్బంది పర్యవేక్షణ కొనసాగించారు. ఇంతలో, కొత్తూరు సీఐ చింతాడ ప్రసాద్ పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రించారు. సాయంత్రం ఐదు గంటల సమయంలో భారీ వాహనం మండల పరిధిని దాటిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ఈ చర్యల్లో విద్యుత్ శాఖ సిబ్బంది, పోలీసు శాఖ అధికారులు సమన్వయంతో పాల్గొని సాఫల్యాన్ని సాధించారు.

## ప్రధాన రహదారిపై గుంపులుగా శునకాల స్వైర విహారం



**సరుబుజ్జిలి, నవంబర్ 4 ప్రభాతవార్త**

మండలంలో రొట్టవలస, సరుబుజ్జిలి ప్రధాన రహదారిపై వాహనంపై ప్రయాణించాలంటే శునకాల మూకలతో భయమేస్తుంది. గుంపులుగా శునకాల స్వైర విహారం భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. ద్విచక్ర వాహనంపై వెళుతుంటే శునక రాజులు వాహనాన్ని వెంబడిస్తూ ఎంతోమంది ప్రయాణికులు ప్రమాదంకు గురయ్యారు. మంగళవారం ఉదయం రొట్టవలస ప్రధాన రహదారిపై గుంపులు గుంపులుగా వచ్చిన శునకాల విహారంతో ప్రయాణీకులు భయంతో ఎత్తయిన గడపలకు, ఇండ్లలో పరుగులు తీశారు. సరుబుజ్జిలి నాలుగు రోడ్ల కూడలిలో గుంపులుగా శునకాల స్వైర విహారంతో కుక్కకాటు గురవుతున్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఇచ్చిన సమాచారం మేరకు గడిచిన నెలలో కుక్కకాటుకు గురైన వ్యక్తులు చాలా వరకు ఉన్నారని, మా పిహెచ్‌సిలో నమోదైన వ్యక్తులకు టీకాలు వేసి పంపించామన్నారు. పట్టణ మున్సిపాలిటీలలో నాటు కుక్కల సంఖ్య తగ్గి గ్రామాలలో ఎక్కువైందని స్థానికులు చెబుతున్నారు.

## కార్తీక దీపోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

**ఇచ్ఛాపురం, నవంబర్ 4 ప్రభాతవార్త**



గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయ ఆవరణలో కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహించనున్న కార్తీక దీపోత్సవానికి ఏర్పాట్లు పూర్తయినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది. సాయంత్రం 4 గంటల నుంచి సామూహిక కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇటీవల కాశీబుగ్గ విజయ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన దుర్ఘటనలో 9 మంది మృతి చెందిన నేపథ్యంలో పోలీసులు బందోబస్తు పర్యవేక్షించారు. సీఐ ఎం.చిన్నంనాయుడు ఏర్పాట్లుపై సమీక్ష చేసి ఆలయ ప్రాంతాన్ని పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలో ప్రముఖ శిల్పి కాళ్ల ధనుంజయ మహా మట్టి శివలింగాన్ని నిర్మిస్తున్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం వెంటనే అమలు చేయాలి



**కొత్తూరు, నవంబర్ 4 ప్రభాతవార్త**

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టంను రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కన్వీనర్ పనస రమేష్ డిమాండ్ చేశారు. కొత్తూరు మండల కేంద్రంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని సుమారు 30 లక్షల మంది కార్మికుల జీవనోపాధి సంక్షోభంలో ఉందని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి, పెండింగ్‌లో ఉన్న క్లయిమ్‌లకు నిధులు త్వరితగతిన మంజూరు చేయాలని ఆయన కోరారు. బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డుని పునరుద్ధరించి, పెండింగ్ క్లయిమ్‌లను పరిష్కరిస్తామని ఎన్నికల సందర్భంగా టిడిపి కూటమి హామీ ఇచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచినా ఆ హామీ ఇంకా అమలు కాలేదని ఆయన విమర్శించారు. కార్మికుల సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేసి, నిర్మాణ కార్మికుల కుటుంబాలకు నిర్ధారిత భద్రతను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కార్మిక సంఘం నాయకులు పమిడి శ్రీను, ఈది రామారావు, వంక ఆనందరావు, పనస సూర్యనారాయణ, పోలాకి శంకర్, కె.శ్రీను, బుడ్డు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

**కవిటి, నవంబర్ 4 ప్రభాతవార్త:**



మొంథా తుఫాన్ కారణంగా ఇటీవల సంభవించిన వరదలు వలన తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్న తీరప్రాంత మత్స్యకార గ్రామాల ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం నిలిచింది. తుఫాన్ అనంతరం ప్రభుత్వం వెంటనే ప్రత్యేక సహాయక ప్యాకేజీని ప్రకటించి, బాధిత కుటుంబాలకు బియ్యం సహా నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో కవిటి మండలంలోని కపాసుకుద్ది గ్రామంలో మంగళవారం ప్రత్యేక బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. తుఫాన్ ప్రభావిత కుటుంబాలకు సరుకులను అందజేసిన అధికారులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం తీసుకున్న త్వరిత చర్యలపై ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మణిచంద్ర ప్రకాష్, పొందాల కృష్ణారావు, బాసు దేవ్, సేపన రమణ, పుల్లట రాజు తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతం



**సంతబొమ్మాళి, నవంబర్ 4 ప్రభాతవార్త**

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చెకుముకి మండల స్థాయి సైన్స్ ప్రతిభ పరీక్ష పోటీలు నిర్వహించారు. మండలంలో గల 14 ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. బోరుభద్ర ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రథమ స్థానం నిలవగా, ద్వితీయ స్థానం మర్రిపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు సాధించారు. నవంబర్ 23న జరుగు జిల్లాస్థాయి పరీక్షకు అర్హత సాధించారు. విజేతలకు మండల విద్యాశాఖ అధికారులు జే.చిన్నవాడు, బి.అర్జునుడు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కుప్పిలి. కామేశ్వరరావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ జోగారావు, హెచ్ శివానంద, పి.ధనుంజయ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లింగాలవలసలో మండల స్థాయిలో సైన్స్ పరీక్షలు

**జలుమూరు, నవంబర్ 4 ప్రభాతవార్త**



మండలంలోని లింగాలవలస జడ్పీహెచ్ఎస్‌లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా మండల స్థాయి పరీక్షను మంగళవారం నిర్వహించారు. మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. జడ్పీహెచ్ఎస్ యలమంచిలికి చెందిన సిహెచ్.యశ్వంత్ కుమార్, వి.వసంత, ఎస్.భవాని శంకర్ ప్రథమస్థానం, అదేవిధంగా ద్వితీయ స్థానం జడ్పీహెచ్ఎస్ శ్రీముఖలింగం విద్యార్థులు పి.తారక రాహుల్, డి.ప్రణతి, పి.గణేష్, ప్రైవేటు పాఠశాల నుండి కూడా ప్రథమ స్థానం విజ్ఞాన దుర్గ హైస్కూల్, చల్లవానిపేట చెందిన ఎం.నితిన్, టీ.తేజ శ్రీమన్నారాయణ, వై.హర్షవర్ధనకు మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవ రావు, ఎం.వి ఆర్.ఎస్.ప్రసాదరావు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ఇప్పిలి వేణుగోపాలరావు, చల్లవానిపేట నుండి దుర్గా ప్రసాద్‌రావు, జన విజ్ఞాన వేదిక మండల సెక్రెటరీ శ్రీనివాసరావు, జెవివి ప్రెసిడెంట్ వాన సింహాచలం, ఉపాధ్యాయులు జల్లు రమణమూర్తి, గార విశ్వనాథం, వివిధ పాఠశాల నుండి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## రైతుల పక్షాన నిలిచి పక్కాగా నివేదికలు రూపొందించాలి



**కోటబొమ్మాళి, నవంబర్ 4 ప్రభాతవార్త:**

జిల్లాలో మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని కష్టకాలంలో ప్రభుత్వం తోడుగా నిలిచిందన్న సంతృప్తి రైతుల్లో కలిగేలా చర్యలు ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వ్యవసాయ శాఖ అధికారులను అదేశించారు. ప్రతి గ్రామానికి వెళ్లి పంట నష్ట వివరాలు సమగ్ర నమోదు చేయాలని సచించారు. నష్టపోయిన ప్రతి రైతుకూ ప్రభుత్వం నుంచి పరిహారం అందాలి. పంట నష్టం అంచనాలు రూపొందించే సమయంలో రైతుల పక్షాన నిలిచి పక్కాగా నివేదికలు రూపొందిం చాలని ఆదేశించారు. పంచాయతీ శాఖ అధికారులకు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాల్లో నాసిరకమైన పనులు జరిగితే సహించేది లేదని, అందుకు పర్యవేక్షణ అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. పనులు పూర్తి నాణ్యతా ప్రమాణాలతో జరగాలని స్పష్టం చేశారు. అన్ని గ్రామాల్లో పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రధానంగా డ్రైనేజీ, సీసీ, బీటీ రహదారులు పనులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు తమ శాఖలకు నిర్దేశించిన పనులకు ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలన్నారు. మంజూరైన పనులకు టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసి పనులు చేయాలని సూచించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. నాలుగు మండలాల తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత సారా కేసు నిందితులపై బైండోవర్ కేసులు

**ఇచ్ఛాపురం, నవంబర్ 4 ప్రభాతవార్త**



స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గతంలో వివిధ సారా కేసులు, బెల్ట్‌షాపులు, మద్యం సరఫరా వంటి కేసుల్లో నమోదైన పాత నిందితులపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు సీఐ పి.దుర్గాప్రసాద్ చెప్పారు. ఇచ్ఛా పురం, కవిటి మండలాల పరిధిలో నిందితులను మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్, తహశీల్దార్ వెంకటరావు వద్ద బైండోవర్ నమోదు చేసినట్లు చెప్పారు. ఏడాది పాటు అమలులో ఉంటుందని అతిక్రమించిన వారికి 2లక్షల రూపాయలు జరిమానా విధిస్తామని చెప్పారు. మద్యం షాపుల నుంచి బెల్ట్‌షాపులకు మద్యం సరఫరా చేస్తే ఏ 4 షాపుల లైసెన్సులు రద్దు చేస్తామని చెప్పారు. మద్యం షాపుల్లో కొనుగోలు చేసిన మద్యం ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌లో క్యూర్ కోడ్ స్కానింగ్ చేసి పరిశీలించుకోవాలని చెప్పారు.

## చిన్నారుల వ్యాక్సిన్‌పై నిర్లక్ష్యం తగదు .. ఆశ, ఏఎన్ఎంలకు మెమోలు



**సంతబొమ్మాళి, నవంబర్ 4 ప్రభాతవార్త**

ప్రభుత్వం అందించే వ్యాక్సిన్‌ను చిన్నారులకు క్రమం తప్పకుండా వేయాలని టెక్కలి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డా.మేరీ కేథరిన్ అన్నారు. మండలం నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం సందర్శించి పీహెచ్సీ సిబ్బంది, ఆశా వర్కర్లలతో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. చిన్నారులకు వ్యాక్సిన్ వేయడంలో నిర్లక్ష్యం వహించిన ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్‌పై మండిపడ్డారు. చిన్నారికి వ్యాక్సిన్ వేయలేదని తల్లిదండ్రులు చెప్పి 15 రోజులు కావస్తున్నా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని, సమాధానం చెప్పవలసిన అవసరం మీకు లేదా అంటూ ప్రశ్నించారు. ఇంకోసారి ఇలా జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యాక్సిన్ ఎందుకు వేయలేదని సంబంధిత ఆశ వర్కర్ నుండి లిఖితపూర్వకంగా వివరణ తీసుకున్నారు. సంబంధిత ఆశ ఏఎన్ఎంలకు వైద్యాధికారులు మెమోలు జారీ చేశారు. చిన్నారులకు వ్యాక్సినేషన్ చేయడంలో నిర్లక్ష్యం వహించిన సంబంధిత ఆశ అధికార నాయకులకు సంప్రదించడంతో, ఆ అధికార పార్టీ నాయకులు వైద్యాధికారులకు ఫోన్ చేసి సంబంధిత ఆశాపై ఎటువంటి చర్యలు తీసుకోకూడదని ఒత్తిడి తేవడం కొసమెరుపు. చిన్నారులకు వ్యాక్సిన్ చేయడంలో నిర్లక్ష్యం వహించిన ఆశ, వైద్య సిబ్బందిపై అధికార పార్టీ నాయకులు చర్యలు తీసుకోకుండా వారిని వెనకేసుకు రావడం విశేషం. స్థానిక డాక్టర్ పరిమళ ఉన్నారు.

## ఢిల్లీ సైన్స్ ఎగ్జిబిషన్‌కు మోడల్ స్కూల్ విద్యార్థి

**ఇచ్ఛాపురం, నవంబర్ 4 ప్రభాతవార్త**



దేశ రాజధాని న్యూఢిల్లీలో జరగనున్న సైన్స్ ఎగ్జిబిషన్‌కు పురుషోత్తపురం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి 10వ తరగతి చదువుతున్న పాండవ దీపక్ కుమార్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ దుంపల వైకుంఠరావు తెలిపారు. రాష్ట్రం నుంచి 52 మంది విద్యార్థులు ఎంపిక కాగా దీపక్ ఎంపిక పట్ల వైస్‌ప్రిన్సిపాల్ సాడి కుమార్‌స్వామి రెడ్డి అభినందించారు.

## మీ ఐదేళ్ళ పాలన మా 16 నెలల పాలనపై తేడా చూపిస్తాం

### కిష్టుపురం సభలో మంత్రి అచ్చెన్నాయుడు సవాల్



**కోటబొమ్మాళి, నవంబర్ 4 ప్రభాతవార్త:**

జగన్‌రెడ్డికి దమ్ముంటే రైతులపై చర్చించటానికి అసెంబ్లీకి రావాలని ప్రతికల ముందు కాదని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు. మంగళవారం మండలంలో గల కిష్టుపురం గ్రామంలో రూ.28.50లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసిరోడ్డు, రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ళులో కిష్టుపురం గ్రామంలో ఎలాంటి అబివృద్ధికి నోచుకోలేదని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 16 నెలల్లో రూ.2కోట్లు వ్యయంలో ఉహించని విధంగా పలు అభివృద్ధి పనులు చేయటం జరిగిందన్నారు. మరో ఆరు నెలల్లో వంశధార రిజర్వాయర్ ద్వారా ఇంటింటి త్రాగు నీరు అందించటం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.7వేలు వేయటం జరిగిందని, ఈ వారంలో రూ.7వేలు వేయటం జరుగుతుం దని, మరో రూ.6వేలు డిసెంబర్‌లో జమ చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు ఇటీవల వచ్చిన తుఫాన్‌ను ముందే గుర్తించి అధికారులకు, ప్రజాప్రతినిధులకు అప్రమత్తం చేసి ప్రాణనష్టం లేకుండా చేశామని అన్నారు. ఇటీవల పలాస వెంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాటలో మృతి చెందిన 9 మందికి ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.15లక్షలు చొప్పున, కేంద్ర ప్రభుత్వం రూ.2లక్షలుకు సంధించిన చెక్కులు పంపిణీ చేశామని, అయితే ఈ సంఘటనలో టెక్కలి నియోజకవర్గానికి చెందిన ముగ్గురు తెలుగు దేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం వల్ల అధనంగా మరో రూ.5లక్షలు అందజేయటం జరిగిందని ఆయన తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాలు వెనుకబడి ఉండటం వల్ల ఇతర రాష్ట్రాల్లో ఏ ప్రమాధం జరిగిన ఈ మూడు జిల్లాల వారు తప్పని సరిగా ఉంటున్నారని, అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ఉత్తరాంధ్రలో పరిశ్రమలు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని ఆయన వివరించారు. టెక్కలి ఆర్డీవో కృష్ణ మూర్తి, పీఏసీఎస్ అధ్యక్షులు వెలమల విజయలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, దేశం నేతలు కామేశ్వరావు, రామక్రిష్ణ, కర్రి అప్పారావు, సాసుమంతు ఆనంద్, బాడాన చిన్నారావు, ముత్తు రాజు, నంబాళ్ల శ్రీనివాసరావు, రోణంకి లీలామోహన్, తహసీల్దార్ అప్పలరాజు, ఎంపీడీవో ఫణీంద్రకుమార్ ఉన్నారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ విరమించుకోవాలి : టెక్కలి నియోజకవర్గ ఇంచార్జ్ తిలక్

**సంతబొమ్మాళి, నవంబర్ 4 ప్రభాతవార్త:**



మెడికల్ కళాశాలను ప్రభుత్వం ప్రైవేటీకరణను చేసే ఆలోచనలను విరమించుకోవాలని టెక్కలి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్ అన్నారు. సంతబొమ్మాళి మండలం భావనపాడు, మర్రిపాడు గ్రామ పంచాయితీలలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రభుత్వం ప్రవేట్ పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ, వైఎస్సార్‌సీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. పిపిపి పేరుతో ప్రజలకు వైద్యం అందుబాటులోకి లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న తప్పులను కప్పిపుచ్చుకోవడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని మండిపడ్డారు. దీంట్లో భాగంగా వైఎస్సార్‌సీపీ నాయకులపై అక్రమ కేసులను బనాయిస్తూ జైలుకు పంపుతున్నారని అన్నారు. విద్య, వైద్యాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం తూట్లు పొడవుడమే కాకుండా, హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన చంద్రబాబు హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసగించారని ధ్వజమెత్తారు. సంతబొమ్మాళి జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, వైఎస్సార్‌సీపీమండల పార్టీ అధ్యక్షుడు బి.మోహన్‌రెడ్డి, భావనపాడు ఎంపీటీసీ బుడ్డా రాజేశ్వరి, వైఎస్ఆర్ సీపీ నాయకులు కోత సతీష్, నక్క భీమారావు, బి.రాజ్యలక్ష్మి, దశరథ రెడ్డి, మార్పు నాగభూషణరావు, జీరు బాబురావు, కారాడ చిన్నబాబు, బత్తిని పకీర్, కొన్న శ్రీరాములు తదితరులు ఉన్నారు.

5-11 pg 9 1.qxd:5-11 pg 9 1.qxd 1/1/02 7:23 AM Page 1



## ఈ పొడగిరి ఎవరో !



అరడుగుల బుల్లెట్టు దూసుకుపోతే ఎంత నష్టమో! చూసాం కానీ ఆరడుగుల అబ్బాయిలనూ చూసాం తాజాగా ఓ ఆరడుగుల పది అంగుళాల పొడవున్న అమ్మాయిని తిరుమల పుణ్యక్షేత్రంలో శ్రీవారి దర్శనానికి వెళ్తున్నాపుడు భక్తజనం ఎగాదిగా చూసారు. ఆశ్చర్యపోయారు. వారికెంత మిస్మయం కలిగిం దంటే కళ్లర్పకుండా చూసారంటే నమ్మాల్సిందే మరి. ఆమె ఎవరో కాదు. శ్రీలంకకు చెందిన నెట్‌బాల్ ప్లేయర్ తార్జిని శివలింగం. సంప్రదాయ వస్త్ర ధారణల్లో భక్తి భావంతో ఆమె శ్రీవారి గుడిలోకి నడచివచ్చింది. సాధారణంగా మన పూర్వీకులు కొన్ని వేల సంవత్సరాల క్రితం బాగా పొడుగ్గా ఉండేవారని విన్నాం. ఇపుడు కాస్తంత పొడుగు తగ్గినా చూస్తున్నాం.

## పిల్లలకు తాజా పాలు..



పిల్లల పోషణ.. పాలతో పరిపూర్ణ మవుతుంది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో తాజా పాలు దొరకడం కొంచెం కష్టమే. దాంతో చాలామంది..ముఖ్యంగా పట్టణాలూ, నగరాల్లోని వాళ్లు ప్యాకెట్ పాలను వాడటానికే మొగ్గు చూపుతుంటారు. అయితే వీటి ఎంపికలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా అనారోగ్యాలు తప్పవని హెచ్చరిస్తున్నారు నిపుణులు. దీని మీద కార్నెల్ యూనివర్సిటీ చేసిన పరిశోధనలో ఎన్నో ఆశ్చర్యకర విషయాలు వెల్లడ య్యాయి. పేపర్‌బోర్డు లేదా టెట్రా ప్యాకింగుతో తయారైన పాల డబ్బాల్లో బ్యాక్టీరియా శాతం అధికంగా ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. కారణాలను అన్వేషిస్తే.. పాలను శుద్ధిచేసిన తరవాత వాటిని డబ్బాల్లో నింపడానికి వినియోగించే మెషిన్లే ఇందుకు కారణమని తేల్చిరు. ఇందులో భాగంగా మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్లలో పాల శాంపిళ్లను తీసుకుని పరీక్షించారు. వారం తరవాత వాటిల్లోని పాలు 30 శాతం పాడైతే, రెండు వారాలకల్లా 41 శాతం పాడైనట్లు గుర్తించారు. అంతే కాదు రుచిలోనూ తేడాను గమనించారట. మరో విషయం ఏంటంటే.. పెద్ద కంటైనర్లలోని పాలకంటే చిన్న కంటైనర్లలోని పాలు త్వరగా పాడవుతున్నాయనీ చెబుతున్నారు. యంత్రాల వాడకం పెరగడం, వాటిని శుభ్రం చేయడం క్లిష్టతరంగా ఉండటమే ఈ పరిస్థితికి దారితీస్తోంది. ఈ మెషిన్లను మరింత శ్రద్ధతో శుభ్రం చేయాలనీ, అవసరమైతే వాటి డిజైన్‌లోనూ మార్పులు చేయాలని ఆయా సంస్థకు సూచిస్తున్నారు పరిశోధకులు. వినియాఎగదారులు ఈ టెట్రా ప్యాకెట్లనూ, పేపర్‌బోర్డు కంటైనర్లనూ వినియోగించడంలో తగిప జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. ముఖ్యంగా గర్భిణులూ, పిల్లలూ వీటిని వాడేటప్పుడు అప్రమత్తంగా ఉండాలట. పిల్లల పోషణ.. పాలతో పరిపూర్ణమవుతుంది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో తాజా పాలు దొరకడం కొంచెం కష్టమే. దాంతో చాలామంది..

## మేలు చేసే క్యారెట్

**రోజూ ఒక క్యారెట్ తింటే కంటిచూపు బాగుంటుందని చాలాసార్లు విని ఉంటాం. కానీ ఆ మాటను పెద్దగా పట్టించుకోక కళ్లజోళ్లు కొనితెచ్చుకుంటాం. క్యారెట్ కళ్లకే కాదు మరెన్నో విధాల మేలు చేస్తుంది..**



- క్యారెట్లో ప్రొటీన్లు, పీచు, ఎ, బి1, బి6, సి, కె విటమిన్లు, ఐరన్, క్యాల్షియం, మెగ్నీషియం, భాస్వరం, పొటాషియం, సోడియం విస్తారంగా ఉంటాయి.
- ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. నీ మధుమేహం నుంచి ఉపశమనం కలిగిస్తుంది.
- వీటితో ఎముకలు, దంతాలకు పటుత్వం వస్తుంది.
- తరచూ క్యారెట్లు తినేవారిలో క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుంది.
- చర్మం పొడిబారదు. ముఖానికి మెరుపునిస్తాయి.
- జీర్ణప్రక్రియ సాఫీగా ఉంటుంది. సమయానికి ఆకలి వేస్తుంది. మలబద్ధక సమస్య రాదు.
- వీటిలోని విటమిన్‌ఎ కంటిచూపును మెరుగుపరుస్తుంది. 8.ఊబకాయం రాదు. బరువు తగ్గాలనుకునే వారికి మంచి ఆహారం.
- మెదడు చురుగ్గా పనిచేస్తుంది. ఇవి రక్తపోటును క్రమబద్ధం చేస్తాయి. కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించి, గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి.
- క్యారెట్లతో కూర, పచ్చడి, హల్వా, జ్యూస్ చేయొచ్చు, ఫ్రైడ్రైస్, సాంబార్లకు అదనపు రుచి తెస్తాయి. సలాడ్, కేక్, కుకీస్, ఐస్క్రీమ్, చాక్లెట్లు, విరాయిల్లో క్యారెట్లను ఉపయోగిస్తారు. వీటిని ఉడికించి లేదా పచ్చివి కూడా తినొచ్చు.

## సృష్టి రక్షణ



పురాణేతి హాసాల్లోవివిధ సందర్భాల్లో సప్తమాతృకల ప్రస్తావన కనిపిస్తుంది. ఆ విశ్వ శక్తిని నిర్వహణ శక్తిగా అభివర్ణించాయి. సృష్టి సంరక్షణ కోసం అవతరించిన దేవతా శక్తులే సప్తమాతృకలు. శాక్తేయులు అమ్మవారిని శాంతమూర్తిగానూ, ఉగ్రమూర్తిగానూ కూడా ఉపాసిస్తారు. ఆ పద్ధతిలో సప్తమాతృకా ఉపాసన విధానం ఒకటి. వర గర్వంతో లోకకంటకులుగా మారిన శుంభనిశుంభ, ధూమ్రలోచన, రక్తబీజ, మహిషాసురుల సేనాల్ని నిర్మూలించడానికి అమ్మవారు బ్రహ్మాది దేవతల్లోని శక్తులను ధరించినట్లు దేవీ భాగవతం, మార్కండేయ, వరాహ, అగ్ని పురాణాలు ఉన్నాయి. బ్రహ్మ నుంచి బ్రాహ్మి, విష్ణుమూర్తి నుంచి వైష్ణవి, పరమశివుడి నుంచి మహేశ్వరి, యముడి నుంచి కౌమారి, ఇంద్రుడి నుంచి ఇంద్రాణి, ఆదిశక్తి నుంచి చాముండి, యజ్ఞ వరాహమూర్తి నుంచి వారాహిగా అవతరించిన జగన్మాత దుష్ట శిక్షణ, శిష్టరక్షణ గావించింది. శివపురాణంలోనూ సప్తమాతృకల ప్రస్తావన ఉంది. ఈ మాతృకలకు శివపార్వతులు పూజార్హతను ప్రసాదించి, వీరిని అర్చించిన వారికి అభీష్టసిద్ధి కలుగుతుందని వరమిచ్చారు.



## విశేష ఫలితాలనిచ్చే కార్తిక పూర్ణిమ



**భారతీయ హైందవ సనాతన సంప్రదాయం ప్రకారం సంవత్సరంలో ఉన్నటువంటి పన్నెండు మాసాలకు పన్నెండు ప్రత్యేకతలు చెప్పబడి నాయి. అన్నింటిలోకి అతి శ్రేష్ఠమయినది కార్తీకమాసం. కార్తీక మాసం శివకేశవులకు అబేధమయినది. పరమశివుణ్ణి, శ్రీమహా విష్ణువుని యిద్దరినీ పూజించవచ్చును.**

శ్రీ మహావిష్ణువును 'కార్తీక దామెదరుడి'గా పిలుస్తారు. కార్తీకస్నానాలు అనేవి కార్తీక మాసంలో చాలా ముఖ్యమయినవి. నదీ స్నానాలు మంచిది. వీలయినంతవరకు కార్తీక మాసంలో నదీస్నానాలు చేయడానికే ప్రయత్నించాలి. కార్తీకమాసంలో నదీస్నానాలతోపాటు దానాలు, జపం, ఉపవాసాలు మంచివి. చాలా మంది పగలంతా ఉపవాసం ఉండి సాయంత్రం ప్రదోషవేళలో దేవుడికి పూజలు చేసి నక్షత్ర దర్శనం అయిన తరువాతనే భోజనాలు చేసారు. వీటినే 'కార్తీక నక్తాలు' అనే పేరుతో పిలుస్తారు. కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమిని హిందువులకు పరమ పవిత్రమైన రోజు. ఇది మహా శివరాత్రితో సమానమైన పుణ్యదినం. 'త్రిపురి పూర్ణిమ' తిపురి పూర్ణిమ' దేవ దీపావళి అని కూడా అంటారు. ఆశ్వయుజ అమావాస్య అంటే దీపావళి వెళ్ళిన మర్నాడు కార్తీకమాసం ప్రారంభమవుతుంది. ఇక ఆరోజు నుండి కార్తీకమాసం ముగిసే వరకూ ప్రతిరోజూ సాయంవేళ దీపాలు వెలిగించి ప్రారంభం చేస్తారు. ఈ మాసంలో ప్రతి దినమూ పవిత్రమైనదే. సోమవారాలు, రెండు ఏకాదశులు, శుద్ధ ద్వాదశి, పౌర్ణమి దినాలు ఒకదానికంటే మరొకటి అధిక ప్రభావవంతమైనవి. నెలరోజులు చేసే కృత్యాల ఫలితం ఒక ఎత్తు, పౌర్ణమి నాటి కృత్యాల ఫలితం మరొక ఎత్తు, అందువల్ల అనేక వ్రతాలు, పూజలు, కృత్యాలకు దైవారాధనకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలనీ పురాణాలు తెలిపాయి. . ఈ నెల అంతా కార్తీక మహా పూరాణాన్ని పారాయణం చేస్తారు. దేవాలయాల్లో కార్తీక పురాణ శ్రవణం ఏర్పాటు చేస్తారు. మహాభారత కథనాన్ని అనుసరించి కార్తికేయుడు తారకాసురుని సంహరించిన రోజే కార్తీక పౌర్ణమి. ప్రజలను నానారకాలుగా హింసిస్తున్న తారకాసురుడు ఇక లేడన్న ఆనందంతో దీపాలు వెలిగించి సంబరం చేసుకున్నారు. వెయ్యేళ్ళ రాక్షసుల పాలన అంతరించిన శుభసందర్భంగా మహాశివుడు తాండవం చేశాడని పురాణాలు చెప్తున్నాయి. కార్తీక పౌర్ణమి అటు శివునికి, ఇటు విష్ణు మూర్తికి కూడా ప్రియమైన రోజు. ఈరోజున దీపం వెలిగిస్తే మనం తెలిసీ తెలీక చేసే పాపాలన్నీ హరించుకుపోతాయి. కార్తీక సోమవారాల్లో, కార్తీక పౌర్ణమి రోజున రుద్రాభిషేకం చేయిస్తారు. ఈ విశిష్ట దినాన సత్యనారాయణ వ్రతం చేసుకోవడం చాలా శ్రేష్ఠం. ప్రధానంగా కార్తీక పౌర్ణమి నాడు తెల్లవారు జామున సముద్రంలో లేదా నదిలో స్నానం చేయడం శుభప్రదం. నదిలో స్నానం చేసే అవకాశం లేనివారు ఉదయానే లేచి స్నాన జపాలు ముగించి ఆలయానికి వెళ్ళి దేవుని దర్శించుకుంటారు. ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. రోజంతా ఉపవాసం ఉండి, సాయంత్రం 365 వత్తులతో కూడిన దీపాన్ని వెలిగిస్తారు. రోజుకు ఒక ఒత్తి చొప్పున ఏడాది మొత్తాన్ని సూచిస్తాయి ఈ ఒత్తులు. కొందరు దీపాలను అరటి దొన్నెపై ఉంచి నదిలో లేదా కొలనులో వదులుతారు. ఇంకొందరు శివాలయంలో దీపాలు వెలిగిస్తారు. ఆ వీలు లేనివారు ఇంట్లోనే దేవునిముందు లేదా తులసికోట ఎదుట దీపం వెలిగిస్తారు. కార్తీక పౌర్ణమి నాడు శివాలయంలో దీపారాధన చేయడం అంటే ముక్కోటి దేవతలనూ పూజించడమే. సకల పుణ్యనదుల్లో స్నానం చేసిన ఫలం దక్కుతుంది. కార్తీక పౌర్ణమినాడు చేసే దీపారాధనతో ఇహలోకంలో సుఖసౌఖ్యాలు, పరలోకంలో ముక్తి లభిస్తాయి. కార్తీక పౌర్ణమి జైనులకు, పంజాబీలకు కూడా విశిష్ట పర్వదినం. గురునానక్ జయంతి కూడా ఈరోజే. ఈ విశేష పర్వదినాన గంగా మహోత్సవం కూడా నిర్వహిస్తారు. కార్తీక మాసంలో పదిహేనవ రోజున పౌర్ణమి వస్తుంది. అందువల్ల కార్తీక పౌర్ణమి అంటారు ఆ రోజున దీపావళి రోజున కేదారేశ్వర నోములు నోచుకోని వారు కార్తీక పౌర్ణమి రోజున నోముకుంటారు. కార్తిక పౌర్ణమి రోజునాడు మహిళలందరూ ఆలయాలకు వెళ్లి వత్తులు వెలిగిస్తారు. పౌర్ణమినాడు కృత్తికా నక్షత్రంలో చంద్రుడు ఉంటాడు. కార్తీకమాసంలో వచ్చేటటువంటి పౌర్ణమి అంటారు



**- పర్వతాల శ్రీనివాస్**

## ఆరోగ్యానికి ఆరు సూత్రాలు



**ఇంటివంట అంటే ఎవరికి నచ్చకుండా ఉంటుంది... ఐతే, రుచికి దాసోహమై ఒక్కోసారి అదుపు లేకుండా తినేస్తూ ఉంటాం. ఫలితంగా బరువు పెరగడంతోపాటు ఇతర సమస్యలూ తలెత్తుతాయి. మరి ఇంట్లో ఆహారాన్ని పరిమితంగా తింటూ ఆరోగ్యంగా ఉండాలంటే...**

ఇవి పాటించాల్సిందే! పాటిస్తే ఎన్నో ప్రయోజనాలు ఆరోగ్యానికి ఆరు సూత్రాలు.. పాటిస్తే ఎన్నో ప్రయోజనాలు

ఆహారంలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉండేలా చూసుకోండి. ఇవి బరువు పెరుగుదలకు కారణమవుతాయి. బ్రౌన్‌రైస్, బ్రౌన్ బ్రెడ్‌లకు ప్రాధాన్యం ఇవ్వండి. వీటిలోని సంక్లిష్ట పిండిపదార్థాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. జంక్‌ఫుడ్ అంటే వెంటనే నోరూరుతుంది. కానీ వాటితో ఆరోగ్య సమస్యలూ వస్తాయి. బదులుగా తాజా కాయగూరలు, పండ్లు, ఆకుకూరలకు ప్రాధాన్యం ఇస్తే సరి. గుడ్డు, పాలు, పెరుగు తీసుకున్నా మంచిదే. నీళ్లు తాగడంవల్ల ఆకలి నియంత్రణలో ఉంటుంది. రోజుకి కనీసం ఎనిమిది గ్లాసుల నీళ్లు తాగడం మర్చిపోకండి. తినేటప్పుడు టీవీ, సెల్‌ఫోన్ చూడొద్దు. తిండిపైనే దృష్టి పెట్టండి. రంగు, రుచి, వాసనను ఆస్వాదిస్తూ తింటేనే అది వంటపడుతుంది. నిద్ర అలవాట్లు కూడా ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. రోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, మేల్కొనడం అలవర్చుకోవాలి. అలాగే నిద్రకు గంట ముందు ఫోన్‌కు దూరంగా ఉంటే మంచిది.

## రవితేజ, ఆషికా ఫ్యామిలీ డ్రామా





మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో హోల్సమ్ ఎంటర్‌టైనర్ ఆర్76 చేస్తున్నారు. ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను బిగ్ కాన్వాస్‌పై స్టైలిష్‌గా రూపొందిస్తున్నారు. ఈ రోజు నుంచి హీరో రవితేజ, హీరోయిన్ ఆషికా రంగనాథ్ పై మూవీ టీం ఒక పాటను చిత్రీకరిస్తోంది. ఈ పాట కోసం అన్నపూర్ణ స్టూడియోస్‌లో ప్రత్యేకమైన సెట్ వేశారు. శేఖర్‌మాస్టర్ కొరియోగ్రఫీలో రూపొందుతున్న ఈ పాట అదిరిపోయే డ్యాన్స్ నంబర్‌గా ప్రేక్షకులను అలరించనుంది. ఎలక్ట్రిక్ ఎనర్జీతో ప్రేక్షకులను అలరించే రవితేజ ఈ సినిమాలో న్యూస్టైలిష్ లుక్‌లో కనిపించనున్నారు. ఇది హ్యూమర్, ఎమోషన్, రవితేజ మాస్ ఎలిమెంట్స్‌తో ఫుల్‌ఫ్లెడ్జ్ ఫ్యామిలీ డ్రామాగా తెరకెక్కుతోంది. ఎమోషనల్ కథలతో అలరించే దర్శకుడు కిశోర్ తిరుమల ఈ చిత్రాన్ని అన్ని వర్గాల ప్రేక్షకుల ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారు. ఈ సినిమాకి సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సెసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ :ప్రసాద్‌మూరెళ్ళ, నేషనల్ అవార్డు గ్రహీత శ్రీకర్‌ప్రసాద్ :ఎడిటర్, ఏఎస్ ప్రకాష్ : ఆర్ట్ డైరెక్టర్. తారాగణం: రవితేజ, ఆషికా రంగనాథ్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: కిషోర్‌తిరుమలనిర్మాత: సుధాకర్‌చెరుకూరి బ్యానర్: ఎస్ఎల్‌వి సినిమాస్ డిఓపి: ప్రసాద్ మూరెళ్లసంగీతం: భీమ్స్ సిసిరోలియోఎడిటర్: శ్రీకర్‌ప్రసాద్‌ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాష్‌ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: విజయ్ కుమార్ చాగంటి పీఆర్వో: వంశీశేఖర్

# తెర

## పవర్ ఫుల్ కంటెంట్ సినిమా 'కృష్ణ లీల': డైరెక్టర్ దేవన్



యంగ్ హీరో దేవన్ హీరోగా, ఆయన స్వీయ దర్శకత్వంలో రూపొందుతున్న సూపర్ నేచురల్ లవ్ స్టోరీ 'కృష్ణ లీల'. 'తిరిగొచ్చిన కాలం'అనేది ట్యాగ్ లైన్. ధన్య బాలకృష్ణన్ హీరోయిన్‌గా నటిస్తోంది. బేబీ వైష్ణవి సమర్పణలో మహాసేన్ విజువల్స్ బ్యానర్‌పై జ్యోత్స్నజి చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కథ మాటలు అనిల్ కిరణ్ కుమార్ జి అందించారు. ఈ సినిమా, టీజర్, ట్రైలర్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. 'కృష్ణ లీల' నవంబర్ 7న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో, డైరెక్టర్ దేవన్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**'కృష్ణలీల'సినిమా ఎలా మొదలైంది?**

నేను సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూనే సినిమా ప్రయత్నాలు చేసేవాడిని. రెండు సినిమాల్లో మంచి పాత్రలు చేశాను. ఆ తర్వాత అదే తరహా పాత్రలు రావడంతో కొత్త క్యారెక్టర్స్ కోసం ఎదురు చూస్తున్నప్పుడు నిర్మాత జోష్న, రైటర్ అనిల్ ఈ కథ చెప్పారు. కథ విని ఒక వారం రోజుల తర్వాత ఈ జనరేషన్‌కి ఈ కథని ఎలా చెప్పొచ్చో కొన్ని మార్పులు చేసి ఒక కొత్త రకం స్క్రీన్ ప్లేతో చెప్పాను. అది వారికి చాలా నచ్చింది. ఎవరు డైరెక్ట్ చేస్తారు అన్నప్పుడు నేనే డైరెక్ట్ చేస్తానని చెప్పాను.

**కృష్ణలీలా ఎలా ఉండబోతుంది?**

'కృష్ణ లీల' తిరిగి వచ్చిన కాలం .. లీల అంటే ఆట. ఆయన ఒక ప్రేమ కథని ఎలా ఆడారు? ఎలా ఆడించారనేది కృష్ణ లీల. మనిషి కాలాన్ని వెనక్కి తిరిగి తీసుకురాలేడు. .

**క్రిష్ణ తత్వం చాలా పెద్ద సబ్జెక్ట కదా.. జనాలకు అర్థమయ్యేలా ఎలా చెప్పారు?**

కృష్ణ తత్వం అనేది ఒక మహా సముద్రం. భగవద్గీతలో చెప్పే వాక్యాలు ఈ కథకి చాలా అద్భుతంగా కనెక్ట్ అయ్యాయి. నేను గంగాధర శాస్త్రి ప్రవచనాలు ఎక్కువగా వినేవాడి. ఆయనకి కథ చెప్పినప్పుడు నాకున్న చాలా సందేహాల్ని ఆయన నివృత్తి చేశారు. ఈ కథ విషయంలో హెల్ప్ చేశారు.

**ధన్య బాలకృష్ణ గురించి?**

ఈ కథ చెప్పినప్పుడు అద్భుతంగా కనెక్ట్ అయ్యారు. నేను చెప్పిన కథను చాలా అద్భుతంగా పట్టుకున్నారు. చాలా మంచి పెర్ఫార్మర్. పృథ్వీ, తులసి ఇలా చాలా మంచి నటులు ఉన్నారు. వాళ్ళ ఎక్స్పీరియన్స్ మాకు ఎంతగానో ఉపయోగపడింది.

**ఆడియన్స్‌కి ఏం చెప్తారు?**

ప్రేమ అనేది చాలా గొప్ప ఎమోషన్. అది భార్యాభర్తలు, తండ్రి కొడుకులు, మనకి మన ఫ్రెండ్స్‌కి, మనకి జంతువులకు మధ్య ఉన్నది ఏదైనా కూడా ప్రేమే. ఈ సినిమా చూసిన తర్వాత మన ఫ్రెండ్, మనతో పరిచయమున్న వ్యక్తులు అందరి పట్ల మనకి ఒక గొప్ప అనుబంధాన్ని ఫీల్ అవుతాము.

**అవుట్ పుట్ చూసినప్పుడు ఏమనిపించింది?**

–మేమేదైతే అనుకున్నామో స్క్రీన్ మీదకి అద్భుతంగా వచ్చింది. విఎఫ్ఎక్స్ టీం కూడా నాకు చాలా సపోర్ట్ చేశారు.

**మీరు డైరెక్టర్, హీరో. ఎందులో కొనసాగుతారు?**

–అది కాలమే నిర్ణయిస్తుంది. ప్రస్తుతానికైతే ఈ సినిమాని ఆడియన్స్‌కి దగ్గరికి తీసుకెళ్లాలనే సంకల్పంతో ఉన్నాను. ఆల్ ది బెస్ట్ థాంక్ యూ.

## 'కె-ర్యాంప్' విజయం ప్రత్యేకంగా గుర్తుండిపోతుంది : కిరణ్ అబ్బవరం



సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన 'కె ర్యాంప్' మూవీ హౌస్ ఫుల్ షోస్‌తో పెరుగుతున్న కలెక్షన్స్‌తో బ్లాక్ బస్టర్ విజయం దిశగా పరుగులు తీస్తోంది. ఈ సినిమా సక్సెస్ ఫుల్ గా థర్డ్ వీక్ ప్రదర్శితమవుతూ 40 కోట్ల రూపాయలకు పైగా వసూళ్లను సాధించి దీపావళి బాక్సాఫీస్ విన్నర్‌గా నిలిచింది. 'కె ర్యాంప్' సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మించారు. జైన్స్‌నాని దర్శకత్వం వహించారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమా గ్రాండ్ సక్సెస్ నేపథ్యంలో 'కె ర్యాంప్'ర్యాంపేజ్ బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, నిర్మాత బండ్లగణేష్ అతిథులుగా హాజర య్యారు. అతిథుల చేతుల మీదుగా మూవీ టీమ్‌కు జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగా ఎడిటర్ ఛోటా కె ప్రసాద్ మాట్లాడు తూ 'కె ర్యాంప్'సక్సెస్ సెలబ్రేషన్స్ లో పాల్గొనేందుకు వచ్చిన పెద్దలు అందరికీ ధన్యవాదాలు. మా సినిమా రోజు రోజుకూ కలెక్షన్స్ పెంచు కుంటూ బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించింది. మా టీమ్ లో ఎవరూ తక్కువ ఎవరు ఎక్కువ కాదు, టీమ్ ఎఫర్ట్ పెట్టి కష్టపడ్డాం. మా కష్టాన్ని గుర్తించి మా సినిమాను ప్రేక్షకులు హిట్ చేయడం హ్యాపీగా ఉంది అని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ యంగ్ అండ్ డైనమిక్ టీమ్ 'కె ర్యాంప్' సినిమాను రూపొందించారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులను నేను కోరేది ఒక్కటే, చిన్న చిత్రాలను ఆదరించండి. ఇలాంటి టీమ్ కు ప్రేక్షకుల ఆదరణ, ఆశీర్వాదాలు ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ మా అందరికీ హ్యాపీ ఈవెనింగ్ ఇది. 'కె ర్యాంప్' సక్సెస్ సెలబ్రేషన్స్ కు మా డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్స్, టీమ్ అందరూ వచ్చారు. మా సినిమా విజయాన్ని మా కంటే మీరంతా ఎక్కువ ఎంజాయ్ చేస్తున్నారు. మా టీమ్ అంతా ఒక ఫ్యామిలీలా మారిపోయాం. 'కె ర్యాంప్' సినిమా మనకు అన్నీ నేర్పింది. కె ర్యాంప్ సినిమా మాత్రం ఎప్పటికీ ప్రత్యేకంగా మిగిలిపోతుంది. ఈ సినిమా ఎంత వసూళు చేసింది అనేదాని కంటే థియేటర్స్‌లో ఫ్యామిలీ ఆడియెన్స్ అంతా కలిసి సినిమా చూస్తూ నవ్వుకోవడం హీరోగా ఎంతో సంతృప్తిని ఇచ్చింది. పండక్కి మీ అందరినీ ఎంటర్ టైన్ చేయాలనే సినిమా చేశాం. ఆ నమ్మకం నిజం కావడం హ్యాపీగా ఉంది. మీ వాడిగా భావించి ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. గతేడాది, ఈ ఏడాది దీపావళికి హిట్ ఇచ్చాం. మీ సపోర్ట్ ఉంటే వచ్చే దీపావళికి కూడా హిట్ సినిమా ఇస్తాను. అన్నారు.

## 'ఫీనిక్స్' నవంబర్7న రిలీజ్



తప్పకుండా మీ అందరికీ కనెక్ట్ అవుతుంది: ప్రీరిలీజ్ ఈవెంట్ లో మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతిమక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కుమారుడు సూర్య సేతుపతి హీరోగా పరిచమైన చిత్రం ఫీనిక్స్. ప్రముఖ స్టంట్ మాస్టర్ అనల్ అరసు దర్శకత్వం వహించారు. ఏకే బ్రేవ్‌మ్యాన్ పిక్చర్స్ బ్యానర్ పై రాజలక్ష్మి 'అన్ల్' అరసు ఈ సినిమాని నిర్మించారు. ఇప్పటికే తమిళ్ లో విడుదలైన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ చిత్రం తెలుగులో నవంబర్ 7 రిలీజ్ కానుంది. ఈ సందర్భం మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో హీరో విజయ్ సేతుపతి మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఈ వేడుకకు వచ్చిన గోపీచంద్‌కి థాంక్యూ. ఆయన చెప్పిన మాటలు మాకు ఎంతో ఆనందాన్నిచ్చాయి. ఇది మా అబ్బాయికి చాలా మంచి ఆరంభం. ఒక తండ్రిగా నేను చాలా ఆనందంగా ఉన్నాను.

## చలన చిత్ర అవార్డులపై రాజీనా?



55వ కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డుల ప్రకటన సందర్భంగా నటుడు ప్రకాష్ రాజ్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. బెస్ట్ యాక్టర్ అవార్డు మమ్ముట్టికి లభించగా, జాతీయ అవార్డులు ఇప్పుడు రాజీ పడ్డాయి. మమ్ముట్టి లాంటి గొప్ప నటుడికి అలాంటి అవార్డులు అవసరం లేదు" అని తన అద్భుత నటనతోనే కాకుండా, వివాదాస్పద వ్యాఖ్యలతో కూడా తరచూ వార్తల్లో నిలుస్తుంటారు. తాజాగా కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డుల ప్రకటన సందర్భంగా కూడా ఆయన అదే ధోరణి ప్రదర్శించారు.

5-11pg10.qxdo/p:5-11pg10.qxd 1/1/02 6:20 AM Page 1



## మహిళల వరల్డ్ కప్ ట్రోఫీతో..

# టాప్‌కు బ్రాండ్ వాల్యూ

### 20 నుండి 100% పెరిగిన ఫీజులు.. కొత్త తారలుగా ఉమెన్ ఇన్ బ్లూ టీమ్



**న్యూఢిల్లీ:** మహిళల వన్డే ప్రపంచ కప్ విజయం భారత మహిళా క్రీడాకారిణులకు ఒక కొత్త శకానికి నాంది పలికింది. ఆటతో పాటు, ఆర్థికంగా కూడా ఈ విజయం ఒక బలమైన పునాదిని వేసింది. చరిత్ర సృష్టించిన భారత మహిళల క్రికెట్ జట్టుకు ప్రపంచ కప్ విజయం కేవలం ట్రోఫీని మాత్రమే అందించలేదు, వారి బ్రాండ్ విలువను కూడా అమాంతం పెంచేసింది. దేశవ్యాప్తంగా అపారమైన అభిమానం, ప్రశంసలు దక్కించుకున్న ఈ ఉమెన్ ఇన్ బ్లూ టీమ్ సభ్యులు ఇప్పుడు అడ్వర్టైజింగ్ ప్రపంచంలో కొత్త తారలుగా వెలుగుతున్నారు. ఈ గెలుపు తర్వాత భారత క్రీడాకారిణుల బ్రాండ్ ఎండార్స్‌మెంట్ ఫీజులు 25 నుంచి 100 వరకు పెరిగాయి. స్మృతి మంధాన, హర్మన్‌ప్రీత్ కౌర్, దీప్తి శర్మ, షఫాలీ వర్మ వంటి స్టార్ ఆటగాళ్ల కోసం బ్రాండ్లు క్యూ కడుతున్నాయి. ప్రధానంగా జెమీమా రోడ్రిగ్స్ ఫీజు రెట్టింపు (100 శాతం పెరుగుదల) అయింది. ఈ బ్రాండ్ విలువ పెరుగుదలలో, సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి భారత్‌ను ఫైనల్‌కు చేర్చిన జెమీమా ముందంజలో ఉంది. సెమీఫైనల్ మ్యాచ్ ముగిసిన వెంటనే బ్రాండ్‌ల నుంచి విపరీతమైన ఆసక్తి కనిపించింది. జెమీమా ఇప్పుడు ఒక్కో బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌కు రూ.75 లక్షల నుంచి రూ.1.5 కోట్ల వరకు ఛార్జ్ చేయనుంది. ఇప్పటికే రెడ్ బుల్, బోట్, నైక్ వంటి బ్రాండ్లకు అంబాసిడర్‌గా ఉన్న జెమీమా కోసం 10 నుండి 12 విభిన్న కేటగిరీలలోని బ్రాండ్‌లతో చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇతర ప్లేయర్ల పరిస్థితి చూస్తే ఇప్పటికే 20కి పైగా బ్రాండ్లను ఎండార్స్ చేస్తున్న స్టార్ ప్లేయర్‌లు స్మృతి మంధాన, హర్మన్‌ప్రీత్ కౌర్ ఎండార్స్‌మెంట్ ఫీజులు కూడా 30 నుండి 50 శాతం వరకు పెరుగుదల చోటు చేసుకుంది. వీరి ప్రస్తుత ఫీజు రూ.60 నుండి రూ.75 లక్షల వరకు ఉంది. ఇక యువ తారలైన షఫాలీ వర్మ, దీప్తి శర్మ కూడా బ్రాండ్‌ల నుంచి ఎక్కువ ఆసక్తి వ్యక్తమవుతోంది. వీరి ఫీజులు కూడా ఒక్కో బ్రాండ్‌కు రూ.40 నుండి రూ. 50 లక్షల వరకు పెరిగే ఛాన్స్ ఉంది.

## మే బ్యాంక్ ఛాంపియన్‌షిప్..

# ప్లేఆఫ్‌లోకి అదితి



**న్యూఢిల్లీ:** మేబ్యాంక్ ఛాంపియన్‌షిప్‌లో చివరి రోజున భారత్ ప్లేయర్ అదితి అశోక్ ఈవెన్ పార్ 72 రౌండ్ సాధించి టి27ను ముగించింది. మూడు బర్డీలు మరియు మూడు బోగీలతో,3వరౌండ్ తర్వాత టి12స్థానంలో నిలిచిన అదితి, 70-70-66-72 రౌండ్లతో నాలుగు రోజుల పాటు 10 అండర్ పార్ స్కోరుతో ఈ వారాన్ని ముగించింది. ఏడు అండర్ 65తో ఉన్న మియు యమషిత హై జిన్ చోయ్ (73) మరియు హన్నా గ్రీన్ (68)తో కలిసి ప్లేఆఫ్‌లోకి ప్రవేశించింది. త్రీ వే ప్లేఆఫ్ కోసం వారందరూ 18అండర్‌తో టై అయ్యారు.మొదటి రౌండ్ నుంచి నాల్గవ రోజు ఇబ్బంది పడిన హై జిన్ చోయ్ ఒక ఓవర్ 73 పరుగులు చేసి ఫీల్డ్‌ను నడిపించగా, ఆ తర్వాత ఐదు స్ట్రోక్‌ల వెనుకబడి ఉన్న హన్నా గ్రీన్, ఫోర్అండర్ 68 పరుగులు చేసి ఆమెను అధిగమించింది. 18వ హోల్‌ను మొదటి ప్లేఆఫ్ హోల్‌గా సెట్ చేయడంతో, జపాన్‌కు చెందిన యమషిత బర్డీ చేసిన తర్వాత టైటిల్‌ను దక్కించుకుంది, హన్నా గ్రీన్ మరియు హై జిన్ చోయ్ మాత్రమే సమానం చేయగలిగారు. ఇది టైటిల్ లేకుండా చోయ్ కెరీర్‌లో టాప్ 10లో 29వ స్థానాన్ని సంపాదించడాన్ని సూచిస్తుంది. నాల్గవ స్థానంలో నిలిచిన ఐదుగురు ఆటగాళ్లలో ప్రపంచ నంబర్ వన్ జీనో తితికుల్, సీ యంగ్ కిమ్, ఐ ఇవై, ఎ లిమ్ కిమ్ మరియు యాన్ లియు ఉన్నారు.




## వన్డే వరల్డ్ నంబర్1గా

# వోల్వార్ట్

**న్యూఢిల్లీ:** మహిళల వన్డే ప్రపంచ కప్‌ను తొలిసారి సాధించి సంబరాల్లో ఉన్న భారత్ మహిళా టీం వైస్ కెప్టెన్ స్మృతి మంధానకు ఎదురు దెబ్బ తగిలింది. ఇప్పటి వరకూ ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో ప్రపంచ నెంబర్ వన్ బ్యాటర్‌గా కొనసాగుతున్న స్మృతి తన అగ్రస్థానాన్ని కోల్పోయింది. ఇదే సమయంలో భారత్ చేతిలో ఓటమి పాలైన దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ ఆ స్థానాన్ని కైవసం చేసుకుంది. దీంతో ఐసిసి మహిళల వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో స్మృతి ప్రస్థానం ముగిసింది. టోర్నమెంట్ అంతటా వోల్వార్ట్ సంచలనాత్మక ఫామ్‌తో సెమీఫైనల్, ఫైనల్‌లో వరుసగా సెంచరీలు చేయడం ద్వారా ఆమెను ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేర్చింది. 25 ఏళ్ల ఆమె అద్భుతమైన 571 పరుగులు, కెరీర్‌లో అత్యధిక రేటింగ్ 814 సాధించి అగ్రస్థానానికి చేరుకుంది. ఇక టోర్నమెంట్ అంతటా నంబర్ 1 లో నిలిచి, టీం ఆఫ్ ది టోర్నమెంట్‌లో కూడా స్థానం సంపాదించిన స్మృతి ఇప్పుడు 811 రేటింగ్ పాయింట్లతో 2వ స్థానంలో దిగజారింది. సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై జెమీమా రోడ్రిగ్స్ చేసిన మ్యాచ్ విన్నింగ్ సెంచరీ ఆమె కెరీర్‌లో తొలిసారిగా టాప్ 10లోకి ప్రవేశించడానికి దారితీసింది. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో దక్షిణాఫ్రికాకు చెందిన మారిజాన్ కాప్ సెమీఫైనల్లో ఇంగ్లాండ్‌పై 20 రన్స్‌కు 5 వికెట్లు పడగొట్టి ఇంగ్లాండ్‌కు చెందిన సోఫీ ఎక్లెస్టోన్‌ను అధిగమించి అగ్రస్థానంలో నిలిచింది. ప్రపంచ కప్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ దీప్తి శర్మ ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో సెమీఫైనల్ మరియు ఫైనల్‌లో 7 వికెట్లు, 82 పరుగులతో సహకారం అందించడం ద్వారా నాల్గవ (392) స్థానానికి చేరుకుంది.

# నారాయణన్ 126వ రౌండ్‌కు అర్హత

### చెస్ వరల్డ్ కప్‌లో దక్షిణాఫ్రికా స్టీవెన్ ఓటమి



**న్యూఢిల్లీ:** చెస్ ప్రపంచ కప్ 2025 టైబ్రేక్ గేమ్ మొదటి సెట్‌లో దక్షిణాఫ్రికాకు చెందిన స్టీవెన్ రోజాస్‌ను ఓడించి, 128వ రౌండ్‌కు అర్హత సాధించిన మొదటి ఆటగాడిగా భారత ఎస్ఎల్ నారాయణన్ నిలిచాడు. మొదటి గేమ్‌లో నల్లజాతి వ్యక్తిగా సిసిలియన్ డిఫెన్స్‌ను ఆడి, వేగవంతమైన వెర్షన్‌లో నారాయణన్ పక్కా ప్రణాళికతో తెల్లజాతి డిఫెన్స్‌లను ఢీకొట్టాడు. అసమాన ఘర్షణతో తెల్లజాతి వ్యక్తితో కేవలం 22 కదలికలలో అద్భుతమైన విజయాన్ని సాధించాడు. టైబ్రేకర్ యొక్క మొదటి సెట్‌లో తన రెండు గేమ్‌లను గెలిచి ముందుకు సాగడంతో దీప్తయాన్ ఘోష్ చైనాకు చెందిన పెంగ్ జియోంగ్లియన్ కంటే మెరుగ్గా నిరూపించుకున్నాడు. కోల్‌కతాకు చెందిన ఈ భారత ఆటగాడు టైబ్రేకర్ యొక్క మొదటి గేమ్‌లో అత్యున్నత స్థాయిలో వైట్‌తో గెలిచాడు. తరువాత తన ప్రత్యర్థి చేసిన తప్పు ప్రదర్శనను సద్వినియోగం చేసుకుని అతనిపై ఆధిపత్యం సంపాదించాడు. మొదటి గేమ్‌లో నారాయణన్ తన పెంపుడు ఓపెనింగ్‌ను పునరావృతం చేసి సరైన స్పందనను పొందకపోగా, మిడిల్ గేమ్ సంక్లిష్టతలు ఎదుర్కొని దక్షిణాఫ్రికా ఆటగాడిని ఎదుర్కొన్నాడు. మొదటి గేమ్ పెద్దగా దెబ్బ లేకుండా ముగిసింది కానీ రెండవ గేమ్‌లో నారాయణన్ మొదటినుండే దాడితో తన సామర్థ్యాన్ని, ఆధిపత్యాన్ని సాధించాడు.

# రంజీ ట్రోఫీ: చివరి రోజు డ్రా

### ముంబయిపై రాజస్థాన్ ఆధిక్యం

**న్యూఢిల్లీ:** రంజీ ట్రోఫీ 2025-26లో భాగంగా చివరి రోజు మ్యాచ్ డ్రాగా ముగిసింది. ముంబైపై రాజస్థాన్ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంలో ఉంది. యశస్వి జైస్వాల్ మొదటి ఇన్నింగ్స్‌లో ఆపివేసిన చోటు నుంచి పుంజుకుని, రెండవ ఇన్నింగ్స్‌లో 156 (174 బాల్స్, 18 ఫోర్లు, ఒక సిక్స్) పరుగులు చేశాడు. కానీ రాజస్థాన్‌తో జరిగిన గ్రూప్ డి మ్యాచ్ డ్రాగా ముగియడంతో ముంబై ఒక్క పాయింట్‌తో సంతృప్తి చెందాల్సి వచ్చింది. రాజస్థాన్ బౌలర్లు మంగళవారం ఈ జోరును ఎదుర్కొనేందుకు శాయశక్తులా ప్రయత్నించినప్పటికీ, జైస్వాల్ మరియు ముషీర్ ఖాన్ (63, 115 బాల్స్, 9 ఫోర్లు) ఓపెనింగ్ భాగస్వామ్యానికి 149 పరుగులు జోడించారు. జైస్వాల్ బౌండరీలు బాదగా, ముషీర్ సమయం తీసుకుని చివరికి అర్ధ సెంచరీని పూర్తి చేశాడు. ఈ భాగస్వామ్యానికి అడ్డుకట్ట వేసేందుకు సీమర్ అనికేత్ మొదట ముషీర్‌ను కునాల్ సింగ్ రాథోడ్ క్యాచ్‌తో వెనక్కి నెట్టాడు. అయితే, జైస్వాల్ అజింక్య రహానేతో రాజస్థాన్ ఫాస్ట్ బౌలర్లను సులభంగా ఎదుర్కొన్నాడు. కానీ, అతను కూడా అజయ్ సింగ్ వేసిన బంతిని రాథోడ్ స్టంప్ చేయడంతో ఔట్ అయ్యాడు. యశస్విపై 150 పరుగులు సాధించడంతో డ్రాగా ముగిసే అవకాశం తప్పనిసరి ఏర్పడింది. టీ విరామానికి కొద్దిసేపటి ముందు రోజు ఆటను రద్దు చేయడానికి జట్లు పరస్పరం అంగీకరించాయి. దీంతో ముంబై 3 వికెట్లకు 269 పరుగులు చేసింది.



వాణిజ్యం

# స్వల్పంగా తగ్గిన పసిడి ధరలు



**ముంబయి, నవంబరు 4:** బంగారం ధరలు మంగళవారం తగ్గుముఖం పట్టాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం, అంతర్జాతీయంగా అమెరికా డాలర్ బలపడటం వంటి పరిణామాలు పసిడి ధరలపై తీవ్ర ప్రభావం చూపాయి. దీంతో పాటు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు బలహీనపడి బంగారం ధరల పతనానికి కారణం అయింది. ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ వెల్లడించిన వివరాల ప్రకారం, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,19,916గా నమోదైంది. మరోవైపు, మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసిఎక్స్)లో డిసెంబర్ గోల్డ్ ఫ్యూచర్స్ ధర రూ.836 (0.69 శాతం) తగ్గి 10 గ్రాములకు రూ.1,20,573 వద్ద ట్రేడ్ అయింది. ఇదే సమయంలో డాలర్ ఇండెక్స్ 0.08 శాతం పెరిగి 99.95 వద్ద స్థిరంగా కొనసాగింది. బలమైన డాలర్, అమెరికా చైనా మధ్య తగ్గుతున్న వాణిజ్య ఉద్రిక్తతలు, అమెరికాలో వడ్డీ రేట్ల కోతకు అవకాశాలు తగ్గడం వంటి అంశాలు బంగారం ఆకర్షణను దెబ్బతీశాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అనలిస్ట్ మానవ్ మోడీ మాట్లాడుతూ, డాలర్ మూడు నెలల గరిష్ఠ స్థాయికి చేరడంతో బంగారం ధర ఔన్సుకు 4,000 డాలర్ల వద్ద కదలాడుతోంది. అమెరికా ఫెడరల్ ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా కీలక ఆర్థిక గణాంకాలు అందుబాటులో లేకపోవడంతో, డిసెంబర్ పాలసీ సమావేశం ముందు ఫెడ్ అధికారుల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయని వివరించారు. మరోవైపు, ప్రపంచంలోనే అతిపెద్ద బంగారం వినియోగదారు అయిన చైనా, కొన్ని గోల్డ్ రిటైలర్లకు చాలాకాలంగా ఇస్తున్న పన్ను మినహాయింపు విధానాన్ని రద్దు చేసింది.

ఇది అక్కడి బంగారం కొనుగోళ్ల జోరుకు కళ్లెం వేసే అవకాశం ఉంది. అయితే, వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తాజా నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు 2025 మూడో త్రైమాసికంలో బంగారం కొనుగోళ్లను త్రైమాసిక ప్రాతిపదికన 28శాతం పెంచాయి. నవంబర్ ఆరంభంలో బలహీనపడిన రూపాయి, కామెక్స్‌లో బంగారం 4,010 డాలర్ల పైన ఉండటం వంటివి పసిడికి మద్దతునిచ్చాయి. ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా గణాంకాలు విడుదల కాకపోవడంతో ఇన్వెస్టర్లు ఈ వారం వెలువడనున్న మాన్యుఫ్యాక్చరింగ్, నాన్ మాన్యుఫ్యాక్చరింగ్ పీఎంఐ గణాంకాల కోసం ఎదురుచూసారని ఎల్‌కెపి సెక్యూరిటీస్ రీసెర్చ్ అనలిస్ట్ జతిన్ త్రివేది తెలిపారు. అమెరికాచైనా, అమెరికా భారత్ వాణిజ్య చర్చల్లో చోటుచేసుకునే పరిణామాలు బంగారం ధరల్లో తీవ్ర ఒడుదొడుకులకు కారణమవుతాయని, ధరలు రూ.1,18,000 నుంచి రూ.1,24,000 మధ్య కదలాడవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# నికరలాభాల్లో ఎస్‌బిఐ దూకుడు!

### రూ.18,331 కోట్ల లాభం ప్రకటించిన బ్యాంకింగ్ దిగ్గజం



**ముంబయి, నవంబరు 4:** ప్రభుత్వ రంగంలోని బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్రైమాసిక ఫలితాల్లో భళా అనిపించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 జూలై సెప్టెంబర్ త్రైమాసికంలో రూ.20,160 కోట్ల నికర లాభాన్ని అందుకుంది. గత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఎస్‌బిఐ మొత్తం రూ.18,331 కోట్ల నికర లాభాన్ని అందుకగా ఈ ఏడాదిలో అది 10శాతం వృద్ధి నమోదుచేసింది. రూ.20 వేల కోట్లు దాటేసింది. సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికానికి గానూ స్టేట్ బ్యాంక్ మొత్తం ఆదాయం రూ.1,29,141 కోట్ల నుంచి రూ.1,34,979 కోట్లకు పెరిగింది. ఇక వడ్డీ ద్వారా బ్యాంకుకు వచ్చిన ఆదాయం రూ.1,13,871 కోట్ల నుంచి రూ.1,19,654 కోట్లకు చేరింది. ఈ బ్యాంకు ఆస్తుల నాణ్యత సైతం మెరుగుపడినట్లు తెలిపింది. 2025, సెప్టెంబర్ 30 నాటికి ఎస్‌బిఐలో స్థూల నిరర్థక ఆస్తులు (జిపిఎ)లు గతేడాదితో పోలిస్తే 2.13 శాతం నుంచి 1.73 శాతానికి దిగివచ్చాయి. ఇక నికర మొండి బాకీల విలువ 0.53 శాతం నుంచి 0.42 శాతానికి తగ్గినట్లు బ్యాంక్ వెల్లడించింది. ఏకీకృత ప్రాతిపదికన ఫలితాలు చూసుకుంటే ఎస్‌బిఐ గ్రూప్ 7శాతం వృద్ధి నమోదు చేసింది. దీంతో రూ.21,137 కోట్ల నికర లాభాన్ని ఎస్‌బీఐ గ్రూప్ నమోదు చేసింది. గతఏడాది ఇదే సమయంలో ఈ గ్రూప్ మొత్తం రూ.19,743 కోట్ల నికర లాభాన్ని అందుకుంది. అలాగే కంపెనీ మొత్తం ఆదాయం సైతం రూ.1.63 లక్షల కోట్ల నుంచి రూ.1.75 లక్షల కోట్లకు చేరుకుంది. రాణించిన షేరు త్రైమాసిక ఫలితాల వేళ ఎస్‌బిఐ షేరు రాణించింది. క్రితం రోజు సరికొత్త గరిష్ఠాలను తాకింది. ఈ రోజు స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ ఇంట్రాడేలో చూసుకుంటే ఉదయం స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. ఆ తర్వాత కోలుకుంది. మార్కెట్ అంచనాలను ఎస్‌బీఐ అందుకుంటుందన్న వార్తల నేపథ్యంలో ఎస్‌బీఐ షేర్లు కొనేందుకు ఇన్వెస్టర్లు మొగ్గు చూపారు. దీంతో మరోసారి ఆల్ టైమ్ హై స్థాయి రూ. 959.30ని తాకింది. మార్కెట్లు ముగిసే నాటికి 0.52 శాతం లాభంతో రూ.954.60 వద్ద స్థిరపడింది.

## హిందూజా గ్రూప్ ఛైర్మన్ గోపీచంద్ హిందూజా కన్నుమూత



**లండన్, నవంబరు 4:** హిందూజా గ్రూపు ఛైర్మన్‌గోపిచంద్ పి హుందూజా లండన్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసారు. 85 ఏళ్ల హిందూజా పారిశ్రామిక రంగంలో జిపిగా పేరుపొందారు. గడచిన కొన్ని వారాలుగా ఆయన అస్వస్థతతో ఉన్నారు. హిందూజా కుటుంబంలో రెండోతరం ప్రముఖునిగా పారిశ్రామిక వేత్తగా ఆయన పేరుపొందారు. ఆయన సోదరుడు శ్రీచంద్ హిందూజా కన్నుమూసిన తర్వాత గోపీచంద్ హిందూజా గ్రూపు ఛైర్మన్‌గా బాధ్యతలుచేపట్టారు. 2023నుంచి ఆయన ఈ పదవిలో కొనసాగుతున్నారు. ఆయనకు భార్య సునీత, కుమారులు సంజయ్, ధీరజ్, కుమార్తె రీటా ఉన్నారు. కంపెనీ సమాచారం ప్రకారం ముంబయిలోని జైహింద్ కళాశాలనుంచి 1959లో ఆయన పట్టభద్రుడయ్యారు. వెస్ట్‌మినిస్టర్ వర్సిటీనుంచి లాలో డాక్టరేట్‌పొందారు. అలాగే ఆర్థిక శాస్త్రంలో లండన్‌లోని రిచ్‌మండ్ కళాశాలనుంచి డాక్టరేట్ పొందారు. కుటుంబ వ్యాపారంలో గోపిచంద్ హిందూజా1950లోనే చేరారు.భారత్ మధ్యప్రాచ్య ట్రేడింగ్ సంస్థగా నిలిచిన హిందూజా అనతికాలంలోనే గ్లోబల్‌గ్రూపుగా అవతరించింది. ఆటోమోటివ్, బ్యాంకింగ్, ఆర్థికసేవలు, ఐటిరంగం, హెల్త్‌కేర్, రియల్ ఎస్టేట్, పవర్, మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రంగాల్లో బహుముఖంగా విస్తరించడంలో కీలకంగా వ్యవహరించింది. అశోక్ లేల్యాండ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, నెక్స్ట్‌డిజిటల్‌వంటివి ప్రపంచ వ్యాప్త గుర్తింపు పొందాయి. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 2లక్షలమంది పనిచేస్తున్నారు. 1979లోనే ఇరాన్‌నుంచి లండన్‌కు కేంద్ర కార్యాలయాన్ని తరలించింది.

## భారత్‌కు అప్పగింతపై చోక్సీ సుప్రీంకోర్టులో అప్పీలు!




**న్యూఢిల్లీ, నవంబరు 4:** పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి) కుంభకోణంలో ప్రధాన నిందితుడు, పరారీలో ఉన్న వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీ భారత్‌కు తనను అప్పగించే ప్రక్రియను నిలిపివేసేందుకు మరో న్యాయ పోరాటానికి దిగాడు. తనను భారత్‌కు అప్పగించ వచ్చంటూ బెల్జియంలోని ఆంట్వెర్ప్ అప్పీల్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ అక్కడి సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఈ మేరకు అక్టోబర్ 30న పిటిషన్ దాఖలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. చోక్సీ అప్పీల్ కారణంగా, సుప్రీంకోర్టు తీర్పు వెలువడేంత వరకు అతడిని భారత్‌కు అప్పగించే ప్రక్రియ నిలిచిపోనుంది. ఈ విషయాన్ని ఆంట్వెర్ప్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కెన్ విట్పాస్ తెలిపారు. రూ. 13,000 కోట్ల పీఎన్‌బీ స్కామ్‌లో చోక్సీపాత్ర రూ. 6,400కోట్లుగా ఉందని సిబిఐ ఆరోపించింది. ఈ కుంభకోణం బయటపడటానికి కొద్ది రోజుల ముందు, 2018 జనవరిలో చోక్సీ దేశం విడిచిపారిపోయి ఆంటిగ్వా అండ్ బార్బుడాలో తలదాచుకున్నాడు. ఇటీవల అనారోగ్య చికిత్స నిమిత్తం బెల్జియంవెళ్లగా భారత ఏజెన్సీలు గుర్తించాయి. ముంబైలోని ప్రత్యేక న్యాయస్థానం జారీ చేసిన అరెస్ట్ వారెంట్ల ఆధారంగా, 2024 ఆగస్టు 27న భారత్ చోక్సీని అప్పగించాలని బెల్జియంను కోరింది. ఈ అభ్యర్థనను విచారించిన ఆంట్వెర్ప్ జిల్లాకోర్టు, 2024 నవంబరు 29న చోక్సీని భారత్‌కు అప్పగించవచ్చని తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ చోక్సీ ఆంట్వెర్ప్ అప్పీల్ కోర్టును ఆశ్రయించాడు. భారత్‌కు వెళ్తే తనకు ప్రాణహాని ఉందని, సరైన న్యాయం జరగదని, హింసకు గురిచేసే అవకాశంఉందని వాదించాడు. అయితే, చోక్సీ వాదనలను అప్పీల్ కోర్టు అక్టోబర్ 17న తోసిపుచ్చింది. అతని వాదనలకు సరైన ఆధారాలు లేవని స్పష్టం చేసింది. భారత్‌లో చోక్సీ భద్రత, జైలు సౌకర్యాలు, వైద్య అవసరాలు, మానవ హక్కుల పరిరక్షణపై భారత ప్రభుత్వం బెల్జియంకు పలు హామీలు ఇచ్చింది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు!

### ఐటి, మెటల్ రంగాల్లో పెరిగిన అమ్మకాల ఒత్తిడి



**ముంబయి, నవంబరు 4:** భారత స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాలతో ముగిశాయి. ట్రేడింగ్ రెండో అర్ధభాగంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి), మెటల్ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో సూచీలు పతనమయ్యాయి. ఉదయం లాభాలతో సానుకూలంగా ప్రారంభమైనప్పటికీ, ఆ జోరును నిలబెట్టుకోలేకపోయాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 519.34 పాయింట్లు నష్టపోయి 83,459.15 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, నిఫ్టీ కూడా 165.70 పాయింట్లు క్షీణించి 25,597.65 వద్ద ముగిసింది. ఇంట్రాడే సెషన్‌లో సెన్సెక్స్ ఒక దశలో 0.11 శాతం లాభపడినప్పటికీ, చివరికి నష్టాల్లోకి జారుకుంది. బెంచ్‌మార్క్ సూచీలతో పాటు బ్రాడర్ మార్కెట్లు కూడా బలహీనపడ్డాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.42 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.82 శాతం చొప్పున నష్టపోయాయి. రంగాల వారీగా చూస్తే, ఒక్క నిఫ్టీ కన్స్యూమర్ డ్యూరబుల్స్ సూచీ మాత్రమే 0.39 శాతం లాభంతో గ్రీన్‌లో నిలిచింది. అత్యధికంగా నిఫ్టీ మెటల్ సూచీ 1.44 శాతం పతనమవ్వగా, ఆటో రంగం 0.86 శాతం, ఐటీ రంగం 0.06 శాతం నష్టపోయాయి. సెన్సెక్స్ స్టాక్స్‌లో పవర్ గ్రిడ్, టాటా మోటార్స్, టాటా స్టీల్, మారుతీ సుజుకీ ప్రధాన నష్టాల్లో నిలిచాయి. మరోవైపు, టైటాన్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు లాభాలను నమోదు చేశాయి. ప్రతికూల అంతర్జాతీయ సంకేతాలు, కొన్ని హెవీవెయిట్ స్టాక్స్‌లో లాభాల స్వీకరణ ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. సెలవుల కారణంగా ఈ వారం ట్రేడింగ్ రోజులు తక్కువగా ఉండటంతో పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించారని వారు తెలిపారు. నిఫ్టీ 25,600 మార్కు దిగువకు చేరడంతో స్వల్పకాలికంగా బలహీనత కొనసాగవచ్చు. తక్షణ మద్దతు 25,570 వద్ద ఉంది. ఒకవేళ నిఫ్టీ నిర్ణయాత్మకంగా 25,800 స్థాయిని దాటితేనే బేరిష్ ధోరణి ముగిసి, మార్కెట్‌లో కొత్త కొనుగోళ్లు రావచ్చని మార్కెట్ నిపుణులు అంచనావేసారు.




## సత్వరసేవలకోసం ఇండియా పోస్ట్ 'డాక్‌సేవా యాప్'

**న్యూఢిల్లీ, నవంబరు 4:** తపాలా సేవలను ప్రజలకు మరింత చేరువచేసే లక్ష్యంతో ఇండియాపోస్ట్ మార్పులు చేస్తోంది. శరవేగంగా సేవలు అందించేందుకు కొత్తయాప్‌ను ప్రవేశపెట్టింది. తపాలాశాఖ మొత్తం సేవలన్నీకూడా స్మార్ట్‌ఫోన్‌ద్వారానే వినియోగించుకునేలా డాక్‌సేవ పేరిట యాప్‌ను విడుదలచేసింది. ఇక పోస్టాఫీస్ మీజేబులోనే అన్న నినాదంతో పోస్టల్ శాఖ తన ఎక్స్ ఖాతాలోకూడా పోస్టుచేసింది. పార్సిల్‌ట్రాకింగ్, పోస్టేజి కాలిక్యులేషన్, ఫిర్యాదుల నమోదు, బీమా ప్రీమియం చెల్లింపులు వంటి సేవలు పొందవచ్చు స్పీడ్‌పోస్టు, మనీ ఆర్డర్ వివరాలను రియల్‌టైమ్‌లోట్రాక్‌చేసుకోవచ్చు. దేశీయ అంతర్జాతీయ పార్శిల్ సేవలకు ఎంత ఛార్జి అవుతుందో తక్షణమే లెక్కించుకోవచ్చు. స్పీడ్‌పోస్టు, రిజిస్టరుపోస్టు, పార్సిల్‌బుకింగ్‌సేవలను గంటల తరబడి లైన్‌లోఉండాల్సి అవసరంలేకుండా యాప్‌ద్వారానే పూర్తి చేయవచ్చు.కార్పొరేట్‌కస్టమర్లకోసం ప్రత్యేక యాక్సెస్‌ను కూడా ఏర్పాటుచేసారు. ప్లేస్టోర్, యాపిల్ యాప్ స్టోర్‌లో డాక్ సేవా యాప్ అని టైప్‌చేసి డౌన్‌లోడ్‌చేసుకోవచ్చు. మొబైల్‌లో యాప్ డౌన్‌లోడ్ అయ్యాక ఈమెయిల్ ఐడి, లేదా మొబైల్ నంబరుతో రిజిస్టరుఅవ్వాలి. ఒటిపితో లాగిన్ అయి సేవలు పొందవచ్చు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.